29-11Pg1exHMNWJQE.qxd:29-11Pg1exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1

వాకిలి
గత వారం రోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం  : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

29-11-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 301 పేజీలు: 16 వెల: 6.50

ఇస్కాన్‌పై నిషేధానికి బంగ్లా హైకోర్టు తిరస్కృతి

అమెరికా ఉద్యోగుల్లో ఎలాన్ మస్క్ గుబులు

5లో



## ప్రియాంక గాంధీ వాద్రా అనునేను..

### లోక్‌సభలో ప్రమాణంచేసిన వయనాడ్ ఎంపి

**న్యూఢిల్లీ, నవంబరు 24:** గాంధీకుటుంబం నుంచి మూడో వ్యక్తిగా వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా గురువారం లోక్ సభలో ప్రమాణం చేసారు. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లో అరంగేట్రంచేసిన ప్రియాంక తన సోదరుడు గతంలో సాధించిన మెజార్టీనిసైతం అధిగమించి వాయనాడు ఎంపిగా గెలిచారు. 4.11 లక్షల ఓట్ల మెజార్టీతో ఆమె తన సమీప సిపిఐ అభ్యర్థి సత్యన్‌మోకేరిపై గెలిచి వయనాడ్ ఎంపిగా తొలిసారి లోక్ >>2

# బిసిల అభ్యున్నతే లక్ష్యం

## జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళులర్పించిన సిఎం చంద్రబాబు

## ఇసుక రవాణాలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**విజయవాడ, నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో బిసిల అభ్యున్నతికి పూర్తి స్థాయి కార్యచరణను చేపట్టినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహాత్మా జ్యోతీరావు పూలే స్ఫూర్తితో తమ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది.మహాత్మాజ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఎక్స్‌వేదికగా ఆయన నివాళులు అర్పించారు. బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఎపి చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూ.39వేలకోట్లు కేటాయింపు కేటాయించామన్నారు. విద్యతో పాటు స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యత పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత శిక్షణలును ఇస్తున్నామన్నారు.

2014-19లో టిడిపి ప్రభుత్వం ఎంజెపి స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ తరవాత వచ్చిన ప్రభుత్వం అన్నింటిని నిర్వీర్యం చేసిందన్నారు.తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడంతో బిసిలకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 5 నెలలకాలంలోనే బిసిల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు. ఎపి చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రూ.39 వేల కోట్లను కేటాయించామన్నారు. గతప్రభుత్వం బిసిబిడ్డలకు బకాయిపడిన డైట్, కాస్మోటిక్ బిల్లులు చెల్లించామన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజెపి స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించామన్నారు. నూతనంగా ఎంజెపి స్కూళ్ల నిర్మాణాలకు నిధులు కూడా మంజూరు చేశారన్నారు. మెగా డిఎస్సీకి సిద్ధమవుతున్న బిసి అభ్యర్థుల కోసం బిసి స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో అన్ని జిల్లాలోనూ ఉచిత డిఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. త్వరలో >>2



## ప్రపంచ వ్యాప్తంగా 15 లక్షల మంది మృత్యువాత

### భారత్‌లో వాయు కాలుష్యం తీవ్రరూపం

### ది లాన్సెట్ జర్నల్ అధ్యయనంలో వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 28:** వాయు కాలుష్యం ప్రపంచానికి పెను ముప్పుగా పరిణమించింది. వేగంగా పుంజుకుంటున్న పారిశ్రామికీకరణతో పాటు కార్చిచ్చు కూడా గాలి కాలుష్యానికి కారణమవుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. వందల ఎకరాల్లో అడవులు దహనం అవుతుండటంతోపాటు పంటవ్యర్థాలను తగులబెట్టడంతో గాలి నాణ్యత క్షీణిస్తుంది. దీనికారణంగా ఏటా 15 లక్షల మంది మృత్యువాత పడుతున్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే ఇది ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ది లాన్సెట్ జర్నల్ చేసిన తాజా అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అంతర్జాతీయ పరిశోధకులబృందం తెలిపిన వివరాల ప్రకారం అడవిలో చెలరేగే మంటలతో పాటు వ్యవసాయ భూమిలో >>2

# హోదా బాధ్యత కేంద్ర, రాష్ట్రాలదే

## దానిపై కోర్టు ద్వారా ఏమీ చేయలేం: హైకోర్టు

**విజయవాడ నవరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపికి ప్రత్యేక హోదా అంశం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారమని ఆ నిర్ణయాన్ని ప్రభుత్వాలకే వదిలేయాలని రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యానించింది. ఫలానా విధంగా నిర్ణయాలుతీసుకోవాలని ప్రభుత్వాలను తామెలా ఆదేశించగలమని పిటిషనర్‌ను ప్రశ్నించింది. రాష్ట్రానికి ఏ నిర్ణయం ఉత్తమమే విషయాన్ని పాలకులకే వదిలేయాలని పేర్కొంది. ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం వల్ల ఎవరికి నష్టం? ఇస్తే ఎవరు, ఎలా లాభపడతారో వివరిస్తూ అఫిడవిట్ వేయాలని పిటిషనరైన కెఎ పాల్‌ను ఆదేశించింది. విచారణను డిసెంబరు 11కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జి.నరేందర్ జస్టిస్ టిసిడి శేఖర్‌తో కూడిన ధర్మాసం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ఎపికి ప్రత్యేక హోదా ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలి అని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ హైకోర్టులో పిల్ వేసిన విషయం తెలిసిందే. బుధవారం విచారణలో పాల్ వాదనలు వినిపిస్తూ ఎపికి ప్రత్యే హోదా ఇస్తామని పార్లమెంట్ సాక్షిగా హామీ ఇచ్చారు. హోదా ఇస్తే పెట్టుబడులు వచ్చి ప్రజలకు ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి. ప్రస్తుత సిఎం రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, ఖజానా ఖాళీ అయిందని పలుమార్లు ప్రకటనలు చేశారు. ఈ పిల్‌పై కౌంటర్ వేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హైకోర్టు ఆదేశించినా ఇప్పటికీ దాఖలు చేయలేదు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా కోరుకుంటుందా? కేంద్ర ప్రభుత్వం హోదా ఇవ్వడానికి సుముఖంగా ఉందా? లేదా? అనే విషయాలపై కౌంటర్ వేసేలా ఆదేశించండి అని కోరారు. ధర్మాసనం స్పందిస్తూ వ్యాజ్యాల్లో కౌంటర్ వేయాలా లేదా అనేది ప్రభుత్వాల విశేషాధికారం అని తెలిపింది. ప్రత్యేక హోదా విషయంలో రాతపూర్వక హామీ ఏమైనా ఉందా అని కేంద్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ జనరల్ పసల పొన్నారావు స్పందిస్తూ రాతపూర్వక హామీ ఏమీ లేదన్నారు. కేవలం పార్లమెంట్‌లో ప్రకటన మాత్రమే చేశారన్నారు.

**ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో అగ్నిమాపక పరికరాల ఏర్పాటుపై కౌంటర్ వేయండి**

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో అగ్నిమాపక పరికరాల ఏర్పాటుపై పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులు జారీచేసింది. విద్యాసంస్థల్లో అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అఖిల గురుతేజ పిల్ దాఖలు చేశారు.



గురువారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు పత్రం అందజేస్తున్న షర్మిల

## 'సోలార్ డీల్'లో జగన్‌కు 1750 కోట్ల లంచం

### పిసిసి చీఫ్ షర్మిల ఆరోపణ

### గవర్నర్‌కు ఫిర్యాదు పత్రం అందజేత

**విజయవాడ నవంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అదానీ రాష్ట్రంగా మార్చారని, సంతకం చేసి ఖాళీ చెక్కు ఇచ్చినట్లు అదానీకి దోచిపెట్టే యత్నం చేశారని ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క సోలార్ పవర్ డీల్‌లోనే జగన్‌కు రూ.1750 కోట్ల లంచం వెళ్లిందని, వేల కోట్ల విలువైన గంగవరం పోర్టులో 10% ప్రభుత్వ వాటాను రూ.640కోట్లకే అమ్మేశారు. ఇందులో ఎంత అవినీతి ఉందోనని అనుమానం వ్యక్తం చేశారు. ఈ అవినీతిపై ఎపి గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసామన్నారు. తాము, కాంగ్రెస్‌నేతలతో కలిసి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను >>2

## రాజ్యసభ రేసులో నాగబాబు, టిడిపి నుంచి పలువురు ప్రముఖులు

2లో



గురువారం గొండు మురళి ఇంటిలో సోదాలు జరుపుతున్న దృశ్యం

## ఎసిబి వలలో భారీ తిమింగలం

### మాజీ డిప్యూటీ సిఎం కృష్ణదాస్ పిఎ ఇంటిలో అధికారుల సోదాలు

### ఆదాయానికి మించిన ఆస్తులు రూ.50కోట్లు పైనే

**కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 28 ప్రభాతవార్త:** మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ పిఎ అయిన శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం దంత గ్రామానికి చెందిన గొండు మురళి ఇంటిలో గురువారం ఎసిబి అదికారులు ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. ఎసిబి డిజి అతుల్‌సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఎసిబి ఎస్పీ రజని పర్యవేక్షణలో ఎసిబి డిఎస్పీ డిబిఎస్ఎస్ రమణమూర్తి, సీఐ భాస్కరరావు నేతృత్వంలో ఉదయం 7 గంటలకే అధికారులు దంత గ్రామానికి చేరుకున్నారు. అయితే దంతతోపాటు జలుమూరు మండలం లింగనాయుడుపేట, బుడితి, శ్రీకాకుళం, విశాఖ >>2

# యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన

### రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతోంది

### అదానీతో నాకు సంబంధం ఉందనడం దారుణం

### పరువునష్టం దావా వేస్తా: మాజీ సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** వైయస్సార్సీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేసారు. అమలు కాని పథకాలు. సెకీతో ప్రభుత్వ ఒప్పందంపై చేస్తున్న ఆరోపణలు, విమర్శలకు వైయస్ జగన్ తీవ్రస్థాయిలో బదులు ఇచ్చారు.కూటమి ప్రభుత్వం యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందన్నారు. సూపర్‌సిక్స్, సూపర్‌సెవెన్ లేదు. యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన. రెడ్‌బుక్ పాలన కొనసాగుతోంది. ప్రతి చోటా దోపిడి. ఒక మాఫియా సామ్రాజ్యం. పైస్థాయి నుంచి కింది వరకు ఎక్కడిక్కడ కమిషన్లు. దోపిడి. ఈరోజు మళ్లీ జన్మభూమి కమిటీలు వచ్చాయి. పథకాల కోత మొదలైంది. ఏ పని కావాలన్నా టిడిపి నాయకుల ఇళ్ల తిరగాల్సిందే. విద్యా రంగంలో బదులు పూర్తిగా మార్చాం.ప్రైవేటుకు ధీటుగా వాటిని అభివృద్ధి చేశాం. తమ హయంలో 2021 డిసెంబర్ 1 వ తేదిన సెకీ, ఏపీ ప్రభుత్వం మధ్య విద్యుత్ కొనుగోలు ఒప్పందం జరిగింది. విద్యుత్ కొనుగోళ్లలోభాగంగా గతంలో చంద్రబాబుప్రభుత్వం యూనిట్ రూ. 6.49 చొప్పున 2014లో ఒప్పందం చేసుకున్నారు. చంద్రబాబు విద్యుత్ కొనుగోలు సగటు ధర రూ. 5.4 కాగా వైఎస్సార్ సిపి ప్రభుత్వం కేవలం రూ. 2.49కే యూనిట్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది. కొన్ని మీడియా సంస్థలు తెలుగుదేశం >>4

## జార్ఖండ్ సిఎంగా సోరెన్ ప్రమాణం



### అట్టహాసంగా జరిగినసభకు ఖర్గే, రాహుల్, మమత సహా పలువురు 'ఇండి' కూటమి నేతలు హాజరు

**రాంచి, నవంబరు 28:** జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా నాలుగోసారి హేమంత్ సోరెన్ గురువారం ప్రమాణంచేసారు. రాష్ట్రగవర్నర్ సంతోష్ గాంగ్వార్ ముఖ్యమంత్రిగా సోరెన్‌చేత ప్రమాణం చేయించారు. రాంచిలోని మొరాబాది గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన ఈకార్యక్రమంలో ఇండియా కూటమి నేత లందరూ హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి ముందు జార్ఖండ్‌ముక్తి మోర్చా >>2

## ఆర్జీవి ముందస్తు బెయిలుపై విచారణ డిసెంబరు 1కి వాయిదా



**విజయవాడ, నవంబరు28, ప్రభాత వార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌పై సామాజిక మాధ్యమాలలో అనుచిత, అసభ్యకర పోస్టర్లు పోస్ట్ చేసిన వ్యవహారంలో ఇకపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా ఆదేశించాలని కోరుతూ రాంగోపాల్ వర్మ దాఖలుచేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను హైకోర్ట్ సోమవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని, విచారణను వాయిదా వేయాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. అభ్యర్థనను అంగీకరించిన న్యాయమూర్తి విచారణ సోమవారానికి వాయిదా వేశారు. ఒకే అంశంపై పలుచోట్ల కేసులు పెడుతున్నారంటూ ఆర్జీవీ తరఫు న్యాయవాదుల వాదనలు వినిపించారు. అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నెల రోజుల క్రితం ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో ఆర్జీవీపై కేసు నమోదైంది. ఆ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలంటూ ఒంగోలు గ్రామీణ పోలీసులు తొలుత హైదరాబాద్‌లోని ఆర్జీవీ కార్యాలయంలో నోటీసులు అందజేశారు. ఆ తరువాత ఈ నెల 19వ తేదీన ఒంగోలు గ్రామీణ సీఐ శ్రీకాంత్‌బాబు ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉండగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు >>4

# కోర్టు తీర్పు వచ్చినా అమలు చేయరా?



- చేయని తప్పునకు శిక్షలెందుకు!
- ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ నిలబెట్టుకోండి
- గ్రూప్-1 నోటిఫికేషన్‌లో అవకతవకలపై కోర్టుకు వెళ్లిన బాధితులు
- ఎంపికైనవారు ప్రభుత్వంలో ఉంటూ అన్యాయం చేస్తున్నారు: బాధితులు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో 2018లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌పై వివాదాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. 167 పోస్టుల కోసం జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌లో అవకతవకలు చోటు చేసుకోవడంతో బాధితులు కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. కోర్టులో బాధితులకి అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ 8 నెలలుగా కోర్టు తీర్పు అమలుకు నోచుకోవడం లేదు. నియామకాల్లో జరిగిన అవకతవకల మూలంగా నష్టపోయిన బాధితులు గత 28 నెలలుగా తమకు న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నారు. ప్రస్తుత సిఎం నారా చంద్రబాబు నాయుడు గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ హర్షంప్రకటించి.. మెయిన్స్ పరీక్షలను రద్దు చేసి తిరిగి తాము నిర్వహిస్తామని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కూడా చేశారని.. కానీ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి 6 నెలలు పూర్తవుతున్న ఇప్పటి వరకు తమకు న్యాయం చేయడం కోసం చర్యలు తీసుకోలేదని.. ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీని.. అలాగే అధికారంలోకి వచ్చిన తరువాతకూడా సాక్షాత్తు అసెంబ్లీలో సైతం గ్రూప్-1 మెయిన్స్ రీ-ఎగ్జామ్‌పై టిడిపి సభ్యులే ప్రశ్నించగా.. గ్రూప్-1 అక్రమాలపై కమిటీ వేస్తామని ఆగస్టు నాటికి నివేదికను కోరుతామని.. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి సభలో ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు కమిటీ సభ్యులనే ప్రకటించలేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే గ్రూప్-1 >>2

29-11pg2exHMNWJQE.qxd:29-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1





వయనాడ్ నుంచి గెలిచి లోక్‌సభలో మొదటిసారి అడుగుపెట్టిన ప్రియాంక గాంధీ తన అన్న రాహుల్‌తో కలసి వెలుపలికి వస్తున్న దృశ్యం

# రాజ్యసభ రేసులో నాగబాబు, టిడిపి నుంచి పలువురు ప్రముఖులు



**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపి నుంచి ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.ఈ మూడు సీట్లు కూటమినుంచి ఎవ్వరు పోటీలో ఉంటారనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఏపీలో అధికారంలో ఉన్న టిడిపికే రాజ్యసభలో ప్రస్తుతం ప్రాతినిధ్యం లేదు. ముగ్గురు వైఎస్సార్సీపీ ఎంపీలు మోపిదేవి వెంకట రమణ, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాతో రాజ్యసభలో మూడు స్థానాలు ఖాళీ అయ్యాయి. .ఈ క్రమంలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు డిసెంబర్ 20వ తేదీన ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. రాజ్యసభ ఉపఎన్నికలకు డిసెంబరు 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10వ తేదీ తుదిగడువుగా ఎలక్షన్ కమిషన్ నిర్ణయించింది. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 13 తుదిగడువుగా తెలిపారు. డిసెంబర్ 20వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల సంఘం షెడ్యూల్ లో పేర్కొంది. అదేరోజు ఓట్లను లెక్కిస్తారు. ప్రస్తుతం కూటమిగా ఉన్న టిడిపి, బిజెపి, జనసేన రాజ్యసభ సభ్యుల విషయంలో పంపకాలు ఏ విధంగా జరుగుతాయని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. శాసనసభ, లోక్‌సభలో అధిక బలం ఉన్న టిడిపికి, అలాగే మిత్రపక్షమైన జనసేనకి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. దీంతో ఈ ఉప ఎన్నికతో రాజ్యసభలో మరోసారి అడుగు పెట్టాలని టిడిపి, మొదటి సారి ఎంట్రీ ఇవ్వాలని జనసేన ఆలోచన చేస్తుంది. బిజెపి కూడా ఏపి నుంచి ఒక్కరిని పెద్దల సభకు పంపించాలని అనుకుంటుందని సమాచారం. 3 రాజ్యసభ స్థానాల్లో 2 టిడిపికి, ఒకటి జనసేనకు ఇస్తారా లేక మూడు పార్టీలు ఒక్కొక్క సీటును పంచుకుంటారా అని అంశంపై అస్పష్టత ఉంది.. ఈ పరిణామాల నడుమ ఎన్డీయే నుంచి ఆశావహులు పోటీ పడుతున్నారు. వైఎస్సార్సీపీకి కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉండటం వల్ల ఈ ఎన్నికలో పోటీ చేసే ఆలోచనలో లేనట్టు తెలుస్తోంది. టిడిపి నుంచి ఆశావహుల జాబితా చాలా పెద్దదే ఉంది. ఈ జాబితాలో వైఎస్సార్సీపీ రాజ్యసభ ఎంపీకి, ఆ పార్టీకి రాజీనామా చేసిన బీద మస్తాన్‌రావు టీడీపీలో చేరారు. ఆ స్థానం ఆయనకు కన్ఫామ్ చేసినట్లు సమాచారం. టిడిపి నుంచి కిలారు రాజేష్, సానా సతీష్, టీడీ జనార్దన్, దేవినేని ఉమా, వంగవీటి రాధా, భాష్యం రామకృష్ణ, గల్లా జయదేవ్, కంభంపాటి రామ్మోహన్, కనకమేడల రవీంద్ర కుమార్, రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి, వర్ల రామయ్య, అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు ఇలా చాలా మంది నేతలు పోటీలో ఉన్నారు. జనసేన నుంచి పవన్ కళ్యాణ్ అన్న నాగబాబు, లింగమనేని రమేష్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

**వంగవీటి రాధాకు భంగపాటు తప్పదా?**

జనసేన నుంచి నాగబాబు ఒకే అంటున్నారు.అదే జరిగితే కుల ప్రాతిపదికన టిడిపి నుంచి రేసులో ఉన్న సానా సతీష్, వంగవీటి రాధ సీటు దక్కనట్లే! జనసేన పిఏసి, కార్పొరేషన్ చైర్మన్ కూడా కాపుకే ఇచ్చారు. ఈ కోటాలో ఇక ఒకే సామాజిక వర్గం ఇవ్వడం అనుకుంటే లింగమనేని రమేష్‌కి ఇచ్చి, నాగబాబుకి తరువాత వచ్చే ఫుల్ టైమ్ రాజ్యసభ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడికి 20 నెలలు పదవి మాత్రమే. మూడింటిలో ఒకటి బీదా మస్తాన్‌కి రెన్యువల్ కన్ఫామ్ అయినట్లు సమాచారం. మిగిలిన రెండులో ఒకటి జనసేన ఒకటి టిడిపి లేక ఒకటి బిజెపి ఇంకోటి టిడిపి తేలాల్సి ఉంది. ఒకవేళ జనసేన, బిజెపి చెరొకటి తీసుకుంటే టిడిపి నుంచి ఇక బీదా మస్తాన్ ఒక్కరే.

# బిసిల అభ్యున్నతే లక్ష్యం

>> ఆన్ లైన్ లోనూ ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సివిల్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమయ్యే బిసి అభ్యర్థుల కోసం త్వరలో శిక్షణా తరగతులు ప్రారంభించబోతున్నామన్నారు. బిసి యువ తను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఎంఎస్ఎంఇ, ఎపి ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతో పాటు బిసి కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు కూడా అందించనున్నట్లు తెలిపారు. బిసి అభ్యున్నతి కోసం ఒక వైపు విద్యకు, మరోవైపు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి శిక్షణ, ఇంకో వైపు ఆర్థిక చేయూత కలిగేలా స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు.ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వెనుకబడిన తరగతుల వారికి రూ.39 వేల కోట్లపైగా నిధులు కేటాయించడమే ఇందుకు ఉదాహరణ అని, ఎన్డీఏ ప్రభుత్వం రాకతో బిసిలకు మంచిరోజులు వచ్చాయని వెల్లడించారు. దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతిరావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేసిన మహనీయుడన్నారు. ఆయన స్ఫూర్తితోనే అన్న ఎన్టీఆర్...టిడిపిని స్థాపించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములు చేశారన్నారు. బిసిలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. బిసిలు ఆర్థికంగా బలపేతమయ్యేలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారిని జగన్ తీవ్రంగా, అన్ని రకాలుగా అణగదొక్కారన్నారు.. బిసి సబ్ ప్లాన్ నిధులు పట్టించడమే కాకుండా బిసి బిడ్డల చదువుకు విఘాతం కలిగేలా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు, రవాణాపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. ఎక్స్‌వేదికగానే ఆయన తన పోస్టులో తెలిపిన వివరాలను అనుసరించి రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు, రవాణాపై గనులశాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాలి. ఇసుక రవాణాలో నిబంధనలను ఉల్లంఘించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. ఇసుక రీచ్‌లలో వినియోగదారుల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన తవ్వకాల ఖర్చు మాత్రమే తీసుకోవాలి. దానికి అదనంగా ఎటువంటి వసూళ్లు ఉండకూడదని పునరుద్ఘాటించారు.

ఇసుక తవ్వకాలు, రవాణాను అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇసుక దొరకడం లేదన్న మాట ఎవరి నోటా వినిపించకూడదని సిఎం స్పష్టం చేశారు. రీచ్‌ల నుంచి ఇసుక తీసుకెళ్లిన ప్రతి వినియోగదారుడితో మాట్లాడి వారి అభిప్రాయాలను తీసుకోవాలని ఆదేశించారు. ఇందు కోసం వినియోగదారులకు ఫోన్లు చేసే ఐవీఆర్ఎస్‌ను రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్టీజీఎస్)తో అనుసంధానించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇసుకకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా మరిన్ని రీచ్‌లు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. మాన్యువల్, సెమీ మెకనైజ్డ్‌గా తవ్వకాలకు అవసరమైన అనుమతులు అన్నీ తీసుకోవాలన్నారు. ఇసుక రవాణా ఖర్చులు మరింత తగ్గించేలా చూడాలని సూచించారు. రవాణా ఖర్చు తగ్గించేందుకు ఏమి చేయాలో సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. వ్యక్తిగత వినియోగానికి ఇసుక అవసరమైన వారికి ఎటువంటి ఆంక్షలు, జాప్యం లేకుండా ఇసుక లభించేలా చూడాలన్నారు. పొరుగు రాష్ట్రాలకు ఇసుక అక్రమంగా తరలించకుండా అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద నిఘా కోసం తగిన సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.

# ప్రియాంక గాంధీ వాద్రా అనునేను..

>> సభలోకి అడుగుపెట్టారు. లోక్‌సభ ఖాళీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచిన ఎంపిలచేత స్పీకర్ఓం బిర్లా గురువారం ప్రమాణం చేయించారు. కేరళ సాంప్రదాయబద్ధం అయిన ధవళవర్ణంతెల్ల చీరెను ధరించి ప్రియాక ప్రమాణంచేసారు. ప్రమాణం చేస్తున్న సమయంలో ఒకచేత్తో రాజ్యాంగం పుస్తకాన్ని చేతపట్టుకుని మరీ ప్రమాణ పత్రం చదివారు. అనంతరం స్పీకర్‌కు నమస్కరించి లోక్‌సభ సెక్రటరీ జనరల్‌వద్దకువెళ్లి ప్రమాణపత్రంపై సంతకంచేసి కాపీతీసుకుని తన సీటువద్దకువెళ్లారు. వెళుతూనే అక్కడ ఉన్న పెద్దలందరి అభినందనలకు ప్రతినమస్కారంచేస్తూ తన సీటువద్దకు వెళ్లారు. అలాగే మహారాష్ట్ర నాందేడ్ స్థానంలో గెలిచిన కాంగ్రెస్ ఎంపి రవీంద్రచావన్‌చేత కూడా స్పీకర్ ప్రమాణం చేయించారు. ఆయన మరాఠిలో భగవంతునిపేరిట ప్రమాణంచేసారు. తన తండ్రి వసంతరావు చవాన్ మృతితో ఏర్పడిన ఖాళీని రవీంద్ర చవాన్ భర్తీచేసారు. కాగా ప్రియాంక ప్రత్యక్షరాజకీయాల్లోకి 2019లో వచ్చినప్పటికీ చట్టసభలకుపోటీచేయలేదు. కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శిగా నియమితులయిన ఐదేళ్ల తర్వాత ప్రియాంక ప్రజలప్రతినిధిగా లోక్‌సభలోప్రవేశించారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ప్రియాంక వయనాడ్ ఎంపిగా ఎన్నికయ్యారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమి నుంచి తేరుకోలేని కాంగ్రెస్‌కు ప్రియాంక విజయం కొంత ధీమా ఇచ్చింది. ఇపుడు గాంధీకుటుంబంలో క్రియాశీలకంగా ఉన్న ఈ ముగ్గురు ఆధ్వర్యంలో పార్టీ మళ్లీట్రాక్‌పైకి వస్తుందని అందరూ విశ్వసిస్తున్నారు. తననాయనమ్మ ఇందిరాగాంధీని పోలికలు అచ్చుగుద్దినట్లు ఉన్న ప్రియాంక పార్టీ విజయంకోసం నిరంతరం పనిచేస్తూనే ఉన్నారు. తన తల్లి, సోదరుడు రాహుల్‌లకోసం ఎన్నికల్లో విస్తృత ప్రచారంచేసారు. అంతకుముందురోజే వయనాడ్ ఎన్నికల అధికారులు ఆమెకు ఎంపిగా ఎన్నికైన ధృవపత్రం అందచేసారు.





గురువారం న్యూఢిల్లీలో పార్టీ నేత సిసోడియాతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న ఆప్ అధినేత కేజ్రీవాల్

# ఏసిబి వలలో భారీ తిమింగలం

>> పట్నంలలో ఏక కాలంలో ఈ సోదాలు నిర్వహించారు. అయితే మొత్తం ఐదు చోట్ల మురళికి సంబంధించిన ఇంటిలో నిర్వహించిన సోదాలలో 43 రకాల ఆదాయానికి మించి ఆస్తులను గుర్తించామని 2019 నుంచి 2022 సంవత్సరాల మధ్యలో మురళీ సంపాదించింది 35 ఎకరాల భూమి, ఐదు ఇళ్లు, రెండు కార్లు, 400 గ్రాముల బంగారం, సుమారు 30 కేజీల వెండితో పాటు విలువైన డాక్యుమెంట్లు, మరికొన్ని రకాల ఆస్తి పత్రాలను గుర్తించడం జరిగిందని అధికారులు వెల్లడించారు. దీని విలువ రూ.50 కోట్లు పైనే ఉంటుందని అంచనా వేశామని అయితే ఇంకా సోదాలు కొనసాగుతున్నాయని బ్యాంకు పత్రాలు, బ్యాంక్ లాకర్‌లలో దాచి పెట్టిన బంగారాన్ని ఇంకా స్వాధీనం చేసుకోవల్సి ఉందని వారు వెల్లడించారు. కాగా మురళి సొంత గ్రామం జలుమూరు మండలం లింగనాయుడుపేట గ్రామం కాగా గత కొన్నేళ్ల క్రితం తన అత్తవారు ఊరు అయిన దంత గ్రామంలో ఆయన స్థిరపడ్డారు. ఈయన గతంలో బుడితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నిషియన్‌గా పని చేస్తూ వైసీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి, మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్‌కు ప్రభుత్వ పిఎగా కొనసాగారు. అయితే గత కొంతంగా మురళిపై అవినీతి ఆరోపణలు తరచూ వస్తుండేవి. అయితే అప్పటి ప్రభుత్వం గొడుగు నీడలో మురళి వాటన్నింటిని తోసిపుచ్చి నెట్టుకొచ్చారు. ఇదిలా ఉండగా ఇంకా దర్యాప్తు కొనసాగుతుండడంలో ఇంకా మరెన్ని వివరాలు తెలియాల్సి ఉందని వారు తెలిపారు.

# 1750 కోట్ల లంచం

>> కలిసి సౌర విద్యుత్తు కొనుగోళ్లలో అదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. జగన్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోర్టులు 30 ఏళ్ల తర్వాత ప్రభుత్వానికి రావాలని రాజశేఖరరెడ్డి కోరుకుంటే ఆ వీలే లేకుండా జగన్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ముడుపులు తీసుకున్నారనడానికి, అదానీతో నేరుగా లంచాల గురించి మాట్లాడారు అనడానికి ఆధారాలు ఉన్నాయన్నారు. లంచాల కోసమే జగన్ ఈ ఒప్పందాలపై సంతకాలు పెట్టారని, అవినీతిపరుడు కాకపోతే ఆయన బిడ్డలపై ప్రమాణం చేయాలని డిమాండు చేశారు. అదానీ, జగన్ అంతర్జాతీయ స్థాయిలో దేశ పరువు తీశారని ఆవేదన వ్యక్తం చేశారు అదానీ, మోడీకి సిఎం చంద్రబాబు భయపడుతున్నారని అందుకే ఒక్క చర్య కూడా తీసుకోవడం లేదని విమర్శించారు. అదానీతో ఒప్పందం అక్రమం కాదా? అని ప్రశ్నించారు. అదానీ అవినీతిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండు చేస్తోందన్నారు. సెకితో ఒప్పందంలో అదానీఉన్నారనే ఎవరూ నోరుమెదపడంలేదని షర్మిల వ్యాఖ్యానించారు.

# సోరెన్ ప్రమాణం

>> వ్యవస్థాపకుడు మాజీ సిఎం తన తండ్రి అయిన శిబుసోరెన్ ఆశీస్సులు తీసుకున్నారు. బర్హెయిత్‌స్థానంనుంచి తన సమీప ప్రత్యర్థి గామ్లియేల్ హెంబ్రోమ్‌పై 39,791 ఓట్ల మెజారిటీతో ఆయన గెలిచిన సంగతి తెలిసిందే. ఇటీవల రెండు విడతలుగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో జెఎంఎం కూటమి భారీ విజయం సాధించింది. 81 స్థానాలున్న అసెంబ్లీలో 56 స్థానాలను గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి 24 నియోజకవర్గాల్లో మాత్రమే విజయం సాధించింది. ఇదిలా ఉంటే గురువారం కేవలం హేమంత్‌సోరెన్ ఒక్కరే ప్రమాణంచేసారు. అసెంబ్లీలో బల నిరూపణ తర్వాత కేబినెట్‌కూర్పు ఉంటుందని వెల్లడి అయింది. ఆవిధంగా గాంగ్వార్ సీఎం సోరెన్‌తో ప్రమాణంచేయించి వెళ్లిపోయారు. కాగా ఈ కార్యక్రమానికి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఇండియాకూటమి నాయకుడు రాహుల్ గాంధీ, పశ్చిమబెంగాల్‌సీఎం మమతా బెనర్జీ, మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ ఆయనసతీమణి సునీతా కేజ్రీవాల్, పంజాబ్‌సిఎం భగవంత్‌మాన్, ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్, సమాజ్‌వాది అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్, సోరెన్ సతీమణి కల్పనా సోరెన్ఇతర ఇండియాకూటమి నాయకులందరూ హాజరయ్యారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/11/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 756727
2nd Prize Rs.7000/- 38939
3rd Prize Rs.3500/-
01280 07588 10743 11167 16799
22426 36112 45009 56348 82591
4th Prize Rs.200/-
0812 1087 4002 5253 6220
6307 7409 8745 8844 9157
5th Prize Rs.100/-
0023 0385 0537 0664 2719
5474 5980 6121 6850 7995
6th Prize Rs.50/-
0014 1897 3406 5734 7484 8471
0172 2053 3599 5757 7503 8695
0333 2202 3652 5842 7695 8750
0519 2276 3726 6012 7714 8858
0578 2491 3883 6113 7783 9023
0771 2505 4021 6215 7894 9150
0860 2506 4209 6228 7911 9221
1101 2535 4278 6303 7933 9229
1356 2553 4380 6320 8051 9277
1378 2572 4526 6410 8133 9439
1380 2649 4533 6748 8157 9500
1400 2687 4546 6859 8183 9535
1462 2689 4682 6965 8251 9554
1696 2795 4695 7139 8323 9744
1701 2919 4946 7218 8405 9947
1740 3243 5661 7275 8454
1755 3287 5663 7305 8463

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 160709
2nd Prize Rs.7000/- 13981
3rd Prize Rs.3500/-
05213 05401 20727 30044 41311
54560 68887 84058 94078 97935
4th Prize Rs.200/-
2029 3144 4216 4704 6143
6363 7087 7979 8809 9290
5th Prize Rs.100/-
0153 0343 1388 1706 2861
3987 4438 7372 8145 8723
6th Prize Rs.50/-
0117 2503 4254 5745 7477 8951
0165 2555 4388 5931 7488 8952
0207 2937 4464 6083 7549 9246
0357 2972 4651 6157 7624 9252
0387 2998 4658 6355 7649 9256
0401 3127 4664 6385 7662 9264
0586 3252 4767 6691 7783 9269
0712 3413 4782 6761 7798 9271
0736 3468 5085 6781 7863 9382
0830 3746 5125 6916 7893 9478
0952 3835 5269 7073 8069 9482
1421 3929 5305 7179 8193 9553
1702 3959 5552 7185 8218 9570
2168 4045 5586 7202 8236 9997
2204 4108 5635 7239 8669 9999
2256 4196 5647 7279 8696
2286 4225 5714 7344 8761

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 185291
2nd Prize Rs.7000/- 18792
3rd Prize Rs.3500/-
02543 04474 05637 26255 31309
38518 42056 75623 86498 89759
4th Prize Rs.200/-
1332 1956 2562 3325 3701
5471 5928 7589 8437 9891
5th Prize Rs.100/-
1394 1988 2667 3183 3842
4311 5497 6679 6718 9285
6th Prize Rs.50/-
0083 1606 3164 4477 6485 8771
0122 1826 3206 4506 6554 9260
0216 1922 3331 4515 6592 9382
0257 2237 3519 5117 6673 9399
0558 2274 3741 5144 6685 9446
0560 2468 3793 5326 6818 9473
0676 2533 3827 5463 7283 9489
0719 2550 3914 5538 7437 9547
0831 2570 3942 5543 7451 9578
0870 2638 3943 5788 7563 9705
0911 2733 4056 5932 7708 9745
0934 2758 4126 6033 7891 9825
1048 2774 4256 6037 7918 9892
1106 2963 4313 6081 8292 9954
1137 2970 4366 6168 8476 9994
1379 2985 4371 6278 8542
1474 3032 4406 6287 8689

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 234876
2nd Prize Rs.7000/- 71626
3rd Prize Rs.3500/-
04148 05718 18178 45662 63287
73598 75884 84361 88865 99228
4th Prize Rs.200/-
0116 0162 2905 2948 4154
7007 7027 7241 7295 8983
5th Prize Rs.100/-
2783 5090 5850 6596 7223
8418 8814 9079 9124 9331
6th Prize Rs.50/-
0068 2289 4151 5635 6970 9159
0174 2443 4174 5651 7019 9172
0302 2536 4205 5712 7129 9282
0527 2545 4254 5783 7168 9293
0560 2567 4514 5883 7271 9340
0703 2616 4528 5956 7297 9341
1066 2674 4796 6139 7543 9408
1248 2884 4834 6155 7775 9471
1283 3073 4854 6242 7806 9483
1285 3103 4866 6246 7936 9488
1384 3345 4995 6357 8055 9579
1389 3411 5293 6469 8073 9640
1491 3858 5296 6533 8670 9658
1749 3862 5346 6725 8703 9741
1893 3898 5374 6770 8754 9955
2098 3980 5472 6938 8771
2162 4091 5542 6941 9076

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 372304
2nd Prize Rs.7000/- 71371
3rd Prize Rs.3500/-
13009 46398 52184 54023 59868
61205 66103 83844 95605 96406
4th Prize Rs.200/-
1949 2441 2853 2857 4755
5271 6016 6959 9225 9961
5th Prize Rs.100/-
0280 2249 2891 2939 3277
4299 5588 6748 8090 9769
6th Prize Rs.50/-
0415 1965 3409 5164 6869 8912
0429 2004 3479 5332 7045 9024
0462 2048 3507 5435 7089 9058
0564 2087 3511 5529 7215 9265
0755 2174 3768 5549 7274 9375
0930 2193 3782 5557 7322 9376
1022 2266 3853 5574 8075 9398
1081 2367 3910 5868 8087 9418
1143 2370 3919 6110 8115 9438
1206 2417 4088 6207 8281 9498
1386 2633 4097 6287 8319 9759
1500 2852 4266 6480 8591 9797
1549 2874 4467 6489 8643 9858
1686 2988 4627 6608 8683 9915
1756 3219 4631 6646 8696 9942
1793 3276 4670 6692 8794
1867 3345 5061 6719 8857

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 891228
2nd Prize Rs.7000/- 11740
3rd Prize Rs.3500/-
00533 07002 07969 25632 37159
42494 57281 59746 62817 80439
4th Prize Rs.200/-
0491 0518 2177 4490 5668
6485 6499 7780 7856 8476
5th Prize Rs.100/-
0457 2835 4140 4389 4409
5782 6240 7277 7460 8594
6th Prize Rs.50/-
0068 1688 3169 4776 6273 8165
0187 1705 3242 4777 6286 8306
0238 1720 3396 4863 6446 8418
0297 1812 3689 4878 6885 8422
0298 1866 3883 4925 7018 8645
0477 1964 4111 5055 7205 8664
0599 2019 4148 5397 7389 8766
0616 2064 4169 5534 7395 8988
0710 2084 4199 5598 7456 9211
0747 2186 4287 5730 7598 9388
0765 2251 4299 5741 7720 9556
0783 2413 4385 5744 7752 9603
0828 2430 4479 5952 7928 9640
1235 2541 4530 6107 7975 9806
1630 2595 4611 6114 7993 9930
1643 2819 4633 6153 8145
1647 2842 4676 6233 8156

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 739788
2nd Prize Rs.7000/- 82950
3rd Prize Rs.3500/-
01061 04160 04351 11846 32768
41938 44879 46338 64200 94681
4th Prize Rs.200/-
0701 1749 3050 4923 5638
5808 6175 7286 7518 8602
5th Prize Rs.100/-
1348 2059 2099 3754 4116
4611 6015 8526 8937 9516
6th Prize Rs.50/-
0135 2228 3894 5262 6728 8599
0377 2255 3937 5266 6844 8686
0668 2771 4003 5280 6967 8720
0711 2805 4183 5446 6988 8782
0868 2816 4296 5745 7037 8868
0957 2984 4385 5828 7109 9019
1172 2995 4525 5855 7226 9021
1312 3001 4530 5866 7305 9256
1386 3294 4843 5888 7318 9292
1440 3359 4856 6077 7424 9324
1494 3367 5014 6097 7570 9487
1551 3520 5021 6132 7638 9546
1673 3692 5026 6228 7940 9616
1755 3749 5103 6329 8075 9708
1799 3791 5109 6392 8187 9973
1818 3817 5128 6397 8264
1887 3869 5134 6506 8486

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 532722
2nd Prize Rs.7000/- 63307
3rd Prize Rs.3500/-
00091 32450 48236 52398 52602
69995 81964 84637 88485 92653
4th Prize Rs.200/-
0165 0289 1527 1880 2328
2908 3329 3332 7558 7994
5th Prize Rs.100/-
0188 3104 3388 5881 6628
7273 8863 9041 9282 9746
6th Prize Rs.50/-
0123 1711 3185 5078 6564 8319
0302 1820 3347 5080 6719 8346
0394 1915 3532 5163 6737 8471
0728 1992 3582 5205 6796 8720
0810 2064 3770 5260 6816 8750
0875 2162 3900 5364 6996 8765
0975 2170 3941 5405 7353 8793
1061 2171 4002 5477 7360 8887
1082 2320 4173 5520 7544 9010
1114 2536 4220 5568 7548 9044
1214 2583 4459 5680 7644 9091
1232 2680 4500 5964 7755 9260
1438 2828 4665 5970 7763 9420
1457 2941 4762 5995 7789 9729
1484 3023 4842 6119 7835 9857
1581 3088 4999 6161 7877
1584 3178 5062 6324 7926

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 434443
2nd Prize Rs.7000/- 72478
3rd Prize Rs.3500/-
08361 19294 25796 27869 33032
33714 51067 59724 70954 98456
4th Prize Rs.200/-
0185 4079 4324 6714 7014
8179 8366 8415 8893 9083
5th Prize Rs.100/-
1952 3547 4965 5696 5791
7854 7995 8647 9689 9797
6th Prize Rs.50/-
0089 1126 2763 4534 6564 8631
0104 1204 3014 4586 6691 8702
0225 1351 3037 4784 6809 8760
0234 1436 3116 4831 6987 9080
0337 1484 3129 4974 7118 9096
0572 1520 3188 4989 7145 9155
0592 1556 3387 5250 7456 9233
0626 1608 3528 5496 7479 9441
0636 1867 3687 5550 7855 9668
0706 1883 3744 5590 7894 9700
0712 2065 3748 5619 8112 9748
0837 2210 3815 5874 8140 9836
0877 2389 3871 5930 8165 9891
0911 2433 3970 6010 8236 9920
0974 2618 4131 6070 8247 9935
1007 2661 4139 6146 8569
1117 2758 4158 6222 8570

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 576559
2nd Prize Rs.7000/- 73584
3rd Prize Rs.3500/-
04722 08641 28804 31990 34134
35053 59265 77810 92933 99323
4th Prize Rs.200/-
0096 0124 4002 5236 5948
6160 7897 8106 8685 9212
5th Prize Rs.100/-
0533 0585 0668 2856 5090
5388 5690 5954 6522 8409
6th Prize Rs.50/-
0104 2847 4589 5876 7444 8301
0206 3182 4662 5890 7445 8371
0594 3204 4663 5956 7472 8547
0663 3251 4704 5979 7510 8550
1255 3537 4809 6190 7643 8696
1557 3590 4845 6282 7671 8803
1588 3697 4858 6286 7723 9058
1843 3711 4915 6375 7856 9078
1922 3813 5129 6405 7886 9111
1937 4021 5189 6438 7971 9285
2085 4066 5411 6541 8018 9287
2203 4157 5521 6635 8069 9427
2388 4243 5547 6794 8150 9858
2479 4257 5602 6836 8177 9887
2558 4277 5677 6947 8207 9938
2665 4332 5792 7173 8258
2684 4509 5846 7274 8275

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 657590
2nd Prize Rs.7000/- 79693
3rd Prize Rs.3500/-
13262 24226 35310 46253 46763
57892 79205 79727 81708 92863
4th Prize Rs.200/-
1336 2271 3550 5219 6293
7432 8017 8311 9210 9585
5th Prize Rs.100/-
0947 1466 2082 2626 3040
5035 7347 7392 8383 9413
6th Prize Rs.50/-
0050 2024 3680 5408 6509 8263
0075 2053 3751 5420 6594 8291
0579 2103 3768 5451 6601 8382
0632 2214 3897 5456 6628 8437
0715 2550 3919 5477 6937 8451
0992 2815 4114 5603 7044 8455
1119 3015 4152 5686 7067 8511
1216 3017 4384 5745 7108 8829
1375 3107 4421 5790 7209 8907
1390 3209 4441 5791 7275 9139
1571 3277 4483 6007 7369 9238
1652 3298 4800 6079 7877 9308
1744 3376 4829 6155 8014 9416
1798 3449 4953 6156 8047 9680
1855 3572 5297 6260 8109 9948
1887 3630 5359 6342 8195
2015 3660 5400 6408 8208

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 523719
2nd Prize Rs.7000/- 45808
3rd Prize Rs.3500/-
12798 23275 34655 45629 56406
67337 78512 78978 89481 91807
4th Prize Rs.200/-
1895 2870 3894 4269 6056
7053 7291 8283 8483 8830
5th Prize Rs.100/-
0752 1548 2539 3964 5436
5555 5825 7214 7666 8732
6th Prize Rs.50/-
0006 1110 3467 5060 6972 8587
0008 1358 3480 5197 7034 8633
0022 1431 3577 5487 7105 8653
0108 1565 3653 5736 7213 8850
0126 1655 3781 5993 7259 8855
0136 1901 3809 6036 7263 8929
0169 1960 3864 6040 7501 9027
0229 2068 4041 6049 7655 9223
0248 2155 4281 6093 7659 9342
0352 2216 4541 6124 7796 9413
0367 2460 4619 6546 7950 9535
0431 2854 4665 6596 7965 9641
0650 2859 4713 6762 8001 9749
0675 3047 4804 6863 8043 9752
0688 3059 4809 6883 8134 9787
0695 3357 5009 6889 8163
0868 3390 5042 6944 8428

# 15 లక్షల మంది మృత్యువాత

>> పంట కోతలను తగులబెట్టడంతో గాలి కాలుష్యం ఎక్కువగా సంభవిస్తుంది. ఈ వాయు కాలుష్యం కారణంతో ప్రపంచవ్యాప్తంగా ఏటా 15 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2000, 2019 మధ్య ఈ కార్చిచ్చు గాలి కాలుష్యంతో ఏటా 4,50,000 మంది గుండెజబ్బులతో, శ్వాస సంబంధిత సమస్యలతో మరో 2,20,000 మంది మృత్యువాతపడ్డారు. అయితే ఈ మరణాల్లో 90 శాతం పేద, మధ్యతరహా ఆదాయంఉండే దేశాల్లోనే చోటుచేసుకుంటున్నాయి. ఒక్క ఆఫ్రికాలోనే 40 శాతం మరణాలు నమోదయ్యాయి. చైనా, కాంగో, భారత్, ఇండోనేషియా, నైజీరియాలలో అత్యధిక మరణాలు సంభవించిన దేశాలు. రానున్న రోజుల్లో ఈ మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కోర్టు తీర్పు వచ్చినా అమలు చేయరా?

>> నియామకాల కోసం రీ-మెయిన్స్‌ను నిర్వహించాలని 2018 గ్రూప్-1 పరీక్ష అవకతవక బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తాము చేయని తప్పుకు ఎందుకు శిక్ష అనుభవించాలని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాల మూలంగా ప్రతిభ ఉన్న ఎంతో మంది నిరుద్యోగులం నష్టపోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమాలు, అవకతవకల మూలంగా లబ్ధి పొందిన అభ్యర్థులు గత 28 నెలలుగా దర్జాగా ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. పైగా వారిలో కొందరు .. కొందరు మంత్రుల దగ్గర ఓఎస్‌డీలుగా కూడా కొనసాగుతున్నారని బాధితులు చెబుతున్నారు. మంత్రుల దగ్గర ఓఎస్‌డీలుగా ఉంటున్నవారు.. తాము ప్రతిభ మూలంగానే గ్రూప్-1కి ఎంపిక అయ్యాయమని.. ఎటువంటి అవకతవకలు జరగలేదని.. వారి ఉద్యోగాలను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపికైన వారిలో ఐఐటీల్లో చదివిన వారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల నుంచి వచ్చిన వారు ఉన్నారని.. కానీ కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే ఎదురుచూస్తూ.. కోచింగ్ తీసుకుని మరీ సిద్ధమైనట్టు బాధితులు చెబుతున్నారు. ప్రతిపక్షంలో ఉండగా తమకు న్యాయం చేస్తామని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేరుగా జోక్యం చేసుకొని మెయిన్స్ పరీక్షలను తిరిగి నిర్వహించేలాగా చూడాలని కోరుతున్నారు. ప్రక్రియ మొత్తం సవ్యంగా జరిగితే మొదటి సారి నిర్వహించిన ఎవల్యుయేషన్‌లో అర్హత సాధించిన వారిలో రెండోసారి ఎవల్యుయేషన్ చేసినప్పుడు 202 మంది అభ్యర్థులు ఎలా మారిపోయారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. అందుకే ప్రభుత్వం వెంటనే మెయిన్స్ పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**గ్రూప్-1 నోటిఫికేషన్ జరిగిన తీరు..**

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 169 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం 2018 డిసెంబర్ 31న నోటిఫికేషన్ నంబర్ 27-2018ను ఎపిపిఎస్సీ జారీ చేసింది. తరువాత పోస్టులను 167కి కుదించారు. గ్రూప్-1 పోస్టుల కోసం రాష్ట్రంలో 1,14,473 మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. వారికి మే 26, 2019లో ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించగా దరఖాస్తు చేసుకున్న వారిలో 59,205 మంది పరీక్షకి హాజరయ్యారు. నవంబర్ 1, 2019లో ప్రిలిమ్స్ ఫలితాలను ప్రకటించగా.. 8351 మంది మెయిన్స్‌కి అర్హత సాధించినట్టు ఎపిపిఎస్సీ ప్రకటించింది. కీలో తప్పులను ఉన్నాయని అభ్యర్థులు కోర్టుకి వెళ్లడంతో మొదట అర్హత సాధించిన వారితోపాటు మరో 1327 మందికి అవకాశం కల్పించారు. దీంతో మెయిన్స్‌కి 9678 మంది అర్హత సాధించారు. వారిలో మెయిన్స్ పరీక్షలకి 6807 మంది హాజరయ్యారు. వారికి డిజిటల్ ఎవల్యూషన్ నిర్వహించి ఓరల్ ఇంటర్వ్యూలకి 326 మంది ఎంపికైనట్టు ఏప్రిల్ 28, 2021న ఎపిపిఎస్సీ ప్రకటించింది. వారికి జూన్ 17 నుంచి జులై 9 వరకు ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్టు జూన్ 2న కమిషన్ ప్రకటించింది. అయితే ఎపిపిఎస్సీ నోటిఫికేషన్‌లో డిజిటల్ ఎవల్యూయేషన్ చేస్తామని చెప్పలేదని.. మాన్యువల్‌గానే ఎవల్యూయేషన్ చేయాలని అభ్యర్థులు కోర్టుకెళ్లడంతో ఇంటర్వ్యూలను 4 వారాలపాటు నిలుపుదల చేయాలని ఏపీ హైకోర్టు జూన్ 16, 2021న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తరువాత డిజిటల్ ఎవల్యూషన్ కరెక్టుగా లేదని.. 3 నెలల్లో మాన్యువల్ ఎవల్యూయేషన్ చేయాలని అక్టోబరు 1, 2021న హైకోర్టు తీర్పునిచ్చింది. ఇదే సమయంలో ఇంటర్వ్యూల్లో ఎంపికైన అభ్యర్థులకి ఫైనల్ తీర్పుకి అనుగుణంగా అపాయింట్‌మెంట్లను ఇవ్వాలని కోర్టు సూచించింది. దీంతో 2021 డిసెంబరు నుంచి 2022 ఫిబ్రవరి మధ్యలో ఒకసారి మాన్యువల్ ఎవల్యూషన్ చేసి.. మార్చి, ఏప్రిల్ 2022లో మరోసారి మాన్యువల్ ఎవల్యూషన్ చేసి మే 26, 2022న 325 మంది ఇంటర్వ్యూలకి ఎంపికైనట్టు కమిషన్ ప్రకటించింది. అయితే ఇందులో డిజిటల్ ఎవల్యూషన్‌లో ఇంటర్వ్యూలకి సెలెక్ట్ అయిన అభ్యర్థుల్లో 62 శాతం మంది అంటే 202 మంది మాన్యువల్ ఎవల్యూషన్‌లో ఇంటర్వ్యూలకి సెలెక్ట్ కాలేదు. 325 మందికి జూన్ 15 నుంచి 29 వరకు ఓరల్ ఇంటర్వ్యూలను నిర్వహించి జులై 5, 2022న 163 పోస్టులకి తుది ఫలితాలను ప్రకటించారు. అనంతరం జులై 28, 2022న 30 మందికి డిప్యూటీ కలెక్టర్లుగా అపాయింట్‌మెంట్స్ ఇస్తూ ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 558ని జారీ చేసింది. అనంతరం ఈ ఏడాది మార్చి 13న హైకోర్టు .. ఎపిపిఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ ఎవల్యూషన్‌లో అవకతవకలు జరిగాయని, రూల్ 3(9)ను వయలేట్ చేశారని కాబట్టి తిరిగి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను తిరిగి నిర్వహించాలని.. అభ్యర్థులకి చదువుకోవడానికి కనీసం 2 నెలల సమయం ఇవ్వాలని సూచిస్తూ.. మొత్తం ప్రక్రియను 6 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించింది. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం డివిజన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు వెలువడి 8 నెలలు పూర్తయిన నేపథ్యంలో తిరిగి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని అభ్యర్థులు ప్రస్తుత ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
త్రయోదశి ఉ.8.40
స్వాతి ఉ.10.17
వర్జ్యం సా.4.25-6.10
దు.ఉ.8.42-9.27, 2) మ.12.26-1.11
శుభసమయం: ఉ.9.30-10.15, సా.6.20-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంటుంది. రాజకీయ నాయకులతో స్నేహాలు మరింతగా బలడతాయి.

**వృషభం :** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటుచేసుకుంటాయి.

**మిథునం:** గృహం లేక గృహోపకరణాల మరమ్మత్తులను సాగిస్తారు. సకుటుంబంగా శుభకార్యాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** మీ మాటను అందరూ గౌరవిస్తారు. అయితే ఒక వర్గంతో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి.

**సింహం:** న్యాయనిపుణులతో సలహాలను, సంప్రదింపులను సాగిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది.

**కన్య :** వాహనం కొనుగోలు సూచన. కొత్త విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాసను కనబరుస్తారు.

**తుల :** డాక్యుమెంట్స్‌లో జరిగే మార్పులు మీకు అనుకూలంగా పరిణమిస్తాయి. బంధువుల కలయిక.

**వృశ్చికం:** గతంలో ఆగిన నిర్మాణపు పనులు ప్రారంభిస్తారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వలన లబ్ధిపొందుతారు.

**ధనుస్సు:** తనఖాలు, మొండిబాకీలు వంటి ఆర్థిక అంశాలపైన దృష్టిని సారిస్తారు. శుభవార్తలు వింటారు.

**మకరం:** కొంతపురోభివృద్ధిని కనబరుస్తారు. సంతానంలో వచ్చే మంచి మార్పులు మానసిక సంతోషానికి కారణం అవుతాయి.

**కుంభం :** వరవతిని, వలుకుబడి ఉపయోగించి పనులు చక్కదిద్దుకుంటారు. వ్యాపారాలు లాభిస్తాయి.

**మీనం :** నడుపుతున్న వ్యాపారాలకు అనుబంధ సంస్థలను స్థాపించాలనే ఉన్నతమైన ఆలోచనలు చోటుచేసుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

29-11Pg3exHMNWJQET.qxd:29-11Pg3exHMNWJQET.qxd 1/1/02 6:53 AM Page 1



# 'కల్తీ' నెయ్యి సూత్రధారులెవరు?

## - లోతుగా దర్యాప్తుచేస్తున్నా పాత్రధారులకే చిక్కులు!

## - టిటిడి మార్కెటింగ్ విభాగంలో లోపాలు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల తిరుపతి దేవస్థానానికి లడ్డూల తయారీకి అవసరమైన స్వచ్ఛమైన ఆవునెయ్యిసరఫరా చేయడానికి గత రెండున్నరేళ్ళలో టెండర్లు దక్కించుకున్న సంస్థలు,కాంట్రాక్టర్‌లకు వత్తాసుపలికిన టిటిడి పెద్దలు ఎవరు, అధికారులెవరు?అనే కోణంలో ఇప్పుడు సిబిఐ సిట్ దర్యాప్తు మొదలైంది. రోజువారీగా తిరుమలకు నాలుగు ట్యాంకర్లు నెయ్యి సరఫరా జరుగుతుంది. ఏటా 500టన్నుల నెయ్యి వినియోగం అవసరమవుతుంది. 2018 జులై నెలనుండి 2024 మేనెల వరకు టిటిడికి నెయ్యిసరఫరాకు కర్నాటక నందిని డైరీతో బాటు ఒరిస్సా,గుజరాత్‌లోని డైరీ నుండి నెయ్యి ట్యాంకర్లు సరఫరా జరిగాయి. 2022వ సంవత్సరం నుండి నెయ్యిసరఫరాకు కర్నాటక నందిని డైరీని అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి మినహాయించింది. స్వచ్ఛమైన ఏగ్రేడ్ నెయ్యిసరఫరా చేయలేకపోతోందనే కారణంతో టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు ఏకంగా తమిళనాడు దిండిగల్‌లోని ఏఆర్ డైరీ,నెల్లూరుజిల్లా నాయుడుపేటలోని వైష్ణవి డైరీల తోబాటు మరో ముగ్గురు కాంట్రాక్టర్లు రోజువారీగా టిటిడికి అవసరమైన నెయ్యిసరఫరాకు టెండర్లు దక్కించుకున్నారు. ఇలా నెయ్యిసరఫరా చేసే కాంట్రాక్టర్లు పంపిన ట్యాంకర్లను తొలుత తిరుమలలోని మార్కెటింగ్ గోడౌన్ ప్రాంగణంలో ఉన్న ల్యాబ్‌లో తనిఖీ చేస్తారు. ఇందులో ఆరోగ్యఅధికారితోబాటు అనాలసిస్ట్ కీలకం. అయితే నెయ్యినాణ్యత లేదని గతంలోనే పోటుకార్మికులు అనేక దఫాలుగా టిటిడి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనే విమర్శలు ఇప్పుడు గుప్పుమంటోంది. ఏకంగా 2021వ సంవత్సరం నుండి 2024 మేనెల వరకు నాణ్యతలేని కల్తీనెయ్యి సరఫరా జరిగినా ఎందుకు ప్రశ్నించలేకపోవడం. పైగా వచ్చిన ట్యాంకర్ల నెయ్యిని తిరుమలలోని నెయ్యిట్యాంకర్లలో నిల్వచేయడం జరిగిపోయింది. గతంలోనే లడ్డూల నాణ్యతలేదని భక్తులు ఫిర్యాదులు కోకొల్లలు. కనీసం స్పందన లేని అధికారులు గత మూడునెలలుగా కల్తీనెయ్యి బాగోతం వెలుగుచూడటంతో కల్తీనెయ్యి పాపానికి అసలు కారకులు,సూత్రధారులు ఎవరనేది ఇప్పుడు సిబిఐ సిట్ అధికారులు తేల్చాల్సి వుంది. కార్మికులుగా పనిచేసిన నెయ్యిట్యాంకర్ల డ్రైవర్లను విచారణ చేయడం, పోటు కార్మికుల నుండి సమాచారం రాబట్టడం కాదని, అసలు ఆ సంస్థలకు టెండర్‌లు అప్పగించింది ఎవరు?కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తులెవరనేది ఇప్పుడు సిట్ అధికారులు వెల్లడించాల్సిన ప్రధాన అంశం. సూత్రధారులను వదలి పాత్రధారులను విచారణ చేయడం ఎంతవరకు కల్తీ వెలుగుచూస్తుందనేది టిటిడిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏకంగా వడ్డీకాసుల వెంకన్న ఖజానాకు గండికొట్టిన పెద్దలను పట్టుకోగలరా?అనే సంశయం వ్యక్తమవుతోంది. దేవుని ప్రసాదాల తయారీకి అనాదికాలంనుండి వినియోగిస్తున్న ఆవునెయ్యిలో కొంతకాలంగా పందికొవ్వు, గొడ్డుకొవ్వునూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు ఏం చెబుతారనేది ఉత్కంఠగా మారింది. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు ఎంతో విశ్వాసంతో దేవుని దర్శనం చేసుకుంటారని, తిరిగి వెళ్ళేటపుడు అంతే పవిత్రంగా స్వామివారి లడ్డూప్రసాదాలను తీసుకెళతారనేది భక్తుల నమ్మకం. అంతటి పవిత్రంగా లడ్డూలను కలుషితంచేసిన పాపం పై మరీ ఎవరి పాత్ర ఏంటనేది, కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంతో ఎంతమందిని దోషులుగా తేల్చి శిక్ష వేయనున్నారనేది మాత్రం ఆసక్తికర విషయంగా మారింది.

కల్తీనెయ్యి వస్తున్నా మార్కెటింగ్ విభాగం అధికారులుగానీ, తిరుమలలో పోటు అధికారులు, కార్మికులుగానీ చివరకు తిరుమలేశుని నైవేద్యప్రసాదాల తయారీని ముందుగానే పరీక్షించే ల్యాబ్ అధికారులుగానీ ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు సందేహాలకు తావిస్తోంది.

కల్తీనెయ్యి ఉదంతంలో టిటిడి అధికారులు పోలీసు కేసుల వరకు వెళ్ళకపోవడం కొసమెరుపు.

# తిరుపతి సమాచారం

## నేత్రదర్శనంలో వెంకన్న ఆశీస్సులు

### - తిరుమల సంస్కరణలతో భక్తులకు మెరుగైన సేవలు

### - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**తిరుమల,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం నేత్రదర్శనంలో దర్శించుకోవడం జీవితంలో మరచిపోలేని అనుభూతి అని, స్వామివారి ఆశీస్సులు లభించాయని రాష్ట్రదేవాదాయశాఖమంత్రి ఆనంరామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే తిరుమలలో సంస్కరణలు అమలుకావడంతో భక్తులకు సంతృప్తికరమైన, మెరుగైన సేవలందుతున్నాయన్నారు. రోజువారీగా 80వేలమంది భక్తులు దర్శనం చేసుకుని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ అభిప్రాయాలను కూడా భక్తులు ఫిర్యాదుల పుస్తకంలో అన్నీ బావున్నాయని రాస్తున్నారన్నారు. టిటిడి అధికారులు భక్తులందరికీ అభిప్రాయాలు పరిగణనలోనికి తీసుకుని మరింత మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. తిరుమలలో మఠాలు అక్రమాలపై, అవినీతిపై టిటిడి ధర్మకర్తలమండలి చర్యలు తీసుకుందని, మఠాలపై ఖచ్చితంగా యాక్షన్‌ప్లాన్ అమలుచేస్తామన్నారు. స్వామివారి లడ్డూప్రసాదాలతోబాటు అన్నప్రసాదాల నాణ్యత పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలకనుగుణంగా తిరుమలలో మరిన్ని మెరుగైన సేవలందను న్నాయన్నారు. గురువారం ఉదయం రాష్ట్రమంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, వాసంశెట్టి సుభాష్ తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అనంతరం దేవుని తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలి

### - శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 28ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి సినీనటుడు అజయ్‌రత్నం, మాజీమంత్రి పీతల సుజాత, కన్నడనటి రచితారామ్, తెలంగాణా ఎంఎల్‌ఎ గడ్డం వినోద్ విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవాలయాల్లో మెరుగైన మార్పులు

### - పద్మావతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం పూర్వజన్మ సుకృతం : మంత్రి ఆనం

**తిరుపతి,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని దేవాలయాల్లో మెరుగైన మార్పులు చేపడుతున్నామని, భక్తులకు సంతృప్తికర సేవలు, దర్శనం కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్రదేవాదాయమంత్రి ఆనంరామనారాయాణరెడ్డి అన్నారు. తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం కలగడం తన తల్లిదండ్రులిచ్చిన పూర్వజన్మసుకృతమని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం టిటిడి తిరుచానూరులో అన్ని వసతులు కల్పించిందన్నారు. రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ,సస్యశ్యామలంగా అభివృద్ధిచెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. పట్టువస్త్రాలతో అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్న మంత్రి ఆనంకు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

## నేడు దత్తాత్రేయ బృందావనం శుద్ధి

**తిరుపతి,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలో కొలువైన దత్తాత్రేయస్వామి మందిరంలో నేడు బృందావనార్చన సేవ జరుగుతుంది. ఉదయం 9.30గంటలకు భక్తులు పాల్గొని మందిరం శుద్ధిచేసే మహాయజ్ఞంలో పాల్గోనాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ కోరారు.

భక్తులు దత్తాత్రేయస్వామి బృందావనం దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. వివరాలకు 9908973699 నంబర్‌కు సంప్రదించాలని ప్రసాద్ కోరారు.

## మహాత్మా జ్యోతిబా పూలే సమాజానికి అందించిన సేవలు ఎనలేనివి

### - సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్



**విజయవాడ,,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన,స్త్రీ విద్యను ప్రోత్సహించడం వంటి పలు సామాజిక అంశాల్లో మహాత్మా జ్యోతి బా పూలే అందించిన సేవలు ఎనలేనివని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.జ్యోతిబా పూలే వర్ధంతిని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర సచివాలయం మొదటి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు,అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో జ్యోతిబా పూలే చేసిన కృషి ఎనలేనిదని అన్నారు.పూలే బాల్య వివాహాలను వ్యతిరేకించారని వితంతు పునర్వివాహాలు చేసుకునే హక్కును సమర్ధించారని పేర్కొన్నారు.ఆనాడు సమాజంలో సాంఘిక సమానత్వాన్ని ప్రోత్సహించేందుకు,అట్టడుగు వర్గాలను ఐక్యం చేసేందుకు మరియు కుల వ్యవస్థ కారణంగా ఏర్పడిన సామాజిక ఆర్థిక అసమానతలను తిప్పికొట్టేందుకు 1873లో"సత్యశోధక్ సమాజ్"(సత్యం అన్వేషకుల సంఘం") అనే సంస్కరణ సమాజాన్ని మహాత్మా జ్యోతిబా పూలే స్థాపించారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఈసందర్భంగా గుర్తు చేశారు. అదే విధంగా మత విద్వేశాలు ద్వారా ఎంత మోసానికి గురవుతున్నారో బడుగు వర్గాలకు తెలియజేసేందుకు "తృతీయరత్న"వంటి నాటకాలు,పలు కవితలను జ్యోతిబా పూలే వ్రాసారని అన్నారు.అంతేగాక ఆయన వ్రాసిన"గులాంగిరి" వంటి గ్రంధాలు ఆనాటి సమకాలీన సమాజపు పోకడలకు అద్దం పట్టాయని పేర్కొన్నారు.వితంతువులు,అనాధ మహిళలు, శిశువులకు జ్యోతిబా పూలే ప్రత్యేకంగా శరణాలయాలు స్థాపించారని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.

## విజయబాబుకు రూ.50 వేల జరిమానా విధించిన హైకోర్టు

### సోషల్ మీడియా కేసులపై ఆయన పిల్‌ను కొట్టివేసిన న్యాయస్థానం




ఎపి హైకోర్టు, ఇన్‌సెట్ పి.విజయబాబు

**విజయవాడ,.నవంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అధికారభాషాసంఘం మాజీ అధ్యక్షుడు,న్యాయవాది.ఎ ాత్రికే యుడు పి. విజయబాబుపై ఏపీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.రూ. 50వేలు జరిమానా విధించింది హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక మాధ్యమాల్లో అభిప్రాయాలను వెల్లడించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటుందంటూ విజయబాబు ఏపీ హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసారు. తప్పుడు అభియోగాలతో సామాజిక కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు.ఈ కేసు విచారణ సందర్భంలో ఇటీవల ఏపీ హైకోర్టు ఆయనపై మండిపడింది.ఇతరులపై అనుచిత వ్యాఖ్యలు చేసేవారిపై కేసులు నమోదు చేస్తే తప్పేమిటంటూ ప్రశ్నించింది.ఇటువంటి పిటిషన్‌లు వేస్తే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించింది.గురువారం ఈ పిల్‌ను హైకోర్టు విచారించింది. విజయబాబు పిటిషన్ రాజకీయ ఉద్దేశంతో విజయబాబు పిటిషన్ వేశారని హైకోర్టు ఆగ్రహం. నెల రోజుల్లో రూ. 50వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు లీగల్ సర్వీస్ అథారిటీలో రూ.50వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.ఈ సందర్భంగా ప్రజాప్రయోజన వ్యాజ్యం ఉద్దేశాలను విజయబాబు విస్మరించారని పిటిషనర్‌ను న్యాయస్థానం హెచ్చరించింది. కిరాయి మూకలుగా పనిచేస్తూ సోషల్ మీడియాను దుర్వినియోగపరుస్తున్నవారిపై చర్యలు తీసుకోవల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది.

## దివంగత నారా రామ్మూర్తి నాయుడుకు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నివాళి



**చంద్రగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు దివంగత మాజీ ఎంఎల్‌ఏ నారా రామ్మూర్తి నాయుడు సంతాప సభలో ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలు, నాయకులు, బంధుమిత్రులు పెద్దఎత్తున హాజరై పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నారావారిపల్లిలో గురువారం దివంగత మాజీ ఎంఎల్‌ఏ నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలను కుమారులు నారా రోహిత్, నారా గిరీష్ హైందవ సంప్రదాయాలతో పూర్తి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన వారిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నారా రోహిత్, నారా గిరీష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమ రాజు, హోం మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఇతర మంత్రులు అనగాని సత్యప్రసాద్, జనార్ధన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి, ఎస్.సవిత, వాసంశెటి సుభాష్, మాజీ కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరీ, ఎంఎల్‌సిలు సిపాయి సుబ్రమణ్యం, కంచర్ల శ్రీకాంత్, ఎంఎల్‌ఏలు పులివర్తి నాని, అమర్‌నాద్ రెడ్డి, నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి, కె.మురళీమోహన్, ఆదిమూలం, భానుప్రకాష్, గురజాల జగన్మోహన్ రెడ్డి, వి.ఎం.థామస్, బొజ్జల సుధీర్ రెడ్డి, షాజన్ భాషా, దూళిపాళ్ళ నరేంద్ర, నెలవల విజయశ్రీ, కె.శ్రీనివాసులు, శాప్ రాష్ట్ర చైర్మన్ ఎ.రవి నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మాజీ మంత్రివర్యులు నిమ్మ కాయల చిన్నరాజప్ప, ఉమా మహేశ్వరావు, మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న, రాజసింహులు (దొరబాబు), మాజీ ఎంఎల్‌ఏలు సి.కె. జయ చంద్ర రెడ్డి (సి.కె.బాబు), ఏఎస్ మనోహర్, సుగుణమ్మ, నెలవల సుబ్రమణ్యం, టిడిపి కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి, యాదవ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ నరశింహ యాదవ్, టిడిపి చంద్రగిరి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, మీడియా కోఆర్డినేటర్ శ్రీదర్‌వర్మ, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సింగు సుధ,

మొక్కల కుమార్ రాజా రెడ్డి, ఏజి పల్లి బాల, హేమాంబరధరావు, వీరంగారి రమేష్ రెడ్డి, డాలర్స్ దివాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వాసు, టిడిపి నాయకురాలు పుష్పావతి, బిజెపి శాంతారెడ్డి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు నివాళులర్పించారు.

## ఎంపి పిఎ రాఘవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

**పులివెందుల, నవంబరు 28, ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కడప కోర్టు కొట్టివేసింది. వర్రా రవీంద్రనాథ్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, తదితరులు అసభ్య పదజాలంతో తిట్టడంతో పాటు చంపుతామని బెదిరించారని, సింహాద్రిపురానికి చెందిన హరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 8న పులివెందుల పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అలాగే అసభ్య పోస్టుల వ్యవహారానికి సంబంధించి వివిధ ప్రాంతాల్లో నమోదైన కేసులను కూడా ఈ కేసుకు అనుసంధానం చేశారు. ఈ కేసులో అరెస్టైన వైఎస్‌ఆర్‌సీపీ సోషియల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి ఇచ్చిన వాంగ్మూలం మేరకు రాఘవరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వైఎస్ షర్మిళ, వైఎస్ సునీత, వైఎస్ విజయమ్మలపై సామాజిక మాధ్యమాలలో అసభ్యకరమైన పోస్టులు తనతో రాఘవరెడ్డి పెట్టించాడని, వర్రా అరెస్టు సందర్భంగా తెలపడంతో ఈనెల 16న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డికి పులివెందుల డీఎస్పీ మురళినాయక్ సెర్చ్ వారెంట్ జారీ చేశారు. అయితే గత 16 రోజులుగా రాఘవరెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అజ్ఞాతంలో ఉన్న రాఘవరెడ్డి తన తరపున న్యాయవాదిచే కడప కోర్టులో ముందస్తు బెయిల్‌కోసం పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం విచారణకు వచ్చిన ఈ పిటిషన్‌ను కడప కోర్టు కొట్టివేసింది. ఇప్పటికీ రాఘవరెడ్డి అజ్ఞాతంలో ఉన్నారు. కడప కోర్టు పిటిషన్ కొట్టి వేయడంతో హైకోర్టులో ముందస్తు బెయిల్ దాఖలు చేసే అవకాశం ఉంది.

### మొండితోక సోదరులపై కేసులో పూర్తి వివరాలు సమర్పించండి: హైకోర్టు

**విజయవాడ నవంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత , నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబును అంతమొందించేందుకు కుట్రపన్ని వాహనంపై రాళ్ల దాడి చేసిన ఘటనలో వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఆయన తమ్ముడు ,ఎంఎల్‌సీ అరుణ్‌కుమార్ వారి అనుచరుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావుపై నమోదు చేసిక కేసులో పూర్తి వివరాలు సమర్పించాలని నందిగామ పోలీసులను హైకోర్టు ఆదేశించింది.

విచారణను డిసెంబరు 4 కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ ఈ ఉత్తర్వులిచ్చారు. 2022 నవంబరు 4న ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నందిగామలో పర్యటించగా ఆయన వాహనంపై రాళ్లదాడి జరిగింది. ఈ వ్యవహారంపై పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం మొండితోక సోదరులు తాజాగా హైకోర్టులో పిటిషన్ వేశారు.

## పర్యాటక కేంద్రంగా నిడదవోలు: మంత్రి కందుల దుర్గేష్



**సచివాలయం,నవంబర్ 28,ప్రభాతవార్త :** అందమైన నిడదవోలు కు పర్యాటక సోగసును అద్ది అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీరి ్చదిద్ది తనదైన ముద్ర వేయాలని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.ఒకవైపు రాష్ట్రాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా మారుస్తూ మరోవైపు తనను ఎమ్మెల్యేగా గెలిపించి,మంత్రినిచేసిన నిడదవోలు ప్రజల కోసం జీవితాంతం గురు ్తుండేలా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నారు.నూతన పర్యాటక పాలసీ పురుగుపోసుకున్న నేపధ్యంలో కేంద్రప్రభుత్వ పథకాల నిధుల సహాకారంతో ప్రముఖ మహిమాన్విత అధ్యాత్మిక క్షేత్రం శ్రీకోట సత్తెమ్మ దేవాలయం,స్థానికంగా ఉన్న గోదావరి కాల్వ,చారిత్రాత్మక హేవలాక్ బ్రిడ్జి,కడియం నర్సరీ ప్రాంతాలను సర్క్యూట్ గా చేసి నిడదవోలు కేంద్రంగా టెంపుల్,ఏకో,కెనాల్ టూరిజం అభివృద్ధి చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ప్రతే ్యకదృష్టి సారించారు.మండల పరిధిలోని తిమ్మరాజుపాలెంలో అలరారుతున్న ప్రముఖ మహిమాన్విత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకోట సత్తెమ్మ దేవాలయాన్ని టెంపుల్ టూరిజంలో భాగంగా అభివృద్ధి చేసేందుకు మంత్రి దుర్గేష్ చర్యలు తీసుకుంటున్నారు.లక్షలాది భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచి శంఖుచక్ర గధ అభయహస ్త యజో ్ఞపవీతధారిణిగా ఏ క ే శి ల ా స్వయంభూవిగ్రహంతో అలరారుతున్న త్రిశక్తి స్వరూపిణి కోట సత్తెమ్మ తల్లి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు.విజ్జేశ్వరం గుండా గోదావరి నుంచి వచ్చే ప్రధాన కాల్వను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది అందమైన టూరిజం స్పాట్‌గా చేసేందుకు మంత్రి నిర్ణయించారు.కాల్వలో బోటు షికారు చేయనున్నారు.తద్వారా ప్రజలు కాల్వ ఒడ్డున ఆహ్లాదంగా గడిపేలా,సేదతీరేలా తీరి ్చదిద్దనున్నారు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**

రికవరీ ఆఫీసర్ కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

**ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు**

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

**RP/738/2017 in OA/642/2016**

(1) కెనరా బ్యాంక్, ద్వారకానగర్, విశాఖపట్నం వర్సెస్ శ్రీ ఆది సాయి ఇంజనీరింగ్ వర్క్స్ మరియు ఇతరులు మధ్యనున్న ఓ.ఏ. నెం.642/2016నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 04.10.2017 తేదిన జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడినది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.79,57,967/- (అక్షరాల డెబ్బై తొమ్మిది లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల అరవై ఏడు రూపాయలు) తో వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి. నెం.738/2017 సందలి తీర్మానములు అమలు పరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) శ్రీ ఆది సాయి ఇంజనీరింగ్ వర్క్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి ఎస్. అపర్ణ, ఎస్.నెం 5/3, బుచ్చయ్యపేట, విశాఖపట్నం జిల్లా.

(CD-2) శ్రీమతి ఎస్. అపర్ణ, భర్త: ఎస్ బాలాజీ రాజు, హెచ్.నెం 5-16-49, రెడ్డి తుంగ్లాం, సాయిబాబా గుడి దగ్గర, తుంగ్లాం, విశాఖపట్నం.

(CD-3) శ్రీ ఎస్. బాలాజీ రాజు, హెచ్.నెం 5-16-49, రెడ్డి తుంగ్లాం, సాయిబాబా గుడి దగ్గర, తుంగ్లాం, విశాఖపట్నం.

(3) తేది 31.03.2024 నాటికి బకాయి రూ. 2,05,43,734.60/- (తేది 31.03.2024 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించబడినది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించబడినది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించబడినది.

**బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 01.01.2025, సా॥ 4 గం.ల వరకు వేలం తేది: 03.01.2025**

| షెడ్యూలు | ఆస్తి విస్తీర్ణం | రిజర్వు ధర | ధరావత్తు సొమ్ము | బిడ్ పెంపుదల | వేలం సమయం* |
|---|---|---|---|---|---|
| షెడ్యూల్ | ఎ. 0.30 సెంట్లు ఖాళీ భూమి. | రూ. 9,00,000/- | రూ. 90,000/- | రూ. 10,000/- | ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు |

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణీ కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com లేదా https://drt.gov.in/ ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్./నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ద్వారకానగర్ బ్రాంచ్, విశాఖపట్నం వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0002424 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ఫ్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్, ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిస్టర్డు పోస్టు/స్పీడ్ పోస్టు/కొరియర్ ద్వారా 02.01.2025 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.9951764747), ఇ-మెయిల్ ఐడి:cb2424@canarabank.com వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

**షెడ్యూలు ఆస్తి వివరములు:**

షెడ్యూల్-ఎ: చోడవరం ఎస్‌ఆర్‌ఒ, డాక్యుమెంట్ నెం.2757/2015 తేది. 23.06.2015, ప్రకారం శ్రీమతి ఎస్.అపర్ణకు చెందిన ఆస్తి: విశాఖపట్నం జిల్లా, చోడవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, బుచ్చయ్యపేట మండలం, గున్నెంపూడి గ్రామం, ఎస్.నెం.5/3 నందు ఎ. 1.20 సెంట్లులో ఎ. 0.30 సెంట్లు లేదా 1452 చ॥గ॥ లేదా 1219.680 చ॥మీ॥ స్థలం. హద్దులు: తూర్పు: ఈ రోజు అమ్మకందారులు కొనుగోలుదారునికి అమ్మిన జిరాయితీ భూమి, పడమర: చిలుకమ్మ, భర్త: చలపరెడ్డి రాము భూమి, దక్షిణం: బూరికిమజీ గెడ్డ, ఉత్తరం: ఆర్ & బి రోడ్డు. Property location co-ordinates: 17.764361, 82.842417

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.18-11-2024న జారీచేయడమైనది)

సం/- బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II

29-11P▯g7exHMNWJQE.qxd:29-11P▯g7exHMNWJQE.qxd 1/1/02 7:04 AM Page 1



# చంద్రబాబు మాటలకే పరిమితం!

## - వరి ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

### - వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం



**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతుంది. కూటమి ప్రభుత్వం మెడలు వంచి హామీలను అమలు చేసేలా చేయాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంద్ది అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు ఇవ్వడం..అధికారంలోకి వచ్చాక కాలం వెళ్లదీయడం చంద్రబాబుకు అలవాటేనని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల హనీమూన్ పిరియడ్ ముగిసిందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్‌లో పండిన అరకొర పంటలకు కూడా మద్దతు ధర లభించని పరిస్థితి ఉందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వరి, వేరుశనగను కల్లాల్లో వేసుకుని దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉందన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా పంటకు మొలకలు కూడా వస్తున్నాయన్నారు. వ్యాపారులు, మిల్లర్లపై నియంత్రణ లేదని విమర్శించారు. ధరలను వ్యాపారులే నిర్ణయించే పరిస్థితి నెలకొందని తెలిపారు. పంటలకు మద్దతు ధర అని ఆర్భాటంగా ప్రకటించినా అందుకు తగ్గట్టు రైతుకు న్యాయం జరగడం లేదని చెప్పారు. వరి సాధారణ రకం క్వింటాల్ మద్దతు ధర రూ.2300, ఏ గ్రేడ్ రకం రూ.2320 అని ప్రకటించినా ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఫలితంగా రూ.1950 నుంచి రూ.2050కే అమ్ముకుంటున్న పరిస్థితి ఉందన్నారు. మొక్కజొన్న మద్దతు ధర రూ.2225 అని ప్రకటించినా తక్కువకే అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. అదే గత ఏడాది మొక్కజొన్న క్వింటాల్ ధర రూ.3 వేలు పలికిందని గుర్తు చేశారు. ఇక వేరుశనగ సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. క్వింటాల్‌కు మద్దతు ధర రూ.6783 ప్రకటించినా బస్తా కేవలం రూ.1800కే అమ్ముకుంటున్నారని తెలిపారు. వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 37 లక్షల మెట్రిక్ టన్నులు సేకరిస్తామని సాక్షాత్తూ సివిల్ సప్లయ్స్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారని, కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించినట్లు అనంత తెలిపారు. పైగా రైతులు తమ సెల్‌ఫోన్ ద్వారా వాట్సాప్‌లో ʹహాయ్ʹ అని చెబితే ధాన్యం కొంటామని గొప్పలు చెప్పుకున్నారని..క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి లేదన్నారు. రైతులు ధాన్యమంతా అమ్ముకున్నాక కొనుగోలు చేస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వ్యాపారస్తులకు మద్దతుగా ఉంటోందా? లేక రైతులకు మద్దతుగా ఉంటోందని అని అన్నారు. కేవలం ఆర్భాటాలు, ప్రచారానికి మాత్రమే మద్దతు ధరలు ఉన్నాయని మండిపడ్డారు. రైతులు కష్టాల్లో ఉంటే పట్టించుకునే ప్రజాప్రతినిధులు కరువయ్యారని అనంత మండిపడ్డారు. ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్లు వారి లోకంలో వాళ్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురంధరేశ్వరి తదితర నాయకులంతా నిత్యం వైఎస్ జగన్‌ను దూషించడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అధిక ధరలకు విక్రయిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా అధికంగా అమ్ముతున్నా అడిగే వారే కరువయ్యారని తెలిపారు. చివరకు పిచికారీ మందులపై కూడా లీటర్‌పై రూ.100 నుంచి రూ.500 అధికంగా అమ్ముతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు అందజేశామని, కానీ నేడు కూటమి ప్రభుత్వం జగన్‌పై ఉన్న అక్కసుతో ఆ కేంద్రాలను మూసివేసిందని మండిపడ్డారు. ధరల నియంత్రణ విషయంలో నిఘా పెట్టాల్సిన విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులు అక్రమార్జనకు పాల్పడుతున్నారని విమర్శించారు. అందువల్లే వ్యాపారులు ఇష్టారాజ్యంగా అమ్మకాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.

# బ్యాంకుల ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లకు బీమా!

విజయవాడ నవంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఉద్యోగులు పెన్షనర్లు, ఇతర వర్గాలకు ఉద్యోగ ఆరోగ్య బీమా పథకాన్ని జాతీయ బ్యాంకులు , బీమా కంపెనీల ద్వారా అమలు చేసే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తోంది. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఉద్యోగులు పెన్షనర్లు, ఇతర వర్గాలకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు ప్రభుత్వం వారికి ట్రస్టు ద్వారా కాకుండా ఎంపికచేసే కంపెనీల ద్వారా బీమా కల్పించే కొత్త ప్రతిపాదనపై ఆలోచన చేస్తోంది.. ఆరోగ్య బీమా కోసం ఉద్యోగులు, పెన్షనర్లు ప్రతినెలా చెల్లించే వాటాకు అదనంగా అంటే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోంది. బీమా సదుపాయం పొందేందుకు ఏడాదికి ఒక్కో ఉద్యోగి, పెన్షనర్ సుమారు రూ.7వేల వరకు చెల్లిస్తుంటారు. ఇదే సమంలో జాతీయ బ్యాంకుల్లో కొన్ని తమ వద్ద సేవింగ్ ఖాతాలు గల వారికి ప్రమాద, వైద్య బీమాలు అమలుచేస్తున్నాయి. ఉద్యోగుల పెన్షనర్ల వేతనాల చెల్లింపుల ఖాతాలను జాతీయ బ్యాంకుల్లోనే ఉండేలా చూస్తే బీమా ప్రీమియం తగ్గుతుందా? ప్రయోజనాలు ఎలా ఉంటాయన్నదానిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటికే రెండు బ్యాంకుల ప్రీమియం రూ.2500 మాత్రమే ఉన్నట్లు అధికారుల దృష్టికొచ్చింది. కేరళలో ఈ విధానం ఇప్పటికే అమల్లో ఉంది. ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ అధ్యక్షతన సచివాలయంలో బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ప్రభుత్వ ఉద్దేశాలను బ్యాంకులు, బీమా కంపెనీల వారికి అధికారులు వివరించారు. బీమా కవరేజీ ఏ స్థాయిలో ఉండాలి? ప్రస్తుతం ఏ రాష్ట్రాల్లో ఈ విధానం అమల్లో ఉందన్న దానిపై ఈ సమావేశంలో చర్చించారు. త్వరలో మరోసారి సమావేశం కానున్నారు. తక్కువ ప్రీమియంతో మెరుగైన బీమా సౌకర్యాన్ని కల్పించే బ్యాంకుల్లో వేతనాలు జమ చేయడం ద్వారా వాటిలో నగదు లావాదేవీలు పెరుగుతాయి.

దీనికి అనుగుణంగా ఆర్థిక ప్రయోజనాలు పొందాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు కలిపి 8.50 లక్షల మంది ఉన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్, ట్రస్టు ద్వారా ఏడాదికి సుమారు రూ.600 కోట్ల వరకు చికిత్సల నిమిత్తం చెల్లిస్తున్నారు.

# రాష్ట్రంలో నేటి నుంచి ర్యాంప్ సర్వే

**విజయవాడ నవంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పనితీరును మెరుగుపరచడం వాటి అభివృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంతో రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ ఈ నెల 29 నుంచి సర్వే నిర్వహిస్తున్నట్లు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుదర్శనబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 వరకు సర్వే చేస్తాం. ఈ ప్రక్రియను గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని ఇండస్ట్రియల్ పార్కులనూ సర్వే పరిధిలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ఎంఎస్ఎంఈల డేటా బేస్‌ను అభివృద్ధి చేయడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలపై వారికి అవగాహన కల్పించడం, మహిళలు, ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల నైపుణ్యాలను ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా అభివృద్ధి చేయడం, ఉద్యమ్, ఉద్యమ్ అసిస్ట్ పోర్టల్‌లో నమోద కాని ఎంఎస్ఎంఈలకు శిబిరాలు నిర్వహించడం రాష్ట్రంలో బిజినెస్ డెవలప్‌మెంట్ సర్వీస్ ప్రొవైడర్లను తయారు చేయడం, ప్రొక్యూర్‌మెంట్ అండ్ మార్కెటింగ్ సపోర్ట్ కార్యక్రమం, ట్రేడ్ రిసీవబుల్ అండ్ డిస్కౌంటింగ్ సిస్టం, రాష్ట్రంలోని ఎస్‌హెచ్‌జీ ఉమెన్ ఎంటర్‌ప్రైజెస్ సర్వే చేసి వాటిని ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌లోకి తీసుకురావడం. వాణిజ్య సేవా రంగంలోని అన్ని ఎంఎస్ఎంఈలను సర్వే చేసి డిజిటల్ ప్లాట్‌ఫాంలోకి తీసుకువచ్చి ఏపీ ఎంఎస్ఎంఈ వన్ పోర్టల్‌కు అనుసంధానిస్తామన్నారు. ఉద్యమ్, ఉద్యమ్ అసిస్ట్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఎంఎస్ఎంఈలకు అవగాహన కల్పిస్తాం. పరిశ్రమల శాఖ, ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లు సర్వేను పర్యవేక్షిస్తాయి. దీనికోసం ఎంఎస్ఎంఈ సర్వే అండ్ సపోర్ట్ పేరిట యాప్‌ను రూపొందించామన్నారు.

## టెన్త్ పరీక్ష ఫీజు గడువు డిసెంబరు 5 వరకు పొడిగింపు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి పరీక్ష ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించడానికి అవకాశం కల్పించిన నేపథ్యంలో.. గడువును మరోసారి పెంచారు. మొదట ఈ నెల 18 వరకు ఉన్న గడువును కాస్త.. 28 వరకు పొడిగించగా.. మరోసారి డిసెంబర్ 5 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఏ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకి 2025 మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకి సంబంధించిన ఫీజును ఈ నెల 18 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించడానికి మొదట అవకాశం కల్పించారు.

# 70 వేల కోట్ల నిధులతో రహదారుల రూపురేఖలు మారుస్తాం

### ఆర్ అండ్ బి మంత్రి టిడి జనార్ధన్ రెడ్డి

**రాజంపేట అర్బన్ ,నవంబర్ 28 ప్రభాతవార్త** కేంద్ర ,రాష్ట్ర ప్రాయోజిత కార్యక్రమాలతో కలిపి రాష్ట్రంలో రహదారులన్నింటికీ 70 వేల కోట్లతో మరమ్మత్తులు, అభివృద్ధి పనులు చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.గత జగన్ హయాంలో ఐదేళ్లలో కనీసం గుంతలు కూడా పూడ్చకుండా రాష్ట్రంలో వదిలివేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శించారు. గురువారం అన్నమయ్య, కడప జిల్లాల పరిధిలోని రాజంపేట, నందలూరు ,ఒంటిమిట్ట మండలాల్లో మంత్రి పర్యటించారు. గుంతలు పూడ్చే పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూపిపిపి మోడల్ లో రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారుల అభివృద్ధి కోసం మూడు వేల కోట్లు వెచ్చించనున్నామని తెలిపారు. అలాగే భారత్ మాల కార్యక్రమంలో భాగంగా రూ 28 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రాయోజిత కార్యక్రమాలతో కలిపి రాష్ట్రంలో రహదారులన్నింటికీ 70 వేల కోట్లతో మరమ్మత్తులు, అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారన్నారు.

ఆర్ అండ్ బి రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 860 కోట్ల వ్యయంతో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు రెడ్డి తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా గోతులు పడిన రహదారులకు మరమ్మతులు చేపట్టి గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.

అనంతరం రూ 4.9 లక్షలతో మల్లకాటి పల్లి నుండి బెస్తవారిపల్లి వరకు 11 కిలోమీటర్ల మేర చేపట్టిన రహదారుల మరమ్మతుల పనులను ప్రారంభించే ప్యాచ్ వర్క్ పనుల్లో మంత్రి పాల్గొన్నారు.

జరిగిందన్నారు. దశలవారీగా రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలందరికీ అందివ్వడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ,ఇన్చార్జి ఆర్ అండ్ బి ఎస్ఇ సహదేవరెడ్డి,కడప ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వర రెడ్డి,కడప ఆర్ అండ్ బి ఈ ఈ మాధవి,ఆర్డీవో ఇన్చార్జి వేంకటపతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి,రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబరు 1కి వాయిదా

>> చేశారు. కోర్టు తిరస్కరించడంతో వారం రోజులు సమయం కావాలంటూ దర్యాప్తు అధికారికి వాట్సాప్ ద్వారా సందేశం పంపించారు ఆర్జీవీ. అనంతరం ఈ నెల 25వ తేదీన విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు మరోసారి నోటీసులు పంపారు. అయితే దానికి కూడా హాజరు కాకపోగా అప్పటి నుంచి ఇప్పటి వరకూ పోలీసులకు కన్పించకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. నేతల పోలికలతో ఉన్న నటులతో ఓ పార్టీకి అనుకూలంగా సినిమాలు తీయడమే కాకుండా వాటి ప్రమోషన్ కోసం అప్పటి విపక్ష నేతలైన చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌లపై ఆర్జీవీ అనుచిత వ్యాఖ్యలు చేసారు.

# రాజ్యాంగ ఉల్లంఘన

>> కోసం పని చేస్తున్నారు. కంటిన్యూగా నాపై నిందలు వేస్తున్నారు. నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. నా ప్రతిష్టకు భంగం వాటిల్లేలా చేస్తున్నారు. వాస్తవాలు మరుగునపర్చి, పచ్చి అబద్ధాలు వండి వారుస్తున్నారు యూనిట్ పవర్ రూ.2.49కే కొనడం, ఐఎస్‌టీఎస్ మాఫీ.అవన్నీ దాచిపెట్టి, నాపై ఆరోపణలు చేస్తున్నారు.నా పేరు ప్రఖ్యాతలు నాశనం చేయాలని చూస్తున్నారు.అందుకే 48 గంటల సమయం ఇచ్చి, క్షమాపణ చెప్పాలని కోరుతాను. వారు ఆ పని చేయకపోతే, రూ.100 కోట్లకు పరువు నష్టం దావా వేస్తాను. విద్యా రంగంలో మార్పులు చేసి, చరిత్ర సృష్టించాం. మేము మంచి చేసాం,అది ప్రజలు గుర్తిస్తారన్నారు. ఈ సమావేశంలో తమ ప్రభుత్వం హయంలో జరిగిన అంశాలను జగన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.

**మహాత్మా జ్యోతిరావు పూలేకు మాజీ సీఎం జగన్ నివాళి**

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వైయస్ జగన్ నివాసంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయ ఇంఛార్జ్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్, మాజీ మంత్రులు జోగి రమేష్, విడదల రజిని, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అంకంరెడ్డి నారాయణమూర్తి పాల్గొన్నారు.

# సంక్షోభ హాస్టళ్లుగా మారిన సంక్షేమ హాస్టళ్లు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ఏలుబడిలో సంక్షేమ హాస్టళ్లన్నీ సంక్షోభ హాస్టళ్లుగా మారిపోయాయని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హోం, సోషల్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్, మున్సిపల్ ఇలా ముఖ్యమైన మంత్రిత్వ శాఖలన్ని సిఎం రేవంత్‌రెడ్డి దగ్గరే ఉంచుకున్నారని అన్నారు. పరిపాలన గాలికొదిలేసి మహారాష్ట్ర, ఢిల్లీ పర్యటనలతో టైం వెల్లదీస్తున్నారంటూ మండిపడ్డారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై హైకోర్టు మొట్టికాయలు వేస్తే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ గురుకుల పాఠశాలల్లో 51 మంది విద్యార్థులు చనిపోయారని, 23 మంది అభశుభం తెలియని విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. 10 మంది అనుమానాస్పద స్థితిలో మరణించారని, నలుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో, 14 మంది అనారోగ్యంతో చనిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 886 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయినట్లు తెలిపారు. రాష్ట్రంలో 38 గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదయ్యాయయన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి సోనియా కుటుంబానికి ఊడిగం చేసుకోవడమే తప్పితే పేద ప్రజల గురించి ఆలోచించే సోయిలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం యేడాది పాలన పూర్తయింది. ఇప్పటివరకు ముఖ్యమైన మంత్రిత్వ శాఖలన్నీ రేవంత్ రెడ్డి దగ్గరే ఉంచుకున్నారు. సంక్షేమ హాస్టళ్లలో ప్రతిపక్షాలు కుట్రచేసి పిల్లల్ని చంపేస్తున్నరంటూ మంత్రి సీతక్క మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల మీద నెపం నెట్టి రాజకీయ లబ్ధిపొందాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. పిల్లలు చనిపోయేంతవరకు వస్తుంటే ప్రభుత్వ ఇంటెలిజెన్స్ ఎక్కడికి పోయింద న్నారు. తెలంగాణ చరిత్రలో ఎన్నడు లేనంతగా సిఎం రేవంత్ సొంత జిల్లా నారాయణపేటలోని ఒక్క ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే మూడుసార్లు ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో కమలం లేదు.

# మరో 14 పోస్టాఫీసుల్లో పాస్‌పోర్టు స్లాట్ల కేంద్రాలు

### ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ శైలజ

**హైదరాబాద్ నవంబరు 28, ప్రభాతవార్త:** పాస్‌పోర్టు సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని 14 పోస్టఆఫీస్ సేవా కేంద్రాలలో స్లాట్‌లను పెంచబోతున్నట్లు ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ శైలజ అన్నారు. గురువారం హైదరా బాద్‌లోని చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కేంద్ర కార్యాల యంలో చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పివిఎస్.రెడ్డి అధ్యక్షతన పోస్ట్‌ఆఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రాలు, పోస్ ఆఫీస్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాల వద్ద వినియోగ దారుల సేవలను మెరుగుపర్చడానికి తెలంగాణ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి, చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ సంయుక్త సమావేశం జరిగింది.

ఈ విషయంలో అవగాహన కలిగించడంతో పాటు పోస్టఆఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రాల వద్ద సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రచార సామాగ్రిని ప్రదర్శిస్తా మన్నారు.

డాక్టర్ పివిఎస్.రెడ్డి మాట్లా డుతూ ఆధార్ విషయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 265 పోస్ట్ ఆఫీస్‌లలో ఆధార్ ఎన్‌రోల్‌వమెంట్ కేంద్రా లను పూర్తిస్థాయిలో పనిచేసేలా చేయడానికి యుఐడిఏఐ పేర్తి సహాయాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు.



సమావేశంలో పాల్గొన్న ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ శైలజ, చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తదితరులు

ఇందులో యుఐడిఏఐ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ ఆధ్వర్యంలో ఆపరేటర్ శిక్షణలో , గరిష్ట ఆపరేటర్ సర్టిఫికేట్‌కు భరోసా ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తున్నట్లు వివరించారు. 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు కేటగిరిలో పిల్లల నమోదు కోసం పెండింగ్‌లో ఉన్న ఆధార్ కవరేజ్‌ని, 5 నుంచి 7 సంవత్సరాలు, 15 నుంచి 17 సంవత్సరాల పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్‌లను హైలైట్ చేస్తూ, ఆంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక కేంద్రాలు, మాధ్యమిక పాఠశాలలు, జూనియర్ కళాశాలు పోస్టల్ క్యాంపులను నిర్వహించడంలో యుఐడిఏఐ సహాయం చేస్తుందన్నారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు ఈ అప్‌డేట్‌లను వేగవంతం చేయడానికి విస్తృ తంగా ప్రచారం చేయాలని సూచించారు.

# దేశంలో కులగణనను చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ

### ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జి, సిడబ్ల్యుసి సభ్యురాలు దీపాదాస్‌మున్షి

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** దేశంలో కుల గణనను చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జి, సిడబ్ల్యుసి సభ్యురాలు దీపాదాస్‌మున్షి అన్నారు. రాజ్యసభ మాజీసభ్యుడు వి.హను మంతరావు ఆధ్వర్యంలో గురువారం అంబర్‌పేట్ అలీ కేఫ్ చౌరస్తాలోని మహాత్మాజ్యోతిరావుఫూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దీపాదాస్‌మున్షి మాట్లాడుతూ కుల గణనతోనే అన్ని వర్గాలు అభివృద్ధి సాధ్యమన్నారు. మహాత్మా జ్యోతిరావుఫూలే, సావిత్రీబాయిఫూలే సామాజిక సంస్కరణలకు కృషి చేశారని గుర్తుచేశారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్నివర్గాల ప్రజల మధ్య వర్గవైషమ్యాలను రెచ్చగొడుతోందని విమర్శించారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లలో కెసిఆర్ ప్రభు త్వం చేయలేని ఉద్యోగాలు, ఉపాధికల్పన, రైతురుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం యేడాదిలోనే చేసి చూపించిందన్నారు. మాజీ ఎంపి వి.హను మంతరావు మాట్లాడుతూ ప్రభు త్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శం గా నిలుస్తుందని తెలిపారు.

బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడు తూ ఐదెక రాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో అంబర్‌పేట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి డాక్టర్ రోహిన్‌రెడ్డి, రాష్ట్ర ఫిషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, పిసిసి ప్రధాన కార్య దర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, బొల్లు కిషన్, పిసిసి కార్యదర్శులు లక్‌పతి యాదగిరిగౌడ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పులి జగన్, పుల్ల నారాయణ స్వామి, దిండి రాంబాబు, గరిగంటి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్, షేక్ జమీస్, కోటం అనిల్‌రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతిరావుఫూలే విగ్రహం వద్ద ఆయనకు నివాళులర్పిస్తున్న దీపాదాస్ మున్షి, మహేష్‌కుమార్‌గౌడ్, వి.హనుమంతరావు తదితరులు

## మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా పోరాడిన సంఘ సంస్కర్త

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వ హించారు. అందులో భాగంగా ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటిం చారు. జి. నిరంజన్ మాట్లాడుతూ.. జ్యోతి రావు పూలే అని, అంట రాని తనం మరియు కులవివక్ష నిర్మూలన కి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.

# నాచారంలో అతిపెద్ద హైపర్‌మార్ట్ వాల్యూజోన్

### లాంఛనంగా ప్రారంభించిన సినీనటుడు బాలకృష్ణ



నాచారంలో వాల్యూజోన్ హైపర్ మార్కెట్‌ను గురువారం జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సినీనటుడు బాలకృష్ణ తదితరులు

**హైదరాబాద్ (నాచారం), నవంబరు 28, ప్రభాత వార్త:** పటాన్‌చెరులో విజయం సాధించిన హైపర్ మార్ట్.. వాల్యూజోన్ గురువారం నాచారంలో ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమైంది. వాల్యూ జోన్ హైపర్‌మార్ట్ ఆలోచన పి.వెంకటే శ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు, దివంగంత పి.సత్యనారాయణది. మారుతున్న రిటైల్ ఫార్మాట్‌ను రూపొం దించాలనే లక్ష్యంతో ఇక్కడ ప్రారంభమైంది. ఫ్యాషన్, కిరాణ సరుకులు, ఫుట్‌వేర్, లగేజీ, ఫర్నిషింగ్, స్టేషనరీ, సాధారణ సరుకుల తోపాటు ఇందులో ప్రపంచ, భారతీయ బ్రాండ్లను వినియో గదారులకు అందించే లక్ష్యంతో ఇక్కడ అతిపెద్ద హైపర్ మార్ట్.. వాల్యూ జోను ప్రారంభించారు. వాల్యూజోన్‌ను ప్రారం భించిన అనంతరం నటుడు, రాజకీయ నాయ కుడు బాలకృష్ణ మాట్లా డుతూ వాల్యూ జోన్ కచ్చితంగా గొప్ప రిటైల్ ఫ్మారట్ అన్నారు. దీని ఉత్పత్తుల శ్రేణి, షాపింగ్ అనుభవం సాటిలేని రీతిలో హైదరాబాద్‌కు గర్వకారణంగా మారుతుందన్నారు. నాచారంలో రోజువారీ అన్ని అవసరాలు, ప్రత్యేక సందర్భాల కోసం వన్‌స్టాఫ్ ఫ్యామిలీ షాప్, ఫ్యాషన్, నిత్యావసర సరు కుల, సాధారణ వస్తువులపై 365 రోజులు అద్భుతమైన ఆఫర్లను అందిస్తుందన్నారు.

హైదరాబాద్ రిటైల్ ప్రపంచంలో ముందుం టుందన్నారు. వాల్యూజోన్ హైదరాబాద్‌లో బయట పలు ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. సాంకేతికంగా తెలుగువాళ్లు అంతా ఒక్కటే అన్నారు. అన్ని దేశాల్లో తెలుగువారు రాణిస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరికి అవసరమైన ప్రతి వస్తువు ఇక్కడ దొరుకుతుందన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణను చూసేందుకు భారీగా అభిమానులు తరలివవచ్చారు. ఎంబిబిఎస్ విద్యా ర్థులకు చేయూత నిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఈ సందర్భంగా బాలకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, ముత్యంరెడ్డి, భూపాల్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ లెక్చరర్ల సెలెక్టెడ్ అభ్యర్థుల జాబితా

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలకి సంబంధించి ఎంపికైన అభ్యర్థుల ఫలితాలను కమిషన్ గురువారం ప్రకటించింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం కమిషన్ నోటిఫికేషన్ నంబర్ 20-2022ను డిసెంబర్ 7, 2022న జారీ చేసింది.

29-11Pg5.qxd:29-11Pg5.qxd 1/1/02 5:46 AM Page 1





# ఇస్కాన్‌పై నిషేధానికి బంగ్లా హైకోర్టు తిరస్కృతి

## హిందూ మైనార్టీల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత

**ఢాకా,నవంబరు 28:** మైనార్టీలను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న ప్రభుత్వానిదేనని మానవహక్కుల ఉల్లంఘనలపైకఠిన చర్యలు తీసుకోవాలని బంగ్లాదేశ్ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అంతేకాకుండా ఇస్కాన్‌ను నిషేధిత సంస్థల్లో ప్రకటించాలన్న పిటిషన్‌ను కూడా కొట్టివేస్తూ నిషేధిత జాబితాలో ప్రకటించలేమని స్పష్టంచేసింది. అలాగే దేశంలో ఇస్కాన్ కార్యకలాపాలపై కూడా ఆంక్షలు విధించలేమని వెల్లడించింది. హిందూ పూజారి చిన్మయ కృష్ణదాస్‌ను దేశద్రోహ నేరం కింద అరెస్టు చేసిన కొద్దిరోజులకు ఇస్కాన్‌ను నిషేధించాలంటూ దాఖలుచేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేసింది. ఇందుకు సంబంధించి ఇస్కాన్ ప్రకటనలున్న కొన్ని దినపత్రికల ప్రకటనలను కూడా కోర్టుకు నివేదించారు. ఇస్కాన్ ఇటీవలి కార్యకలాపాలపై తీసుకున్న చర్యలేమిటని వివరించాలని అటార్నిజనరల్‌ను కోరింది. హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను ఈవారంలోనే అరెస్టు చేయడం, ఆయన్ను బహిష్కరించడం జరిగాయి. అయితే దాస్ అరెస్టు భారీ ఎత్తున ఉద్రిక్తతలకు దారితీసింది. న్యాయవాది సైఫుల్ ఇస్లామ్‌కూడా చనిపోయారు. హైకోర్టు విచారణ గురువారం ప్రారంభించగానే అటార్నిజనరల్ కార్యాలయం కోర్టు అడిగిన సమాచారాన్ని బెంచ్ న్యాయమూర్తులు జస్టిస్ ఫరాహ్ మహబూబ్, జస్టిస్ దేబాశిష్‌రాయ్‌చౌదరిలముందుంచారు. అదనపు అటార్నిజనరల్ అనీక్ ఆర్ హక్, డిప్యూటి అటార్నిజనరల్ అసద్ ఉద్దీన్‌లు మూడు వేరు వేరు కేసులు నమోదుచేసామని న్యాయవాది సైఫుల్ ఇస్లామ్ ఆలిఫ్, ఇస్కాన్ కార్యకలా పాలపైనా కేసులున్నాయని, 33 మంది నిందితులను అరెస్టుచేసినట్లు తెలిపారు.

శాంతిభద్రతలను పరిరక్షించడంలో మరింత జాగ్రత్తగాఉండాలని, బంగ్లాప్రజల ప్రాణాలు, ఆస్తులు కూడా పరిరక్షించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగాబంగ్లాదేశ్‌లో హిందూమైనార్టీలపై జరుగుతున్న దాడులు హింసపట్ల భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. బంగ్లా ప్రభుత్వం దేశంలోని హిందూమైనార్టీప్రజల ప్రాణ, ఆస్తులరక్షణకు చర్యలు తీసుకోవాలని బంగ్లా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. అంతేకాకుండా సుప్రీంకోర్టులో ఉనన ఒక ప్రత్యేక గ్రూప్ న్యాయవాదులు బంగ్లా ప్రభుత్వానికి ముందు రోజు లీగల్‌నోటీసు పంపించారు. ఇస్కాన్‌ను విప్లవ సంస్థగా గుర్తించి నిషేధించాలంటూ ప్రభుత్వానికి నోటీసులో వివరించారు. పదిమంది న్యాయవాదుల తరపున అల్‌మమున్ రస్సెల్ ఈ నోటీసు పంపించారు. న్యాయవాది ఇస్లామ్ హత్యకు సంబంధించిన బాధ్యులను ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్‌చేసారు. ఇస్కాన్ బంగ్లాదేశ్‌లో విప్లవసంస్థగా కార్యకలాపాలు సాగిస్తోందని నోటీసులో వివరించారు. బంగ్లాదేశీ మాజీ ఇంటెలి జెన్స్ అధికారుల పుస్తకాన్ని ప్రస్తావిస్తూ ఇస్కాన్ మతపరమైన కార్యకలాపాలను ప్రోత్సహిస్తోందని, విద్వేషాలను రెచ్చగొడుతోందని న్యాయవాది తననోటీసులో వివరించారు. సాంప్రదాయ హిందూ కుటుంబాలపై విద్వేషాలను మరింత రెచ్చగొడుతోందన్నారు. దిగువ స్థాయి హిందూ కులాలను బలవంతంగా ఇస్కాన్‌లోకి చేర్చుకుంటున్నదని ఆ నోటీసులో ఆరోపించారు. 2009 యాంటి టెర్రిజమ్ చట్టంపరిధిలో తక్షణ చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, ఐజిపిలు ఆదేశాలు జారీచేసారు.



# అతివిశ్వాసమే కాంగ్రెస్‌ను దారుణంగా దెబ్బతీసింది

## శివసేన సంచలన ఆరోపణలు

**ముంబై, నవంబరు 28:** మహారాష్ట్రలో కాంగ్రెస్ అతివిశ్వాసమే అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ) కూటమి ఓటమికి కారణమని మిత్రపక్షం శివసేన ఆరోపించింది. ఎంవిఎలో సీట్ల పంపకాలవిషయంలో కాంగ్రెస్ ప్రదర్శించిన వైఖరి.. కూటమి విజయావకాశాలను దెబ్బతీశాయని సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు శివసేన (యుబిటి) సీనియర్ నేత, మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రతిపక్ష నేత అంబాదాస్ దాన్వే మాట్లాడుతూ.. ఉద్ధవ్‌థాకరేను ముఖ్యమంత్రి అభ్యర్థిగా పేర్కొంటూ మహా వికాస్ అఘాడీ ఎన్నికలకు వెళ్లాల్సి ందని అన్నారు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత హర్యానా, జమ్మూ కాశ్మీర్‌లో మాదిరిగానే మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌కు మితిమీరిన ఆత్మవిశ్వాసం ఉంది. ఇదే ఫలితాల్లో ప్రతిబింబించింది. సీట్ల పంపకాల చర్చల సమయంలో కాంగ్రెస్ వైఖరి మమ్మల్ని బాధించింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉద్ధవ్‌ను ప్రకటించాల్సి ఉండేది. అలా చేయకపోవడం మా అవకాశాలను దెబ్బతీసింది. అలా చేసి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి' అని దాన్వే పేర్కొన్నారు. కాగా, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రకు సంబంధించిన 48 స్థానాల్లో మహా వికాష్ అఘాడి అత్యధికంగా 30 చోట్ల గెలుపొందింది. మిత్రపక్షాలతో పోలిస్తే కాంగ్రెస్ ఎక్కువగా 13 స్థానాల్లో గెలుపు సాధించింది. ఇదే జోష్ మీదున్న కాంగ్రెస్.. రాష్ట్ర ఎన్నికలకు ముందు సీట్ల భాగస్వామ్య చర్చల సమయంలో గట్టిగా బేరసారాలు చేసింది.

ఇది కూటమిలో ఘర్షణకు దారితీసింది.

చివరకు 103 స్థానాల్లో పోటీ చేసినా కేవలం 16 మాత్రమే గెలిచింది. 89 స్థానాల్లో పోటీ చేసిన శివసేన(యుబిటి) 20 స్థానాల్లో విజయం సాధించింది. మూడో మిత్రపక్షమైన శరద్‌పవార్ ఎన్సీపి 87 స్థానాల్లో పోటీచేసి 10 స్థానాల్లో గెలిచింది. మరోవైపు శనివారం వెల్లడైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి సారథ్యంలోని పాలక మహాయుతి కూటమి అఖండ విజయం సాధించిన విషయంవిదితమే. బిజెపి 132చోట్ల విజయ కేతనం ఎగురవేసి అతిపెద్ద పార్టీగా అవతరించింది. షిండే శివసేన 57స్థానాల్లో గెలుపొందగా.. అజిత్‌పవార్ ఎన్సీపి 41 చోట్ల విజయం సాధించింది.



# రైళ్లల్లో బ్లాంకెట్ ఉతుకు నెలకు ఒక్కసారే..

## కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 28:** రైల్వే ఎసిబోగీల్లో ప్రయాణీకుల కోసం రైల్వేశాఖ ఇచ్చే బ్లాంకెట్లను ఒకసారి ఉపయోగించిన తర్వాత శుభ్రంచేసి ఇస్తారనుకుంటే భ్రమ మాత్రమేనని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. బ్లాంకెట్లను నెలకు ఒకసారి మాత్రమే ఉతుకుతారని తేలింది. స్వయంగా కేంద్రరైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పార్లమెంటులో ఈ విషయాన్నివెల్లడించారు. ఈమేరకు కాంగ్రెస్ ఎంపి కుల్దీప్ ఇందోరా అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రయాణీకులకు సౌకర్యం, భద్రతలకే రైల్వే శాఖ పెద్దపీట వేస్తుందని కేంద్రమంత్రి వైష్ణవ్ వెల్లడించారు. ఏసీబోగీ ప్రయాణీకుల సౌకర్యంకోసం ప్రస్తుతం అందిస్తున్న బ్లాంకెట్లు తేలికగా సులభంగా ఉతికేందుకు వీలుగా తయారుచేసినవని మంత్రి చెప్పారు. వాడిన ప్రతిసారి వాటినిశుభ్రంచేసిమరోసారి ఉపయోగిస్తామని, కనీసం నెలకు ఒకసారి పూర్తిగా ఉతికిస్తామని వివరించారు. దీని కోసం రైల్వేశాఖ అధునాతన లాండ్రీ వ్యవస్థను అభివృద్ధిచేసిందనిమంత్రి వెల్లడించారు.

# అమెరికా ఉద్యోగుల్లో ఎలాన్ మస్క్ గుబులు!

## మూకుమ్మడి తొలగింపులపై అందరిలో ఆందోళన



**వాషింగ్టన్, నవంబరు 28:** అధ్యక్ష ఎన్నికల ప్రచారం నుంచి డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత అమెరికా రాజకీయాల్లో ఎలాన్ మస్క్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. ట్రంప్ నేతృత్వంలోని ఎఫిషియెన్సీ శాఖ బాధ్యతలు స్వీకరించనున్న ఆయన ఇప్పటికే తన విధులు నిర్వర్తించడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆయన చేసిన పోస్టు ఫెడరల్ ఉద్యోగుల్లో గుబులు రేపుతోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డిఒజిఇ) సంయుక్త సారథులుగా నియమించిన విషయం తెలిసిందే. ప్రస్తుత అమెరికా ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందని.. ప్రభుత్వ వ్యవస్థల్లో సమూల మార్పులే లక్ష్యంగా 'డోజ్' ప్రాజెక్టు రూపొందించామని అధికారులు పేర్కొన్నారు.

ఈ శాఖను సమర్థంగా ముందుకు తీసుకెళ్లి ప్రభుత్వ వ్యవస్థలో మస్క్, వివేక్ మార్పులు తెస్తారని తాను ఆశిస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. యేటా ప్రభుత్వం ఖర్చు చేస్తున్న 6.5 ట్రిలియన్ డాలర్లలో దుబారా, అవినీతిని అరికడతామన్నారు. సమాఖ్య సంస్థలను పునర్నిర్మించి మస్క్, వివేక్ తన పాలనకు మార్గం సిద్ధం చేస్తారని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో వృథా ఖర్చులకు కత్తెర వేయాలని వారిరువుని ఆదేశించారు.

బాధ్యతలు స్వీకరించకముందే మస్క్ ఆ పని మొదలుపెట్టారు. ఫేక్ జాబ్స్ అంటూ వ్యాఖ్యలు చేసిన ఆయన.. మూకుమ్మడి తొలగింపులకు పిలుపు నిచ్చారు. పర్యావరణ సంబంధిత విభాగాల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారి పేర్లు, వారి వివరాలతో ఉన్న పోస్టును షేర్ చేశారు. ఫెంటాసిల్ హ్యాండిల్‌లో తొలుత ఆ వివరాలు పోస్టు అయ్యాయి. దాంతో ఆ సిబ్బంది నెగెటివ్ కామెంట్లు ఎదుర్కొంటున్నారు. చివరకు ఒక తన సోషల్ మీడియా ఖాతాను డిలీట్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఉద్యోగులను భయపెట్టేందుకే మస్క్ ఈ తరహా వ్యూహాలను అమలు చేసేందుకు సిద్ధమతున్నారని ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు ఎవెరెట్ కెల్లె ఆరోపించారు. ఇది మస్క్‌కు అలవాటైన మార్గమంటూ వ్యాఖ్యలు చేశారు. పొమ్మనలేక పొగబెట్టడం లేక నెక్ట్స్ మీరే అనే రీతిలో బెదరించడమే ఇక్కడ కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో ఓ కార్యక్రమంలో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తున్నదని దుయ్యబట్టారు. దొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వస్తే దాదాపు రూ. 168 లక్షల కోట్లు ఆదా చేయొచ్చని అన్నారు. దీనికోసం ట్రంప్ ప్రభుత్వం సమర్థత విభాగం కృషి చేస్తుందని మస్క్‌పేర్కొన్నారు. ఇప్పుడు ఆయన చర్యలు కూడా అందుకు అనుగుణంగానే కనిపిస్తున్నా యనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# సుప్రీం జడ్జిలకు విమానంలో వింత అనుభవం

## కేసు విచారణలో వెల్లడించిన జస్టిస్ విశ్వనాథన్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కెవి విశ్వనాథన్, జస్టిస్ సూర్యకాంత్‌లకు ఇటీవల ఒక విమానప్రయాణంలో ఊహించని అనుభవం ఎదురైంది. ఒక జడ్జికుమారుడి పెళ్లికి హాజరైన కోయంబత్తూరు నుంచి ఢిల్లీ తిరిగి వచ్చేందుకు వారు విమానం ఎక్కారు. అయితే అదే విమానంలో ఇద్దరు మందు బాబులు కూడా ఉండటం ఆ న్యాయమూర్తులను తీవ్ర అసౌకర్యానికి గురిచేసింది. వారు విమానం ఎక్కింది ఆదివారం రాత్రికాగా మరుటిరోజు సోమవారం సుప్రీంకోర్టులో విచారణకు చాలాకేసులున్నాయి. దాంతో ఆ ఇద్దరు జడ్జిలు తమ ఐప్యాడ్లలో వివిధకేసులకు సంబంధించి సన్నద్ధం కావాలని భావించారు. కోయంబత్తూరు నుంచి ఢిల్లీకి మూడుగంటలప్రయాణం కాగా ఈ సమయంకేసులగురించి సన్నదమయ్యేందుకు ఉపయోగించాలని భావించారు. అయితే అదే విమానంలో ఇద్దరు మందుబాబులు మద్యం మత్తులో రచ్చచేసారు. ఒక మందుబాబు టాయిలెట్‌లోదూరితలుపేసుకున్నాడు. అరగంట నుంచి ఇతరప్రయాణీకులు తలుపులు తెరవాలని చెపుతున్నా ఆతడు లోపలే ఉండిపోయాడు. మరో మందుబాబు టాయిలెట్‌బయట వాంతి చేసుకోవడం ప్రారంభించాడు. జడ్జిలతోసహా ఆ సీన్లు చూసినవారికి వాంతి వచ్చినంత పనయింది. చివరికి ఎలాగోలా టాయిలెట్‌తలుపు తెరిస్తే మద్యం మత్తులో ఉన్న వ్యక్తి గుర్రుపెడుతూ నిద్రపోతున్నాడు. విమాన సిబ్బంది ఆ మందుబాబును టాయిలెట్‌నుంచి బయటికి తీసుకువచ్చారు. ఇదంతా సుప్రీంకోర్టు జడ్జిలు జస్టిస్ కెవివిశ్వనాథన్, జస్టిస్ సూర్యకాంత్‌ల కళ్లఎదుటే జరిగింది. ఈ అనుభవాన్ని జస్టిస్ విశ్వనాథన్ స్వయంగా సుప్రీంకోర్టులో ఒక కేసు విచారణ సందర్భంలో వెల్లడించారు. ఈ కేసు కూడా విమానంలో ఒక మందుబాబు వికృత చర్యకు సంబంధించినదే. గతంలో న్యూయార్క్ నుంచి ఢిల్లీ వస్తున్న విమానంలో ఓ ప్రయాణీకుడు వృద్ధురాలిపట్ల అనుచితంగా ప్రవర్తించాడు. మద్యం మత్తులో ఆవృద్ధురాలిపై మూత్ర విసర్జనచేసాడు. ఈ ఘటనపట్ల ఆ వృద్ధురాలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. రెండేళ్ల కిందట దాఖలయిన ఈ పిటిషన్‌పై తాజా విచారణ సందర్భంగా జస్టిస్ విశ్వనాథన్ విమానంలో తమ అనుభవాన్ని వివరించారు.

# కీవ్‌కు మరింత ఆయుధ సాయం



## జో బైడెన్ కీలక నిర్ణయం

**వాషింగ్టన్, నవంబర్ 28:** రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలోనే అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కీవ్‌కు మరింత ఆయుధ సాయం అందించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని రోజుల్లో అధికార పీఠం నుంచి వైదొలుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈ మేరకు అమెరికా అధికారిక వర్గాలు అక్కడి మీడియాకు పేర్కొన్నాయి. ఉక్రెయిన్ కోసం దాదాపు 725 మిలియన్ డాలర్ల విలువ చేసే ఆయుధాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆ ప్యాకేజీలో ల్యాండ్ మైన్స్, డ్రోన్లు, స్టింగర్ క్షిపణులతో పాటు హై మొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్స్‌ను అందించనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అందులో క్లస్టర్ ఆయుధాలు సైతం ఉంటాయని వెల్లడించారు. అధ్యక్షుడు బైడెన్ జనవరిలో పదవీవిరమణ చేయనున్నారు. దీనికి ముందే ఉక్రెయిన్‌ను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనున్నట్లు అక్కడి సీనియర్ అధికారి వెల్లడించారు. ఇదిలా ఉండగా ప్రెసిడెన్షియల్ డ్రాడౌన్ అథారిటీ అని పిలిచే అధికార ఆయుధ నిల్వల కేంద్రంలో ఆయుధాలను ఇటీవల కాలంలో బైడెన్ ఎక్కువగా వినియోగించినట్లు తెలుస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో అమెరికా మిత్ర దేశాలకు సాయం చేసేందుకు పిడిఎలోనే ఆయుధాలను నిల్వ చేస్తారు.

మరోవైపు అమెరికా దశాబ్దాలుగా ల్యాండ్‌మైన్స్ తయారీని ఆపేసినట్లు ప్రకటిస్తూ వస్తోంది. అయితే ఉక్రెయిన్‌కు అందించేవి ఇప్పటికే తమ ఆయుధాగారాల్లో ఉన్న నిల్వలని అగ్రరాజ్యం వెల్లడిస్తుంది. సాధారణంగా యుద్ధం ముగిసిన తర్వాత మందుపాతరలు భూమిలో నుంచి తొలగించకపోతే వేల సంఖ్యలో ప్రజలు చనిపోవడమో అవయవాలు కోల్పోవడమో జరుగుతుంది.

కానీ ప్రస్తుతం అందిస్తున్న ల్యాండ్ మైన్స్ వాటంతటవే నిర్వీర్యం అయ్యేలా టైమ్ సెట్ చేసుకొనేలా తయారుచేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వీటిల్లో బ్యాటరీ ఆధారంగా నాలుగు గంటలనుంచి రెండు వారాల వరకు మాత్రమే ఇవి యాక్టివ్‌గా ఉంటాయని పేర్కొంది. ఆ తర్వాత బ్యాటరీ జీవితకాలం ముగిసి వాటంతటవే నిర్వీర్యమైపోతాయట.

# మోడీని హత్యచేస్తామంటూ మహిళ బెదరింపుకాల్

**ముంబయి,నవంబరు 28:** ప్రముఖులను చంపేస్తామంటూ ఈమధ్యకాలంలో బెదిరింపు కాల్స్ ఎక్కువవస్తున్నాయి.ప్రత్యేకించి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్‌రూమ్‌కు ఈ కాల్స్ మరింత పెరిగాయి. ఈసారి ఏకంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీనే హత్యచేస్తామంటూ బెదిరింపు కాల్‌వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్‌చేస్తున్నట్లు ఒక మహిళ ముంబయి పోలీసులకు ఫోన్‌చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. దీనితో పోలీసులు అప్రమత్తం అయ్యారు. గురువారం ఉదయం ముంబయి పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఈఫోన్‌కాల్‌వచ్చింది. హత్యకు ఒక ఆయుధం కూడా సిద్ధంచేసుకున్నట్లు తెలిపింది. అప్రమత్తం అయిన పోలీసులు వెంటనే దర్యాప్తుచేపట్టారు. ఫోన్‌కాల్‌ను ట్రేస్‌చేయగా 34 ఏళ్లమహిళత ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. కేసు నమోదుచేసుకున్న అంబోలి పోలీసులు వెంటనే దర్యాప్తుచేపట్టారు. బెదిరింపులకు పాల్పడిన మహిళను అదుపులోకి తీసుకున్నారు.

సదరు మహిళపై గతంలో ఏం కేసులులేవని, ఆమెమానసిక అనారోగ్యంతో బాధపడుతూ ఉండవచ్చని పోలీసుల అనుమానం. ఇటీవలే బాలివుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌ను హత్య చేసామంటూ ముంబయి ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు వరుసగా బెదిరింపుకాల్స్ వచ్చిన సంగతి తెలిసిందే.

# అదానీపై ఉభయసభల్లో అదే నిరసన

## రేపటికి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 28:** పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో అదానీ రగడతో వరుసగా మూడో రోజు కూడా వాయిదాపడ్డాయి. అదానీ కేసు వ్యవహారంతోపాటు ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ మసీదు సర్వేసందర్భంగా చెలరేగిన హింసపైనా చర్చలు జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీనితో చివరినిమిషం వరకూ ప్రయత్నించినా నిరసనలు తగ్గకపోవడంతో అటు లోక్‌సభ, ఇటు రాజ్యసభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి. నాందేడ్, వయనాడ్ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులచేత ఎంపిలుగా ప్రమాణంచేయించిన వెంటనే తిరిగి మళ్లీ రభస ప్రారంభం అయింది.

కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర విపక్షాలన్నీ అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై జాయింట్‌పార్లమెంటరీ కమిటీ దర్యాప్తునకు ఆదేశించాలంటూ పట్టుబట్టారు. అలాగే ముందులోక్‌సభలో చర్చించాలని ఎంపిలుచేసిన డిమాండ్, నిరసనలు ఏవీ కూడా రికార్డుల్లోకి ఎక్కలేదు. కొందరు కాంగ్రెస్, సమాజ్‌వాది సభ్యులయితే స్పీకర్ వెల్‌లోకి దూసుకురాగా మరికొందరు తమ స్థానాలనుంచి లేచి నిలబడి నినాదాలుచేసారు. స్పీకర్ ఓంబిర్లా విపక్ష సభ్యులను ప్రశ్నోత్తరాల సమయం పూర్తి చేయాలని కోరినా సభ్యులు చర్చకు పెట్టాలని డిమాండ్‌తో సభా కార్యకలాపాలు సజావుగా సాగలేదు. తొలుత 12 గంటలవరకూ వాయిదా పడి మళ్లీప్రారంభం అయినా అదేపరిస్థితి కొనసాగడంతో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది. అలాగేరాజ్యసభలో కూడా సభ్యుల తీరుపై ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. అదానీ గ్రూప్‌వ్యవహారంతోపాటు, మణిపూర్‌హింస, సంభాల్‌లో మసీదు సర్వే సందర్భంగా చెలరేగిన ఉద్రిక్తతలపై చర్చ జరగాలని ప్రతిపక్ష ఇండియా కూటమి పట్టుబట్టింది. ఉదయంపూట చర్చలకు అజెండా ప్రవేశపెట్టిన వెంటనే ఆయనకు 16 నోటీసులు అందాయి. వాయిదా తీర్మానాలు కింద రూల్ 267 కింద ఈ తీర్మానాలు రావడంతో ఛైర్మన్ వాటన్నింటినీ తిరస్కరించారు. ఈనోటీసుల్లో అదానీ గ్రూపు, మతపరమైన హింస, మణిపూర్‌లో హింసపై చర్చలుజరగాలని పట్టుబట్టారు.

# పరారీలో ఉన్న ఉగ్రవాది రువాండాలో అరెస్టు

## ఇంటర్‌పోల్ సాయంతో భారత్‌కు తీసుకువచ్చిన ఎన్ఐఎ



**న్యూఢిల్లీ, నవంబరు 28:** నిషేధిత ఉగ్రవాద సంస్థలో కీలక భాగస్వామిగా చెపుతున్న ఉగ్రవాది సల్మాన్ రెహమాన్‌ఖాన్‌ను రువాండాలో గురువారం పోలీసులు అరెస్టుచేసారు. ఇందుకు సంబంధించి ఎన్ఐఎ ఆధ్వర్యంలో భారత్‌కు రప్పించేందుకు కసరత్తుప్రారంభించారు. సల్మాన్ బెంగళూరు జైళ్లలో ఉగ్రవాద కుట్రకేసులో నిందితుడుగా ఉన్నారు. ఉగ్రవాదులకు ఆయుధాలు సరఫరా,విద్వేషాలను రెచ్చగొట్టి యువతను ఉగ్రవాదంవైపు మళ్లించే కుట్రలుచేసాడని ఆరోపణలున్నాయి. రువాండా దేశ ఇన్వెస్టిగేషన్ బ్యూరో, ఇంటర్‌పోల్, నేషనల్ సెంట్రల్ బ్యూరోస్‌ల సంయుక్త దర్యాప్తుతో సల్మాన్‌ను రువాండా రాజధాని కిగాలిలో అరెస్టుచేసారు. గురువారమే ఆతడిని భారత్‌కు తీసుకురాగా ఎన్ఐఎ ఆతడిని అదుపులోకి తీసుకుంది. 2020తర్వాత ఎన్ఐఎ 17వసారి ఇలావిదేశాల్లో తలదాచుకుంటున్న ఉగ్రవాదు లను భారత్‌కు రప్పించగలిగింది. సల్మాన్‌ను బెంగళూరు జైలులో ఉంచారు. పోక్సో కేసులో ఆతడు జైలుశిక్ష పంపిస్తున్నాడు. 2018 నుంచి 2022 మధ్యకాలంలో జరిగిన ఈ కేసుకు సంబంధించి శిక్ష అనుభవించాలి. శిక్షపడిన మరో ఉగ్రవాది టి నసీర్‌కు చేరువయిన సల్మాన్ ఆతని పర్యవేక్షణలో ఉగ్రవాదంవైపు మళ్లాడు. జైలుగోడలమధ్యనే ఉగ్రవిభాగాన్ని స్థాపించేందుకు కుట్రలుచేసాడు. నసీర్‌ప్రేరేపణతోనే సల్మాన్ రాడికల్‌గా మారి ఉగ్రకార్యకలాపాల్లో నిమగ్నం అయినట్లు ఎన్ఐఎ తేల్చింది. సల్మాన్ కార్యకలాపాలను ఛేదిస్తున్న క్రమంలోనే ఆతడు భారత్‌నుంచి పరారయ్యాడు. రువాండాలో అరెస్టు అయ్యేంతవరకూ కూడా ఆతడు పోలీసుల కళ్లుగప్పి తిరుగుతూనే ఉన్నాడు.

బెంగళూరు ప్రిజన్స్ ఉగ్రకుట్రకేసును గతఏడాది అక్టోబరు 25న నమోదు చేసిన ఎన్ఐఎ ఉద్దేశ్యపూర్వకంగానే పరారయిన ఉగ్రవాదిగా ప్రకటించింది. యుఎపిఎ, ఆయుధ చట్టం, పేలుడు పదార్థాల నిరోధక చట్టాలను ఆతడిపై ప్రయోగించింది. ఇంటర్‌పోల్‌సాయంతో రెడ్‌కార్నర్ నోటీసులు కూడా జారీ చేయించింది. రువాండా అధికారులు ఈనోటీసుపైనే స్పందించి సల్మాన్‌ను అరెస్టుచేసిభారత అధికారులకు తెలిపారు. సల్మాన్ అరెస్టులో ఎన్ఐఎ, రువాండా నేషనల్ సెంట్రల్‌బ్యూరో, ఇంటర్‌పోల్‌లు సంయుక్తంగా పనిచేసాయి. ఈ ఏడాదిలోనే మొత్తం 26 మంది పరారీలో ఉన్న ఉగ్రవాదులను భారత్‌కు ఎన్ఐఎ తీసుకువచ్చింది. ఇంటర్‌పోల్ సాయంతోనే ఇవన్నీ సాధించింది. ఉగ్రవాదం, లైంగిక నేరాలువంటివి వీరిపై ఉన్నాయి. రైహాన్ అరబిక్కలాల్‌రిక్కల్‌ను మైనర్లపై నేరాలకు సంబంధించి సౌదీనుంచి భారత్‌కు తీసుకువచ్చారు. అదికూడా ఇంటర్‌పోల్ సాయంతోనే జరిగింది.

# చైనా సైన్యంలో అవినీతి ఆరోపణలు..

## రక్షణమంత్రి, ముఖ్య అధికారులపై కొరడా



**బీజింగ్, నవంబరు 28:** చైనాలో ఉన్నతస్థాయి మిలిటరీ అధికారిపై ప్రభుత్వం విచారణ చేస్తోంది. ఈ విషయాన్ని డ్రాగన్ రక్షణ శాఖ గురువారం వెల్లడించింది. ఈ అధికారి పేరు మియావో లి. ఆయన పొలిటికల్ వర్క్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గాఉన్నారు. అత్యంత శక్తివంతమైన ఈ మిలిటరీ కమిషన్.. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్ఎ) కార్యకలాపాలను పర్యవేక్షిస్తోంది. గత యేడాది నుంచి అవినీతి ఆరోపణలపై పిఎల్ఎలో విస్తృతస్థాయి విచారణ జరుగుతోంది. దీనిలో భాగంగా ఇటీవల రక్షణమంత్రి డాంగ్ జున్‌ను ప్రశ్నించారు. ఇప్పటివరకు దాదాపు 9 మంది జనరల్స్ కొందరు రక్షణ రంగ ఎగ్జిక్యూటివ్‌లను నేషనల్ లెజిస్లేటివ్ బాడీ నుంచి తొలగించారని అంతర్జాతీయ కథనాలు పేర్కొన్నాయి. పిఎల్ఎ నౌకాదళ మాజీ చీఫ్ డాంగ్.. 2023 డిసెంబరులో రక్షణమంత్రిగా నియమితులయ్యారు. అంతకు ముందు లీ షాంగ్‌ఫూ రక్షణమంత్రిగా ఉన్నారు. ఆయన కొన్ని నెలల పాటు కనిపించకుండా పోయారు. తర్వాత ఆయనను పదవి నుంచి తొలగించడంతో డాంగ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. దశాబ్దం క్రితం చైనా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్.. దేశంలో అవినీతి వ్యతిరేక చర్యలను ముమ్మరం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అనేకమంది అవినీతి అధికారులు పట్టుబడ్డారు.

ఇదిలాఉంటే.. తన విధానాలను నిరసించే వారిపై చైనాసర్కార్ ఉక్కుపాదంమోపుతుంటుంది. జిన్‌పింగ్ అధికారపగ్గాలు చేపట్టినప్పటినుంచి పారిశ్రామికవేత్తలనుంచి మంత్రుల వరకు చాలామంది అకస్మాత్తుగా అదృశ్యమతున్నారు. కొన్ని నెలలు, యేళ్లతరబడి వారి జాడ ఉండదు. చైనా విదేశాంగమంత్రి కిన్ గాంగ్ కూడా అలాగే అదృశ్యమయ్యారు. అలీబాబా గ్రూప్‌ను స్థాపించి అపర కుబేరుడిగా ఎదిగిన జాక్‌మా.. 2020లో అక్కడి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించి చిక్కుల్లో పడ్డారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఈపిడిసిఎల్ ఘననివాళి

విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం జరిగింది. సంస్థ కార్పోరేట్ కార్యాలయం ప్రాంగణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి సంస్థ డైరెక్టర్లు, కార్పోరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఈపిడిసిఎల్ డైరెక్టర్లు వి.విజయలలిత, బి.రామచంద్ర ప్రసాద్, ఎన్.వి.రమణమూర్తి, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.సుమన్ కళ్యాణి, జె.శ్రీనివాసరావు, అచ్చి రవికుమార్, ఎస్.హరిబాబు, జనరల్ మేనేజర్లు, కార్పోరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఈ ప్రాంతాలలో పవర్ కట్

మాధవదార, నవంబర్, 28, ప్రభాతవార్త

నవంబర్ 29వ తేది నాడు శుక్రవారం ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో గల 11 కేవి ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ లో నిర్వహణ పనుల నిమిత్తం,చెట్లు కొట్టడం పనుల వలన శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో జ్యోతి నగర్,శంకర్ నగర్,లక్ష్మి నగర్ ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

ఆనందపురం, నవంబర్, 28, ప్రభాతవార్త



ప్రతి రోజూ వ్యాయామం చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎన్ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి ఎన్.ప్రసాదరాజు తెలిపారు. కళాశాలలో అత్యాధునిక పరికరాలతో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాయామశాల ( జిమ్ ) ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మానసిక, శారీరక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు వ్యాయామం తప్పనిసరి అని చెప్పారు. ఒక సాంకేతిక కళాశాలలో విద్యార్థుల కోసం పూర్తి స్థాయి వ్యాయామశాల నెలకొల్పటం ఈ రీజియన్ లోనే మొదటిసారి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎన్.కనక రాజు, మేనేజ్మెంట్ మెంబర్ ఎన్. కృష్ణం రాజు, చీఫ్ మేనేజింగ్ ఆఫీసర్ డా.సుబ్బరాజు, ప్రిన్సిపాల్ , డా. ఎస్, శంభు ప్రసాద్, ఫిజికల్ ఎడ్యుకేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 97వ వార్డులో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పర్యటన

పెందుర్తి, నవంబర్, 28, ప్రభాతవార్త



97వ వార్డు పరిధిలో గల గిరిప్రసాద్ నగర్ టీచర్స్ కాలనీ మరియు వెంకటాద్రి నగర్ కాలనీలలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గారు 97 వార్డు సీనియర్ టిడిపి నాయకులు సేనాపతి శంకర్రావు గారు మరియు కార్పొరేటర్ సేనపతి వసంత గారు వార్డు పర్యటనలో భాగంగా కాలనీలో ఉన్న సమస్యలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు పార్కులకు సుమారు రెండు కోట్ల నిధులు మంజూరయ్య అని చెప్పి తెలియపరిచినారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ హేమావతి గారు టౌన్ ప్లానింగ్ అధికారులు సచివాలయం అధికారులు రెవెన్యూ అధికారులు టిడిపి నాయకులు అవగడ్డ అప్పలనాయుడు గారు జనసేన నాయకులు సోమశేఖర్ నాయుడు అర్జున్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి

జగదాంబ, నవంబర్, 28, ప్రభాతవార్త



మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక గ్రీన్ పార్క్ హోటల్ రోడ్డు లో మహాత్మా జ్యోతిబాపూలేకి ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం నాయకులు ఘన నివాళు లర్పించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ గొర్లె శ్రీనివాస నాయుడు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమం లో కామన వెంకట సుబ్బారావు రాష్ట్ర కార్యదర్శి ఎన్ని శ్రీనివాస్ రావు విశాఖపట్నం అధ్యక్షుడు పల్ల రమణ యాదవ్ తదితరులు ఘన నివాళు లర్పించారు.

## పిఎంఏవై ఇళ్లను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలి

ఆనందపురం, నవంబర్, 28, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాలలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో డాక్టర్ జానకి అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గృహ నిర్మాణ శాఖ అధికారులు, సచివాలయాల ఇంజినీరింగ్, వెల్ఫేర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్బన్ హౌసింగ్ కింద సెంటు స్థలంలో చేపట్టిన ఇళ్ళు, గ్రామీణ ప్రాంతాలలో వారికి మంజూరైన ఇళ్ళు ఏ దశలో ఉన్నాయో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి వారిని చైతన్య పరచి నిర్మాణ పనులు ముందుకు సాగేటట్టు చూడాలని చెప్పారు. అర్బన్ హౌసింగ్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లను కలిసి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సంభందిత అధికారులు అందరూ క్షేత్ర స్థాయిలో పర్యటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్యామ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆరిలోవలో ఉపకార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నసమారాధన ప్రారంభం

### 18 రోజుల పాటు కొనసాగనున్న అన్నసమారాధన

ఆరిలోవ, నవంబర్, 28, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజక వర్గం పరిధి 12వార్డు ఆరిలోవ సూర్య తేజ నగర్, శ్రీ పోలమాంబ వేపచెట్టు వద్ద ఉపకార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 18 రోజుల పాటు నిర్వహిస్తున్న అన్న సమారాధనకు వ్యయం అంతా ఉపకార ట్రస్ట్ అధినేత , ఎస్. ఎస్. ఎల్. ఎస్ క్రియేషన్స్ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు అందిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం అన్న సమారాధనను ఉపకార ట్రస్ట్ అధినేత , ఎస్. ఎస్. ఎల్. ఎస్ క్రియేషన్స్ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సూర్యతేజ నగర్ లో 18 రోజుల పాటు తన స్వంత నిధులతో అన్నసమారాధన చేస్తున్నట్టు వివరించారు. అయ్యప్ప, భవానీ మాలధారణ చేసిన 300కి పైగా స్వాములకు అన్నదానం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. అన్ని ధానాల కన్నా అన్నదానం మిన్న అని చెప్పారు.ఉపకార్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే అనేక పీఠాలకు, ఆలయాలకు అంబలం పూజలకు, అన్నదానానికి భారీగా విరాళాలు ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శీను బాబు,ట్రస్ట్ మేనేజర్ సుధీర్, ఎస్. ఎస్. ఎల్. ఎస్ క్రియేషన్స్ మేనేజర్ నాగు, ట్రస్ట్ ప్రతినిధులు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీపీఎఫ్ వార్షికోత్సవ వేడుకలు



జగదాంబ, నవంబర్, 28, ప్రభాతవార్త

స్థానిక స్వర్ణ భారతి ఆడిటోరియం సమీపంలో గల క్వర్క్ మెమోరియల్ బాప్టిస్ట్ (%ువీదీ%) చర్చిలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ 3వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఏపీపీఎఫ్ సెక్రటరీ రెవరెండ్ పి జీవన్ కుమార్ గారు మాట్లాడుతూ మూడు సంవత్సరములు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సభ్యులైన పాస్టర్స్ అందరినీ కృతజ్ఞతాపూర్వకంగా అభినందించారు . భవిషత్తులో కూడా ఈ విధంగానే పాస్టర్స్ అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు .ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా విచ్చేసిన డాక్టర్ జోషి లీలన్ రెడ్డి ప్రసంగిస్తూ క్రైస్తవ్యం అంటేనే ఈ లోకానికి ఎదురీదడమని క్రైస్తవ్యాన్ని ఆచరించడం కష్టమన్నారు రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు డా. బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని యేసు ప్రభువు చెప్పిన మాటలను ఆచరించినప్పుడే క్రైస్తవ్యం అంటేనే ఆచరించడం అంత సులువు కాదు అని అన్నారు,సంస్థను ప్రారంభించడం చాలా సులువు అని ప్రారంభించిన సంస్థను కొనసాగించడం కష్టతరం అన్నారు.ప్రజలు ఆదరించే విధంగా అభివృద్ధి చేయడం అనేది చాలా కష్టమైన పని అని, అలాంటి పనిని దిగ్విజయంగా పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ఫెడరేషన్ కన్నా ముందంజలో ఏపీపీఎఫ్ ఉందని అభినందించారు . ఈ సమావేశంలో సుప్రీంకోర్టు న్యాయవాది ఫ్రాంక్లిన్ సీజర థామస్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ జేమ్స్, ట్రెజరర్ సొలోమోన్ రాజు విశాఖ ఏపీపీఎఫ్ అధ్యక్షులు సునంద కుమార్ మాణిక్యరావు జాన్సన్ పనీర్ బాబు తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి వచ్చిన క్రైస్తవ సంఘ కాపరులను శాలువలతో సత్కరించారు.

## షష్టి మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



గోపాలపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త

స్థానిక ప్రశాంతనగర్ లో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారి షష్టి మహోత్సవ గోడపత్రికను రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి గణబాబు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం చేపట్టి 11 సంవత్సరాలు కావస్తుందన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది డిసెంబర్ 7న షష్టి మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాల్లో భాగంగా కల్యాణ మహోత్సవాలు, ప్రత్యేక అభిషేకాలు, మహా అన్న సమారాధన, సాయంత్రం తిరువీధి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలుగుకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అనుభవమే రాష్ట్రాన్ని అందలమెక్కిస్తుంది

### ప్రభుత్వ విప్ గణబాబు

గోపాలపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త



అపర అనుభవజ్ఞుడు, జినరీ ఉన్న నాయకుడు అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతతో ఆంధ్ర రాష్ట్రం దేశంలోనే అత్యున్నత స్థానాన్ని పొందబోతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ పి గణబాబు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం ఘోర తప్పిదాల వల్ల రాష్ట్రం పూర్తిగా దాడి తప్పిందని విమర్శించారు. సమాజంగాని, కుటుంబం గానీ ఆర్థికంగా పరిపుష్టిగా ఉంటేనే ప్రగతి పథంలో పయనించగలుగుతుందన్నారు. ఒకపక్క ఖర్చులను తగ్గిస్తూ మరోపక్క ఆదాయ వనరులను పెంచుకుంటూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే చర్యలు చేపడుతున్నామన్నారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం సుముఖత తెలిపినప్పటికీ జగన్ ప్రభుత్వం స్థల కేటాయింపు చేపట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన తయారయ్యిందన్నారు. చంద్రబాబు హయాంలో స్థల సేకరణకు చర్యలు ప్రారంభమయ్యాయని, అలాగే విశాఖలో ఐటీ రంగం సర వేగంగా ముందుకు పోయేలా ఐటీ శాఖ మంత్రి లోకేష్ అనేక కంపెనీలతో ఒప్పందాలను కుదుర్చుకుంటున్నారన్నారు. గ్రామాల ఆర్థిక పరిపుష్టిని పెంచేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర పెద్దలను ఒప్పించడం ఆహ్వానించదగ్గ విషయమని, దూరదృష్టి కలిగిన కూటమి నేతల సమిష్టి కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా త్వరలోనే గుర్తింపు తెచ్చుకుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సమావేశంలో కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, తెదేపా నాయకులు మూర్తి యాదవ్, మూర్తి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ను కలిసిన డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర్ యాదవ

విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి తాడేపల్లి ఆఫీసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని విశాఖపట్నం అనకాపల్లి విజయనగరం బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ముఖ్యంగా పార్టీ విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలను నమ్మి మోసపోయారు అమ్మ ఒడి లేదు నిరుద్యోగ భృతి లేదు మెగా డీఎస్సీ లేదు డ్వాక్రా రుణమాఫీ లేదు రైతు భరోసా లేదు ఫీజు రీయంబర్స్మెంట్ లేదు విద్యాధీనం లేదు మహిళలకు భద్రత లేదు ఉచిత సిలిండర్లు లేవు ఆరోగ్యశ్రీ లేదు ఉచిత బస్సు లేదు ఇచ్చిన హామీలు ను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. ప్రజలు బాధల్లో ఉన్నారు అందుకు మీరు ప్రజాపక్షాన నిలబడి వాళ్లకి అండగా ఉండి పోరాడండి అని సూచించడం జరిగింది.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

### వివరాలు వెల్లడించిన డీసీపీ మేరీ ప్రశాంతి

గాజువాక, నవంబర్, 28, ప్రభాతవార్త



పాడేరు నుంచి విశాఖ మీదుగా తమిళనాడు తరలిస్తున్న గంజాయిని దువ్వాడ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. కారులో తరలిస్తున్న సుమారు రూ.5 లక్షల విలువగల 135 కిలోల నిషేధిత డ్రై గంజాయితో పాటు ఆలివ్ అయిలు ను అగనంపూడి టోల్ ప్లాజా వద్ద పట్టుకున్నారు. దువ్వాడ పోలీసులు నిందుతులను స్టేషన్కి తరలించారు. స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోన్ -2 డీసీపీ మేరీ ప్రశాంతి వివరాలు వెల్లడించారు. పక్కా సమాచారంతో గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని, అరెస్టు చేసి రిమాండ్కి తరలించినట్లు డీసీపీ మేరీ ప్రశాంతి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సౌత్ జోన్ ఏసీపీ త్రినాధ్,దువ్వాడ సీఐ , ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



గాజువాక, నవంబర్, 28, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డ్ కాపు తుంగలం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా గురువారం తెల్లవారుజాము నుండి పంచామృతాభిషేకాలు,ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకుల సమక్షంలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు లక్ష బిల్వర్చన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి సతీమణి మాజీ కౌన్సిలర్ కాకి శ్రీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సలాది అచ్చిబాబు విరోతు అప్పారావు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అపోలోలో 'లంగ్‌లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్' ప్రారంభం

### ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ఎదుర్కోవడమే లక్ష్యం



ఆరిలోవ, నవంబర్, 28, ప్రభాతవార్త

క్యాన్సర్ కేర్‌లో అగ్రగామిగా ఉన్న అపోలో క్యాన్సర్ సెంటర్స్ ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం కోసం భారత్‌లో మొట్టమొదటి 'లంగ్‌లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్'ను ప్రారంభించింది. ఈ ముందడుగు ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ఎదుర్కోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు ఆరిలోవ అపోలో హాస్పిటల్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ పల్మ నాలజీ డాక్టర్ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ ఆధునిక స్క్రీనింగ్ ప్రోగ్రాం ముఖ్యంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని నిర్వహించినట్లు తెలిపారు. ఇది భారతదేశంలో మొత్తం క్యాన్సర్‌లలో 5.9 శాతం, క్యాన్సర్ సంబంధిత మరణాలలో 8.1 శాతంగా ఉందన్నారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే మెరుగైన చికిత్సకు అవకాశం ఉంటుందన్నారు. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ (ఐఏఆర్సీ) తయారు చేసిన గ్లోబోకాన్ 2020 నివేదిక ప్రకారం.. ఊపిరితిత్తుల క్యాన్సర్ 2020లో దాదాపు 1.8 మిలియన్ల మరణాలతో (18 శాతం) క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణంగా ఉందన్నారు. లంగ్‌లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రాం ముఖ్యంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ స్క్రీనింగ్ ప్రోగ్రాంకు 50 నుంచి 80 ఏళ్ల వయస్సు, ఊపిరితిత్తుల క్యాన్సర్ లక్షణాలు ఉండటం, లేకపోవడం, ధూమపానం అలవాటు ఎక్కువగా ఉండడం, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న చరిత్ర కుటుంబంలో కలిగి ఉండటం అన్నారు. తక్కువ డోసు కంప్యూటెడ్ టోమోగ్రఫీ ద్వారా మొదటి విడత స్క్రీనింగ్ చేసి, లంగ్ క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించవచ్చన్నారు. తద్వారా జీవన కాలాన్ని గణనీయంగా పెంచవచ్చన్నారు. ఈ సమావేశంలో మెడికల్ అండ్ హేమాటో ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ రాకేష్ రెడ్డి, మెడికల్ ఆంకాలజీ కన్సల్టెంట్ డాక్టర్ ప్రదీప్ వెంట్రపాటి పాల్గొన్నారు.

## నవంబర్ 30న ద్యానంపై అరుణాజీ ప్రవచనాలు

జగదాంబ, నవంబర్, 28, ప్రభాతవార్త



ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియం లో నవంబర్ 30, డిసెంబర్ 1 న నిర్వహణ నిష్కామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'ధ్యానం నిర్విషయ నమః ' అనే అంశం పై ఆంధ్రాయూనివర్సిటీ డా.వై వీఎస్ మూర్తి ఆడిటోరియం లో నవంబర్ 30, డిసెంబర్ 1 వతేదీల్లో సాయంత్రం 6 గంటల నుండి 7.30 గంటల వరకు లెక్చర్ సిరీస్ నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ కోశాధికారి కే. భారతి తెలిపారు. గురువారం ఉదయం నగరం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అరుణాజీ ధ్యానం విశిష్టత గురించి తన ప్రవచనాలు ద్వారా తెలియజేస్తారని పేర్కొన్నారు. చంచలమైన మనసు ను ఎలా నియంత్రణ లో ఉంచుకోవాలో ఈ ఉపన్యాసాల్లో తెలియజేయడం జరుగుతుందన్నారు.ఇటువంటి కార్యక్రమాలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమన్నారు.నేటి యువతకు ఉపయోగకరమన్నారు. ఫౌండేషన్ కార్యదర్శి ఎం. అనురాధ మాట్లాడుతూ ధ్యానం ద్వారా మనిషి ముక్తిని పొందగలడని తెలిపారు. ధ్యాన సాధన లో ఎదురయ్యే అడ్డంకులను ఎలా అధిగమించాలో కూడా అరుణాజీ మార్గనిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. ఫౌండేషన్ వైస్ చైర్మన్ ఎన్. శాంతి ప్రియ మాట్లాడుతూ ధ్యానం ద్వారా ప్రతి కర్మ లోనూ ప్రశాంతత ను పొందేందుకు వీలుకలుగుతుందన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వసంతం చేనేత హస్తకళల ప్రదర్శన

విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త



క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో స్థానిక హోటల్ గ్రీన్ పార్కు నందు "వసంతం " పేరిట హస్తకళలు మరియు చేనేతలు ప్రదర్శనను డిసెంబర్ 1 , 2 తేదీలలో రెండు రోజులు పాటు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 'వసంతం' ప్రదర్శన భారతీయ సంప్రదాయ కళలు, చేనేత వస్త్రాలు మరియు హస్తకళల వారి నుండి సేకరించిన కళాత్మక వస్తువులను ముందంజలో ఉంచే ప్రయత్నం చేస్తుంది. క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు చేతి వృత్తులు మరియు హస్తకళలు వారికి ప్రోత్సాహం పునరుజ్జీవం కలిగించుటకు వసంతం ప్రదర్శనలు నిర్వహిస్తుంది. మీరు ఈ ప్రదర్శనను సందర్శించి చేనేత వస్త్రాలు హస్తకళా వస్తువులు కొనుగోలు చేయటం ద్వారా సంప్రదాయ కళాకారులు మరియు చేనేత పనివారలకు చేయుటను జీవనోపాధిని కలిగించినవారవుతారు. ఆధునిక ప్రపంచంలో తమ చేతిపనులను సజీవంగా ఉంచడానికి ఈ కళాకారులలో చాలామంది ప్రయత్నిస్తున్నారు. దయచేసి వసంతం ప్రదర్శన తిలకించి వీరికి మీ మద్దతు తెలియజేయాలని వారు కోరారు.

## శ్రీ వైకుంఠ శ్రీనివాసునికి లక్ష దీపోత్సవం




ఆనందపురం, నవంబర్, 28, ప్రభాతవార్త



మండలంలోని గంభీరంలోని హరే కృష్ణ వైకుంఠ మందిరం ప్రాంగణంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ శ్రీనివాస గోవిందునుని లక్ష దీపాలతో కొలిసి భక్తులు పూజలు చేశారు. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా మొదట తులసి హారతితో భక్తులు తులసి మహారాణికి పూజలు నిర్వహించారు. ఆకాశ దీపాన్ని కృష్ణ కిషోర్ ఆవిష్కరించారు. ాంస్కృతిక కార్యక్రమం లో భాగంగా శ్రీకాంత్ రఘు గ్రూప్ సభ్యులు శ్రీ కృష్ణ లీలలను కూచిపూడి నృత్యం రూపములో ఇచ్చిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు దామోదర అష్టకంను ఆలపించి శ్రీ వైకుంఠ శ్రీనివాసునికి, శ్రీ దామోదర కృషునికి నెయ్యి దీపాలతో హారతులిచ్చారు. అనంతరం భక్తులు ప్రాగణంలో వున్న అన్ని దీపాలను వెలిగించి లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

## ది రాయల్ ఎన్‌ఫీల్డ్ గోవన్ క్లాసిక్ 350

విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త

గోవన్‌క్లాసిక్ అనేది గోవాలో మెఓటార్‌సైక్లింగ్‌ను రూపొందించిన వైల్డ్ బోహేమియన్ యంత్రాలతో కస్టమ్ కౌంటర్ కల్చర్ స్వేచ్ఛకు అభివ్యక్తికరణరాయల్‌ఎన్‌ఫీల్డ్ ప్రసిద్ధ 349 సిసి పెయిర్ ఆయిల్‌కూల్డ్ సింగిల్ సిలెండర్ ఇంజిన్‌తో గోవన్ క్లాసిక్ రిలక్స్‌డ్ స్మూత్ రైడ్, నాలుగు శక్తివంతమైన సింగిల్ డ్యూయల్ టోన్ వర్ణాల్లో అందుబాటులో ఉందివ బుకింగ్‌లు టెస్ట్ రైడ్‌లు నేటి నుంచి ప్రారంభమవుతాయి. ఈనేపథ్యంలో సీఈఓ బి గోవిందరాజున్ మాట్లాడుతూ కస్టమ్ బొబ్బర్ సంస్కృతిలో ఇమిడిపోయిన గ్లోవన్ క్లాసిక్ అనేది డిజ్కెన్ ఆధునిక ఇంజనీరింగ్ అందమైన కలయిక. కొత్తగోవన్ క్లాసిక్ అనేది రంగుల ఎంపికలో అందుబాటులో ఉంది. ప్రతి మెఓడల్ లో కొత్త ట్యాంక్ బ్యాడ్స్‌జ బెస్పోక్ కలర్ స్కీమ్‌లు ఈ విజన్‌కి జీవం పోస్తాయి. షాక్ బ్లాక్ మాట్టే గ్లోస్ కాంట్రాస్ట్‌ల సొగసైన మిశ్రమంతో బోల్డ్ డార్క్ పాలెట్ అందిస్తుంది. క్లాసిక్ బెస్పోక్ బొబ్బర్ ప్రేరిపిత జెన్యూన్ మెఓటార్ సైకిల్ యాక్సెసరీస్ తో దాని బొబ్బర్ క్యారెక్టర్ స్టైల్‌ను మెరుగుపరుస్తుంది. కస్టమ్ రైడర్ సీటు హ్యాండిబార్ గ్రివప్స్ బార్ ఎండ్ మిర్రర్స్ టూరింగ్ స్క్రీన్ టూరింగ్ హ్యాండిల్ బార్ డీలక్స్ ఫుట్ పెగ్‌లు ఫుట్ కంట్రోల్ రబ్బర్లు ఉండగా వీటన్నింటినీ కస్టమ్ బ్రౌన్ షేడ్స్‌లో డిజ్కెన్ చేశారు.



ఘనంగా నల్లమారమ్మ అమ్మవారి జాతర
పాల్గొన్నస్పీకర్ అయ్యన్నపాత్రుడు

వివరాలు 8లో..



ఏపియుఎఫ్ఐడిసి బోర్డు సమావేశం

వివరాలు 8లో..


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం 29 నవంబర్ 2024
7

## రైతుల భూములతో ప్రభుత్వం వ్యాపారం..?

అనకాపల్లి నక్కపల్లి, నవంబర్, 28, ప్రభాతవార్త

రైతుల భూములతో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా...? అవుననే అంటున్నారు నక్కపల్లి ప్రాంత రైతులు. ప్రభుత్వం రైతుల నుంచి తక్కువ ధరకు కొని రెట్టింపు ధరకు వ్యాపార సంస్థలకు అమ్ముతున్నారనే విషయం ఇపుడు వైరల్ గా మారింది. గతంలో ఇటువంటి ఆరోపణలు వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అచ్యుతాపురం సెజ్ భూముల విషయంలో వెల్లువెత్తాయి. మరలా రెండు దశాబ్దాల తర్వాత ఇపుడు నక్కపల్లి మండలం భూ బాగోతం వెలుగులోకి వచ్చింది. నక్కపల్లి మండలం పీసీపీఐఆర్ ఏర్పాటులో భాగంగా వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ పేరుతో రాజయ్య పేట, బోయపాడు, బుచ్చి రాజు పేట, చందనాడ, వేంపాడు రెవెన్యూ పరిధిలోని అమలాపురం, డిఎల్ పురం రెవెన్యూ పరిధిలోని మొత్తం 5,500 ఎకరాలు ప్రభుత్వం రైతుల దగ్గర సేకరించారు.

8లో..




## కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామిని కలిసిన ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త

కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామిని గురువారం విశాఖ ఎంపీ శ్రీభరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనేపథ్యంలో వారు ఉభయులు విశాఖ ఉక్కు పరిరక్షణపై కీలక చర్చలు నిర్వహించారు. ఈనేపథ్యంలో ఎంపీ శ్రీభరత్ ఉద్యోగుల వేతనాల సమస్య ను మంత్రి దృష్టికి తీసువెళ్లారు. రెండు నెలల వేతనాలు అందక ఉద్యోగులు పడుతున్న సమస్యలను మంత్రికి వివరించారు. అనంతరం ఆయన తొందర్లోనే స్టీల్ ప్లాంట్‌లో అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. రెండో పర్నేస్ ప్రారంబించడానికి మంత్రిత్వ శాఖకు శ్రీభరత్ తెలిపారు.



వార్డు కార్యదర్శులు సమన్వయంతో
బాధ్యతగా విధులు నిర్వహించాలి

జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

8 లో..

## వ్యర్థాలను శుద్ధిచేసి వినియోగించే సాంకేతికత అవసరం

వేస్ట్ మేనేజ్‌మెంట్ పై గీతం అంతర్జాతీయ సదస్సులో నిపుణులు



విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త

వ్యర్థాలను శుద్ధిచేసి తిరిగి వినియెఆగించే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేయాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ , ఇంటర్నేషనల్ సోసైటీ ఆఫ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎయిర్ అండ్ వాటర్ సంస్ద సంయుక్తంగా వ్యర్దాల నిర్వహణ సర్క్యులర్ ఎకానమిపై నిర్వహిస్తున్న 14వ అంతర్జాతీయ సదస్సులో నిపుణులు పిలుపునిచ్చారు. గురువారం ఈ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంతరణ మండలి చైర్మన్ డా. పికృష్ణయ్య మాట్లాడుతూ వ్యర్దాల నుంచి సంపదను సృష్టించే సర్క్యులర్

- మిగతా 8లో..

## ఆహ్లాదకరంగా.. వీఎంఆర్‌డిఎ వాకింగ్ ట్రాక్



వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, ఎమ్మెల్యే వెలగపూడి చొరవ


విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త

వీఎంఆర్డ్ఏ కి చెందిన వాకింగ్ ట్రాక్ ప్రాంతాన్ని సందర్శించి, శుభ్రం చేయడానికి వీఎంఆర్డ్ఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ ఆదేశాలు జారీ చేశారు. వారితో పాటు తూర్పు నియెఆజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు.బుధవారం ఉదయం తుర్పు నియెఆజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తో కలిసి వాకింగ్ ట్రాక్ సందర్శించారు. పలువురు వాకర్స్ తో మాట్లాడి అక్కడ కల్పించాల్సిన సదుపాయాలూ అడిగి తెలుసుకున్నారు. ట్రాక్ సమస్యలు పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. 24గంటల్లో సిబ్బంది ను ఏర్పాటు చేసి సంపూర్ణ ఆరోగ్య ప్రాంగణం గా వాకింగ్ ట్రాక్ తీర్చిదిద్దారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ప్రణవ్‌గోపాల్ హామీ ఇచ్చిన వెను వెంటనే ఇన్నాళ్లు అపరిశుభ్రమైన ప్రాంతం ఇప్పుడు పరిశుభ్రంగా సాక్షత్కరిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వామని ప్రజా సమస్యలు పరిష్కారమే పరమావధిగా పని చేస్తోందని వీఎంఆర్డి ఎ చైర్మన్

- తరువాయి 8లో..



## కొక్కిరాపల్లి ఘాట్‌లో అదుపు తప్పి లోయలోకి దూసుకు వెళ్లిన తారు లారీ



పాడేరు, నవంబర్, 28, ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం కొక్కిరాపల్లి ఘాట్ లో తారు లారీ అదుపు తప్పి లోయ లోకి దుసుకువెళ్ళింది.జాతీయ రహదారి రోడ్డు పనులు నిమిత్తం వెళుతున్న సమయంలో లారీ అదుపు తప్పి లోయ లో కి దూసుకు వెళ్లగా ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆస్పత్రిలో ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నారు.



త్వరలో త్రైవింగ్ హబ్‌గా విశాఖ : క్రెడాయ్
29 నుంచి గాదిరాజు ప్యాలెస్‌లో 'క్రెడాయ్ ప్రాపర్టీ షో'

వివరాలు 8లో..



స్వర్గీయ వానపల్లి రవికుమార్ జయంతి కార్యక్రమాలు

- మిగతా 8 లో..

## ప్రతి ఇంటికీ సోలారు విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలి

ఎమ్మెల్యే పంచకర్ల, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ , జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి (సబ్బవరం), నవంబర్, 28, ప్రభాతవార్త

ప్రతి ఇంటికి సోలారు విద్యుత్ ఏర్పాటుచేసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. సోలారు మోడల్ గ్రామంగా గుర్తించిన సబ్బవరం మండలం గుల్లెపల్లి గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు, శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, తెలుగు దేశం పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గుల్లెపల్లి గ్రామాన్ని సోలారు మోడల్ గ్రామంగా గుర్తించడం జరిగిందని, కావున ప్రతి ఇంటికి సోలారు విద్యుత్ ఏర్పాటుచేసుకొని శతశాతం సోలారు గ్రామంగా రూపుదిద్దుకోవాలని, జిల్లాకి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలన్నారు. సోలారు విద్యుత్ ఏర్పాటు చేసుకొనుటకు కేంద్ర పభుత్వం ప్రధానమంత్రి సూర్యఘర్ పధకం ద్వారా సబ్సిడీ అందిస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం మనం పెడుతున్న పెట్టుబడి మూడు సంవత్సరాలలో తిరిగివచ్చేస్తుందని తెలిపారు. సోలారు ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ మినహా వాడుకున్న విద్యుత్ కు మాత్రమే బిల్లు చెల్లించడం ద్వారా డబ్బులు ఆదా అవుతాయని, మనం వాడుకోగా మిగిలిన సోలారు విద్యుత్ ను విద్యుత్ సంస్థలకు అమ్మడం ద్వారా ఆదాయం వస్తుందని తెలిపారు. దేశ



- తరువాయి 8లో..

## సౌరశక్తి వినియోగంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలి

సౌరశక్తిని పూర్తి గా వినియోగించే గ్రామానికి
రూ.కోటి నజరానా
పిఎం సూర్య ఘర్ యోజన అవగాహన
సదస్సులో భీమిలి ఎమ్మెల్యే గంటా

- మిగతా 8 లో..



# సౌరశక్తి వినియోగంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలి

### సౌరశక్తిని పూర్తి గా వినియోగించే గ్రామానికి రూ.కోటి నజరానా

### పిఎం సూర్య ఘర్ యోజన అవగాహన సదస్సులో భీమిలి ఎమ్మెల్యే గంటా



**ఆనందపురం, నవంబర్, 28, ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని వినియోగించు కోవడంలో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన దీపం పథకంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో 50 శాతం ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఆంధ్రప్రదేశ్ కు వచ్చాయని గుర్తు చేశారు. ఆనందపురం మండల కార్యాలయంలో గురువారం జరిగిన పిఎం సూర్య ఘర్ యోజన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రోత్సాహం ప్రశంసనీయమని పేర్కొన్నారు. 40 గిగా వైట్ల సౌర విద్యుదుత్పత్తి కోసం రూ.60 వేల కోట్లను ఖర్చు చేస్తున్నట్టు వెల్లడించారు. సౌర విద్యుత్తు వల్ల ప్రకృతికి నష్టం వాటిల్లదని, విద్యుత్తు బిల్లులు కూడా గణనీయంగా తగ్గుతాయని చెప్పారు. ప్రతి ఇంటి పై కప్పు మీద 1 కిలో వాట్ యూనిట్ ఏర్పాటుకు రూ.30 వేలు, 2 కిలో వాట్లకు రూ.60 వేలు, 3 కిలో వాట్లకు రూ.78 వేలు చొప్పున ప్రభుత్వ రాయితీ లభిస్తుందని, మిగతా సొమ్ము బ్యాంకులు తక్కువ వడ్డీ రేటుకు రుణాలుగా సమకూరుస్తాయని వివరించారు. జిల్లాలో ఎంపిక చేసిన ఆనందపురం, రెడ్డిపల్లి, చిప్పాడ, వెల్లంకి, రాజుల తాళ్లవలస, గంభీరం గ్రామాలన్నీ భీమిలి నియోజకవర్గంలోనే కావడం సంతోషకరమన్నారు. వీటిలో పూర్తి సౌర విద్యుత్తు వాడక గ్రామాన్ని ఎంపిక చేసి రూ.కోటి ప్రోత్సాహకం కింద అందిస్తామని తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో అన్నవరం గ్రామాన్ని గతంలో సౌర విద్యుత్తు గ్రామంగా మార్చామని గుర్తు చేశారు. 40 ఏళ్ల క్రితం టీవీ, ఫ్రిజ్, ఏసీ లాంటి గృహోపకరణాలు విలాసవంతమైన వస్తువులుగా భావించే వాళ్లమని, ఇప్పుడవి అవసరాలుగా మారాయని చెప్పారు. విద్యుత్తు వినియోగం అనేక రెట్లు పెరిగిందని, దానికి తగ్గట్టు ఉత్పత్తి కూడా పెరగాలని ఆకాంక్షించారు. పిఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేయని సౌర శక్తి వాడకాన్ని ప్రజలంతా అలవాటుగా చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సౌర శక్తి వినియోగం ప్రచార పోస్టర్ ను గంటా శ్రీనివాసరావు తదితరులు విడుదల చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సంగీత్ మాథూర్, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు, డి.ఆర్.డి.ఏ. పీడీ లక్ష్మీపతి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, ఎం.పి.డి.ఓ.లు జాకీర్, విజయ్ కుమార్, హనుమంతరావు, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, డి.ఎ.ఎన్.రాజు, కె.రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో త్రైవింగ్ హబ్‌గా విశాఖ : క్రెడాయ్

### 29 నుంచి గాదిరాజు ప్యాలెస్‌లో 'క్రెడాయ్ ప్రాపర్టీ షో'

**విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త**

విశాఖ త్వరలో 'మోస్ట్ హ్యాపెనింగ్ సిటీ' కానుందని, ప్రపంచ స్థాయి వసతులతో విశాఖ మహానగరం కనిపించనుందని క్రెడాయ్ విశాఖ చాప్టర్ చైర్మన్ కేఎస్‌ఆర్‌కే రాజు (సాయి) స్పష్టం చేశారు. క్రెడాయ్ 10వ ప్రాపర్టీ షో ఈ నెల 29నుంచి విశాఖలోని గాదిరాజు ప్యాలెస్‌లో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిర్మాణాలకు సంబంధించి తామెదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఇప్పటికే ఏపీ మునిసిపల్ మంత్రి నారాయణ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లాం..అనేక విభాగాల నుంచి అనుమతుల నిమిత్తం త్వరలో సింగిల్ విండో విధానానికి సంబంధించి జీవో విడుదల చేస్తామని అమాత్యులు హామీ ఇచ్చినట్టు రాజు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్‌కు సంబంధించి డిసెంబర్ 31న ఓ చారిత్రాత్మక జీవో రానుందన్నారు. ప్రాపర్టీ షో కన్వీనర్ సీహెచ్ గోవిందరాజు మాట్లాడుతూ మూడ్రోజుల పాటు ప్రాపర్టీ షోలో సుమారు 71స్టాళ్లుంటాయన్నారు. 25 బిల్డింగ్ బిల్డర్లతో పాటు లే అవుట్ డెవలపర్స్, ప్రముఖ ఇంటీరియర్, ఎక్స్టీరియర్ డిజైన్ సంస్థలతో ఇప్పటికే అన్నీ బుక్కయిపోయాయన్నారు. వీఎంఆర్డీఏ కూడా క్రెడాయ్ ప్రాపర్టీ షోలో తన స్టాల్‌ను ఏర్పాటు చేయనుందన్నారు. ఎస్‌బీఐ, యూబీఐ, ఎల్‌ఐసీ హౌసింగ్ ఫైనాన్స్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఐడీబీఐ వంటి బ్యాంకులన్నీ రుణాలకు సంబంధించి వివిధ ఆఫర్లు ప్రకటించనున్నాయన్నారు. కేఎస్‌ఆర్‌కే రాజు మాట్లాడుతూ ఏపీలో ఇసుక పాలసీ బాఘుందని, ప్రస్తుత ప్రాజెక్టులకు ఇసుక అటంకాలేవీ ఉండడం లేదని, వర్షాకాలంలో కాస్త ఇబ్బందులున్నాయన్నారు. ఉద్యోగ కల్పనకు, స్థానిక ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని విశ్లేషించారు. ప్రస్తుతం తక్కువ ధరలకే ఇసుక లభిస్తోందన్నారు. భోగాపురం ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం నేపథ్యంలో త్వరలో పై ఓవర్లు రానున్నాయని, విశాఖ సిటీ కూడా మరింత అభివృద్ధి కానుందన్నారు. ఎన్‌ఆర్‌ఐలు కూడా బ్రహ్మాండంగా విశాఖలో పెట్టుబడి పెట్టనున్నారన్నారు.

# స్వర్గీయ వానపల్లి రవికుమార్ జయంతి కార్యక్రమాలు

**విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త**

స్వర్గీయ వానపల్లి రవికుమార్ 57వ జయంతి సందర్భంగా పెదవాల్తేరులో ఎడియన్ స్పోర్ట్స్ మానసిక వికలాంగుల స్కూల్లో పండ్లు , పుస్తకాలు వానపల్లి ఫణికుమార్ వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతనరెడ్డి, బొట్ట వెంకటరమణ పి వాసు, మద్ది శ్రీనివాస్ చింతపల్లి సూర్యనారాయణ, మామిడి సురేష్ నారు గోపి అప్పన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపియుఎఫ్ ఐడిసి బోర్డు సమావేశం

**విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త**

విజయవాడలోని గురువారం ఏపియుఎఫ్‌ఐడిసి కార్యాలయంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ , అనకాపల్లి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ , మాజీ శాసనసభ్యులు పీలా గోవిందసత్యనారాయణ అధ్యక్షతన బోర్డు సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమంలో ఎండి హరినారాయణ్ , కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరంగా వీఎంఆర్‌డిఏ వాకింగ్ ట్రాక్

(మొదటి పేజీ నుంచి)

వి.ప్రణవ్‌గోపాల్, ఎమ్మెల్యే వెలగపూడి స్పష్టం చేశారు. సమస్యలు తెలుసుకున్న 24గంటల్లోనే పరిష్కరించి వాకింగ్ పార్క్‌లో ఆహ్లాద వాతావరణాన్ని అందించిన వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్‌గోపాల్ కు విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు కు వాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# జోన్-6, జీవీఎంసీ 87వ వార్డులో..

# ఎక్కడ బడితే.. అక్కడ చెత్త

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు



**గాజువాక, నవంబర్, 28, ప్రభాతవార్త**

జోన్-6 గాజువాక జీవీఎంసీ 87వ వార్డ్ లో ఎక్కడ బడితే అక్కడ చెత్త దర్శనం ఇస్తుంది. దింతో దుర్వాసన రావడంతో పాటు దోమలు బెడద ఎక్కువైపోతోందని స్థానికులు వాపోతున్నారు. అక్కడక్కడ తప్ప ప్రధాన రహదారి ప్రాంతంలో చెత్తను పారిశుధ్య కార్మికులు తొలగించకపోవడంతో డస్ట్ బిన్ ల వద్ద కుక్కలు,పశువులు,పందులు చేరి చిందరవందర చేస్తున్నాయని దీని వలన పరిసర ప్రాంతం అంతా కంపు కొడుతుందని రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో తప్ప ఏడు గుళ్ళు వీధి, గవర వీధి, గొల్ల వీధి,కణితి వీధి, కాలనీ, నిడ్డిత్తు నగర్ తదితర ప్రాంతాలలో చెత్తను తొలగించక పోవడం, పూర్తిగా పారిశుద్ధ పనులు చేయడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువలలో, గెడ్డలలో చెత్త పేరుకుపోవడంవలన ఇబ్బందులు పడుతున్నామని ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానికులు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన శానిటరీ ఇన్స్పెక్టర్ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైగా ఫిర్యాదు చేసిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. కాగా శానిటరీ ఇన్స్పెక్టర్ తరచూ విధులకు దుమ్మా కొడుతున్నాడని,క్రింది స్థాయి సిబ్బందికి పనులు అప్పజెప్పి విధులకు హాజరు కాకుండా సొంత పనులు చేసుకుంటున్నాడని ప్రచారం జరుగుతుంది. దుకాణాల యజమానులతో కుమ్మక్కయి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నాడని నెలవారీ మామ్మూళ్ళు కు కక్కుర్తి పడుతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్, ఏ ఎం హెచ్ ఓ కిరణ్ దృష్టి సారించి శానిటరీ ఇన్స్పెక్టర్ ను తొలగించాలని పారిశుద్ధ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

### వివిధ అంశాలపై చర్చించి.. ఆమోదించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్



**విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త**

గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సమీక్షించారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే ప్రాజెక్టులు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ కలెక్టర్ ఛాంబర్లో గురువారం సాయంత్రం సమావేశమయ్యారు. భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. నూతనంగా చేపట్టాల్సిన పనులపై తగిన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర సుందరీకరణ, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ప్రజా ప్రయోజనాన్ని పరిగణనలోకి తీసుకొని నూతన పనులు చేపట్టాలని అభిప్రాయపడ్డారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొంతమంది ఇటీవల మారినట్టు కంపెనీ సెక్రెటరీ, సి.ఎఫ్.ఓ. బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ముందు ఉంచగా ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో కంపెనీ సెక్రటరీ అజెండా అంశాలను చదివి వినిపించారు. కొన్ని అంశాలను యథావిధిగా ఆమోదించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్.. కొన్ని అంశాల్లో మార్పులు చెప్పారు. నగరంలో ముఖ్య కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణ, తాగునీటి సదుపాయం మెరుగుదల, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి కార్యకలాపాలను వేగవంతం చేయాలని బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ అభిప్రాయపడ్డారు. ఆమోదం మేరకు నూతన పనులను చేపట్టాలని, నిర్ణీత కాలంలో జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. సమావేశంలో స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కంపెనీ సెక్రటరీ కుసుమాంబ, సి.ఎఫ్.ఓ. ఆనంద్, జీవీఎంసీ సి.ఈ. శివప్రసాద్ రాజు, ఏడీసీ వర్మ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను శుద్ధిచేసి వినియోగించే సాంకేతికత అవసరం

ఎకానమి విధానంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాయన్నారు. విశాఖ వంటి నగరాలలో పట్టణ నిర్మాణ వ్యర్ధాలు ప్రధాన సమస్యగా మారాయన్నారు. తీర ప్రాంతాలలో సముద్ర జలాలు కలుషితం అయి మత్స్య దిగుబడులు తగ్గుతున్నట్లు మత్స్యకారుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. వ్యర్ధాలను సమర్ధంగా శుద్ధి చేసి ప్రయోజనకరంగా మార్చే సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయాలని శాస్త్రవేత్తలకు విజ్ఞప్తి చేశారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం టెక్నాలజీ ట్రాన్స్‌లేషన్ ఇన్నోవేషన్ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ పి కృష్ణకాంత్ మాట్లాడుతూ నీతిఆయెఆగ్ జాతీయ ప్రణాళికలో సర్క్యులర్ ఎకానమి అంశానికి తాము మేధో సహకారం అందిస్తున్నామని తెలిపారు. వ్యర్ధాలు నుంచి సంపద సృష్టించే స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించడానికి ప్రభుత్వ ప్రత్యేక నిధులను రుణాలను అందిస్తోందన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు మాట్లాడుతూ అభివృద్ధి తో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకునే ప్రణాళికలు అవసరమన్నారు. భవిష్యతరాలకు సురక్షితమైన పర్యావరణంలో జీవించే అవకాశం కల్పించాలంటే వ్యర్ధాల నుంచి సంపద సృష్టి అవసరమం అన్నారు. సదస్సు చైర్మన్ ప్రొఫెసర్ సాధన్ కె ఘెఆష్ గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు ఈజిప్ట్ నేషనల్ రీసెర్చి సెంటర్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ షర్నేకమెల్ అమీన్ నాట్కొ ఫార్మా ఉపాధ్యక్షుడు పిఎస్ ఆర్ కె ప్రసాద్, కోరమాండల్ పరిశ్రమ విశాఖ అధిపతి ఎమ్ జ్ఞానసుందరం సదస్సు కన్వీనర్ డాక్టర& వై ఎల్ పి తోరణి తదితరులు పాల్గొని ప్రసంగించారు. వ్యర్ధాల నిర్వహణపై పరిశోధనలు జరుపుతున్న కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తిస్తూ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డులను అందజేశారు. విశాఖ కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త ఇన్‌స్పారెట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ భానుమతిదాస్‌కు అ అవార్డును అందజేశారు. డిసెంబర్ 1వ తేదీ వరకు జరిగే ఈ సదస్సు లో ఈజిప్ట్ నార్వే జపాన్, అమెరికా దేశాలకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్తలు హాజరై కీలక ఉపాన్యాసాలు చేయనున్నారు.

# ప్రతి ఇంటికీ సోలారు విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలి

భవిష్యత్తు, పర్యావరణం దృష్ట్యా ప్రతి ఒక్కరు సోలారు విద్యుత్ ఏర్పాటుచేసుకోవాలని, భవిష్యత్ తరాలకు మంచివాతావరణాన్ని అందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు గండి బాబ్జీ మాట్లాడుతూ సోలారు యూనిట్ ఏర్పాటుకు ఒక కిలోవాటు యూనిట్ కు ముప్పది వేల రూపాయలు, రెండు కిలోవాట్ యూనిట్ కు అరవై వేల రూపాయలు మూడు కిలోవాట్ కు డబ్బది వేల రూపాయలు ప్రకారం ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నదని, ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని గుల్లెపల్లి గ్రామాన్ని సోలారు ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. నూరు శాతం సోలారు సాధించిన గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పలనకుగాను కేంద్రప్రభుత్వం ప్రోత్సాహక బహుమతిని అందిస్తున్నదని, దానిని సాధించి జిల్లాకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గును వినియోగించడం ద్వారా పర్యావరణం పాడవుతున్నదన్నారు. పర్యావరణాన్ని కాపాడుటకు సోలారు, పవన విద్యుత్ వంటి సాంప్రదాయ ఇందనవనరుల వినియోగం పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతుల భూములతో ప్రభుత్వం వ్యాపారం ?




ఎకరా జిరాయితీ భూమికి కలిగివున్న రైతులకు 18 లక్షలు, డి ఫారం భూములకు 12 లక్షల 60 వేలు నష్టపరిహారం చెల్లించారు. ఇప్పుడు ఆ భూములను ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలకు ఎకరా 51.39 లక్షల రూపాయలకు అర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్ కు అమ్ముకుంటున్నట్లు సమాచారం. డి ఫారం భూములను, సాగు లో ఉండి పట్టాలు లేని భూములను కూడా ఎకరా 51.39 లక్షల రూపాయలకు ప్రైవేటు కంపెనీలకు అమ్మి రైతులకు అన్యాయం చేసారని వారు వాపోతున్నారు. భూములు కోల్పోయిన రైతులకు, వారి పై ఆధారపడి జీవిస్తున్న కూలీలకు, సముద్రమే జీవనాధారంగా జీవిస్తున్న మత్స్యకారులకు, ఇతర వృత్తిదారులకు, నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ చెల్లించాలనే డిమాండ్ ఊపందుకుంటుంది.

**నిర్వాసితులకు ఏదీ భరోసా...**

బోయపాడు, బుచ్చిరాజుపేట, కొత్తూరు, చందనాడ కర్రి వారి వీధి, తమ్మయ్యపేట, తుమ్మల పేట, పాటిమీద, మూలపర్ర, డిఎల్ పురం వాడు పేట గ్రామాలను తరలిస్తున్నారు. ఈ తరలిస్తున్న గ్రామాలకి ఎక్కడ పునరావాసం కల్పిస్తారు ? నేటికీ స్పష్టత లేదు. అలాగే పైన తెలిపిన గ్రామాల్లో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ఐదు సెంట్ల ఇంటి స్థలం, 25 లక్షల రూపాయలు స్పెషల్ ప్యాకేజీ ఇవ్వవలసి ఉంది. కానీ నేటి వరకు ఆ ప్యాకేజీ కింద ఎంతమంది అర్హులను గుర్తించారు ? ఎంత ప్యాకేజీ ఇస్తారు అన్నది స్పష్టత లేదు. ప్రతి ఒక్కరికి ఆర్ కార్డులు ఇవ్వాలి, ఉపాధి, ఉద్యోగ భద్రత కల్పించాలన్న అంశాలపై స్పష్టత లేదని వీరంతా ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు భూములు స్వాధీనం చేసుకుంటారో అప్పటి నుంచి కటాఫ్ తేదీ గా భావించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 25 లక్షల ప్యాకేజీ చెల్లించాలనే డిమాండ్ వినిపిస్తోంది. రాజ్యపేట , బుచ్చిరాజుపేట, నల్లమట్టిపాలెం, చందనాడ, పాటిమీద కొంత గ్రామాన్ని, అమలాపురం, డిఎల్ పురం గ్రామాలు తరలించడం లేదు. ఈ గ్రామాలలో నివసిస్తున్నటువంటి వారికి భూములు కోల్పోయిన రైతులకు రైతులపైన ఆధారపడి జీవిస్తున్న కూలీలకు ,ఇతర వృత్తిదారులకు కి సముద్రమే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న మత్స్యకారులకి ఏ విధమైన ప్యాకేజీ ఇస్తారు ? ఏ అధికారి ఈ విషయాలు మాట్లాడడం లేదు. అలాగే మత్స్యకారుల నుంచి మరో డిమాండ్ వినిపిస్తోంది. రాజయ్యపేట, బోయపాడు, అమలాపురం, డిఎల్ పురం, గ్రామాల్లో మత్స్యకారులు ఉన్నారు. వారి జీవనోపాధికి ఏమాత్రం ఆటంకం లేకుండా మరింత వృత్తిని పెంచుకోవడం కోసం ఫిషింగ్ జట్టి నిర్మించాలని, సబ్సిడీపై మెకనైజెడ్ బోట్లు ఇప్పించాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఏ ఒక్క రైతు కు కూడా భూ సేకరణ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన అవార్డు కాఫీ నేటి కీ ఇవ్వలేదు. అలా ఇచ్చినప్పుడు మాత్రమే రైతుకు భూమికి, చెట్లకు, నిర్మాణాలకు ఎంతెంత నష్టపరిహారం వచ్చిందో తెలుసుకోగలరు. సెప్టెంబర్ 13,17 తేదీ లలో అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం, నక్కపల్లి తహాశీల్దార్ కార్యాలయం లో నిర్వహించిన స్పెషల్ గ్రీవెన్స్ లో నిర్వాసితులు ఇచ్చిన ఒక దరఖాస్తు పరిష్కారం చేయలేదని రైతులు మండిపడుతున్నారు.

**ఎం.అప్పలరాజు**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

భూసేకరణ ప్రక్రియ అంతా లోప భూయిష్టంగా ఉంది. రైతుల వద్ద ప్రభుత్వం భూములు తీసుకుని దళారీ వ్యాపారం చేస్తుంది. రైతుల భూములను ప్రైవేట్ కంపెనీలకు అధిక ధరలకు అమ్ముకున్న డబ్బులు తిరిగి రైతులకు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడ మగ ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలు ప్యాకేజీ ఇవ్వాలని ప్రభుత్వానికి మేము డిమాండ్ చేస్తున్నాం. అలాగే జిరాయితీ రైతులకు ఇచ్చిన ప్యాకేజీ డీ ఫారం కలిగి ఉన్న రైతులకు కూడా అదే ప్యాకేజీ అమలు చేయాలి.

# నేడు కొమ్మాది ప్రాంతంలో విద్యుత్ అంతరాయం

**మధురవాడ, నవంబర్, 28, ప్రభాతవార్త**

కొమ్మాది సబ్‌స్టేషన్ నందు ఫీడర్ పై మరమ్మత్తు నిమిత్తము శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు కొమ్మాది సబ్‌స్టేషన్ నందు గల 11కేవి సేవానగర్ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం కొమ్మాది జంక్షన్ శ్రీనివాసనగర్, సాయరాంకాలనీ జిసిసి ల్కెఔట్ టిచర్స్ లేఔట్ , అమరావతి కాలనీ, సూర్యాపేపర్ డ్రైవర్‌స కాలనీ (సాయారాం కాలనీ) వెంకట్ నగర్ ఎస్సీ కాలనీ మాస్టర్ స్కూల్ ఏరియా, ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదు కావున ప్రజలు సహకరించాలని జోన్ 3 ఆపరేషన్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# 33/11కేవి పెందుర్తి సబ్‌స్టేషన్ పరిధికి విద్యుత్ నిలుపుదల

**విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త**

పెందుర్తి సబ్‌స్టేషన్ పరిధికి సంబందించిన 11కేవి పెందుర్తి 1 ఫీడర్ నిర్వహణ చెట్ల కొమ్మల పరికివేత పనిని చేపట్టాలని 33/11కెవి పెందుర్తి సబ్‌స్టేషన్ పరిదికి సంబందించిన 11కెవి ఫీడర్ నిర్వహణ చెట్ల కొమ్మల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాధించబడిరది. క్రింద ప్రాంతాల్కెన ఎమ్మార్వో ఆఫీస్ శారద నగర్, పెందుర్తి గవర్నమెంట్ కాలెజ్ రెల్లి కాలనీ ద్రోణరాజ్ నగర్ నవ్యవికాసుస్కూలు గాందీనగర్, నేతాజీ నగర్, ఓల్డ్ గవర్నమెంట్ హాస్పిటల్ నియర్ పెందుర్తి జంక్షన్ అనంత పద్మనాభ టవర్స్ ఏరియాలు, ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు కావున ప్రజలు సహకరించవలసిందిగా కోరారు. ఆపరేషన్ జోన్ 3, విశాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ నూతనశాఖ ప్రారంభం



**విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త**

ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకట్కెన ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ నగరంలో తన నూతన శాఖను ఏర్పాటు చేసింది. నవరత్న ట్రేడ్ సెంటర్ లోని ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ శాఖను ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ డ్కెరెక్టర్ నవీన్ చంద్ర ర%ఖ% ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీమా పరిష్కారాలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఈ ప్రాంతంలో పెరుగుతున్న కస్టమర్ల అవసరాలను తీర్చాలనే కంపెనీ లక్ష్యంలో ఈ విస్తరణ ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందన్నారు. ఈ కొత్త శాఖ ఆరోగ్యం మెఆటర్ ప్రయాణం ఇల్లు వాణిజ్య బీమాతో సహాసాధారణ బీమా ఉత్పత్తుల సమగ్ర శ్రేణిని అందిస్తుందన్నారు. అధునాతన డిజిటల్ సొల్యూషన్‌లు పరిజ్ఞానం ఉన్న నిపుణుల బృందం మద్దతుతో సౌకర్యవంతమైన వినియెగదారు స్నేహపూర్వక అనుభవాన్ని అందించడానికి ఈఎస్బిబ్కె జనరల్ ఇన్సూరెన్స్ సదుపాయం రూపొందించబడిరదన్నారు.

# కాలిఫోర్నియా ఆల్మండ్స్‌తో రోగనిరోధక శక్తి బలోపేతం

**విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త**

కాలానుగుణంగా మార్పులతో రోగనిరోధక శక్తి తరచుగా బలహీనపడుతుందని దానిని బలోపేతం చేయడానికి సహజ మార్గాలను అనుసరించడం చాలా అవసరం అని మ్యాక్స్ హెల్త్‌కేర్ డ్కెటటిక్స్ రీజనల్ హెడ్ రితికాసమద్ధర్ అన్నారు. ఈమేరకు గురువారం సిరిపురం లోని ఓ హెూటల్ జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ రోగనిరోధక శక్తిని మెరుగుపరుకోవడానికి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోవాలన్నారు. అటువంటి సూపర్‌ఫుడ్‌లలో ఒకటి కాలిఫోర్నియా బాదం అని ఇందులో 15ముఖ్యమైన ఆహారంగా బాదం పోషకాహారం పవర్‌హౌస్‌గా నిలుస్తుందన్నారు. ఏద్కెనా భోజనం చిరుతిండి లేదా డ్కెట్ ప్లాన్‌లో చక్కగా సరిపోతుందని కాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్ ఫైబర్ ఆరోగ్యకరమైన కొవ్వులు పోషకాలు పుష్కలంగా ఉన్నాయని ఇవి సమతుల్య రోజువారీ ఆహారానికి అద్భుతమైన తోడ్పాటును అందిస్తాయన్నారు. వాటి ఆరోగ్య ప్రయెఆజనాలు విస్తృతంగా గుర్తించబడ్డాయి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అధారిటీ ఆఫ్ ఇండియా బాదంపప్పును సహజంగారోగనిరోధక శక్తిని పెంచడానికి ముఖ్యమైన ఆహారంగా గుర్తించిందనీ ఇంకా ఇటీవల ప్రచురించిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ భారతీయుల కోసం ఆహార మార్గదర్శకులు బాదంపప్పును మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ తినగలిగే పోషకామైన గింజగా గుర్తించాయనీ చెప్పారు.

# 29న యాదవుడే మాధవుడు చిత్రం విడుదల



**విశాఖపట్నం, నవంబర్, 28, ప్రభాతవార్త**

జగన్మాత సినీ క్రియేషన్స్ బ్యానర్ పై విఏ సూర్యారావు నిర్మాతగా గీతా ప్రసాద్ దర్శకత్వంలో రూపొందిన యాదవుడే మాదవుడు ఈనెల 29న చిత్రాలయ ఐనాక్స్‌లో విడుదల చేస్తున్నట్లు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ తెలిపారు. గురువారం డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈచిత్రంలో తాను కూడా ఒక కీలక పాత్రను పోషించినట్లు చెప్పారు. ఈచిత్రంలో ఉత్తరాంధ్రకు చెందిన పలువురు నటీనటులకు అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారు. నిర్మాత వియ్యపు చిన్నారావు మాట్లాడుతూ వ్యవసనాలకు బానిసలయి తమ జీవితాలను విచ్చిన్నం చేసుకునే వ్యక్తులకు కనువిప్పు కలిగింఏ కాన్సెప్టెతో చిత్రాన్ని తీయడం జరిగిందన్నారు. దర్శకుడు గీతా ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక ఇతివృత్తం తో ఈకథను తెరకెక్కించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేట్ డ్కెరెక్టర్ ప్రొడక్షన్ హేమ వెంకటేశ్వరి పైల జగదీష్ ప్రముఖ రంగస్థలం నటులు దర్శకులు పి శివప్రసాద్ రంగస్థల నటులు వర్రే నాంచారయ్య ఎం అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్లమారమ్మ అమ్మవారి జాతర

## పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**మాకవరపాలెం నవంబర్, 28, ప్రభాతవార్త**

మండలంలోని జి.కోడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ నల్ల మారమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల యన్నపాత్రుడు జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకుగురువారం మండలంలోని జి.కోడూరు గ్రామంలో నల్లమారం పండగ ఘనంగా నిర్వహించారు. ఈ కోడూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మళ్ల జైబాబు ఆహ్వానం మేరకు కోడూరు చేరుకున్న అయ్యన్నపాత్రుడు అమ్మవారి సతకం పట్టు వద్ద నల్లమారమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నడుచుకుంటూ స్థానికులను పలకరించడం ప్రత్యేక సంతరించుకుంది. అయ్యన్నపాత్రుడు రాకతో కోడూరు గ్రామంలో పండుగ ఉత్సాహం మరింత రెట్టింపు అయింది. గ్రామంలో తిరుగుతున్న అయ్యన్నపాత్రుడు వృద్ధులు మహిళలు ఎదిరేగి మరీ పలకరించారు. గ్రామములోని సీనియర్ టిడిపి కార్యకర్తలను మహిళలను అయ్యన్నపాత్రుడు పేరు పేరున పలకరిస్తుంటే స్థానికుల్లో మరింత ఉత్సాహం కనిపించింది. కోడూరు గ్రామ పెద్దలు టిడిపి సీనియర్ నాయకులు మళ్ల జయబాబు ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ కార్యకర్తలు మహిళలు అయ్యన్న వెంట భారీ స్థాయిలో పాల్గొన్నారు. టిడిపి నాయకులు జయబాబు నివాసంలో అయ్యన్నపాత్రుడు గంటసేపు కార్యకర్తలు నాయకులతో ముచ్చటించారు. జయబాబు ఏర్పాటు చేసిన తేనేటి విందులో అయ్యన్నపాత్రడు పాల్గొన్నారు. సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రెండేళ్ల ఒకసారి జరిగే నల్లమారమ్మ పండగలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. పండగకు జై బాబు ఆహ్వానించినప్పటికీ అమ్మవారి ఆశీస్సులతో ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చినట్లు ఆయన తెలిపారు. కోడూరు ప్రజలు ప్రతిష్టాత్మకంగా ఆధ్యాత్మిక చింతనతో చేస్తున్న నల్లమారమ్మ పండుగకు గౌరవనీయ స్పీకర్ అయ్యన్నపాత్రుడు రావడం తమకు ఎంతో సంతోషం%ఆ% కలిగించిందని జయబాబు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్,వై పాత్రుడు మండల టిడిపి ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి టిడిపి సీనియర్ నాయకులు జోగుపాత్రుడు కోసూరు శీను చిరంజీవిరాజు అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్డు కార్యదర్శులు సమన్వయంతో బాధ్యతగా విధులు నిర్వహించాలి

## జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

**పెందుర్తి, నవంబర్, 28, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోగల వార్డు కార్యదర్శులు చేపడుతున్న విధుల నిర్వహణలో సమన్వయంతో సమిష్టి కృషితో భాద్యతగా విధులు నిర్వహించాలని విశాఖ నగర ప్రజలకు అందిస్తున్న సేవలలో చిత్తశుద్ధిని కనబరచాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ 4వ జోన్ అభివృద్ధి, ప్రజల సమస్యలపై జోన్-4 సూర్యాబాగ్ సమావేశ మందిరంలో జోనల్ స్థాయి అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా జోనల్ స్థాయిలో గల అన్ని విభాగాల్లో ఉన్న సమస్యలపై, అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా 4వ జోనల్ కమిషనర్ మల్లయ్యనాయుడు, సంబంధిత విభాగాధిపతులు కమిషనర్ కు వివరించారు. 4వ జోన్ పరిధిలో 12 వార్డులలో 4,12,112 మంది ప్రజలు 18.88 స్క్వేర్ కిలోమీటర్ల గల ప్రాంతంలో నివసిస్తున్నారని, అందులో 48,120 నివాసాలు ఉన్నాయని, వారికి నిత్యం పరిశుభ్రమైన తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జోన్-4 పరిధిలో 167.26 మీటర్లు గల విస్తీర్ణంలో 128 రోడ్లు అభివృద్ధి చేయబడినవని, 691 పాట్ హెూల్స్ పూర్తి చేయగా మిగిలినవి వెంటనే పూర్తి చేయాలని, వర్షాలకు గెడ్డలు పొంగిపొర్లకుండా పూడికలను ఎప్పటికప్పుడు తొలగించి జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. 17 పార్కులను, 6 స్మశాన వాటికలను, 56 కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధి చేయడమైనదన్నారు. జోన్-4 పరిధిలో ఉన్న సుమారు 8,256 వీధిలైట్లు, 139 సోలార్ లైట్ లు వున్నాయని వాటిని నిత్యం శతశాతం వెలిగేలా చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాదరాజు కు కమీషనర్ ఆదేశించారు. విశాఖ నగరం అభివృద్ధికి, ప్రజల తాగు నీటికి జివిఎంసి ఎంతో ఆదాయాన్ని ఖర్చు చేస్తుందని అందుకు తగిన ఆదాయం చేకుర్చుకునే మార్గాలలో భాగంగా ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు వసూళ్ళు, విధింపులు, హెచ్చింపులు, నీటి చార్జీలు వసూళ్ళు చేయడంలో జోన్-4 రెవిన్యూ విభాగం సరిగా విధులు నిర్వహించడం లేదని సంబంధిత



రెవిన్యూ అధికారి పై కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. నీటి పైప్ లైన్ లు కాలువలలో కలవ కుండా నిత్యం పరిశీలించాలని అలాగే తాగు నీటి సరఫరాలో నిత్య తనిఖీలు జరపాలని, అమెనిటేస్ కార్యదర్శులు సచివాలయ పరిధిలో పైప్ లైన్ లను పరిశీలనలో నీటి లీక్ లను గుర్తించినట్లయితే వెంటనే సంబంధిత వ్యక్తిగత నీటి కనెక్షన్లు కలిగిన నివాసితులకు నోటీసులు జారీ చేసి వాటిని సరిదిద్దుకోవాలని సూచించాలని అన్నారు. సచివాలయ పరిధిలో గల నివాసాలు, చెత్త తరలించే వాహనాలు, కాంపాక్టర్ బిన్నులు, ఎన్ని వ్యాపార సంస్థలు, యెంత మంది పారిశుధ్య కార్మికులు, ఎన్ని అపరిశుభ్ర ప్రదేశాలు తదితర వివరాలు గ్రహించి శానిటరీ కార్యదర్శులు అవగాహనతో ప్రణాలికాయుతంగా విధులు నిర్వహించాలని, నివాసితులు వ్యర్థాలు బహిరంగ ప్రదేశాలలో, కాలువలలో పడవేయకుండా అవగాహన పరచి నిత్యం విభజించిన వ్యర్థాలను ఇంటింటి నుండి శతశాతం సేకరించి తరలించాలన్నారు. ముఖ్యంగా మురికి వాడలలో పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టి అందంగా తీర్చిదిద్దేలా, శానిటరీ కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు నిత్యం విధులు నిర్వహించాలని అన్నారు. నగరంలో బిల్డింగ్ నిర్మాణాలకు జివిఎంసి బిల్డింగ్ ప్లానులను సులభంగా, త్వరగా మంజూరు చేస్తుందని ప్రజలకు నమ్మకం కలిగేలా అవగాహన పరుస్తూ ప్లానింగ్ సెక్రెటరీలు, టౌన్ ప్లానింగ్ అధికారులు విధులు నిర్వహించాలని అన్నారు. బిల్డింగ్ ప్లానులు మంజూరులు లో అశ్రద్ధ, నిర్లక్ష వైఖరి వహించరాదని, అక్రమ/అనధికార కట్టడాలను నియంత్రననకు కేటాయించిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలతో వెళ్లి వాటిని అరికట్టాలని కమీషనర్ ప్లానింగ్ సెక్రటరీలకు ఆదేశించారు. నగరంలో జనవరి 1 నుండి సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నిషేధం జివిఎంసి అమలు చేస్తుందని, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని వినియోగదారులు, విక్రయదారులకు అవగాహన కల్పించాలని, కాలుష్య నియంత్రణకు ప్రతి ఇంటిపై మిద్దె తోటలను ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎస్.హెచ్.జి. ప్రొఫైల్ యాప్ ను, హౌసింగ్ జియో టాగ్ సర్వేను త్వరగా పూర్తి చేయాలని, వార్డులలో వ్యర్థాల సేకరణకు ప్రజలకు అవగాహన నిమిత్తమై ఆర్.పి.లు శానిటరీ కార్యదర్శులతో కలసి సహకరించేలా విధులు నిర్వహించాలని, ప్రజలకు అందించవలసిన లోన్ లు, బ్యాంకు లింకేజ్, సంక్షేమ పథకాలు అందించేలా విధులు నిర్వహించాలని వార్డు వెల్ఫేర్ కార్యదర్శులకు కమీషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జోన్-4లో చేపడుతున్న అభివృద్ధి పనులు, నూతన పనుల ప్రతిపాదనలతో పాటు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో జోనల్ స్థాయి అధికారులు కార్యాచరణ చేపట్టాలని జోనల్ కమీషనర్ మల్లయ్య నాయుడుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్.సోమన్నారాయణ,ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకర రావు, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాస్, యు.సి.డి. ప్రాజెక్టు డైరెక్టర్ పి ఎం సత్య వేణి, సి.పి. మీనా కుమారి, డిసిపి హరి దాస్, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్, మురళి కృష్ణ, సహాయ వైద్యాధికారులు డాక్టర్ కృష్ణం రాజు, ఏపిడీ పద్మావతి, డిఇఇ వెంకటేశ్వర రావు, ఏసీపీ ఝాన్సీ లక్ష్మి, ఆర్ఐలు, అందరు వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా కార్యాలయంలో పూలే వర్ధంతి

అనకాపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసారని 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసే విధంగా సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చని పిలుపునిచ్చారని, అటువంటి మహనీయుని పూలే ఆశయాలను మనమందరం అనుసరించే విధంగా సమాజంలో పని చేయాలని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ, కుప్పిలి జగన్మోహన్, సిరసపల్లి సన్యాసిరావు, దాడి అప్పారావు, మల్ల గణేష్, కర్రి మల్లేశ్వరరావు, విల్లూరి రమణబాబు, సాలాపు నాయుడు, దాడి వేణు తదితరులు పాల్గొన్నారు.

## వరి కోతలు వాయిదా వేసుకోవాలి..

నక్కపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని బుధవారం ఉద్దండపురం, గోడిచర్ల గ్రామములో పొలం పిలుస్తుంది, వరి క్షేత్ర పర్యటన చేశారు. మండలంలో వరి సాగు సుమారు 4400 ఎకరాల్లో ఉందని ఏవో తెలిపారు.వాతావరణ శాఖ ముందస్తు ఫెంగల్ తూఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు అందరూ వరి కోతలు వాయిదా తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా కోతలు కోసి వున్నట్లు ఐతే వెంటనే వాటిని వరి పనలను కుప్పలుగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వరి మాగానులలో రైతులు అందరూ అపరాలు వేసుకోవాలి. తూఫాన్ అప్రత్తత పై ఆర్ఎస్కె సిబ్బంది రైతులందరికీ అందుబాటులో ఉండి వరి కోతలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఓ సత్యనారాయణ, సాయి కుమారి, ఆర్ ఎస్ కె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల పేటతుళ్ళు..

నక్కపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండపురం గ్రామంలో అయ్యప్ప స్వామి మాలాధారణ వేసిన భక్తులు సుమారు వందమందికి పైగా ఒకే పీఠంపై ఏకతాటిపై పూజలు చేస్తున్న స్వామి అందరూ బుధవారం అయ్యప్ప స్వామికి ఎంతో ఇష్టమైన పేటతుళ్ళు కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ వీధి వీధిలో అయ్యప్ప స్వామి భక్తులకు దర్శనమిస్తే ఊరేగింపు కార్యక్రమంని విజయవంతం చేశారు. భక్తులందరూ కూడా అయ్యప్ప స్వామిని దర్శించుకుని వారి మొక్కుబడులను స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా గురు స్వాములు, సీతాల బాబురావు, పాలూరి నారాయణరావు, వీరం రెడ్డి రమేష్, వెల్లం శెట్టి శ్రీను, మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సాంప్రదాయంగా జరిగే పేటతుళ్ళు కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా సాంప్రదాయం గ్రామ కోసం పాడి పంటలకు లోటు లేకుండా ప్రజలందరూ బాగుండాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సేవకులు ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమం పూజలు నిర్వహించే పాలూరు సత్య శ్రీను, అఖండ హారతి తిప్పే తాడేల శ్రీను స్వామి, మండల ప్రాంతంలో ఎక్కడ పూజలు ఉన్న కుర్ర పెంటయ్య పీఠం దగ్గర ప్రసన్న ఆంజనేయస్వామి గుడి పరిసర ప్రాంతాల్లో 41 దినములు కూడా పారిశుద్ధ్య సేవా కార్యక్రమాన్ని నిర్వహించే పాలూరి రాజా రమేష్, స్వాములుకి అన్న ప్రసాదం తయారుచేసే సేవా కార్యక్రమంలో పాల్గొనే రామాల రాంబాబు స్వామి, స్వామివారికి సేవలు చేసే స్వాములందరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## శిక్షణా తరగతులకు స్థలాన్ని మంజూరు చేయండి..

అనకాపల్లి, నవంబర్ 28,ప్రభాతవార్త



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణా తరగతులు నిర్వహించుకోవడానికి స్థలాన్ని మంజూరు చేయాలని అనకాపల్లి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి కొణతాల రత్న కుమారి కోరారు. అసోసియేషన్ సభ్యులు గురువారం కలెక్టర్ విజయ్ కృష్ణన్ మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. రత్నకుమారి మాట్లాడుతూ జిల్లాలో స్కౌట్ అండ్ గైడ్స్ శిక్షణ తరగతులు ఇవ్వటానికి క్యాంపు స్థలము మంజూరు చేయాలని కోరారు. జిల్లా విడిపోయిన తర్వాత స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాల నిర్వహణ కష్టంగా మారిందని అన్నారు. ప్రతి జిల్లా కి గవర్నమెంట్ నుంచి ఐదు నుంచి పది ఎకరాలు క్యాంపు సైట్ ఉంటుంది, క్యాంప్ సైట్ లేనందున ప్రభుత్వ పాఠశాలలందు శిక్షణ తరగతులు ఇవ్వడం ద్వారా పాఠశాల విద్యార్థులకు, పాఠశాల యాజమాన్యానికి ఇబ్బంది కలిగి తున్నదని అన్నారు. ఏఎల్ టీ స్కౌట్ ఎస్పీ రమణ, కామేశ్వరి, ఎల్ టీ దారం ప్రసాద్, ఎల్లపు సోని, రేంజర్ లీడర్, స్కౌట్ మాస్టర్ సంధ్యారాణి, ఎవిఎస్కె మహమ్మద్ షరీఫ్, మోహన్ దొర మల్ల, డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ నరేన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి

ఎలమంచిలి, నవంబర్ 28 ప్రభాతవార్త



మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మహాత్మ జ్యోతిబాపూలే 129వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎంపీపీ బోదేపు గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ అన్నగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చును తెలిపారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘానికి సేవకుడు జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సత్తారా జిల్లాలో వ్యవసాయ తోటమాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11 జన్మించినారని అన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలోని మహిళా విద్యకు మార్గదర్శకులు, మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాల ద్వారా ప్రసిద్ధి చెందారని అన్నారు. ఎండిఓ కొండలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్త, బెజవాడ నాగేశ్వరరావు, కొల్లి త్రినాథ్, పిట్టా సత్తిబాబు, సుంకర మరినేశ్వరరావు, సీతారాం, వేల్పుల శేఖర్ బాబు, దూది నరసింహమూర్తి, ఈఓఆర్ డి.దీపిక, ఏఈ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నక్కపల్లి హాకీ కేంద్రంగా ఆంధ్రా యూనివర్శిటి హాకీ టీం ఎంపిక


నక్కపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల హాకీ క్రీడా మైదానం లో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆంధ్రా యూనివర్శిటి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పురుషుల హాకీ టీం ఎంపికలు జరుగనున్నాయి ని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. శివయ్య, డైరెక్టర్ కే.దుర్గారావు సంయుక్తంగా గురువారం తెలిపారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ యూనివర్శిటీ హాకీ పోటీలు ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు వయసు 1-7-1999 తర్వాత పుట్టి డిగ్రీ చదువుతున్న విద్యార్థులు పూర్తిచేసి ఉండాలని ఈ ఎంపికలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు డిసెంబర్ 3నుండి 8వ తేదీ వరకు చెన్నయ్ ఎం.ఆర్.కె స్టేడియంలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటి హాకీ మెన్ టోర్నమెంట్ లో పాల్గొంటారని చెప్పారు.ఆంధ్రా యూనివర్శిటి స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ డా.విజయ మోహన్, ఆంధ్రా యూనివర్శిటి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం చెందిన డా.ఎ.పల్లవి, ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.నగేశ్వ రావు, బియస్ హాకీ ఫౌండర్ సూరిబాబు, కార్యదర్శి తాతాజీ పాల్గొంటారని తెలిపారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో కొక్కిరాపల్లి గురుకుల పాఠశాలకు ద్వితీయ స్థానం..


ఎలమంచిలి నవంబర్ 29, ప్రభాతవార్త



డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కొక్కిరాపల్లి లో పుట్ట్ రాన్ 2024 సైన్స్ ఫెయిర్ కార్యక్రమం అక్టోబర్ 18న నిర్వహించారు. విశాఖ అనకాపల్లి జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలల నుండి తయారు చేసిన ప్రాజెక్టు పోటీలో నిలిచాయని ప్రిన్సిపాల్ మాణిక్యం తెలియజేశారు. ఈ పోటీల్లో కొక్కిరాపల్లి గురుకుల విద్యార్థులు తయారుచేసిన సోషల్ సైన్స్ విభాగాలకు సంబంధించిన ఐదు ప్రాజెక్టులు జోనల్ లెవెల్ పోటీలకు ఎంపికయ్యాయని ప్రిన్సిపాల్ మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ సైన్స్ విభాగం ప్రాజెక్టు వాటర్ మేనేజ్మెంట్ ఇంట్లో భాగంగా ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఫుట్రాన్ 2024 సైన్స్ ఫెయిర్ రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని సల్లూరు జిల్లా సత్తెనపల్లి గురుకుల పాఠశాలలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి జోనల్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వివిధ నమూనాలు పోటీకి పిలిచాయి. కొక్కిరాపల్లి విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు ద్వితీయ బహుమతితో పాటుగా ఐదువేల రూపాయలు నగదు బహుమతి పొందడం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థినులు. పి లక్ష్మీ ప్రియ 9వ తరగతి, బి త్రివేణి 9వ తరగతి, గైడ్ టీచర్ వరలక్ష్మి, కుమారి, ప్రిన్సిపాల్ మాణిక్యం ఘనంగా సత్కరించి అభినందించారు.

## 29 నుంచి ఎంఎస్ఎంఈల సర్వే ప్రారంభం

అనకాపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త



జిల్లాలో ఎంఎస్ఎంఈల (సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలు) సర్వే ఈ నెల 29 నుంచి ప్రారంభం అవుతుందని ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ జి.నాగరాజ రావు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, దీని ద్వారా అన్ని రంగాల్లో ఎంఎస్ఎంఈలను గుర్తించి, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించ డానికి సమగ్ర మార్గదర్శకాలను జారీచేసినట్లు చెప్పారు. నవంబర్ 29న ప్రారంభించి 2025 ఫిబ్రవరి 1వ తేదీ నాటికి సర్వే పూర్తికావాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మునిసిపల్, మండలాల పరిధిలో జరిగే ఎంఎస్ఎంఈల సర్వేలకు కమిషనర్లు, ఎంపీడీఓలు నోడల్ అధికారులని, జిల్లా స్థాయిలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ నోడల్ అధికారిగా ఉంటారని పేర్కొన్నారు. సర్వే కోసం ప్రభుత్వం ఒక మొబైల్ యాప్ ను రూపొందించిందని అన్నారు. యాప్ ద్వారా వివరాలు సేకరించేందుకు వార్డు/ గ్రామ సచివాలయాల నుంచి ఆరుగురు సిబ్బందిని తీసుకోవాలని కమిషనర్లకు, ఎంపీడీఓలకు సూచించినట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా జిల్లాలోని ఎంఎస్ఎంఈల వివరాలతో పాటు యుడీవైఏఎం పోర్టల్‌లో నమోదుకావాలని, అందులో భాగంగా యాప్ ద్వారా వివరాలు సేకరించే విధానంపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి సచివాలయ సిబ్బంది ఒక్కొక్కరూ రోజుకి కనీసం ఆరు సర్వేలు పూర్తిచేయాలని, ఆ దిశగా ఆరుగురు సిబ్బంది వెరసి 36 సర్వేలు రోజులో పూర్తిచేస్తారని అన్నారు. గతంలో సర్వే చేసిన వాటికీ సర్వే చేయడం జరుగుతుందని, రోజు వారీ వివరాలు డాష్ బోర్డుపై కనిపిస్తాయని, తద్వారా మునిసిపల్, మండలాల పరిధిలో ఏ మేరకు సర్వే జరిగిందో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.

## ముఠా కార్మికులకి సమగ్ర చట్టం చేయాలి

అనకాపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త



స్థానిక సిఐటియు కార్యాలయంలో ముఠా వర్కర్ల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశం లో ముఠావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగలి రాము మాట్లాడుతూ దేశ ప్రగతిలో ముఠా కార్మికులు అనేక సేవలు చేస్తున్నారని ట్రాన్స్పోర్ట్ లోడింగ్, అన్లోడింగ్ నిర్వహిస్తూ అనేక కృషి చేస్తున్నారని, కానీ వీరికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందడం లేదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకొస్తే ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిందని, నేటికీ ఎటువంటి చర్చ లేదని అన్నారు. ముఠా కార్మికులు బరువులు ఎత్తి దించినప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని వీరిని ఎవరు ఆదుకునే పరిస్థితుల్లో లేరని ముఠా కార్మికులు సమగ్ర చట్టం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఏ రంగంలో పనిచేసిన ముఠావర్కర్ అయిన ప్రభుత్వ సంక్షేమ బోర్డు అమలు చేయాలని, 60 సంవత్సరాల తర్వాత పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వమే వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గంటా శ్రీరామ్, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు మంద రాము, సురేష్, బోడి రాజు, అప్పలనాయుడు, కనకాల అప్పల రాజు, కాపు శెట్టి అప్పారావు పాల్గొన్నారు.

## నేడు ప్రజాదర్బార్‌కు ఏర్పాట్లు పూర్తి..హోమ్ మంత్రి అనిత రాక..!







నక్కపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రిగా స్థానిక శాసన సభ్యురాలు వంగలపూడి అనిత బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా పాయకరావుపేట నియోజకవర్గ కేంద్రంగా నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగే ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాటు చేస్తున్నారు. నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే ఈ ప్రజా దర్బార్‌కు నాలుగు మండలాల ప్రజలు రానున్న నేపథ్యంలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, నియోజకవర్గ ప్రత్యేక అధికారిని మనోరమ తో పాటు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు లతోపాటు నియోజకవర్గ స్థాయి అధికారులు, నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు ఏర్పాటు సమీక్షించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముందుగా ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు నుంచి దార్లపూడి వరకు ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న రహదారికి శంకుస్థాపన చేసిన అనంతరం ప్రజా దర్బార్ లో పాల్గొంటారని పార్టీ బాధ్యులు తెలిపారు. ఈ ప్రజా దర్బార్ విజయవంతంగా జరిగేటట్లు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నక్కపల్లి టిడిపి మండలశాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ కూటమి నాయకులు పార్టీ బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, ప్రజలకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రజాదర్బార్‌లో రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత పాటు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొన్నట్లు తెలిసింది.! జిల్లా స్థాయి అధికారులతో పాటు నాలుగు మండలాల అధికారులు హాజరవుతారని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు.

## జిల్లాలో రెండు లక్షలు దాటిన టీడీపీ సభ్యత్వాలు

అనకాపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త



జిల్లాలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు రెండు లక్షలు దాటిందని పార్టీ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ కొణతాల వెంకటరావు అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో 25 రోజుల్లో 2 లక్షల సభ్యత్వాలు నమోదు చేసుకున్నారని అన్నారు. అక్టోబర్ 26 తేదీ నుంచి రాష్ట్ర పార్టీ పిలుపుతో గతంలో కంటే తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలకు మరింత ఆదరణ పెరిగిందని చెప్పారు. నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం నిధి నుండి ఇన్సూరెన్స్ పాలసీ ప్రవేశపెట్టి ప్రమాదంలో చనిపోయిన వారికి రెండు లక్షల మాత్రమే ఇచ్చేవారని, నేడు సభ్యత్వాలు తీసుకున్న వారికి ప్రమాదంలో చనిపోయిన వారికి 5 లక్షలు, సహజంగా మరణించిన వారికి రూ.10 వేలు మట్టి ఖర్చులు ఇస్తున్నారని అంతే కాకుండా, విద్య, వైద్యంలో కూడా పార్టీ సహాయం అందిస్తుందని చెప్పారు. పార్టీ భరోసా కల్పించడంతో నూతన ఉత్సాహంతో యువత ముందుకు వచ్చి సభ్యత్వాలు తీసుకుంటున్నారని అన్నారు. దీనిలో అత్యధికంగా ఇప్పటి వరకు నర్సీపట్నం నియోజకవర్గంలో 37,915, మాడుగుల నియోజవర్గంలో 34006, పాయకరావుపేట 31,283, యలమంచిలి 26,581, అనకాపల్లి నియోజక వర్గంలో శాశ్వత సభ్యత్వానికి లక్ష రూపాయలు చెల్లించి ఇద్దరు సభ్యులు తీసుకున్నారని వీరితో కలిపి ఇప్పటివరకు 26,176, చోడవరం నియోజక వర్గంలో 25,522, పెందుర్తి నియోజకవర్గంలో 18,980 మంది సభ్యత్వాలు తీసుకున్నారని తెలిపారు. మొత్తంగా అనకాపల్లి పార్లమెంట్‌లో 2,00,463 మంది సభ్యత్వాలు పొందారని, దీనిలో నూతనంగా 1,07,837 సభ్యత్వం తీసుకున్నారని రెన్యువల్ చేసుకున్నవారు 92, 624 మంది ఉన్నారని, ప్రస్తుతం నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు ముమ్మరంగా జరుగుతుందని వెంకటరావు అన్నారు.

## బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

చోడవరం, నవంబర్ 28, ప్రభాతవార్త



జిల్లా విద్యాశాఖ అధికారి జి అప్పారావు నాయుడు చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో 10వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రం స్టడీ అవర్ నిర్వహిస్తున్నారు.విద్యార్థుల హాజరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు పదవ తరగతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని, అత్యధిక మార్కులతో పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థుల అవగాహనను, జ్ఞానమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరము కొత్తగా మంజూరైన సంక్షేమ వసతి గృహ స్థలమును పరిశీలించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ కార్యాలయము, భవితా కేంద్రము, ప్రాథమిక పాఠశాల ప్రాంగణములను పరిశీలించారు. ఈతరుణంలో లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ దీర్ఘకాలంగా గైర్హాజరైన ఏడవ తరగతి విద్యార్థి సత్తిబాబుతో మాట్లాడుతూ రోజూ పాఠశాలకి హాజరవ్వాలని చెప్తూ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి చరవాణిలో తగు ఆదేశాలు జారీ చేసారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న మధ్యాహ్న భోజన పథకం వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించి భోజన పథక నిర్వాహకులతో మాట్లాడారు.తదనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రార్థనలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ క్రమశిక్షణతో ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని,బాగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీసీ వెంకటేశ్వర రావు, మండల విద్యాశాఖ అధికారి తిరుపతిరావు, సిఆర్పి కేవీఎం నాయుడు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీవల్లి పాల్గొన్నారు.

## చోడవరం నుంచి శబరిమలైకు సైకిల్ యాత్ర

చోడవరం, నవంబర్ 28, ప్రభాతవార్త:



చోడవరం అన్నవరం వీధికి చెందిన బొద్దప్ప స్వామి అనే అయ్యప్ప భక్తుడు చోడవరం నుంచి శబరిమలై కు సైకిల్‌పై బయలుదేరారు. గురువారం ఆయన చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆలయం నుంచి సైకిల్ పై బయలు దేరారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి స్వామికి ఆశీర్వచనాలు అందజేయగా తోటి స్వాములు కొద్ది దూరం తోడుగా వెళ్లి ఆయన్ని సాగనంపారు. సైకిల్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.




## గంజాయితో పట్టుబడిన ఇద్దరు అరెస్ట్..

గొలుగొండ నవంబర్ 28, ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతం నుండి కారులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుండి కారులో అక్రమంగా రవాణా చేస్తున్న 25 కేజీల గంజాయి, రూ.11లక్షల 6వేలు నగదు పట్టుబడిందన్నారు. వివరాల్లోకెళ్తే నాలుగు రోజుల క్రితం కర్ణాటక నుండి ఏజెన్సీకి భారీ నగదు 12, 50, 000 తో వచ్చారని తెలిపారు. భారీగా గంజాయి కొనుగోలు చేసి అక్రమంగా తరలించేందుకు ప్రయత్నంలో పోలీసుల తనిఖీలు ఎక్కువగా ఉండడంతో లక్ష 25 వేలకు 25 కేజీలు గంజాయి కొనుగోలు చేశారన్నారు. ఈ క్రమంలో 25 కేజీలు గంజాయితో ఏజెన్సీ ప్రాంతం నుండి కృష్ణాదేవిపేట మీదగా రాజమండ్రి తరలి వెళ్లే సమయంలో అల్లూరు పార్కు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా కృష్ణాదేవిపేట పోలీసులకు కారు తో సహా గంజాయి పట్టుబడింది అన్నారు. తనిఖీ చేయగా కారు డిక్కీలో 25 కేజీలు గంజాయి గుర్తించామని అన్నారు. కారు బానెట్ అడుగు భాగంలో రూ.11 లక్షల6వేల నగదు దాచుగా పట్టుబడింది అన్నారు. తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామన్నారు. ఈ విషయాలన్నీ విచారణలో వెలుగు చూసే అన్నారు. కర్ణాటకకు చెందిన పరుశురాం అలియాస్ ప్రశాంత్, రవీంద్రపై కేసు నమోదు చేశామన్నారు. ఈ తనిఖీల్లో ఎస్ ఐ తారకేశ్వరరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారని సీఐ రేవతమ్మ తెలియజేశారు.

## ఎమ్మెల్యే సుందరపుకు ధన్యవాదాలు తెలిపిన కూటమి నాయకులు..

ఎలమంచిలి, నవంబర్ 28, ప్రభాతవార్త



మునగపాక కూటమి నాయకుల సమావేశం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశం నందు కూటమి నాయకులందరూ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి సిసి రోడ్ల నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేసినందుకు కూటమి నాయకులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నుండి అనుమతి పొందిన పశువుల షెడ్ల నిర్మాణం కూడా వేగంగా పూర్తి చేయాలని కోరారు. మండలంలోని వ్యవసాయ రంగానికి సంబంధించిన మైక్రో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారి రంజిత వివిధ పథకాలు సంబంధించిన వివరాలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరుశురాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బద్దెం సూర్యనారాయణ, ఏవి సత్యనారాయణ, కొర్రపాటి వీర రాజశేఖర్, కాళ్ళ చంద్రమోహన్, కాండ్రేగుల నాయుడు, ఎల్లపు శ్రవణ్ కుమార్,నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

ఎలమంచిలి, నవంబర్ 28, ప్రభాతవార్త

33/11 కె.వి పురుషోత్తపురం సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి పేరంటాలపాలెం ఫీడర్ 11 కేవీ, పిఎన్ఆర్ పేట లీడర్ సంబంధించిన లైన్ మెయింటినెన్స్ పనులు (చెట్టుకొమ్మలు నరికివేత నిమిత్తం) నేడు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపిఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రాజశేఖర్ తెలిపారు. ఈ క్రింది గ్రామాలకు పురుషోత్తం, పిఎన్ఆర్ పేట, పులపర్తి, బయ్యవరం విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని తెలిపారు. అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయబడినని, కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## ఉపాధ్యాయులను బలిగొంటున్న శిక్షణా తరగతులను తక్షణమే రద్దు చేయాలి : యుటిఎఫ్

అనకాపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

కాలయాపన, బోధనకు ఆటంకం కలిగించే విధంగా ఉన్నటువంటి రెసిడెన్షియల్ శిక్షణా తరగతులను తక్షణమే రద్దుచేసి ఉపాధ్యాయుల ప్రాణాలను కాపాడాలని విశాఖ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టి.ఆర్.అంబెడ్కర్లు కోరారు. వీరు మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్, ఎస్ఎల్టిపి పేరుతో రేషన్షియల్ పద్ధతిలో నడుపుతున్న శిక్షణ కేంద్రాల్లో ఉపాధ్యాయులు మరణించడం చాలా దురదృష్టకరమని అన్నారు. విజయనగరం జిల్లా గజపతినగరంలో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ శిక్షణ కేంద్రంలో ఉపాధ్యాయుడు గుండెపోటుతో మరణించడం పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ మరణానికి బాధ్యులైన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని మృతుని కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో ఇటువంటి మరణాలు సంభవించకుండా ఉండేందుకు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అన్నీ శిక్షణా కార్యక్రమాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలిసివచ్చే అన్ని ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

### పప్పుశెట్టిపాలెం యువకులపై దాడి కేసులో...

## ముగ్గురు యువకులపై కేసు నమోదు : ఎస్సై రామారావు

గొలుగొండ నవంబర్ 28, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం దారమఠం శివాలయానికి వెళ్లి తిరిగి వస్తున్న పప్పుశెట్టిపాలెం గ్రామానికి చెందిన యువకులపై దాడి సంఘటనలో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రామారావు తెలిపారు. ఎస్ ఐ అందించిన వివరాలు ఈ నెల 17న దారమఠం శివాలయానికి వెళ్లిన తిరిగి వస్తున్న పప్పుశెట్టిపాలెం యువకుల ముగ్గురిపై గొలుగొండ సమీపంలో ఉన్న వీరభద్ర స్వామి ఆలయం సమీపంలో గొలుగొండకు చెందిన ముగ్గురు యువకులు మత్తులో కర్రలతో దాడి చేసి గాయపరిచారు అన్నారు. ఈ సంఘటనపై విచారించి గొలుగొండకు చెందిన ముగ్గురు యువకులు సరమండ రవిబాబు అలియాస్ భాను, వారసాగర్,ముత్యం, ఉదయ్ (మైనర్ )అనే నలుగురు యువకులపై కేసు నమోదు చేశామన్నారు. కోర్టులో హాజరుపరచుగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు. మత్తులో తోకవద్దని యువత భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, ముఖ్యంగా మైనర్లు కూడా మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని ఎస్ఐ అన్నారు. మత్తులో దాడులకు పాటుపడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## సబ్ జైలును సందర్శించిన అనకాపల్లి సీనియర్ సివిల్ జడ్జి వెంకట లక్ష్మమ్మ ..

ఎలమంచిలి, నవంబర్ 28, ప్రభాతవార్త



పట్టణంలోని సబ్ జైలును గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ,అనకాపల్లి సీనియర్ సివిల్ జడ్జి ఎం వెంకట శేషమ్మ సందర్శించారు. సబ్ జైల్లోని నిందితులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఎటువంటి నేరాల్లో అరెస్టయ్యారో తెలుసుకుని ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలని సూచించారు. జైలు అధికారులకు ప్యానల్ న్యాయవాదులకు పలు రకాల సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో జైలు అధికారి ప్రసాద్ ప్యానల్ న్యాయవాదులు దుర్గాప్రసాద్ పివి రమణ, బి హరి శంకర్ రావు పాల్గొన్నారు

## పంచకర్ల రమేష్ బాబుని కలిసిన మండల అధ్యక్షులు ఇన్నం రమణ

నర్సీపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త



బుధవారం పెందుర్తి శాసనసభ్యులు మరియు జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసిన అనకాపల్లి జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బొండా అప్పారావు మాస్టారు, అనకాపల్లి జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీహరి, జిల్లా సంఘం ముఖ్య సలహాదారుడు అడపా శేషగిరి రావు, జిల్లా ఉపాధ్యక్షులు సిరిగిరిశెట్టి నానాజీ, కార్యనిర్వాహక కార్యదర్శి వెలంశెట్టి శ్రీనివాస రావు, రావికమతం మండల అధ్యక్షులు గంజి మోదినాయుడు, నర్సీ పట్నం మండల అధ్యక్షులు ఇన్నం రమణ, నాత వరం మండలం అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, గొలుగొండ మండల తూర్పు కాపు అధ్యక్షులు పత్తిరమణ, తదితరులు పాల్గొన్నారు.

## అరకలోయలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



అరకులోయ, నవంబర్ 28, ప్రభాతవార్త

అరకులోయ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుక ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన అంటరానితనాన్ని రూపుమాపడం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. నవ సమాజ నిర్మాణం కోసం ఆయన పడ్డ తపనను గుర్తు చేశారు. మహిళా విద్యాభివృద్ధి గురించి పూలే తో పాటు ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే చేసిన కృషిని కొనియాడుతూ, ఆనాటి మహనీయులు సమాజ శ్రేయస్సు కోసం, నవ సమాజ నిర్మాణం కోసం పాటుపడితే, ఆరు నెలల క్రితం ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం మాత్రం విధ్వంసానికి తెరలేపిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే సోషల్ మీడియా యాక్టివిస్ట్‌పై దుర్మార్గమైన పీడీ యాక్ట్ బనాయించి ఇబ్బందులకు గురి చేయడం అన్యాయం అన్నారు. ప్రభుత్వ లోపాలను ప్రశ్నించే వారిని ఇబ్బందులు పెట్టే కంటే ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నికల్లో వచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి రూ.15 వేల ఇస్తానని చెప్పిన నేతలు ఈరోజు ఎందుకు అమలు చేయలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం హామీని ఎప్పుడు నెరవేరుస్తారని ఆయన నిలదీశారు. అన్నదాతలకు ఎందుకు రైతు భరోసా ఇవ్వలేకపోతున్నారని, ఈ హామీ గురించి మాట్లాడకుండా ప్రభుత్వ లోపాలను ప్రశ్నించే వారిపై ఎందుకు అన్యాయంగా కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారని, చేతనైతే ప్రతి పక్షాలు ప్రభుత్వ లోపాలను ప్రశ్నించే వారి నుంచి అభిప్రాయాలు తీసుకొని మంచి పాలన అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం తన తీరు మార్చుకోకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులపై దుర్మార్గంగా వ్యవహరిస్తే క్షమించబోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు లొక్కొాయి లక్ష్మణ్ కుమార్, వైఎస్ఆర్సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు, మండల సూపర్ జెడ్పీటీసీ, వైసీపీ నాయకులు కమ్మిడి అశోక్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పాడి రమేష్, అరకులోయ టౌన్ షిప్ ఎంపీటీసీలు సమర్డి సత్రుగుణ, దురియా ఆనంద్, గరం పూర్ణ, అల్లూరి జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గెద్దం నరసింగరావు, మండల వైఎస్ఆర్సీపీ నాయకులు కొర్ర గాసి, మండ్యకెడ్డి బాలరాజు స్వాభీ రాంమూర్తి, స్వాభీ రామచందర్, విజయ్ కుమార్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పేస్ పెయింటింగ్ పోటీలు

అరకులోయ, నవంబర్ 28, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం పేస్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫేస్ ఫెయింటింగ్ పోటీలు నిర్వహించారు. డిసెంబరు 1న జరిగే ఎయిడ్స్ డే సందర్భంగా కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డా. కే.భరత్ కుమార్ నాయక్ అధ్యక్షతన రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా.కె.పుష్పరాజ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పోటీల్లో కళాశాలకు చెందిన 10 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్ఆర్సి కమిటీ సభ్యులు ఆర్ఆర్సి కమిటీ సభ్యులు పి.సుందరరాణి, బి.లచ్చన్న దొర, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు, అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

## హైవే లబ్ధిదారులకు బకాయిలు చెల్లింపులలో జాప్యమేల..



డుంబ్రిగూడ,నవంబర్ 26,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ తుంబురగూడ మండల పరిధిలోని హైవే రహదారి నిర్మాణం వలన తీవ్రంగా నష్టపోయిన లబ్ధిదారులకు బకాయిలు చెల్లింపులో ఎందుకు జాప్యం చేస్తున్నారని బాగిట లబ్ధిదారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎన్.హెచ్ 516 రహదారి నిర్మాణంలో భాగంగా డుంబురు కూడా పట్టణ కేంద్రంలో రహదారికి ఇరువైపులా ఉన్న ఇళ్లను పలు దుకాణాలను విద్య సముదాయాలను హైవే నిర్వాహకులు నేలమట్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపోయిన లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలలో నష్టపరిహారాన్ని జమ చేయవలసి ఉంటుంది. అయితే ఈ నష్టపరిహారం కోసం బాధిత లబ్ధిదారులు హైవే ప్రధాన కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఫలితం లేకుండా పోతుంది. గతంలో హైవే నిర్వహణ పనులలో నిమగ్నమైన అధికారులు మీ బ్యాంకు ఖాతాలలో నష్టపరిహారం జమ అవుతుందని చెప్పడం జరిగింది. అయితే అప్పటి అధికారులంతా బదిలీ కావడంతో లబ్ధిదారులకు కష్టాలు ప్రారంభం అయ్యాయి. ప్రస్తుతం హైవే నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు మీకు ఎటువంటి నష్టపరిహారం జమ కాదని స్పష్టం చేస్తుండడంతో బాధిత లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు. హైవే నిర్మాణంలో భాగంగా ఇప్పటికే అనేకమంది లబ్ధిదారులకు నష్టపరిహారం జమ జరిగిందని తమకు మాత్రం ఎందుకు జరగడంలేదని బాధిత లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ పాడేరు ఐటిడిఏ పిఓ షేక్ సబ్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ స్పందించి హైవే బాధిత లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని తక్షణమే నష్టపరిహారం వారి వారి ఖాతాలలో జమ అయ్యే విధంగా చూడాలని బాధితులబ్ధిదారుల విజ్ఞప్తి చేస్తున్నారు.

## పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉండాలి...

డుంబ్రిగూడ,నవంబర్ 26,ప్రభాతవార్త



పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం పరిశుభ్రంగా ఉంచుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా చూడాలని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ సూచించారు. స్వచ్ఛత డ్రై కార్యక్రమంలో భాగంగా స్థానిక పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతంలో ఆయన గురువారం సందర్శించి పరిశీలించారు. పర్యాటకులకు కావలసిన సౌకర్యాలపై స్థానిక అధికారులు, టూరిజం శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛత డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని చాపరాయి నిర్వాహకులు, అక్కడ వ్యాపారం సాగిస్తున్న చిరు వ్యాపారులతో, అధికారులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఆయన స్థానిక విక్రయాలతో పాటు తిలకిత సందర్శించి పర్యాటకులు ఉపయోగించిన, చిరు వ్యాపారులు ఉపయోగించిన మంచినీటి బాటిళ్లు,కవర్లు రోడ్డుపై, జలపాతం ప్రదేశంలో పడవేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యాపారులు ఉపయోగించిన చెత్త చెదారాన్ని ఒకే చోట పోగు చేసేందుకు డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలన్నట్లు చెప్పారు. ఇక్కడ వాహనాల పార్కింగ్ ఏర్పాటుకు పంచాయతీ ద్వారా ఆశీలు వేలంపాటలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, డిప్యూటీ తహశీల్దార్ ముజీబ్,పంచాయతీ కార్యదర్శి విజయ్, టీడీపీ మండల అధ్యక్షుడు టి సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

## చెక్కలమద్ది, గుమ్మిరేవుల నీటి సంఘాల ఎన్నికలకు సమాయత్తం : మండల తహశీల్దార్ టి.రామకృష్ణ

గూడెంకొత్తవీధి,నవంబర్ 28, ప్రభాతవార్త



మండలంలో గుమ్మిరేవుల, చెక్కలమద్ది నీటి సంఘాల ఎన్నిక ప్రక్రియ మొదలుకానుందని ఈ ఎన్నికలకు డిసెంబర్ 5న నోటిఫికేషన్ వెలువడనుందని అదే నెల 8నిమిదిన ఎన్నిక జరగనుందని మండల తహశీల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఇదివరకే ఓటరు జాబితాను ప్రకటించడం జరిగిందన్నారు. నీటి సంఘం ఎన్నికలకు పోలింగ్ అధికారులను నియమించి ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందని తహశీల్దార్ తెలిపారు.నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ఎన్నిక జరిగే తేదీలోనే జరుగుతుందన్నారు. పోటీలో దాఖలైన నామినేషన్ల బట్టి ఎన్నిక ఉంటుందని ఒకే ఒక్క నామినేషన్ దాఖలైతే ఎన్నిక ఏకగ్రీవమై ఎన్నిక ఫలితాన్ని అప్పటికప్పుడే ప్రకటించే అవకాశం ఉందని ఒకరు కంటే ఎక్కువ మంది నామినేషన్ దాఖలు చేస్తే చేతులు ఎత్తి ఎన్నుకునే పద్ధతి ద్వారా ఎన్నిక జరిగి ఓటాప్ మెజారిటీ ద్వారా ఎన్నికైనవారిని ప్రకటించి ఎన్నిక ధృవ పత్రాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలు జికె వీధి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన శాంతి భద్రతల నడుమ జరుగుతుందని తహశీల్దార్ పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణల గుర్తింపు

కొయ్యూరు, నవంబర్ 28, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన కొయ్యూరు, రాజేంద్రపాలెం, సింగవరం గ్రామాలలో ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణలను రెవెన్యూ అధికారులు గుర్తిస్తున్నారు. ఈ మేరకు గురువారం రాజేంద్ర పాలెం విఆర్ఓ సత్యనారాయణ, విలేజ్ సర్వేయర్ లక్ష్మి, సత్య, అశ్విని రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఆక్రమణ దారులను గుర్తించారు. ఇలా ఉండగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో ఏడు మీటర్ల వెడల్పున తారు రోడ్డు విస్తరణ నకునను పంచాయతీ తీర్మానాలను కూడా సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు తీర్మానాలు చేయాలని సంబంధిత పంచాయతీలకు జిల్లా కలెక్టర్ నుండి ఆదేశాలు కూడా వచ్చాయి.

### ఆందోళనలో వ్యాపారులు

ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని కొయ్యూరు, రాజేంద్రపాలెం, సింగవరం గ్రామాలలో రోడ్డు విస్తరణకు గాను ఆక్రమణలను గుర్తిస్తుండడంతో వ్యాపారులు గుండెల్లో గుబులు పట్టుకుంది. ఏళ్ల తరబడి ఉన్న తమ దుకాణాలను ఆక్రమణల తొలగింపులో భాగంగా తొలగిస్తే, తమ పరిస్థితి ఏమిటో? అంటూ ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుంటున్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన



గూడెంకొత్తవీధి, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలో పెదవలస పంచాయతీ రంపుల చెరువువీధి గ్రామానికి 6 లక్షల అంచన వ్యయంతో మంజూరైన డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో గ్రామానికి డ్రైనేజీ నిర్మాణంతో కొంతమేర ఉపశమనం లభించే అవకాశం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. పిఆర్ జెఈ జ్యోతి బాబు,వైకాపా మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీ ఆనంద్, దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, ఎంపిటిసి కృష్ణమూర్తి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, గిరిజన సంఘం నాయకులు బాలయ్య, త్రిమూర్తులు, వైస్ సర్పంచ్ కుమారి, కూటమి నాయకులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## రంగురాళ్లు తవ్వకాలపై అవగాహన



చింతపల్లి/జి.కె.వీధి, నవంబర్ 28, ప్రభాతవార్త

రంగు రాళ్లు తవ్వితే శిక్ష తప్పదని పెదవలస రేంజ్ ఆఫీసర్ శివరంజని అన్నారు. గురువారం ఆమె పెదవలస రేంజ్, శరభన్నపాలెం బీట్ సిగి నాపల్లి, దొడ్డికొండ గ్రామాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగురాళ్ల తవ్వకాలు జరిపినా, తవ్వకాలు జరిగినట్లు తెలిసిన చట్టపరమైన శిక్ష తప్పదని ఆమె హెచ్చరించారు. స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది దొడ్డికొండ సిగనాపల్లి గ్రామంలో నిరంతరం సిబ్బంది గస్తీ తిరగడం జరుగుతుందన్నారు. ఈ ప్రదేశం అటవీ ప్రాంతానికి సంబంధించినది కావడంతో ఇక్కడ అనుమానస్పదంగా తిరిగిన, తవ్వకాలు జరిపిన ఫారెస్ట్ సెక్షన్ కంపార్ట్మెంట్ నెంబర్ 1371,1375 సిగినాపల్లి, దొడ్డి కొండ గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం 1967 సెక్షన్(1),(4)(7) అటవీ సంరక్షణ చట్టం 1980 ప్రకారం శిక్షార్హులని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ పి. నూకరాజు, గార్డ్ గోపి, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో వినతుల వెల్లువ

పాడేరు,నవంబర్28,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయం ప్రజా దర్బార్ గురువారం నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు 45 వినతులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఉద్యోగుల సమస్యలను వినతులను స్వయంగా స్వీకరించిన అనంతరం చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ లో ముంచంగిపుట్టు మండలం చివ్వకూచింత గ్రామనికి చెందిన చిరంజీవి కుమారుడి అంగవైకల్యం ఉనప్పటికి ఆరు వేల రూపాయలు వస్తుందని రూ.15 వేలు వచ్చేలా చూడాలని కోరారు అలాగే గురుకుల విద్యాలలో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ చేసి పనికి తగ్గ వేతనం చెల్లించాలని అదే విధంగా కాశీపట్నం జీసీసీ రిటైర్డ్ ఉద్యోగి రిటైర్డ్ అయి ఇన్ని రోజులు అయిన సంబదించిన బెనిఫిట్స్ ఇంకా రాలేదని బెనిఫిట్స్ వచ్చేలా చూడాలని అన్నారు అలాగే జీసీసీ డి ఆర్ డిపో డీలర్స్ వేతనం పెంచాలని, భాష వాలంటీర్‌లకు సిఆర్‌టీగా మార్చాలని అదే విధంగా అనేక చోట్ల డి ఆర్ డిపోలు మరమ్మత్తులు చేయాలనీ కొన్ని చోట్లా పడిపోయి ఉన్నాయని వినతి పత్రాలు అందించారు ఈ సందర్భంగా చైర్మన్ స్పందిస్తూ సమస్యలను సంబంధిత అధికారులకు పంపించి సమస్యలను పరిష్కరించేలా చూస్తానని ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సిర్గం కాంతమ్మ, మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు, టీడీపీ నాయకులు కర్జ అచ్చిబాబు,మాంద్యగురు స్వామి,గుజ్జెలి బొంజు బాబు, త్రినాధ్ కమలాకర్,గడుతుల మురళి, సాగర్, బుక్క జగదీష్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ళ మదర్ బ్రీడర్ ఫాం ప్రారంభోత్సవం

పాడేరు,నవంబర్28, ప్రభాతవార్త



అమృత వెల్ఫేర్ సొసైటీ వారు పనిచేస్తున్న పీవీటీజీ బోర్రగొంది గ్రామములో ముడ్వల శోభన్ బాబు అనే రైతు ద్వారా కోళ్ళ మదర్ బ్రీడర్ ఫాం పెట్టించడం జరిగింది.దీని ప్రారంభోత్సవం జిల్లా పశుసంవర్ధక అధికారి డా.నర్సింహులు చేతుల మీదుగా ప్రారంభించారు. డీఏహెచ్ఓ మాట్లాడుతూ అమృత సంస్థ వారు ఈ విధమైన కార్యక్రమాల ద్వారా పీవిటిజీ గిరిజన రైతులు ఎంటర్ప్రెన్యూర్‌గా అయ్యే విధముగా సహకరించడం అభినందించవలసిన విషయమని, అమృత సంస్థ వారు రైతులకు కోళ్ళ పెంపకంలో ఎంతగానో సహకరిస్తున్నారని, రైతులు అందరూ కూడా అదే విధముగా ముందుకు వచ్చి కోళ్ళ పెంపకం చేయాలని, కోళ్ళ పెంపకం వలన జీవనోపాధిని పెంచుకోవచ్చు అని చెప్పారు. అలాగే వాటికి సమయానికి వాక్సినేషన్ చేయించాలని, కోళ్ళకు వాక్సినేషన్ వెటర్నరీ డిపార్ట్మెంట్ ద్వారా ఉచితంగా పొందవచ్చునని చెప్పారు. అదే విధముగా డా.రాజీవ్ కిషోర్ మాట్లాడుతూ గోకులం స్కీం ద్వారా పశువులు, మేకలు మరియు కోళ్ళకి షెడ్ల నిర్మాణము కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని చెప్పారు. డీఆర్‌హెచ్ఓ డా.నర్సింహులు, డా.రాజీవ్ కిషోర్, వెటర్నరీ అసిస్టెంట్స్ శ్రీను, ఉమమహేష్, కోటేశ్వరరావు, అమృత సంస్థ సిబ్బంది, రోజ్ మేరీ, వినోద్, గంగతల్లి, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీ నుండి గురుకులం ఖాళీ పోస్టులు మినహాయింపు ఇవ్వాలి..




పాడేరు,నవంబర్28, ప్రభాతవార్త

గిరిజన గురుకులంలో ఉన్న ఖాళీ పోస్టులను మెగా డిఎస్సీ నుండి మినహాయింపు ఇవ్వాలని సి.పి. ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస డిమాండ్ చేశారు. పాడేరు ఐ.టి.డి.ఏ వద్ద గిరిజన గురుకులం విద్య సంస్థల అధ్యాపకులు నిర్వహిస్తున్న నిరాహార దీక్ష శిబిరాన్ని చేరుకుని పార్టీ మద్దతు ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ 13వ రోజులుగా రిలే దీక్షలు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ టీచర్లు ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. గత 15 ఏళ్లుగా విద్యారంగంలో అన్ని శాంక్షన్ పోస్టుల్లో సీఆర్టీలు, అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుల పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వీరిని శ్రమ దోపిడీకి గురి చేస్తోందని ఆమెతీవ్రంగా ధ్వజమెత్తారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నా స్పందించ లేదన్నారు. గిరిజన గురుకులం ఖాళీ పోస్టులు భర్తీకి మెగా డిఎస్సీలో విలీనం చేయడం తగదు అన్నారు. ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ ద్వారానే పోస్టు భర్తీ చేయాలని ఆయన కోరారు. రాజ్యాంగం కల్పించినహక్కులనే అమలు పరచలేని దుస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయనిఆమె విమర్శించారు. ఉద్యోగాలు సాగించే వరకు పోరాటం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోజన్న, చిన్నారావు,దాస్ వివిధ మండలా గురుకుల ఔట్సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...

అరకులోయ, నవంబర్ 28, ప్రభాతవార్త




పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరి పైన ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేశారు. పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. గురు వారం పద్మాపురం గార్డెన్, అరకు మ్యూజియంలో స్వదేశీ దర్శన్ 2ఓలో భాగంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించి పర్యటక ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులు ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్‌ను వినియోగించవద్దని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల పరిశుభ్రతకు పర్యాటకులు సహకరించా లని స్పష్టం చేశారు. పద్మాపురం గార్డెన్, అరకు మ్యూజియంలో పర్యావరణ పరిరక్షణ మా బాధ్యత అంటూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమం పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఆశ్రమం పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఆదేశించారు. మెనూ అమలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన మెనూను క్రమం తప్పకుండా అమలు చేయాలని చెప్పారు. మెనూ అమలులో నాణ్యతల పాటించాలని పేర్కొన్నారు. బేస్ లైన్ ఎగ్జామ్ ప్రకారం విద్యార్థులను ఏబిసిడి గ్రూపులుగా విభజించి సిడి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూఓ మల్లికార్జున రావు, మ్యూజియం మేనేజర్ మురళి, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజుబాబు, స్వదేశీ దర్శన్ కోఆర్డినేటర్ రత్నరాజు , గార్డెన్ సిబ్బంది మ్యూజియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వెదురు బొంగు స్థానంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు



వార్త ప్రభావం

రాజవొమ్మంగి, నవంబరు 28, ప్రభాతవార్త

మిరియాల వీది సమీపంలో వెదురు బొంగు విద్యుత్ స్తంభం అంటూ వార్తలో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. చేరుకుంపాలెం పంచాయితీ మిరియాల వీధి సమీపంలో 516 ఈ జాతీయ రహదారి ప్రక్కన పొలాల్లో వెదురు బొంగుపై 11 కె.వి.విద్యుత్ లైన్ ఉండటంపై వార్తలో సమస్యను తెలుపడం జరిగింది. గురువారం రాజవొమ్మంగి ఇంచార్జ్ ఏ.ఇ కె.అబ్బాయి దొర పర్యవేక్షణలో వెదురుబొంగును తొలగించి విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. విద్యుత్ స్తంభం ఏర్పాటు పట్ల సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, యంపిటి.సి మీనవల్లి సుబ్బరావులు విద్యుత్ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ఏ.ఇ.కె.అబ్బాయిదొర, లైన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, సచివాలయ సహాయకులు బొమ్మితి వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎస్‌డబ్ల్యుఓ శ్యామలపై వేటు విచారణ లోపమే..

గూడెంకొత్తవీధి, నవంబర్ 28, ప్రభాతవార్త



నర్సీపట్నంలో సహాయక సాంఘిక సంక్షేమ అధికారినిగా విధులు నిర్వహిస్తున్న మెల్ల శ్యామలను అమరావతికి సరెండర్ చేయడంపై జీకేవీధి డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తప్పుబట్టారు. ఆమె సరెండర్ను ఖండిస్తూ గురువారం జీకేవీధి కేంద్రంగా అధ్యక్ష కార్యదర్శులు సాసం వినోద్ కుమార్, లక్ష్మణ్ రావుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ మండల అధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ అకారణంగా పూర్తిస్థాయి విచారణ లేకుండా, ముందస్తు మెమోలు జారీ చేయకుండా ఏఎస్ డబ్ల్యుఓ శ్యామలను అమరావతికి సరెండర్ చేయడంపై ఖండించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ పై చర్యలు తీసుకొనుటకు మెమోలు జారీ చేసీ ఎటువంటి విచారణ చేపట్టకుండా కొమ్ము కాయడం ఎంతవరకు సమంజసమంటూ ప్రశ్నించారు.గిరిజన ఉద్యోగురాలైనటువంటి శ్యామలపై నిష్క్రమణంగా చర్యలు తీసుకోవడం అమానుషమని వాపోయారు. గిరిజన ఉద్యోగులపై చిన్న చూపు తగదని హితవు పలికారు. విచారణ లోపంతోనే ఆమెపై వేటు వేశారని పూర్తిస్థాయి విచారణతో తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు.పూర్తి నిష్పాక్షిక విచారణ జరిపి వార్డెన్లపై వారికి కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు చేపట్టి గిరిజన ఉద్యోగి ఏఎస్ డబ్ల్యుఓ మొల్ల శ్యామలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ కార్యదర్శి జీనబంధు,కోశాధికారి రవి ప్రసాద్, సీనియర్ నాయకులు ఎంవి దొర, ఎంవి రమణ, వీరబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో డేటా ఎంట్రీ వేగవంతం చేయాలి



చింతపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలో డేటా ఎంట్రీ వేగవంతం చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి, జిల్లా ఇన్చార్జి (జి.ఎస్.డబ్ల్యు.ఎస్) కుమార్ అన్నారు. గురువారం ఆయన చింతపల్లి ఎంపీడీవో ఎస్.యు.వి. శ్రీనివాస రావుతో కలిసి లంబసింగి, తాజంగి గ్రామ సచివాలయాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయంలో స్వర్ణ పంచాయితీ డేటాను వేగవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా ఎన్పీసీఐ బ్యాంకు లింకేజీ, హౌస్‌హోల్డ్ జియో టాకింగ్ త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సిబ్బందికి సూచించారు. సెక్రటరీ శ్రీధర్, అప్పలరాజు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సేంద్రియ ఉత్పత్తులను సద్వినియోగం చేసుకోండి..

చింతపల్లి నవంబర్ 28, ప్రభాతవార్త




గిరిజన సేంద్రియ ఉత్పత్తులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవనం సాగించాలని లంబసింగి గిరిజన ఉత్పత్తుల ఫార్మర్ ప్రొడ్యూసర్ డైరెక్టర్ ఇందిర అన్నారు. చింతపల్లి వారపు సంతలో గిరిజన సేంద్రియ ఉత్పత్తుల స్టాల్ ను బుధవారం ఆమె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి రసాయన పదార్థాలు వాడకుండా కేవలం సేంద్రియ ఎరువులతో సాగైన వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా చిరుధాన్యాలు, ఇతర ఉత్పత్తులతో వివిధ రకాల పచ్చళ్ళు, జ్యూస్‌లు, పిండిలు, వాటిని తయారుచేసి విక్రయిస్తున్నామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రాన్ని అనుస రించి మన్యప్రాంతంలో విరివిగా సాగయ్య చిరుధాన్యాల (మిల్లెట్స్)ను ఎఫ్‌బిఓగా సేకరించి పిండిగాను, నూకగాను తయారుచేసి విక్రయించడంతోపాటు, ఈ ప్రాంతంలో సాగయ్యే పనస, అనాస పనసలతో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయడం జరిగిందన్నారు. ఈ ఉత్పత్తుల వాడకం వలన ఎటువంటి అనారోగ్యం దరి చేరదని, సంపూర్ణ ఆరోగ్యానికి సేంద్రియ ఉత్పత్తులే ఆధారమని నమ్మిన ప్రతి ఒక్కరు వీటిని వినియోగిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు ఎస్ వీరేంద్ర కుమార్, రాజు, ఐ అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## 7న మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

రాజవొమ్మంగి, నవంబరు 28, ప్రభాతవార్త



వచ్చే నెల ఏడో తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలను ఒక పండుగలా నిర్వహించాలని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్ని పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు సూచించారు. గురువారం రాజవొమ్మంగి మండల విద్యాధికారి కార్యాలయంలో యం.ఇ.ఓ కె. వి.వి. సత్యనారాయణ దొర అధ్యక్షతన మండల తహసీల్దారు అల్లు సత్యనారాయణ సమక్షంలో ప్రదానోపా ధ్యాయులు సమావేశం జరిగింది. ఎం.ఇ.ఓ మాట్లాడుతూ మెగా సమావేశం మండలంలో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలల్లో ప్రధాన సమావేశాలు కాగా, అన్ని పాఠశాలల్లో కూడా నిర్వహించాలన్నారు. తల్లిదండ్రులకు తమ చిన్నారులు విద్య కోసం అందుతున్న సంక్షేమ పథకాలు, ఇటీవల జరిగిన పరీక్షల్లో వారి విద్యాప్రగతి, అపార్, అన్ని విషయాల తెలిపేందుకు నిర్వహిస్తున్న బృహత్తర కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, యం.ఇ.ఓ లు కె. వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్య రెడ్డి, సి ఆర్పీలు శ్రీనివాస్, విష్ణు, సతీష్, ఆదినారాయణ రెడ్డి, మంగరాజు, అన్ని పాఠశాలలు ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయి : ఐటీడీఏ పీవో అభిషేక్

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త



రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కలెక్షన్ సెంటర్లో సరుకులు నిల్వ ఉంచి మార్కెట్లో ధర పెరిగిన తర్వాత విక్రయిస్తే ఆర్థికంగా రైతులుతోపాటు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని అభిషేక్ చెప్పారు. మండల కేంద్రంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసిన కలెక్షన్ సెంటర్ ను పిఓ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ ఉంచి ఉన్న రాజ్ మా, తోపాటు పలు రకాల పంటలను ఆయన పరిశీలించారు. 3182 కిలోల సామ పంటను కిలో రూ 33తో సభ్యులు కొనుగోలు చేసిన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యతగా తయారుచేసి విక్రయించడానికి సామబియ్యం యంత్రాల పరికరాలను, రాగులు పిండి యంత్రాల పరికరాలతో పాటు ప్యాకింగ్ పరికర యంత్రాలను కూడా కొనుగోలు చేసి ఇస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఏపిఎం , రైతు ఉత్పత్తిదారుల కమిటీ సభ్యులు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన



ముంచంగిపుట్టు, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని హౌసింగ్ లబ్ధిదారులంతా ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయా లని, హౌసింగ్ పీడీ బాబు లబ్ధిదారులకు సూచించారు. ముంచంగిపుట్టు మండలం లోని జర్జుల పంచాయితీలో గురువారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశ కార్యక్రమం ఏర్పాటుచేసి గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు నిర్మిస్తున్న గృహాల స్థితిగతులను ఆయన పరిశీలించారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలంలో 23 పంచాయతీల్లో పీవీ టీజీ లబ్ధిదారులకు పీఎం జన్‌మన్ పథకం ద్వారా 2970 గృహాలు మంజూరు అయ్యే అని ఆయన తెలిపారు. గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అటువంటి లబ్ధిదారులకు దశలవారీగా బిల్లులను చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆయనతో పాటు గృహ నిర్మాణ శాఖ ఏఈ సిహెచ్. కృష్ణారావు, వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణారావుతో పాటు హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రుద్ర కోటేశ్వర స్వామి వారి ఆలయంలో మహా అన్నదానం

వి.ఆర్.పురం, నవంబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని వడ్డిగూడెం గ్రామం వద్ద గోదావరి నది ఒడ్డున వేంచేసియున్న శ్రీ సతీ పార్వతి రుద్ర కోటేశ్వరస్వామి వారి ఆలయంలో, గురువారం వి.ఆర్.పురం గ్రామానికి చెందిన ప్రముఖ రైతు కడుపు.రాము, సావిత్రి దంపతులు కార్తీక మాసం ముగింపు సందర్భన్ని పురస్కరించుకొని, కార్తీక అన్న సమారాధన మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమంలో బంధు, మిత్రులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో భోజనాలను స్వీకరించారు.

## మన ఆరోగ్యంతోనే ముడిపడిన ప్రజా సేవలు

రంపచోడవరం నవంబర్ 28, ప్రభాతవార్త



ఏజెన్సీలోని వివిధ ప్రభుత్వ కార్యాల యాల్లో పనిచేయుచున్న అధికారులు సిబ్బంది మంచి ఆరోగ్యంతో ఉండి ప్రజలకు మంచి సేవలు చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మారేడుమిల్లి మండలం వన విహారి జల తరంగిణిలో కార్తీక మాస వన సమూహంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ, రంపచోడవరం డివిజనల్ ఫారెస్ట్ అధికారి రవీంద్ర దామ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ ముఖ్య అతిథులుగా హాజరైనరు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక సమూహరణ నిర్వహించుకుని కుటుంబ సభ్యులతో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది సంతోషంగా ఉండే విధంగా ఇటువంటి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. వివిధ కార్యాలయాలలో అందరూ అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు ఆరోగ్యంగా ఉండే విధంగా వ్యాయామం, యోగ చేయాలని ఆయన అన్నారు. ఈ వన సమూహరణలో మహిళలు సంతోషంగా ఉండే విధంగా మహిళలకు చైర్ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అదేవిధంగా ఈ వన సమూహరణ ఏర్పాట్లు ఏర్పాటు చేసినటువంటి ఎంపీడీవో విశ్వనాథకు, ఐటీడీఏ ఏపీవో జనరల్ డిఎన్ రమణాకు, తాసిల్దార్ బాలాజీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంవత్సర శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, పిహెచ్ఓ కే చిట్టిబాబు, డీఏవో రాంబాబు, ఉపాధి హామీ పథకం ఏపీడి జి.శ్రీనివాస రావు, ఏడిఏసి హెచ్ కె వి చౌదరి, ఫారెస్ట్ రేంజ్ అధికారులు అనుష, ఏడుకొండలు, జిసిసి డివిజనల్ మేనేజర్ జి. పార్వతీశ్వరరావు,సిడిపిఓలు సంధ్యారాణి, లక్ష్మీ ప్రసన్న, తహశీల్దారులు సత్యనారాయణ, కే సూర్యనారాయణ, ఎంపీడీవోలు శ్రీనివాసరావు దొర,కె. రాజమణి, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ సూర్య నారాయణ, డిప్యూటీ ఇంజనీర్లు సాయి సతీష్, పి.వెంకటరమణ, ఎ ఇ సత్యనారాయణ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దు..

వి.ఆర్.పురం, నవంబర్ 28, ప్రభాతవార్త



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్ము కోవాలని తహసీల్దార్ వై.సరస్వతి రైతులకు పిలుపు నిచ్చారు. గురువారం మండలం లోని పెద్దమట్టపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ వెట్టి.లక్ష్మి టెంకాయ కొట్టి, రిబ్బన్ కత్తిరించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించడం ద్వారా కలిగే ఉపయోగాలు, దళారులకు విక్రయించు కోవటం ద్వారా జరిగే నష్టాన్ని వివరించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆమె సూచించారు. వ్యవసాయ శాఖహౌఅధికారి ఎన్.రఘుకుమార్ మాట్లాడారు. ప్రభు త్వం ధాన్యానికి గిట్టుబాటు మద్దతు ధర క్వింటాకు రూ. 2,300 ప్రకటించడం జరిగిందన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చే రైతులు, ధాన్యంలో తేమ లేకుండా చూసుకోవాలన్నారు. రైతులు ధాన్యం విక్రయాలు జరిపిన 48.గంటల్లోనే తమ,తమ బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతాయని స్పష్టం చేశారు. రెవెన్యు ఇన్స్పెక్టర్ ఎం.రామకృష్ణ, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


## లోదొడ్డి పంచాయితీల్లో విద్యుత్ సమస్యలపై వినతులు

రాజవొమ్మంగి, నవంబరు 28, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయితీల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలంటూ అడ్డతీగలలో గురువారం విద్యుత్ వినియోగదారుల పరిస్కారవేదిక కార్యక్రమంలో చైర్ పర్సన్‌కు గిరిజన సంఘ నాయకులు జర్తా రాజు, సత్యనారాయణలు వినతిపత్రాన్ని ఇచ్చారు. లోదొడ్డి పంచాయితీ త్రిపేజ్ సౌకర్యం, కిండంగి గ్రామానికి విద్యుత్, పి.వి.టి.జిలకు విద్యుత్ సౌకార్యాలను కల్పించాలని వినతి పత్రంలో కోరారు. విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు స్థానిక జూనియర్ కాలేజీ లో జరిగింది విద్యుత్ గురించి చాలా విపులంగా తెలియజేసారు. ఈసమావేశంలో (సి.జి.ఆర్.ఎఫ్) ఛైర్ పర్సన్ డా. బి.సత్యనారాయణ, ఆర్థిక సభ్యులు షేక్ బాబర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.గాబ్రియేల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.దివాకర్ పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్ విజయవంతం చేయండి..

కొయ్యూరు, నవంబర్ 28, ప్రభాతవార్త



విద్యార్థుల సామర్థ్యాలు, ఆరోగ్య పరిస్థితుల ను తల్లిదండ్రులకు వివరించేందుకు డిసంబర్ 7న నిర్వహించనున్న ఉపాధ్యా యులు, తల్లిదండ్రులతో జరిపే సమా వేశాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి రాంబాబు, సిఎహెచ్ స్కూల్ హెచ్‌ఎంబిఎల్ ఎన్ మూర్తి కోరారు. గురువారం స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో మండలంలో ఉన్న ప్రాథమిక, ఉన్నత, ఆశ్రమపాఠశాలలో ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ డిసెంబర్ 7న నిర్వహించనున్న మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశంలో ప్రధానంగా విద్యారుల సామర్థ్యం, ఆరోగ్య సంబంధిత వివరాలను ద్వారా పిల్లల తల్లిదండ్రులకు అందజేసేందుకు ఉపాధ్యాయులు తగిన వివరాలతో సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ స్కూల్‌హెచ్‌ఎం మూర్తి మాట్లాడుతూ భవిష్యత్ దృష్ట్యా ప్రతి ఉపాధ్యాయులు దీనిని శ్రద్ధ తీసుకోవాలని దీంతో ఎంతో ముందు చూపుగా ఉపయోగం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మూర్తి, ప్రభుదాస్, మహేంద్ర, అప్పలనాయుడు, మురళీకృష్ణ,సత్యనారాయణ, గోపాల్, సత్తిబాబు, మృదుభాషిణి, గీతాంజలి, దేవేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాగర్ సిమెంట్ కార్మికులకు గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ సౌకర్యం ఏర్పాటు

కసింకోట, నవంబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని బయ్యవరం గ్రామంలో గల సాగర సిమెంట్ కంపెనీలో పనిచేసిన కార్మికులకు 20 లక్షల రూపాయల విలువ గల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు జనరల్ మేనేజర్ ఎన్ వి ప్రసాదరావు గురువారం తెలిపారు. ఇటీవల కసింకోట గ్రామం హౌసింగ్ కాలనీకి చెందిన కొల్లి నాగార్జున అనే వ్యక్తి మరణించాడని, కంపెనీ కల్పించిన గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ వలన 20 లక్షల రూపాయలు మంజూరు అయిందని తెలిపారు. ఈ 20 లక్షల రూపాయలు నాగార్జున కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్ పాండురంగారావు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా జరిగే పనులపై ఉపాధి సిబ్బంది పనిచేయడం ముఖ్యం




ముంచంగిపుట్టు, నవంబర్ 28, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం ద్వారా జరిగే పనులపై క్షేత్ర స్థాయి నుంచి జవాబుదారీ తనంగా ఉపాధి సిబ్బంది పనిచేయడం ముఖ్యమని అరకు నియో జకవర్గం ఎమ్మెల్యే రేగ మత్స్య లింగం అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆథరణలో జరిగిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రొసీడింగ్ అధికారిగా డ్వామా పీడీ డా.డి.వి విద్యాసాగర్, హాజర య్యారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం ద్వారా వేతనం రూపములో రూ.24 కోట్లు 7లక్షలు, మెటీరియల్ రూ.96లక్షల 22 వేలు, మొత్తము -25కోట్ల 3 లక్షలు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా ఖర్చు మొత్తము రూ.9 కోట్లు 93 లక్షల 47 వేలు. ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ద్వారా ఖర్చు మొత్తము రూ.15 కోట్లు 22 లక్షల 56 వేలు, సర్వశిక్షాణ అభియాన్ శాఖ ద్వారా ఖర్చు మొత్తము రూ.10 లక్షల 96 వేలు ఖర్చు పైన 15 విడత సామాజికతనికి బృందం వారు 2023 ఏప్రిల్ నుండి 2024 మర్చి 31 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీ అనంతరం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో డ్వామా పీడీ డాక్టర్ డివి. విద్యాసాగర్ ఆధ్వర్యంలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులు పారదర్శకం గా జరగాలన్నారు. వేతనదారులకు పనులు కల్పించడంతోపాటు మస్టర్లు సకాలంలో వెయ్యాలన్నారు. ఉపాధి హామీ పథకం పనుల కల్పనలో ఎటువంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదన్నారు. తనిఖీలు చేసే అధికారులు ఉపాధి పనుల్లో ఎటువంటి అవకతవకలు అవినీతి జరిగిన కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సోషల్ ఆడిట్ అధికారులను సూచించారు. మండలంలో 23 పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల్లో కొలతల్లో లెక్కలు, తేడాలు పని కల్పించిన ప్రదేశాల్లో బోర్డులకు పేర్లు లేకపోవడం , వేతనదారులకు కూలి సొమ్ము తక్కువ పడటంపై సోషల్ ఆడిట్ అధికారులు ప్రజా వేదికలో తెలిపారు. ఈ సందర్భంగా పీడీ విద్యాసాగర్ మాట్లాడుతూ మండలంలో అన్ని పంచాయతీల్లో సామాజిక తనిఖీల్లో 33 వేల 816 రికవరీ చేయడంతో 27, వేల 200 రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగిందని, దీంతోపాటు ప్లాంటేషన్లో చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను ప్లాంటేషన్ చేయాలని ఉపాధి సిబ్బందికి ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిల్లా విజిలెన్స్ అధికారిణి నిర్మలా దేవి, అడిషనల్ విజిలెన్స్ అధికారి వెంకటేశ్వరరావు, ఏపీడీ శ్రీనివాసు, ఎంపీడీవో సాయి హర్ష, పిఆర్ ఏఈ మురళీకృష్ణ, ట్రైబల్ వెల్ఫర్ ఏఈ రాములు, ఏపీవో సంఘం నాయుడు, ఎం జీఎన్ఆర్ ఈజీ ఎస్ సిబ్బంది, ఎంపీటీసీలు, సర్పంచులు, వేతనదారులు పాల్గొన్నారు.

## మాకవరం పంచాయతీలో 11 వరికుప్పలు దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ముంచంగిపుట్టు, నవంబర్ 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని మాకవరం పంచాయతీ కేంద్రంలో గురువారం మధ్యాహ్నం కల్లాల వద్ద నూర్పునకు సిద్ధంగా ఉన్న 11 వరికుప్పలను గుర్తుతెని వ్యక్తులు నిప్పంటించారు. దీంతో వరికుప్పలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో గిరిజన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మాకవరం గ్రామ పొలిమేర వద్ద ఉన్న కలాల్లో ఇటీవల రైతులు తమ పొలాల్లో కోసిన వరి పంటను నూర్చేం దుకు సిద్ధం చేశారు. అయితే గురువారం మధ్యాహ్నం వరికుప్పల నుండి భారీ స్థాయిలో పొగలు మంటలు రావడంతో రైతులు పరుగు పరుగున వరికుప్పల వద్దకు చేరుకున్నారు .అప్పటికే వరికుప్పలు పూర్తిగా దగ్ధమవుతూ కనిపించాయి. రైతుల హుటా హుటిన బిందెలో బకెట్ల సహాయంతో నీరు తీసుకువచ్చి వరికుప్పల మీద జల్లినప్పటికీ ప్రయోజనం లేకపోయింది అప్పటికే వరికుప్పలు పూర్తిగా దగ్ధమై బూడిదగా మారిపోయాయి. చేతికొచ్చిన పంట ఇలా అగ్నికి ఆహుతై బూడిద కావడంతో రైతులు సంఘటన స్థలం వద్ద బోరున విలిపించారు. ఈ దగ్ధమైన వరికుప్పలు మాకవరం గ్రామానికి చెందిన కోడా రాంబాబు, మజ్జి జీనబంధు, వంతాల బొగ్గు, సుక్రి లైకోన్, ఎం.కార్తీక్, గొల్లోరి. మోదొనో, కోడా సుందరమ్మ, మఠం సూర్యనారాయణ పడాల్, కోడా ధనుర్ జై, బజ్జంగి రాజు, బజ్జంగి రామన్నలకు చెందిన 11 వరికుప్పలు ఈ సంఘటనలో పూర్తిగా దగ్ధమై కాళీ బూడిద అయిపోయాయి. ఒక్కొక్క వరికుప్ప విలువ 50 వేల రూపాయల వరకు ఉంటుందని 5 లక్షల 50వేలరూపాయిల మేరా ఆస్తి నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని ఈ ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై చర్య తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు సేకరించడం జరిగిందని పంట నష్టం వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తాసిల్దార్ నర్సమ్మ విలేకరులకు తెలిపారు.

## కొక్కిరాపల్లిలో అదుపు తప్పి లోయలోకి దూసుకు వెళ్లిన లారీ

పాడేరు, నవంబర్28, ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం కొక్కిరాపల్లి ఘాట్‌లో తారు లారీ అదుపు తప్పిలోయలోకి దుసుకువెళ్ళింది. జాతీయ రహదారి రోడ్డు పనులు నిమిత్తం వెళుతున్న సమయంలో లారీ అదుపు తప్పి లోయలోకి దుసుకు వెళ్లగా ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆస్పత్రిలో ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నారు.

## బైకులు దొంగతనాలకు పాల్పడిన ఇరువురు అరెస్ట్

నక్కపల్లి, నవంబర్28, ప్రభాతవార్త



తరచు బైకు దొంగతనాలు పాల్పడుతున్న ఇరువురు నిందితులను నక్కపల్లి పోలీసులు పట్టుకున్నారు. గురువారం ఉదయం మండలంలోని ఉపమాక జంక్షన్ ముఖద్వారం వద్ద ఈ బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఈ వ్యక్తులు సంచారం గమనించిన సీఐ కె.కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీబాబు హెడ్ కానిస్టేబుల్ మహేష్, బంగారిలు కలిసి పట్టుకున్నారు. ఈ మేరకు సీఐ కే.కుమార స్వామి విలేకరులతో మాట్లాడుతూ రాజయ్యపేట గ్రామానికి చెందిన మద్దు లోకేష్, ఎస్.రాయవరం మండలం పెట్ట గొల్లపల్లి కి చెందిన ఇరువురు కలిసి మండలంలోని బోయపాడు వద్ద ఒక పల్సర్ బైక్, ఎస్.రాయవరం మండలం అడ్డు రోడ్డు ట్రిమ్మాపురం వద్ద గ్లామర్ బైక్ను తీసుకొని వెళ్లిపోయారని, ఈ మేరకు వీరి కోసం గాలించగా ఉపమాక ముఖద్వారం వద్ద పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ బైక్ దొంగతనాలు పాల్పడిన ఇరువురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై సన్నీ బాబు తెలిపారు.

## ఏపీ పవర్ డిప్లొమా ఇంజనీర్లు అసోసియేషన్ ఎన్నిక

పాడేరు,నవంబర్28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఆంధ్ర ప్రదేశ్ పవర్ డిప్లొమా ఇంజనీర్లు అసోసియేషన్ ఎన్నికలు పాడేరు కాఫీ గెస్ట్ హౌస్‌లో గురు వారం జరిగాయి. జిల్లా అధ్యక్షులుగా ఎన్.సలే మురాజు, (ఏ ఈ,రంపచోడవరం)జిల్లా సెక్ర టరీగా ఎం.వెంకట రమణ, (ఏ ఈ,జి. మాడు గుల) ఆర్గనైజింగ్ సెక్రటరీగా డీ.భాస్కర రావు,(డీఈఈ, కమర్షియల్, పాడేరు), ట్రెజరర్‌గా, వి.శ్రీని వాస్, (జేఈ, పాడేరు సెక్షన్) ఎన్నుకున్నారు. అలాగే పాడేరు డివిజన్ సెక్రటరీగా వి. ప్రభాకర రావు, (ఏఈ, చింతపల్లి), ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి.త్రినాధరావు (జేఈ, అరకు సెక్షన్)ట్రెజరర్‌గా జే.రాము నాయుడు, (జేఈ, టెక్నికల్, పాడేరు) ఎన్నుకున్నారు.

## యండపల్లివలస ఏ పి గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని మృతి

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్

అరకులోయ, నవంబర్ 28, ప్రభాతవార్త



అరకులోయ మండలం యండపల్లివలస గ్రామంలోని ఏపీ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో విషాద ఘటన చోటుచేసుకుంది. పాఠ శాలలో 6వ తరగతి విద్య నభ్యసిస్తున్న మండలంలోని పద్మా పురం పంచాయతీ దుమ్మగుడ గ్రామానికి చెందిన జన్ని ప్రియాంక(11) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. పాఠశాలలో ఉండి చదువుకుంటుండగానే అస్వస్థతకు గురై మృత్యువాత పడడంపై విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు, గురుకుల బాలికల పాఠశాల నిర్వా హకుల నిర్లక్ష్యంపై మండిపడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జన్ని ప్రియాంక మృతికి పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్, ఏఎన్ఎం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని, పాపని చూడడానికి పాఠశాలకు ఉదయం పడకుండున్నర సమ యంలో వచ్చామని, అయితే అప్పటికే పాపకి ఒంట్లో బాగోలేదని తమకు పాప చెప్పడంతో పాఠశాల ప్రిన్సి పాల్ అనుమతితో ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్స చేయించి, తిరిగి పాఠశాల కు తీసుకువెళ్లామని తండ్రి జన్ని మోహన్ విలేకరులకు తెలిపారు. పాపకి ఒంట్లో బాగోలేని కారణంగా తమతో ఇంటికి తీసుకెళ్తామని చెప్పిన పృటికీ ప్రిన్సిపల్, వార్డెన్ ఒప్పుకోకపోవడంతో తాము బాధతో ఇంటికి తిరిగి వెళ్ళిపోయామన్నారు. సాయం త్రం ఏడున్నర గంటల సమయంలో పాఠశాల నుండి కబురు వచ్చిందని, పాపకి ఒంట్లో బాగాలేదని, ఆసు పత్రికి తీసుకువచ్చామని, వెంటనే రమ్మని తమకు చెప్పారని విద్యార్థిని తండ్రి తెలిపారు. తాము హుటా హుటి న ఆసుపత్రికి వచ్చమని, అప్పటికే తమ పాప చనిపోయి ఉందని జన్ని ప్రియాంక మృతికి ప్రిన్సిపాల్, వార్డెన్, ఏఎన్ఎం నిర్లక్షమే కారణమని, న్యాయం చేయాలని ప్రియాంక తల్లిదండ్రులు డిమాండ్ చేసారు.




## మాధ్యమాల దుష్ప్రచారంపై అవగాహన

పాడేరు,నవంబర్28,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమాల దుష్ప్రచారము అనే అంశంపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు.దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వణుము చిట్టబ్బాయి మాట్లాడుతూ యువతి యువకులు సోషల్ మీడియాలో మంచిని మాత్రమే అనుసరించాలని, విద్యార్థినీ విద్యార్థులు సామాజిక మాధ్యమాలను ఉపయోగించి వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లాయర్ ఎస్.కృష్ణమోహన్ హాజరై మాట్లాడుతూ యువతి యువకులు సామాజిక మాధ్యమాలను తరచూ ఉపయోగిస్తున్నారని వాటిని మంచి మార్గాల్లో ఉపయోగించాలని, వాటిని చెడు మార్గాల్లో ఉపయోగిస్తే విద్యార్థులు జీవితము నాశనం అవుతుందని చట్టాలు మరియు ఇందులో పొందుపరిచిన శిక్షలు యాక్ట్ గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎన్ రసూల్ ,ఐక్య సి- కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ జి. గౌరీ శంకర్రావు, సిహెచ్.అచ్యుత్ వి.శంకర్రావు, జెకెసి కోఆర్డినేటర్ జి.భాస్కర్ రావు జి.గోవిందరాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మూలజంప గ్రామంలో సిసి రోడ్డు శంకుస్థాపన..

ఎలమంచిలి, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని మూలజంప గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో కూటమి నాయకుల ఆధ్వర్యంలో సుమారు 8 లక్షలు రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డును కాలనీలో నిర్మాణం చేయడం జరుగుతుందని కూటమి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమానికి రాంబిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు, రాంబిల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర పనులను ప్రారంభించారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు అందుకూరి ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు షేక్ నాగురు, సర్పంచ్ వేగీ అచ్చియ్యనాయుడు, స్కూలుచైర్మేన్ పిల్లా గోవింద, కోరిబిల్లి సత్తిబాబు, జనాపాల అప్పలనాయుడు, వేగి సత్తిబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.


IN THE HONOURABLE COUR OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GAJUWAKA

O.S.No.173 OF 2003

Between:
Panchadarala Sankararao ... Plaintiff
And :
Barnikana Thalpula Nauidu and 4 Others ... Defendant

To
1) Yalamanchili Nagamani, W/o. Yalamanchili Lakshmi Narayana, D.No.9-8-228, Jogavanipalem, Gajuwaka Mandalam, Visakhapatnam - 530 026. (Defendant No.2)
2) Yalamanchili Lakshmi Narayana, S/o. Yalamanchili Gangaraju, D.No. 9-8-228, Jogavanipalem, Gajuwaka Mandalam, Visakha.patnam - 530 026. (Defendant No.3)

NOTICE

Take notice that the above named Plaintiff has filed a suit against the Defendants No.1 to 5 Praying the Honourable Court to Pass decree and Judgment in favour of the Plaintiff and against the Defendants for a permanent injuction restraining the Defendants, their men, and agents from ever interfering with the peaceful possession and enjoyment of the plaint schedule property and for costs and such other reliefs. As such the Defendants No.2 and 3 of you are hereby summoned to appear in the above Court in Person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on **10-12-2024 at about 10-30 A.M.,** in default of your appearance on that day the suit will be heard and determined in your absence.

Visakhapatnam SANAPALA NARASIMHA SWAMY,
Date : 27/11/24 Advocate, Visakhapatnam.


## రంగురాళ్ల తవ్వకాలపై గిరిజనులకు అవగాహన..



కొయ్యూరు, నవంబర్ 28, ప్రభాతవార్త

ఏజెన్సీ అటవీ ప్రాంతాల్లో రిజర్వ్ పారెస్టు పరిధిలో అక్రమ రంగురాళ్ళ తవ్వకాలు సాగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పెదవలస అటవీ రేంజ్ అధికారిణి శివరంజని అన్నారు. పెద వలస రేంజ్ పరిధిలో ఉన్న దొడ్డికొండ, గ్రామ శివారులో పాటు శరభన్నపాలెం, రంపుల అటవీ ప్రాంతాల్లో కొందరు ఇటీవల రంగురాళ్ల తవ్వకాలు సాగిస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో గురు వారం ఆయా ప్రాంతాల్లో రేంజ్ అధికారిణి శివరంజని, ఫారెస్ట్ అధికారి నూకరాజు గార్డు గోపిల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో గిరిజనులకు రంగురాళ్ళు అక్రమంగా తవ్వితే పడే శిక్ష, తగిన కేసుల పై అవగాహన కల్పించారు. ఫారెస్టు ప్రాంతంలో ఎవరైనా రంగురాళ్ల తవ్వితే ముందుగా తెలియజేయాలని, ఏ ఒక్కరూ అలా వెళ్లవద్దని కోరారు. ఇప్పటికే ఆయా క్వారీలున్న ప్రాంతాల్లో సిబ్బంది గస్తీ తిరిగే టట్లు డ్యూటీలు వేశామని, మరింత తనిఖీలు పెంచుతున్నట్లు రేంజర్ శివరంజని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి నూకరాజు, గార్డు గోపి పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో 4 క్యాడర్ల పోస్టుల భర్తీకై చర్యలు

పాడేరు, నవంబర్ 28, ప్రభాతవార్త

పాడేరు వైద్య కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్, సైక్యోటరీ సోషల్ వర్కర్, జనరల్ డ్యూటీ అటెండెంట్ మొదలగు నాలుగు కేడర్ల పోస్టుల భర్తీకై ప్రొవిజినల్ జాబితా విడుదల చేయనున్నట్లు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డి. హేమలత శ్రీ గురువారం ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థుల అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించిన పిదప తుది యోగ్యత జాబితా విడుదల చేస్తున్నట్లు వివరించారు. కాగా పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో 256 వివిధ పారామెడికల్ మరియు మినిస్టీరియల్ పోస్టులకు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో 34 కేడర్లలో ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేయుటకు గాను గత ఏడాది నవంబర్ 30న నోటిఫికేషన్ వెలువరించిన విషయం తెలిసిందే. అదేవిధంగా అభ్యర్థుల పరిశీలన, 19 క్యాడర్లకు సంబంధించి ఈ ఏడాది ఫిబ్రవరి 26న రెండో జాబితా విడుదల చేసిన విషయము తెలిసిందే. ప్రస్తుతం వాటిలో నాలుగు క్యాడర్లకు సంబంధించి ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ విడుదల చేయడానికి సిద్ధమైనట్లు ప్రిన్సిపాల్ ఈ ప్రకటనలో తెలిపారు.

## బెల్ట్ షాప్ వేలంపాటపై పోలీసులు విచారణ



నక్కపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

యస్. రాయవరం మండలం పేట సూది పురం గ్రామంలో బెల్ట్ షాప్ వేలంపాట పెట్టడంపై పోలీసులు విచారణ చేశారు. గ్రామం లోని బెల్ట్ షాపులు నిర్వహణ చేయకూడదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ అనధికారికంగా వేలం పాట నిర్వహించడంపై ఉన్నతాధి కారులకు ఫిర్యాదులు వెళ్లడంతో పోలీస్, ఎక్సైజ్ అధికారులు స్పందించారు. దీంతో స్థానిక ఎస్సై ఏ. విభూషణరావు, పాయకరావు పేట ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు గ్రామంలోని పర్యటించారు. బెల్ట్ షాపు వేలం పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలం నిర్వహిం చడం చట్ట విరుద్ధమని అటువంటిది ఏమన్నా ఉంటే విరమించు కోవాలని గ్రామ పెద్దలకు ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


ఇండియన్ బ్యాంక్ | సీతమ్మధార బ్రాంచ్
డోర్ నెం.50-96-8/5, మొదటి అంతస్థు,
ప్లాట్ నెం.ఎమ్ఐజి-23, సీతమ్మధార, ఎన్ఇ లే అవుట్, విశాఖపట్నం - 530013. ఫోన్. 0891-2723300

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : ఋణగ్రహీత /తనఖాదారు(లు): మెస్సర్స్ నేషనల్ కాంక్రీట్, ప్రొప్రయిటర్ : శ్రీమతి పూదోట సాగరిక, డోర్ నెం.51-1-1/56/18ఎఫ్/1802, ల్యాన్‌సమ్ ఆక్సిజన్ టవర్స్, మెయిన్ రోడ్డు లెఫ్ట్ సైడ్, రెవెన్యూవార్డు నెం.10, సీతమ్మధార, విశాఖపట్నం – 530013. శ్రీమతి పూదోట సాగరిక (ప్రొప్రయిటర్), డోర్ నెం.51-1-1/56/18ఎఫ్/1802, ల్యాన్‌సమ్ ఆక్సిజన్ టవర్స్, మెయిన్ రోడ్డు లెఫ్ట్ సైడ్, రెవెన్యూవార్డు నెం.10, సీతమ్మధార, విశాఖపట్నం – 530013. శ్రీమతి పూదోట సాగరిక, భర్త : శ్రీ విజయ్ చంద్ర మద్దినేని, ఫ్లాట్ నెం.203, విద్య గ్రాండ్ అపార్ట్‌మెంట్, రామిరెడ్డిపేట, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ – 522601. శ్రీమతి ఎమ్. ప్రకాశమ్మ, భర్త : దాసయ్య, డి.నెం.10-21, తురకపాలెం, నకరికల్లు, రావిపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ – 522603.

డియర్ సర్ / మేడమ్

విషయం : మెస్సర్స్ నేషనల్ కాంక్రీట్, ప్రొప్రయిటర్ : శ్రీమతి పూదోట సాగరిక (ఋణగ్రహీత) మరియు శ్రీమతి మద్దినేని ప్రకాశమ్మ (హామీదారు) లోన్ ఖాతా నెం.7128943394, ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార బ్రాంచ్- గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లక్షలలో) | తేది:13-11-2024 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | GENERAL MSME-TL-REPO | 7128943394 | రూ.98,00,000/- | రూ.23,33,482/- |

మీలో చెల్లించవలసిన బకాయి తేది:13-11-2024 నాటికి రూ.23,33,482/- (అక్షరాల ఇరవై మూడు లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) సదరు సొమ్ము పై తేది:14-11-2024 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమయ్యేదు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా తేది:14-11-2024 నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:13-11-2024 నాటికి రూ.23,33,482/- (అక్షరాల ఇరవై మూడు లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు తేది.16.11.2024న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపినను మాకు తిరిగి వచ్చినది. తేది:14.11.2024 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో తేది.13.11.2024 నాటికి చెల్లించవలసిన రూ.23,33,482/- (అక్షరాల ఇరవై మూడు లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్దమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

మద్దినేని ప్రకాశమ్మ గారి పేరున గల ఆస్తి : నరసరావుపేట డిస్ట్రిక్ట్, నరసరావుపేట ఎస్ఆర్ఓ, నరసరావుపేట - 522601, అరండల్‌పేట, పాత పల్నాడు బస్టాండ్ దగ్గర, గవర్నమెంట్ హాస్పిటల్ పడమర వైపు, కొత్త వార్డు నెం.5, పాత వార్డు నెం.4, డి.నెం.5-1-428, టి.ఎస్.నెం.970, నరసరావుపేట పాత డి.నెం.413/సి-2ఎ లోని 233.16 చ.గజాల విస్తీర్ణం గల కమర్షియల్ ఆస్తి యావత్తు. హద్దులు : తూర్పు : కె. అన్నమ్మ మరియు ఇతరుల స్థలం మరియు సొంత గోడ - 122.0 అ॥లు, దక్షిణం : మున్సిపల్ డ్రైనేజ్ - 18.0 అ॥లు, పడమర: గోనుగుంట్ల నరసింహారావు - 122.0 అ॥లు, ఉత్తరం : శాంతయ్య చౌల్ట్రీ - 18.0 అ॥లు.,

తేది : 14-11-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



చీపురుపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త :

రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలు కావాలని చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం నాడు చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు స్వామి నాయుడు సారథ్యంలో చిరంజీవి చారిటబుల్ ట్రస్టు ద్వారా విసగిరి తనయుడు వి.శివరాం, వారి స్నేహితులు గట్టు చక్రవర్తి రెడ్డి, డి.శ్రీచరణ్ జె.అబి, పి.ప్రణవ్, పి.ప్రణీత్, డి.శ్రీచరణ్, సి.హెచ్ అజయ్ కుమార్, చంద్రశేఖర్‌లు ఆల్ ఇండియా చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యుడు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి మాటలకు స్ఫూర్తిగా ఈ రోజున చిరంజీవి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందని వారందరికీ అభినంధించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయంగా యువత అంతా ముందుకు రావాలని అలాగే నేత్రదానం అవయవ దానం కూడా ప్రతి ఒక్కరూ చేయాలని కోరారు. అనంతరం చారిటబుల్‌ట్రస్టు ద్వారా రక్తదానం ఏసిన యువకులు ధృవీకరణ పత్రాలను తీసుకున్నారు.

## సామాజిక దార్మికుడు మహాత్మ జ్యోతిరావు పూలే

విజయనగరం, నవంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శినికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జనసేననేత గురాన అయ్యలు అన్నారు. జ్యోతిరావుపూలే వర్థంతిని పురస్కరించుకుని గురువారం గురాన కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ దేశంలో కులవివక్ష అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన తొలి వ్యక్తి పూలే అని కొనియాడారు. శతాబ్దాల నాడే అణగారిన వర్గాల కోసం, స్త్రీ విద్య కోసం చిత్తశుద్ధితో ముందుకు వెళ్ళిన మహాత్మ జ్యోతిరావు పూలేనన్నారు. ఆయన ప్రజల హృదయాల్లో నేటికీ నిలిచి ఉన్నారని కొనియాడారు. వారి ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు చింతా కాశీనాయుడు, నాగులపల్లి ప్రసాద్, సిరిపురపు దేముడు, రాజేష్, ఎం.పవన్‌కుమార్, గొల్లపల్లి మహేష్, పృధ్వీ, భరత్, బార్గవ్, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

విజయనగరం, నవంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి



తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విషయమై చర్చించేందుకు గురువారం విజయనగరం నియోజకవర్గ స్థాయి సమావేశం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటు, నియోజకవర్గ, పట్టణ, మండల కమిటీ నాయకులు, డివిజన్, గ్రామ అద్యక్ష ప్రదాన కార్యదర్శులు కార్పొరేటర్, ఎంపిటిసి, సర్పంచ్ అభ్యర్థులు క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అదితి



విజయనగరం, నవంబరు 28 ప్రభాతవార్త

విజయనగరం నియోజకవర్గం పరిధిలోని రాకోడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే అథితి గజపతిరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ 2024-25 సంవత్సరానికి సంబందించి సాధారణ దాన్యాన్ని క్వింటాల్‌కు రూ.2,300 మద్దతు ధరగా ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఉచిత గోనె సంచులు, లేబర్ చార్జీలు , రవాణా చార్జీలు భారం ప్రభుత్వం భరిస్తుందన్నారు. రైతులు తమకు నచ్చిన రైస్‌మిల్లుకు అమ్ముకునే వెసులుబాటు కల్పించిందన్నారు. 48 గంటల్లోనే దాన్యం సొమ్ము రైతు ఖాతాలో జమ చేస్తుందన్నారు. అలాగే విజయనగరం నియోజకవర్గంలో జొన్నవలస, రాకోడు, కోరుకోండ గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సంకల్పంపై ప్రత్యేక దృష్టి : విశాఖరేంజ్ డిఐజి


మెరకముడిదాం, నవంబరు 28 ప్రభాతవార్త :



గంజాయి అక్రమ రవాణా, సైబర్ క్రైమ్ నివారణ, మహిళలు చిన్నపిల్లలపై అఘాయిత్యాలు అరికట్టేందుకు సంకల్పం అనే అవగాహన కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు విశాఖ రేంజ్ డిఐజి గోపీనాద్ అన్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు ఎటువంటి సమాచారం ఉన్న 1972 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని అన్నారు. గురువారం బుదరాయవలస పోలీస్టేషన్‌ను సందర్శించి పలు దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంకల్పం అనేది సైబర్‌క్రైమ్, గంజాయి అక్రమ రవాణా, మహిళలు చిన్నపిల్లలపై అఘాయిత్యాలు నివారించేందుకు చేపట్టే ఒక అవగాహన కార్యక్రమమని అన్నారు. ఈ రోజు సైబర్ క్రైం అనేది పెను సవాళ్ళుగా మారిందని, ఈ విషయమై బ్యాంకర్లతో కూడా ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. అనంతరం మహిళా పోలీసులతో పోలీస్టేషన్ ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వకుల్ జిందల్, సిఐ జి.శంకరరావు, మెరకముడిదాం ఎస్.ఐ జె.లోకేష్‌కుమార్, గరివిడి ఎస్.ఐ బి.లోకేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, మండలంలో ఉన్న మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు విక్రయించిన ఎరువులు డీలర్లపై చర్యలు


పాచిపెంట, నవంబరు 28 ప్రభాతవార్త :



మండలంలో గల పెర్టిలైజర్స్ యజమానుదారులు అధిక ధరలకు అమ్మిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. మండలంలో గల గురువారం పాచిపెంట శ్రీకృష్ణా స్టోర్స్, బూర త్రినాద ఎరువుల షాపులలలో ఆయన ఆకస్మిక తనిఖీ చేయగా సరైన రశీదులు ఇవ్వకుండా రైతులకు ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు తెలిపారు. వీరికి ఎరువుల విక్రయం నిలుపుదల చేసినట్లుగా తెలిపారు. అంతేకాకుండా తగు చర్యల నిమిత్తంపై అధికారులకు నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు. రశీదు ఇవ్వకుండా అమ్మటం ఎఫ్‌సిఒ 1985 క్లాస్ ఐదు ప్రకారం చర్యలు తీసుకోబడగాయని రైతులకు గ్రామ వ్యవసాయ సహాయకుల పర్యవేక్షణలో ఎరువులు విక్రయించబడతాయని వ్యవసాయాధికారి తెలిపారు. వ్యవసాయ అధికారితో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్, రాకేష్ పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి

నెల్లిమర్ల,నవంబరు 28 ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయితీ పారిశుద్య విభాగంలో పనిచేస్తూ మృతి చెందిన తుపాకుల రమణమ్మ, బొమ్మాలి వెంకట్ కుటుంబాల్లో ఒక్కో ఉద్యోగం , అలాగే ఇతర సమస్యలను పరిష్కరించే విధంగా కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని ఎపి మునిసపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు కమీషనర్ కె.అప్పలరాజుకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు జగన్మోహన్ మాట్లాడుతూ తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తున్న మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కారుణ్య నియామకాలను చేపట్టకపోతే డిసెంబరు 10 తర్వాత సమ్మెలోనికి వెళ్లడానికి సిద్దంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాబూరావు, పైడిరాజు,రాము,రాజు,బాధిత కుటుంబాలకు చెందిన మహిళలు గౌరీ, సుజాత తదితరులు పాల్గొన్నారు

## మెగా పేరెంట్స్ మీటింగ్ కోసం ప్రణాళిక సమావేశం



రామభద్రపురం, నవంబరు 28 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 7న జరగబోయే మెగా పేరెంట్స్ మీటింగ్ కోసం ప్రధానోపాధ్యాయులు కె.కామేశ్వరరావు ఉపాధ్యాయులందరినీ సమావేశ పరిచారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానం పలకడం, పాఠశాలను అలంకరించడం, తల్లిదండ్రులతో విద్యార్థుల ప్రగతిని తెలియజేయడం సాంస్కృతిక కార్యక్రమాలు, శుభదిన భోజన కార్యక్రమం ఏర్పాటు మొదలైన అంశాలను ఎలా నిర్వహించాలో ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను విడుదల చేశారు. ఉపాధ్యాయులకు కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ మెగా పేరెంట్స్ మీంటిటిన్‌ను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ కార్యదర్శి ఆర్.ప్రభాకరరావు పేర్కొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

పార్వతీపురం, నవంబరు 28 ప్రభాతవార్త



మహాత్మాజ్యోతిరావు పూలే వర్థంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతిని వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం డిఐపిఆర్ఒ, కలెక్టరేట్ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్థంతి కార్యక్రమం బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త మహాత్మాజ్యోతిరావు పూలేనని కొనియాడారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం, మహిళల విద్య, అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుబావుడని పేర్కొన్నారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో స్త్రీజనోద్దరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి పూలే అని తెలిపారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, ఆయన ఆశయ సాధనకోసం కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి లోచర్ల రమేష్, కలెక్టర్ కార్యాలయంలోని అన్ని విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతలో పోలీసులు సంకల్ప కార్యక్రమం

కురుపాం, నవంబరు 28 ప్రభాతవార్త



కురుపాం వారపు సంతలో పోలీసులు సంకల్ప కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. గురువారం సంతలో గిరిజనులకు పలు విషయాలపై సబ్ ఇన్‌స్పెక్టర్ పి.నారాయణరావు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు మహిళలపై ఇటీవల జరుగుతున్న సంఘటనను ఎలా ఎదుర్కొవాలి దానిపై అవగాహన పరిచారు. అలాగే సంకల్పం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ నారాయణరావుతో పాటు ఈఎస్ఐ నరసింహులు, హెడ్ కానిస్టేబుల్ దొర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సైబర్ నేరలపై స్థానిక మోడల్ స్కూల్‌లో విద్యార్థినిలకు పలు విషయాలపై మహిళా పోలీస్ లక్ష్మి అవగాహన కార్యక్రమం చేశారు.

## మార్కండపుట్టిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మక్కువ, నవంబరు 28 ప్రభాతవార్త :



మండలంలోని మార్కొండపుట్టి పంచాయతీలో గురువారం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాలనాయుడు ప్రారంభించారు. ఎక్కడా లేని విధంగా మండలంలోకి 14 కొనుగోలు కేంద్రాలను తీసుకొచ్చిన ఘనత గిరిజన శాఖ మంత్రి, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దేనని ఆయన కొనియాడారు. 12 కేంద్రాలు వెలుగు నుంచి ఒక కేంద్రం గిరిజన కార్పొరేషన్ నుంచి ఒక కేంద్రం ద్వారా మండలంలో కొనుగోలు చేయబోతున్నామని ఆయన అన్నారు. మునుపటి ప్రభుత్వంలో రోజు కొద్ది వేచి చూడాల్సిన అవసరం రైతులకు ఇక ఉండదని అన్నారు. కేవలం ట్రక్ సిట్ మూడు గంటల లోపు మిల్లర్లు దించుకునే విధంగా ప్రభుత్వం రూపొందించిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఏవో బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 17శాతం కంటే తక్కువగా ఉన్న ధాన్యాన్ని ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రొక్యూర్ మెంటు చేసుకుంటామని ఆయన అన్నారు. తహశీల్దార్ షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ దాన్యం కొనుగోలుల ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తాను తన సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. మిల్లర్ల దగ్గర గోనె సంచులు రైతులు తీసుకురావచ్చని ఆయన తెలపగా తూరుమామిడి సర్పంచ్ రెడ్డి కృష్ణంనాయుడు మిల్లర్లు ఇచ్చే బస్తాలు వాళ్లు ఇచ్చే బస్తాలలో పది శాతం కూడా పనికి వచ్చే విధంగా లేవని ఆయన తహశీల్దార్‌తో అన్నారు. తహశీల్దార్ స్పందిస్తూ ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. వెలుగు సిసి కెరటాని అనిల్, స్థానిక ఎంపిటిసి బాగ్యలక్ష్మి తెలుగుదేశం నాయకులు బొగు వాసుదేవరావు, చొక్కాపు బుచ్చినాయుడు, వెంపటాపు స్వామినాయుడు, జనసేన మంల ఉపాధ్యఓఉడు వెంపటాపు సుగుణేశ్వరరావు, డాక్టర్ మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ తేలు శ్రీరాములునాయుడు, 21 పంచాయతీ సర్పంచ్‌లు మాజీ సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఒత్తిడికి గురిచేసే శిక్షణలను రద్దు చేయాలి

గరివిడి, నవంబరు 28 ప్రభాతవార్త



ఒత్తిడికి గురిచేసే శిక్షణలను రద్దు చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గజపతినగరం బాలాజీ పాలిటెక్నిక్‌లో జరుగుతున్న స్కూల్ లీడర్ షిప్ ట్రైనింగ్‌లో గుండె పోటుకి గురై మృతు వాత పడ్డ ఉపాధ్యాయునికి కోటి రూపాయలు తక్షణమే పరిహారం అందివ్వాలని ఉపాధ్యాయ లోకం డిమాండ్ చేసింది. స్థానిక విదా య వనరుల కేంద్రం వద్ద భోజన విరామ సమయంలో యుటిఎఫ్ రాష్ట్ర సభ్యుడు డి.రాము, ఎ.సత్యశ్రీనివాస్, గొర్లె పద్మావతి, మంల నాయకులు సూరి శ్రీను, రవికుమార్, గోపాల కృష్ణ తదితరులు నిరసనలు తెలిపారు. ప్రభుత్వ వైఖరిపై విరుచుకుపడ్డారు. ఒత్తిడి వలన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు మృతి చెందారణి వారు మండి పడ్డారు. నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## చట్టబద్ధంగా పిల్లల దత్తత తీసుకోవాలి : మంత్రి సంధ్యారాణి

సాలూరు, నవంబర్ 28 ప్రభాతవార్త



ఎవరైనా దత్తత తీసుకున్న పిల్లలను అతి భద్రంగా చూసుకోవాలని అలాగే పిల్లలను అమ్మినా, కార్మికుకులుగా మార్చినా కఠిన చర్యలు తప్పవని మంత్రి సంధ్యారాణి అన్నారు. గురువారం ఉదయం విశాఖలో చట్ట బద్దత గాని దత్తత పిల్లల అమ్మకాల నివారించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ మన రాష్ట్రంలో మహిళా అభివీద్ధి ఇంకా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 27 శిశు గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే 0-6 వయస్సుగల పిల్లలకు రక్షణ, సంరక్షనను అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని స్పష్టం చేశారు. అంతేకాకుండా విదేశాలకు తీసుకెళ్ళి పిల్లలను కార్మికులుగా మార్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి సంధ్యారాణి హెచ్చరించారు.

## నీటి సంఘాల ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమం

గరుగుబిల్లి, నవంబరు 28 ప్రభాతవార్త :



మండలపరిషత్ అభివృద్ధి కార్యక్రమంలో గురువారం సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబందించి నియమించిన ఎన్నికల సిబ్బందికి ఇరిగేషన్ శాఖ ఏఈఈ, అధారిటీ అధికారి అంబటి ప్రవీణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనర్ ఇరిగేషన్ 13 సాగునీటి చెరువులు మీడియం ఒకటే తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలో కుడి ఎడమ ఆయుకట్టు మేజర్ మూడు సాగునీటి సంఘాలు కొత్తూరు, కొత్తపల్లి, రావివలస, డిసెంబర్ 8వ తేదీన ఎన్నికల నిర్వహిస్తారని తెలిపారు. అలాగే ఎన్నికల నిర్వహణలో సిబ్బందికి నిర్వహించాల్సిన బాధ్యతలతో పాటు నియమ నిబంధనలు వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఎంపిడివో జి.పైడితల్లి, ఎన్నికల అధికారి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జి.గౌరీశంకరరావు, ఈవోపిఆర్‌డిఎల్ గోపాల్‌రావు, ఐసిడిఎస్ అధికారిణి సుగుణ, ఎన్నికల సిబ్బంది హాజరయ్యారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## జ్యోతిరావు పూలే అణగారిని వర్గాల ఆశాజ్యోతి : మాజీ డీసీఎం

సాలూరు, నవంబరు 28 ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్త్రీ విద్య కోసం ఎంతో కృషిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. గురువారం ఆయన నివాసం వద్ద జ్యోతిరావుపూలే 129 వర్థంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు కషి చేసిన తొల వ్యక్తి పూలేనని కొనియాడారు. అంతేకాకుండా ఆ మహనీయుడు అడుగు జాడలు అందరికీ ఆదర్శమని వారు ఆశయాలు సాదించడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ప్రజల హృదయాలలో జ్యోతిరావు పూలే అణగారిన ఆశాజ్యోతి అని పేర్కొన్నారు. వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, గిరి రఘు, పిరిడి రామకృష్ణ, తాడ్డి శంకరరావు, యశోద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాల సాధనకు కృషి చేద్దాం

చీపురుపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త



మహాత్మ జ్యోతిరావు పూలే హస్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని, పూలే, అంబేద్కర్ ఆశయ సమితి సభ్యులు అన్నారు. గురువారం సాధన సమితి సభ్యులు జ్యోతిరావు పూలే 135వ వర్థంతి సందర్భంగా చీపురుపల్లిలో నెలకొల్పిన పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహాత్మజ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్తగా అభివర్ణించారు. సమాజానికి ఆదర్శ ప్రాయుడుని ఆయన సేవలను గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూల అంబేద్కర్ ఆశ సాధన సమితి నాయకులు మిరియాల కృష్ణారావు, అడ్డూరి కృష్ణ, పొదిలాపు వెంకటరావు, మామిడి శ్రీనివాసరావు, రేగాన చిట్టిబాబు, సబ్బిస సత్యనారాయణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

### మాజీ ఎంఎల్ఎ బొత్స అప్పలనర్సయ్య

గజపతినగరం, నవంబరు 28 ప్రభాతవార్త :



రాష్ట్ర ంలోని కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని తాజా మాజీ శాసనసభ్యులు, వైకాపా నేత బొత్స అప్పలనర్సయ్య విమర్శించారు. జ్యోతిరావు పూలే వర్థంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆరు నెలల కూటమి ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా ఉందని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఏఒక్కటి కూడా సమర్ధవంతంగా అమలు చేయలేకపోతుందని అన్నారు. ఈ హామీల అమలుపై ప్రశ్నించే గొంతుక నొక్కే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. ఎన్నో ఆశలను అడియాశలు చేశారని అన్నారు. ఒక పెన్షన్ పెంపు తప్ప ఈ ఆరు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసిందని ఆయన ప్రశ్నించారు. డైవెర్షన్ పోలిటిక్స్ కు పాల్పడుతున్నారని విమర్శించారు. వైకాపా నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పోలీసు యంత్రాంగాన్ని పూర్తిగా వాడుకుంటున్నదని దుయ్యబట్టారు. సమగ్ర భూ సర్వే పై విమర్శలు చేసిన చంద్రబాబు, ఇప్పుడు అదే భూసర్వేను అమలుచేసేందుకు సిద్ధపడుతున్నాడని అన్నారు.ప్రజలను మోసగించడంలో చంద్రబాబు నాయుడు సిద్ధహస్తుడని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచబోమంటూనే ఇప్పుడు పెంచుతున్నారని అన్నారు.ప్రతి గ్రామంలో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నాయని అన్నారు చంద్రబాబు మాటకు చేతలకు పొంతన ఉండదని అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గార తవుడు, మాజీ ఎంపిపి కంది తిరుపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, వైకాపా నాయకులు బెల్లాన త్రినాధరావు, కె.పడినాయుడు, కరణం ఆదినారాయణ, పిఎస్ఎన్ మూర్తి, కర్రి రామునాయుడు , గేదెల జగదీష్, పాండ్రంకి ప్రకాష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ నాగమాధవి తీరుపై భగ్గుమంటున్న టిడిపి శ్రేణులు

### ఎంఎల్ఎ ప్రారంభోత్సవాలకు దూరమవుతున్న టిడిపి -గుషినిలో అభివృద్ధి పనులు అడ్డగింత


నెల్లిమర్ల, నవంబరు 28 ప్రభాతవార్త



నెల్లిమర్ల నియోజక వర్గంలో కూటమి భాగస్వాములైన టిడిపి, జనసేన మధ్య కోల్డ్ వార్ కొనసాగుతోంది. రాష్ట్ర స్థాయిలో ఇరు పార్టీల పెద్దలు ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి చేతులు కలిపేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయనే చెప్పాలి. నియోజక వర్గంలోని క్షేత్ర స్థాయిలో ఇరు వర్గాల మధ్య పచ్చ గడ్డి వేస్తేభగ్గు మనే పరిస్థితి కొనసాగుతోంది.నెల్లిమర్ల ఎంఎల్ఎ లోకం నాగమాధవి తీరు బాగోలేదంటూ టిడిపి నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. బహిరంగ విమర్శల యుద్దానికి సైతం వెనుకాడడం లేదు. ఇటీవల జాతీయ ఉపాది హామీ పథకం నుంచి వచ్చిన నిధులను పంపిణీ చేయడంలో ఎంఎల్ఎ లోకం నాగమాధవి కూటమి పొత్తు ధర్మాన్ని పాటించలేదని మండి పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఎంఎల్ఎ చేతుల మీదుగా జరిగిన పలు ప్రారంభోత్సవ కార్యక్రమం సైతం టిడిపి నాయకులు, కార్యకర్తలు దూరంగా ఉన్నారంటే పరిస్థితి ఏ స్థాయికి చేరిందో ఇట్టే అర్ధం చేసుకోవచ్చు, కేవలం జనసేన నాయకులకు, కొద్దిగా వైసిపి నాయకులకు నిధులు కేటాయించారని, నియోజక వర్గంలో 90 శాతం ఉన్న టిడిపి నాయకులకు నిధుల పంపిణీలో ఎంఎల్ఎ మొండి చేయి చూపారన్నది టిడిపి వర్గాల ఆరోపణ, ఈ క్రమంలో నెల్లిమర్ల మండలం గుషినిలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు మరో అడుగు ముందు కేసి జనసేన నాయకుడు చేపడుతున్న పనులను అడ్డుకున్నారు. అంటే జనసేన తీరును ప్రత్యక్షంగా అడ్డుకునేందుకు సైతం టిడిపి నాయకులు నడుంకట్టారనడానికి ఇదే నిదర్శనంగా నిలుస్తున్నది. మండలంలోని గుషిణి గ్రామంలో జనసేన పార్టీ కి చెందిన కార్యకర్త దుర్గాసి శేఖర్‌కు ఎంఎల్ఎ సుమారు 20 లక్షల రూపాయిల నిదులను మంజూరుచేశారు. ఈ గ్రామంలో టిడిపి నాయకులకు నిధులు మంజూరు చేయకపోవడంతో ఆ వర్గం వారంతా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. గత మూడు రోజుల నుంచి జనసేన కు చెందిన దురగాసి శేఖర్ అభివృద్ధి పనులను ప్రారంభించినప్పటికి ఆ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు చందక నారాయణరావుతో పాటు జమ్ము సురేష్, చందక సూర్యారావు,కోరాడ తవిటినాయుడు, చందక భుజంగరావు, స్థానికులు గట్టిగా అడ్డుకున్నారు. పనుల కోసం తెచ్చిన జెసిబి యంత్రాన్ని అడ్డుకోవడంతో పనులు మళ్లీ నిలిచిపోయాయి. టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎంతో కష్టపడి కూటమి పొత్తు ధర్మంలో భాగంగా జనసేన అభ్యర్థి లోకం నాగమాధవి విజయం కోసం కష్టపడ్డామని అయితే ఆమె విజయం సాధించిన తర్వాత పొత్తు ధర్మానికి వ్యతిరేకంగా వెళ్తున్నారని అన్నారు. తమ గ్రామంలో తమకు నిదులు కేటాయించకుండా జనసేనకు నిధులు ఇస్తే తాము ఎలా ఊరుకుంటామని ప్రశ్నించారు పొత్తు ధర్మం ప్రకారం తమకు కూడా నిధులు కేటాయిస్తేనే పనులుజరగనిస్తామని లేదంటే ఇలాగే అడ్డుకుని పోరాడుతామని అన్నారు. పరిస్థితులను ఎంఎల్ఎ గమనించి తీరు మార్చుకుని తమకు న్యాయంచేయాలని వారు కోరారు.

## నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్‌లో సిసి కెమేరాల ఏర్పాటు

నెల్లిమర్ల,నవంబరు 28 ప్రభాతవార్త



స్థానిక రామతీర్థం జంక్షన్‌లో సిసి కెమేరాలను ఏర్పాటుచేసినట్లు ఎస్ఐ బి.గణేష్ గురువారం తెలిపారు. సిసి కెమేరాల వల్ల నేర నియంత్రణ జరుగుతుందని, అలాగే జరిగిన నేరాల విచారణకు దోహదపడతాయని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలోనూ సిసి కెమేరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలని ఆయన సూచించారు. నెల్లిమర్లలోని అన్ని జంక్షన్‌లలో వీధి లైట్ల ఏర్పాటుకు నగర పంచాయితీ కమీషనర్ సహకరించాలని ఆయన కోరారు

## ప్రభుత్వ విప్ అశోక్‌కు సావనీర్ అందజేసిన ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు



కవిటి, నవంబర్ 28 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌కు ఏపీటీఎఫ్ 1938 20వ విద్యా వైజ్ఞానిక రాష్ట్ర సభలలో విడుదల చేసిన సావనీర్‌ను ఏపీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బల్లెడ రవి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఉపాధ్యాయులు ఏపీజీఎల్ఐకి సంబంధించి రావల్సిన మొత్తాలను సర్దుబాటు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, ఉపాధ్యాయులకు రావల్సిన వివిధ పెండింగ్ బకాయిలకు నిధులు విడుదల చేయుటకు ప్రాతినిధ్యం చేయాలని కోరారు. ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు బల్ల ధర్మారావు, గుడియా వంశీ ఏపిటిఎఫ్ ప్రతినిధులు శ్రీరామమూర్తి, బి.సాయి, కొత్తపల్లి రంగారావు, శమల్ల రాజబాబు, మొర్రి గోపి, హిమకుమార్, ప్రకాష్, భార్గవ్, మురళి, రవి తదితరులు పాల్గొన్నారు.

## జాడుపూడిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కవిటి, నవంబర్ 28 ప్రభాతవార్త



కవిటి మండలం జాడుపూడి ఆర్ఎస్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూటమి శ్రేణులు ప్రారంభించారు. ఇందులో భాగంగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా నెలకొన్న రోడ్డు సమస్యను పరిష్కారం లభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో రహదారుల రూపురేఖలు మారాయని కూటమి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.బెలగాం, జాడుపూడి ఆర్.ఎస్, బసవకొత్తూరు గ్రామపెద్దలు,యువత పాల్గొన్నారు.

## 108లో ప్రసవం... తల్లి బిడ్డ క్షేమం



వీరఘట్టం, నవంబర్ 28 ప్రభాతవార్త

108 వాహనంలో ప్రసవం కోసం తీసుకు వెళ్తుండగా పురిటి నొప్పులు ఎక్కువ అవ్వడంతో అదే వాహనంలో ప్రసవం కావించి అందరికీ ఆదర్శంగా నిలిచారు 108 సిబ్బంది. వివరాల్లోకి వెళితే వీరఘట్టం మండలం మెట్టు వెంకటాపురం గ్రామానికి చెందిన పర్సుబోతు సన్యాసమ్మ (26) అనే మహిళ రెండవ కాన్పు పురిట నొప్పులతో బాధ పడుతుండగా కుటుంబ సభ్యులు 108కి సమాచారాన్ని అందించారు. సమాచారం అందుకున్న వీరఘట్టం 108 సిబ్బంది ఈఎంటి శ్రీనివాసదరావు మరియు పైలట్ చంద్రంలు హుటాహుటిన బయలుదేరి మెట్టు వెంకటాపురం గ్రామానికి చేరుకున్నారు. బాధితురాలని అంబులెన్స్‌లోనికి తీసుకుని బాధితురాలి వివరాలను అడిగి తెలుసుకుని రిపోర్టులన్ని చూసి గ్రామం నుంచి బయలుదేరారు. మార్గమధ్యంలో పురిటినొప్పులు అధికం కావడంతో అంబులెన్స్‌ను పక్కకు ఆపి డాక్టర్ ఆషిక్ సూచనల మేరకు ఈఎంటి శ్రీనివాసరావు డెలివరీ చేశారు. అంబిలికల్ కార్డు మెడకు చుట్టుకుని ఉండడం చూసి ఈఎంటి చాకచక్యంగా తాడును జరిపి అంబులెన్సలో డెలివరీ చేశారు. పండంటి ఆడబిడ్డ జన్మించింది. తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. తదుపరి వైద్యం కోసం పేషెంట్ బంధువులు ఇష్టపూర్వకంగా రాజాం కేర్ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఈ డెలివరీ కేసు హై రిస్క్ కనుక స్కానింగ్ రిపోర్టులో బేబీకి కిడ్నీ స్వెల్లింగ్ ఉందని పేషెంట్ బంధువులు తెలియజేయడంతో రాజాం కేర్ ఆసుపత్రిలో జాయిన్ చేయవల్సి వచ్చిందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది ఈఎంటి శ్రీనివాసరావును మరియు పైలెట్ చంద్రంను కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి... మరొకరికి గాయాలు

### కంచిలిలో విషాద ఛాయలు





కంచిలి, నవంబర్ 28 ప్రభాతవార్త

మండలం జాడుపూడి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. కంచిలి ఎస్సై పారినాయుడు తెలిపిన వివరాల ప్రకారం కంచిలి గ్రామానికి చెందిన చింతపల్లి లింగరాజ్ అలియాస్ మణి (23) తన స్నేహితుడు నొలియా రుషికేశ్‌తో కలిసి ఇచ్ఛాపురంలో సినిమా చూసి దాబాలో భోజనాలు చేసి ద్విచక్ర వాహనం బుల్లెట్‌పై ఇచ్ఛాపురం నుంచి కంచిలి వైపు తన స్వగ్రామంకు వస్తుండగా గురువారం వేకువజామున జాడుపూడి గ్రామం వద్ద డివైడర్‌ను ఢీకొనడంతో మణి తలకు తీవ్రగాయాలయ్యాయి. మణి అక్కడికక్కడే చనిపోగా రుషికేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరినీ హైవే అంబులెన్స్‌లో సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. రుషికేష్‌కు వైద్యులు చికిత్సలు అందజేశారు. మణికి సోంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేశారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మణి కంచిలి గ్రామంలో అందరితో కలివిడిగా ఉండడంతో అతని మృతి కంచిలి గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. మణి మృతితో కంచిలి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. రుషికేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచిలి ఎస్సై పారినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సేంద్రీయ వ్యవసాయంపై విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి



కంచిలి, నవంబర్ 28 ప్రభాతవార్త

సేంద్రీయ వ్యవసాయంపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఎంపీపీ స్కూల్ హెచ్ఎం మద్దు తిరుపతిరావు అన్నారు. ఈ రోజు కంచిలి మండలం చొట్రాయిపురం ఎంపీపీ స్కూల్ ఆవరణలో ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా ఆరోగ్యకరమైన పంటలు సాగు చేయు విధానంను న్యూట్రి గార్డెన్ గోకర్ణపురం యూనిట్ ఇన్‌చార్జ్ సీర కామరాజు పర్యవేక్షణలో జరిగింది. ఈ ప్రకృతి వ్యవసాయంలో మొలకెత్తిన ఆకుకూరలైన తోటకూర, పాలకూర, కొత్తిమీర, మెంతుకూర, గోంగూర మరియు కాయగూరలు ముల్లంగి, జొన్న, బెండ, గోరుచిక్కుడు, బరబటి, ఆనప తదితర వాటికి శలగపిండి, బెల్లం, అరటిపళ్లు, ఆవు మూత్రంల మిశ్రమంతో తయారు చేసిన జీవామృతంను ఎరువుగా అన్ని రకాల మొక్కల పెరుగుదలకు ఉపయోగించారు. ఈ సందర్భంగా చల్ల లింగమూర్తి మాస్టర్ విద్యార్థులకు సేంద్రీయ ఎరువులకు, రసాయన ఎరువులకు మధ్య తేడాను వివరించారు. చీడ పట్టిన చిక్కుడు జాతి మొక్కలకు వేప, జామి, మామిడి, బొప్పాయి, జిల్లేడు ఆకుల మిశ్రమంనకు ఆవు మూత్రం కలిపి తయారు బ్రహ్మాస్త్రం సేంద్రీయ ఎరువును చీడ పట్టిన మొక్కలపైన పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కప్ప తేజావతి, గుర్రు ఢిల్లమ్మ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో గిరిజన విద్యార్థులు ప్రతిభ

సీతంపేట, నవంబర్ 28 ప్రభాతవార్త



జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గిరిజన సంస్కృతి పరిశోధన శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడల్లో ఐటిడిఎ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిని ఐటిడిఎ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి గురువారం తన చాంబర్‌లో అభినందించారు. జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు సీతంపేట బాలికల గురుకుల పాఠశాలకు చెందిన హెచ్.లక్షహిత ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిన్నబాబు, ఏఓ సునీల్, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానందం, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శతచండీ సహిత రుద్రయాగం

కోటబొమ్మాళి, నవంబర్ 28 ప్రభాతవార్త



దేవాదాయశాఖ పరిధి శ్రీకొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గడచిన ఐదు రోజులుగా వేద పండితులు సుసరాపు గణపతి శర్మ, సద్గురు కృష్ణయాజీ, అంపోలు రుద్ర కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న శత చండీసహిత రుద్రయాగం గురువారంతో ముగిసింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కోటబొమ్మాళితో పాటు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ ఐదు రోజులు పాల్గొని యాగాలతో పాటు కుంకుమపూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

కోటబొమ్మాళి, నవంబర్ 28 ప్రభాతవార్త

కోటబొమ్మాళి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కెవి ఫీడర్ నందు మరమ్మతులు నిమిత్తం శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుందని స్థానిక విద్యుత్ శాఖ ఏఈ జి.సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో గల కోటబొమ్మాళి, సీతన్నపేట, దుర్గంపేట, ఉప్పరిపేట, బంజీరుపేట గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి

### మరొక యువకుడి పరిస్థితి విషమం



ఆముదాలవలస, నవంబర్ 28 ప్రభాతవార్త

ఆముదాలవలస పట్టణం సమీపంలో శ్రీకాకుళం టు పాలకొండ సీఎప్పీ రహదారిలో తిమ్మాపురం జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పాలకొండ నుంచి ఆముదాలవలస వైపు ఇద్దరు యువకులు బైక్‌పై వస్తున్నారు. ఇదే రహదారిలో శ్రీకాకుళం వైపు నుంచి పాలకొండ వైపు ఆర్టీసీ హయ్యర్ బస్సు వెళ్తుంది. యువకులు ప్రయాణిస్తున్న బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మన్యం జిల్లా వీరఘట్టం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన ఊయక చంద్రశేఖర్ (25) ఘటన స్థలంలో మృత్యువాత పడ్డారు. ఇదే బైక్‌పై ప్రయాణిస్తున్న కూర్మినాయుడు తీవ్రంగా గాయపడడంతో 108 వాహనంలో పోలీసులు చికిత్స నిమిత్తం రిమ్స్‌కి తరలించారు. ఘటనా స్థలానికి ఆముదాలవలస పోలీసులు చేరుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఈ ఘటనపై ఆముదాలవలస ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన బస్సును ఆముదాలవలస పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## పెద్దకేసునాయుడుపేటలో అనుమానాస్పదంగా ఆవు మృతి

### గుర్తు తెలియని జంతువు దాడిలో ఆవు మృతి -పులిగా అనుమానిస్తున్న అధికారులు -అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన

సంతబొమ్మాళి, నవంబర్ 28 ప్రభాతవార్త



సంతబొమ్మాళ మండలం హనుమంతునాయుడుపేట పంచాయతీ పెద్దకేశనాయుడుపేట గ్రామంలో భద్రాచలం శాంతమూర్తికి చెందిన ఆవును గుర్తు తెలియని జంతువు దాడిలో గురువారం వేకువ జామున మృతి చెందింది. మృతి చెందిన ఆవు మెడపై బలమైన జంతువు గాయాలు, ఘటనా స్థలంలో జంతువు పాదముద్రికలు గుర్తించిన బాధితులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అటవీశాఖ అధికారులు, స్థానిక పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. జంతువు మొక్క పాదముద్రికలు గుర్తించి 14 ఇంచుల పొడవుతో వాటి యొక్క వివరాలు నమోదు చేశారు. పొడవు పాదముద్రికలు బట్టి పెద్ద పులి అయి ఉంటుందని అటవీ శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు అప్రమత్తంగా ఉండాలని పరిసర ప్రాంత ప్రజలను కోరారు. తహశీల్దార్ ఆర్.రమేష్ కుమార్‌కు సమాచారం అందించి పరిసర ప్రాంత గ్రామాల్లో దండోరా వేయించాలని ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఫారెస్ట్ రేంజర్ జి.జగదీశ్వర్, నౌపడ ఎస్సై నారాయణస్వామి, ఏసిఎఫ్ ఏవి నాగేంద్ర, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జనప్రియ, ఎఫ్ఎస్ఓ నరేంద్ర, వెటర్నరీ డాక్టర్ అప్పలసూరి, రెవెన్యూ, సచివాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హౌస్‌హోల్డ్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

సీతంపేట, నవంబర్ 28 ప్రభాతవార్త



హౌస్‌హోల్డ్ సర్వే బ్యాంక్ అకౌంట్‌ను ఆధార్‌నెంబర్‌కు లింక్ చేసుకోవల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయవలెనని సచివాలయ సిబ్బందికి ఆదేశించినట్లు ఎంపీడీఓ గీతాంజలి తెలిపారు. గురువారం మండలంలోని కుసిమి, శంభం, కిండంగి గ్రామ సచివాలయాలను సందర్శించి సచివాలయం సిబ్బందికి పలు సూచనలు చేశారు. కిండంగి ఆరోగ్య కేంద్రంలో సర్వే ఏ మేరకు జరుగుతుందనే దానిపై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### 100% రాయితీతో చేపపిల్లలు పంపిణీ -చెరువులో విడిచిపెట్టిన ఎమ్మెల్యే కూన రవికుమార్

బూర్జ, నవంబర్ 28 ప్రభాతవార్త





గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తమ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని వైకుంఠపురం పంచాయతీ పరిధిలోని ఉన్న అల్లిపల్లిగూడ అనే గిరిజన గ్రామాన్ని ఆయన సందర్శించారు. ముందుగా గ్రామంలో ఉన్న ఆరు చెరువుల్లో 32వేల చేపలకు ఆయన చేతుల మీదుగా విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాలను అభివృద్ధి చెందేందుకు వీలుగా ఎన్నో పథకాలు అందించేందుకు సీఎం సిద్ధంగా ఉన్నామన్నారు. గిరిజనులు తమ వంతు బాధ్యతతగా చేప పిల్లలను పెంచి తద్వారా విక్రయించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం ఉప్పినివలస గ్రామం రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి సంతోష్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్ ఆనేపు రామకృష్ణనాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు వావిలపల్లి రామోజీ, ఉప్పినివలస, వైకుంఠపురం సర్పంచ్‌లు సాయి, బి.సత్యం, మాజీ సర్పంచ్ ఎం.సత్యంతో పాటు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలన చేయండి

హిరమండలం, నవంబర్ 28 ప్రభాతవార్త

తోటి ప్రజలందరూ బాల్య వివాహాలను నిర్మూలన చేయాలని హిరమండలం సెక్టార్ అంగన్వాడీ సూపర్ వైజర్ కె.సుధావాణి పిలుపునిచ్చారు. గురువారం శుభలయ గ్రామంలో హిరమండలం అంగన్వాడీ కార్యకర్తల సెక్టార్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు అంతా బాల్య వివాహాలను ప్రజలు అందరూ నిర్మూలించాలని కోరారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని కోరారు. అంగన్వాడీ సెంటర్‌లలో పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామని వినియోగించుకోవాలని కోరారు. బాల్య వివాహాలు నిర్మూలనపై ప్రజలు చైతన్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపుల నివారణకు చర్యలు



ఆముదాలవలస, నవంబర్ 28 ప్రభాతవార్త

ఆముదాలవలస ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపుల నిర్వహణ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో గల ఎక్సైజ్ స్టేషన్‌ను గురువారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. స్టేషన్ క్రైమ్ డిటెక్షన్, బైండోవర్స్, మద్యం షాపుల లైసెన్స్ ఫీ చెల్లింపు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆముదాలవలస పరిధిలో నాలుగు మండలాల్లో ఎటువంటి అక్రమ మద్యం, బెల్టు దుకాణాలు ఉండరాదని తెలిపారు. పాత నేరస్తులను మండల తహశీల్దార్ వద్ద బైండోవర్ చేయించాలని సూచించారు. నాటుసారాయి అమ్మకాలు జరుగు గ్రామాలలో విస్తృతంగా దాడులు జరిపి కేసులు నమోదు చేయాలని, దాడుల్లో పట్టుబడిన వారిని వెంటనే బైండోవర్ చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎక్సైజ్ సీఐ సతీష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రో కెమికల్స్ పరిశ్రమ ఏర్పాటుకు స్థలపరిశీలన



సంతబొమ్మాళి, నవంబర్ 28 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలోని తీర ప్రాంతంలో పెట్రో కెమికల్స్ పరిశ్రమ ఏర్పాటుకు అధికారులు గురువారం స్థల పరిశీలన చేశారు. హల్దియా పెట్రోలియం కార్పొరేషన్ ఆధ్వర్యంలో మండలంలో పెట్రో కెమికల్స్ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈస్ట్‌కోస్ట్ పవర్ ప్లాంట్ భూములు, మేఘవరం తంపర భూములు పరిశీలించారు. రెవెన్యూ అధికారులు భూముల వివరాలను సంస్థలకు మ్యాప్‌ల ద్వారా వివరించారు. ఈ పర్యటనలో టెక్కలి ఆర్‌డిఓ కృష్ణమూర్తి, తహశీల్దార్ రమేష్‌కుమార్, ఏపీఐఐసి అధికారులు రాష్ట్ర మారిటైం బోర్డు అధికారులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త



## నౌపడ ఆయుర్వేద ఆసుపత్రిలో దేశ్ కా ప్రకృతి పరిరక్షణ

సంతబొమ్మాళి, నవంబర్ 28 ప్రభాతవార్త



ఆయుర్వేదాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకు రావాలనే లక్ష్యంతో దేశ్‌కా ప్రకృతి పరిరక్షణ అభియాన్ అనే ప్రచారాన్ని ప్రభుత్వం ప్రకటించడంతో మండలంలో నౌపడ ఆయుర్వేద ఆసుపత్రిలో దేశ్‌కా ప్రకృతి పరీక్ష కార్యక్రమం స్వచ్ఛ పరిరక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయుర్వేద ఆసుపత్రి ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ ఫణి మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారతదేశం అంతటా ఆరోగ్య సంరక్షణకు అవగాహనను విప్లవాత్మకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిసు_న్నారని వివరించారు. ఆయుర్వేద వైద్యశాలలో ఓపి విభాగంలో మెరుగైన ఆరోగ్యం వ్యాధి నివారణ కోసం వారి జీవనశైలి ఆహారాలు వ్యాయామ దినచర్యలు వాటిపై సర్వే నిర్వహిస్తున్నామని అందుకు సహకరించాలని ఆమె కోరారు. నౌపడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ఆయుర్వేద మందులు అందుబాటులో ఉన్నాయని పరిసర ప్రాంత ప్రజలు విరివిగా వాడాలని ఆమె కోరారు. ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కార మార్గాలు ఉన్నాయని అన్నారు.

## సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే

హిరమండలం, నవంబర్ 28 ప్రభాతవార్త



సంఘ సంస్కర్త, కుల వివక్షపై పోరాడిన యోధుడు, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలేనని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జెసిఎస్ మండల కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్, హిరమండలం మేజర్ పంచాయతీ సర్పంచ్ దేవుదల సుందరమ్మలు అన్నారు. గురువారం హిరమండలం లోని ఎవి సురేష్ షాప్ వద్ద పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సూచనలు మేరకు 134వ మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పూలే ఆశయ సాధనకు పునరంకితం అవుదామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు టి.మాధవ్‌రెడ్డి, డి.పోలయ్య, మోది రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మూడు రోజుల్లో డబ్బులు జమ -ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, నవంబర్ 28 ప్రభాతవార్త



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనతో రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతు పక్షపాతిగా నిలుస్తారని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పెద్ద జొన్నవలస రైతు సేవ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఎంతో కష్టపడి పండించిన ధాన్యం అర్చకుల ద్వారా కొనుగోలు చేసి సకాలంలో రైతులకు డబ్బులు చెల్లించక ఇబ్బందుల పాలు చేశారని ఆరోపించారు. రైతులు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందక ప్రయాసలు పడ్డారని అన్నారు. ధాన్యం అమ్మకాల్లో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని అమ్ముకోవాలంటే కష్టాలు పడాల్సి వచ్చేదని, నేడు అలా కాకుండా రైతులు నచ్చిన చోట ధాన్యం తరలించి అమ్ముకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతులు వారి యొక్క ధాన్యాన్ని అమ్మకం చేపట్టిన 48 గంటల్లో డబ్బులను వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, ఎడ్ల బాలకృష్ణ, ముకల్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

కొత్తూరు, నవంబర్ 28 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో కొత్తూరు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కొత్తూరు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్పతనాన్ని పోరాటాలు, త్యాగాలు వివరించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమీల, బొడ్డేపల్లి కృష్ణారావు, విశ్రాంత మండల విద్యాశాఖాధికారి బొడ్డేపల్లి శ్రీనివాసరావు, దుర్గాశి జమ్మయ్య మాస్టారు, వడమ శ్రీనివాసరావు, బొడ్డేపల్లి రామకృష్ణ, పోలయ్య, ఎండు నాయుడు, సూరిబాబు, నేతాజీ నగర్ అంబేడ్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### మండల వైకాపా నేతల ఆధ్వర్యంలో..:

మండల వైకాపా నేతలు గురువారం ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నేత, కొత్తూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే పోరాటాలు, త్యాగాలతో పాటు ఆయన గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, బూర్లె శ్రీనివాసరావు, గండివలస ఆనందరావు, వడమ శ్రీనివాసరావు, గండివలస ఆనందరావు, వడమ శ్రీనివాసరావు, వనుము లక్ష్మీనారాయణ, దూళి అప్పన్న, బొడ్డేపల్లి రామకృష్ణ, పంకజ్‌దాస్, తిర్లంగి కృష్ణమోహన్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**
టెక్కలి బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, టెక్కలి బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ వాకాడ రాంబాబు,** తండ్రి : వాకాడ హరిచంద్రరావు, **సహ-ఋణగ్రహీత: వాకాడ హరిచంద్రరావు,** తండ్రి : లేటు వాకాడ మల్లేశు, **ఇరువురి నివాసం:** సర్వే నెం.397, డోర్ నెం.5-137, సంభాన వీధి, రఘునాధపురం గ్రామం, టెక్కలి పంచాయితీ, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532201 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.17.06.2024** నాటికి **రూ.5,63,177/-** + వర్తించని వడ్డీ **రూ.17,429/-** + **తేది.18.06.2024** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ / ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 26-06-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది, ఋణగ్రహీతలకు అందచేయబడినది, కానీ బట్వాడ కానందున **సదరు డిమాండ్ నోటీసును తేది.19.07.2024న దినపత్రికలలో (ప్రజాశక్తి - తెలుగు & డెక్కన్ క్రానికల్ - ఇంగ్లీషు) ప్రచురించడమైనది.**

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.27-11-2024న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **తేది.17.06.2024** నాటికి **రూ.5,63,177/-** + వర్తించని వడ్డీ **రూ.17,429/-** + **తేది.18.06.2024** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ / ఇతర ఛార్జీలు మొ॥నవి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి మండలం, టెక్కలి గ్రామ పంచాయితీ, రఘునాధపురం రెవెన్యూ గ్రామం, సంభాన వీధి, సర్వే నెం.397 లోని మొత్తం 36.41 చ॥మీ॥లు లేదా 43.54 చ॥గ॥లలోని 8.69 మీ॥ల పొడవు మరియు 4.19 మీ॥ల వెడల్పు, దీనిలో 28.51 అ॥ల పొడవు మరియు 10.70 అ॥ల వెడల్పుతో, మొత్తం 305 చ॥అ॥లు లేదా 28.50 చ॥మీ॥ల విస్తీర్ణంలో అసెస్మెంట్ నెం.5215, డోర్ నెం.5-137తో గల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** మహాలక్ష్మి గారి ఇల్లు, **పడమర :** గేదెల అప్పలస్వామి గారి ఇల్లు, **ఉత్తరం :** వాకాడ సాంబమూర్తి గారి ఇల్లు.

**తేది: 27-11-2024** సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
**ప్రదేశం: టెక్కలి** బ్యాంక్ ఆఫ్ బరోడా

29- 11pg 9 Cheli.qxd:29- 11pg 9 Cheli.qxd 1/1/02 5:49 AM Page 1



# బుగ్గలకు 'సహజ' మెరుపు !



**చాలా మంది మేకప్ వేసుకునేటప్పుడు చెక్కిళ్లు/బుగ్గలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. అయితే మేకప్ కాకుండా సహజసిద్ధంగా కూడా చెక్కిళ్ల అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.** అదెలాగంటే.!

**బీట్‌రూట్‌తో..** బీట్‌రూట్ రసంలో కొద్దిగా గ్లిజరిన్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ, చెక్కిళ్లకు అప్లై చేసుకోవాలి. తర్వాత మృదువుగా మర్దన చేసుకుంటూ ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మారడమే కాదు.. చెక్కిళ్లు కూడా గులాబీ రంగులో మెరిసిపోతాయి.



**అరటితో..** బాగా పండిన అరటిపండు తీసుకుని మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసుకుని పూర్తిగా ఆరనివ్వాలి. తర్వాత కాస్త గోరువెచ్చగా ఉన్న నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అరటిపండు.. చర్మానికి సహజసిద్ధమైన మెరుపును అందిస్తుంది. బుగ్గల్ని ప్రకాశవంతంగా, మృదువుగా మార్చుతుంది.

**నిమ్మ, కీరాదోస రసంతో..** నిమ్మరసం, కీరాదోస రసం కొద్ది మోతాదులో తీసుకొని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమంలో కొద్దిగా తేనె, పాలు కూడా కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చెక్కిళ్లకు కొత్త కళ వస్తుంది.

సాధారణంగా ఫేషియల్ చేసుకున్నప్పుడే కాదు.. స్కిన్ మెరుపు కోసం రకరకాల ఫేస్‌ప్యాక్‌లు కూడా చేసుకుంటారు. చాలామంది. అయితే దీని కోసం ఉపయోగించే ఫ్రూట్యాన్స్‌లో ఎరుపు రంగులో ఉన్న పండ్లను ఎక్కువగా ఉపయోగిస్తే చెక్కి సహజసిద్ధమైన ఎరుపుదనాన్ని తీసుకురావచ్చంటున్నారు. నిపుణులు. రెండు టొమాటోలు తీసుకుని గుజ్జులా చేసి తీసుకోవాలి. ఇందులో కొద్దిగా నీళ్లు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో, ముఖం శుభ్రం చేసుకుంటే ఆశించిన ఫలితాలు పొందవచ్చు. □

# ఈ పిల్లలు 'డిజిటల్ పిడుగులు'

పరిమితం కావట్లేదు ఈ కాలపు పిల్లలు. తమ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మరో అడుగు ముందుకేసి.. తమ అభిరుచులు, నైపుణ్యాలకు పదును పెడుతున్నారు. లక్షల్లో ఫ్యాన్ ఫాలోయింగ్‌నూ సొంతం చేసుకుంటూ 'డిజిటల్ స్టార్స్'గా పేరు సంపాదించుకుంటున్నారు. నెట్టింట్లో దుసుకుపోతున్న అలాంటి కొందరు చిన్నారుల గురించి.. తెలుసుకుందాం..



**'లిటిల్ మోడల్' జరా !**

పిల్లల క్యూట్ స్మైల్, స్వీట్ వాయిస్ ముందు ఏదైనా దిగదుడుపే! అలాంటి బ్యూటిఫుల్ స్మైల్‌తోనే నెటిజన్లను కట్టిపడేస్తోంది చెన్నైకి చెందిన జరా జ్యానా. ఆరేళ్ల ఈ పాప ఇప్పుడు ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయెన్సర్. అది ట్రెడిషనల్ అయినా, మోడ్రన్ అయినా.. ఇలా ఏ డ్రస్ వేసిన తన చిన్నారి క్యూట్నెస్ని చూసి మురిసిపోయిన జరా తల్లి.. నాలుగేళ్ల వయసు నుంచే తన పాప ఫ్యాషనబుల్గా ముస్తాబైన ఫొటోల్ని ఇన్‌స్టాలో పోస్ట్ చేయడం ప్రారంభించింది. అలా ప్రస్తుతం వివిధ క్లాతింగ్ బ్రాండ్ల దుస్తులను ప్రదర్శించే స్థాయికి ఎదిగిన చిన్నారి. విభిన్న దుస్తులు ధరిస్తూ ఫొటోలకు పోజిచ్చే జరా.. లిటిల్ మోడల్‌గా పేరు తెచ్చుకుంది. అంతేకాదు.. తన చిట్టి చెల్లెలు జివాతో కలిసి సరదా వీడియోలను రూపొందించింది జరా.. తన పేరెంట్స్ ప్రోత్సాహంతో ఫ్యాషన్, లైఫ్ స్టైల్ ఇన్‌పుయెన్సర్‌గా గుర్తింపు సంపాదించుకున్న ఈ లిటిల్ స్టార్‌కు ప్రస్తుతం ఇన్‌స్టాలో 11 లక్షల మందికి పైగా పాలోవర్లయ్యారు. అంతేకాదు. "Naane Varuven", "Maaran" చిత్రాల్లోనూ నటించింది క్యూట్ గర్ల్.

**'ప్రిన్సెస్' అమ్రీన్!** లేకుండానే తన ప్రతిభాపాటవాలతో అటు బుల్లితెరపై, ఇటు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది లిటిల్ ఏంజెల్ అమ్రీన్ మల్హోత్రా. ఎనిమిదేళ్ల ఈ చిన్నారి ఇప్పటికే ఎన్నో ప్రముఖ బ్రాండ్‌లకు అంబాసిడర్‌గా వ్యవహరించింది. ఫ్యాషన్ మోడల్‌గానూ రాణించింది. ముద్దుగా, బొద్దుగా ఉంటే అమ్రీన్‌కి మూడేళ్లున్నప్పుడు తన తల్లి ఓ వీడియోని చిత్రీకరించింది. ఇందులో 'హలో ఫ్రెండ్ ఛాయ్ పీలో' అంటూ క్యూట్‌గా మాట్లాడింది చిన్నారి. ఈ వీడియో ఇన్‌స్టాలో పోస్ట్ చేయాలంటే లక్షల్లో లైకులొచ్చాయి. ఇక అప్పట్నుంచి అమ్రీన్



పెరిగి పెద్దయ్యే మాటలు ఆమె ముద్దుముద్దు, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ని వీడియోల్లో బంధిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో మంచి గుర్తింపొచ్చింది. ఇదే తనకు 'రాధా క్యా గోరీ మెయిన్ క్యోన్ కాలా' అనే చిత్రంలో నటించే అవకాశాన్నీ తెచ్చిపెట్టింది. ప్రస్తుతం 'అగర్ తుమ్ నా హోతే' అనే టీవీ సిరీస్‌లో నటిస్తూనే.. మరోవైపు సోషల్ ఇన్‌ఫ్లుయెన్సర్ గానూ రాణిస్తోన్న ఈ బబ్లీ కిడ్ని చాలామంది 'ప్రిన్సెస్ అమ్రీన్' అంటూ ముద్దుగా పిలుచుకుంటారు! ప్రస్తుతం ఈమె ఇన్ అకౌంట్‌కు 4.8 లక్షల మంది ఫాలోవర్లయ్యారు.

**డిజిటల్ స్టార్' సాయేషా!** వయసు చిన్నదే అయినా బహుముఖ ప్రజ్ఞ కనబరుస్తుంటారు కొందరు చిన్నారులు. తొమ్మిదేళ్ల ఫ్లూయే సాయేషా సింగ్ కూడా దీనికి మినహాయింపు కాదు. ప్రస్తుతం మోడల్గా, నటిగా, పియానిస్టా కిడ్నీ రాణిస్తోన్న ఆమె.. డిజిటల్ స్టార్గానూ పేరు తెచ్చుకుంది. వివిధ ఫ్యాషన్ బ్రాండ్‌లు రూపొందించిన "అంటూ విభిన్నమైన అవుట్‌ఫిట్స్ ధరించి ఫొటోలకు పోజిచ్చే ఈ



చిన్నారి.. తెరపై నవరసాలు పలికించడంలో దిట్ట! నిజ జీవితంలో జరిగే కొన్ని సంఘటనలను ఆధారంగా చేసుకొని ఫన్నీ వీడియోలు రూపొందించబడతాయి సాయేషా. ఈ విధంగానే 'రివెంజ్ టేకెన్', 'రాత్ కా ఖానా', 'సూపర్ పవర్ పవర్ ఆఫ్ ఇండియన్ మామ్స్', 'స్టూడెంట్ లైఫ్'., వంటి టైటిల్స్, తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఈ చిన్నారిపై చిత్రీకరించిన పలు వీడియోలు నెట్టింట్లో వైరల్‌గా మారాయి.. తన ముద్దుముద్దు మాటలతో పండగల నేపథ్యాన్ని చాటేలా ఈ చిన్నారిపై చిత్రీకరించిన వీడియోలు పిల్లల్లో స్ఫూర్తి నింపుతున్నాయి.

**అనోట్ 'చాటర్‌బాక్స్' మిహిరా!** కొంతమంది పిల్లలు ఎడతెరపి లేకుండా మాట్లాడుతుంటారు. . వాళ్ల ముద్దుముద్దు మాటలు వింటున్న కొద్దీ ఇంకా వినాలనిపిస్తుంది. బెంగళూరుకు చెందిన బేబీ మిహిరా గుహ కూడా ఇలా తన మాటలతో అందరినీ కట్టిపడేస్తోంది. అందుకే ఈ చిన్నారిని చాలామంది బుద్ధు 'చాటర్‌బాక్స్' అని పిలుస్తుంటారు. ఇన్‌స్టా వేదికపై ఫ్యాషన్ మోడల్‌గా పేరుగాంచిన మిహిరాకు ఈ బొమ్మలేయడమంటే మరీ ఇష్టం. ఇలా బొమ్మలేస్తూ బోలెడన్ని విషయాలు పంచుకుంటుందీ "స్పూ చిన్నారి. తాను ఆడుకునే బొమ్మలు, చదువుకొనే కథల పుస్తకాల గురించి పంచుకుంటూ తోటి పిల్లల్లోనూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుతోంది. మరో వైపు మీకు నచ్చిందే చేయమంటూ, 'భయాల్ని అధిగమించాల'టూ.. ఈ లిటిల్ బ్యూటీ ఇన్‌స్టాలో 'మియా'గానే ఎక్కువ మందికి సుపరిచితం! ప్రస్తుతం ఈ చిన్నారిని ఇన్‌స్టాలో 3.07 లక్షల మంది ఫాలో అవుతున్నారు.



**లిటిల్ ట్విన్స్! ..** కవల పిల్లలుంటే ఆ ఇంట్లో సందడే వేరు. అదే నెట్టింట్లో అయితే నెటిజన్లకు పండగే తమ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, బ్యూటిఫుల్ స్మైల్తో నెటిజన్లకు బోలెడంత సరదాల్ని పంచుతున్నారు లిటిల్ ట్విన్ సిస్టర్స్ సియా, అర్న. దాదాపు పోలికలు కలిగిన ఈ అమ్మాయిలిద్దరిపై లైఫ్‌స్టైల్, పేరెంటింగ్, ట్రావెలింగ్‌కి సంబంధించిన వీడియోలు రూపొందించి ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తున్నారు ఈ కవలల తల్లి



వంశీక దుస్తులు ధరించి వీళ్లిచ్చే పోజులు, చేసే అల్లరి, అప్పుడే గొడవపడుతూ మళ్లీ కలిసిపోతూ ఈ అక్కచెల్లెళ్లిద్దరూ ఒకరిపై ఒకరు చూపించే ప్రేమానురాగాలు.. ఇలా అందరూ నెటిజన్లను కట్టి ఉంటారు. అంతేకాదు.. తమ హెల్దీ లంచ్ బాక్స్ ఫొటోల్నీ ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఈతరం చిన్నారుల్లో స్ఫూర్తి నింపుతున్నారీక్యూట్ కిడ్స్, ఓ ప్రముఖ సంస్థ నుంచి బెస్ట్ చైల్డ్ ఫ్లూయెన్సర్గా అవార్డు అందుకున్న ఈ ట్విన్ సిస్టర్‌కు ఇన్‌స్టాలో సుమారు 43 వేల మంది ఫాలోవర్లయ్యారు. □

# కాకర చక్కెరకు చెక్ పెడుతుందా?

డయాబెటిస్ ఉన్నవారు తరచూ కాకరకాయ కూర తింటుంటే చక్కెర అదుపులో ఉంటుందన్న అభిప్రాయం కొందరిలో ఉంది, ఇది కేవలం ఒక అపోహ మాత్రమే. అయితే ఇందులో



కాస్తంత పాక్షిక సత్యమూ లేకపోలేదు. కాకరలో, 'కరాటిన్', మయోర్డిసిస్ అనే పోషకాలు ప్రదానంగా ఉంటాయి. వాటికి కొంతవరకు చక్కెరను నియం త్రించే సామర్థ్యం ఉంది. ఇక కాకర గింజల్లోనూ పాలీపెప్టైడన-పి అనే ఇన్సులిన్‌ను పోలిన ఫైటోకెమికల్ ఉంటుండి. దీనికి కూడా కొంతవరకు ఇన్సులిన్‌లాగా పనిచేసే గుణం ఉండటంతో అది కొంతవరకు చక్కెరను అదుపు చేస్తుంది. కానీ కాకరకాయతో చేసే వంటలతోనే చక్కెర పూర్తిగా అదుపులో ఉండటమన్నది అసాధ్యం. వాళ్లు డాక్టర్లు సూచించిన మందులు వాడాల్సిందే.

**ఉపయోగపడే పోషకాలెన్నెన్నో..** అయితే ఆరోగ్యానికి ఉపయోపడే పోషకాలు కాకరలో ఎన్నెన్నో ఉన్నాయి. ఉదాహరణకు కాకరలో విటమిన్ బి1, బి2, బి3. సిలతోపాటు మెగ్నీసియమ్, ఫోలేట్, జింక్, ఫాస్పరస్, మాంగనీస్, ఐరన్ క్యాల్షియం, పొటాషియం ఉంటాయి. 'సి' విటమిన్ చాలా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ కావడంతో అది దేహంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. □

# చల్లని దిండుతో మనసు నిండు

కాదేదీ **కళకు అనర్హం...** అన్నట్లు కాదేదీ ప్రశాంతతకు అనర్హం. ఆస్వాదించాలే కానీ చిన్న చిన్న ఆనందాలు ఎన్నో. అలాంటి వాటిలో ఒకటే చల్లని దిండు మీద నిద్రించడం కూడా. చిన్నప్పుడు అమ్మ తిడితేనో, అక్క కొడితేనో ఠక్కున మంచమెక్కి దిండుమీద తలవాల్చి పడుకోవడం చాలామంది అమ్మాయిలకు అలవాటే మరి కొందరికైతే ఒకటికి రెండు, మూడు తలగడలు వేసుకుని నిద్రించడమూ ఇష్టమే. మన బాధ, సంతోషం... భావోద్వేగాలన్నీ దానిపైనే చూపిస్తాయి. ఆ చల్లని దిండుని దగ్గరికి తీసుకుని ముఖాన్ని దానిపై ఆనించి పడుకుంటే చాలు... హాయిగా అనిపిస్తుంది. తెల్లని మబ్బుల్ని కొంచెం తురుముకుని తలగడలా



పెట్టుకున్నామా! అన్నంత మెత్తగా ఉంటుంది. చల్లని ఆ స్పర్శ వేడిని పారదోలి గాఢనిద్రనూ అందిస్తుంది. అమ్మ ఒడిలో తల పెట్టుకున్నంత భద్రతాభావమూ కలుగుతుంది. ఏంటి? ఈ ఆనంద అనుభూతి మీర కావాలనిపిస్తుంది... అయితే, మార్కెట్లో అనేక రకాల 'కూల్ పిల్లో'లు ఉన్నాయి. ప్రయత్నించి చూడండి.. □

# సంపూర్ణ ఆరోగ్యానికి పది సూత్రాలు..

ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనైనా మనసు పెట్టి చేయ గలుగుతాం. మరి, అలాంటి సంపూర్ణ ఆరోగ్యం మన సొంతం కావాలంటే చక్కటి పోషకాహారం తీసుకోవడమే కాదు.. తినే పద్ధతీ ముఖ్య మంటున్నారు పోషకాహార నిపుణులు. అలాగే ఆహారంతో పాటు వ్యాయామానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలంటున్నారు. ఈ సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలంటేపాటించాల్సిన కొన్ని ప్రాథమిక సూత్రాల గురించి తెలుసుకుందాం ..

**అందరికీ ఇవి అవసరం!**


చక్కటి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ ఈ పది సూత్రాలు తప్పక పాటించాలి.



1. తినడానికీ ఓ పద్ధతితుంది. కూర్చొనే తినాలి. అది కూడా స్పూన్తో కాకుండా చేతులతో తినడం అలవాటు చేసుకోవాలి. అలాగే గబగబా భోజనం చేసేయడం కాకుండా.. బాగా నమిలి మనసు పెట్టి తినడం వల్ల ఒంటికి పడుతుంది.
2. తినేటప్పుడు గ్యాడ్జెట్స్ చూడడం, ఇతర విష యాలపై పరధ్యానం పనికిరాదు.
3. రోజువారీ ఆహారంలో భాగంగా గుప్పెడు నట్స్ తీసుకోవడం మంచిది. ఉదాహరణ ఒక పూట బాదం పప్పులు/వాల్నట్స్, మధ్యాహ్నం వేరుశెనగ/జీడిపప్పులు నిషేధించబడుట
4. ఆయా సీజన్లలో లభించే ఆకుపచ్చ కాయ గూరలు, ఆకుకూరలు ఆరోగ్యానికి మంచివి
5. రాగులు, జొన్నలు.. వంటి చిరుధాన్యాలు కూడా రోజువారీ ఆహారంలో భాగం చేశాఇవి రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు బరువును అదుపులో ఉంచుతాయి.
6. ఇంట్లో తోడేసిన తాజా పెరుగునే తీసుకోండి.. దీన్ని మజ్జిగ చేసుకొని తీసుకుంటే మంచిది.
7. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనంలో కచ్చితంగా టీస్పూన్ నెయ్యి మాత్రం మరవద్దు.
8. రోజూ అరగంట వ్యాయామం మనల్ని ఆ రోజంతా ఉత్సాహంగా ఉండేలా ఉదయం పూట చిన్న చిన్న వర్కవుట్స్ చేసేలా ప్లాన్ చేసుకోండి.
9. ఎప్పుడు పడితే అప్పుడు పడుకోవడం, నిద్ర లేవడం కాకుండా.. దానికంటూ ఒక సమయం పెట్టుకొని రోజూ అదే ఫాలో అవ్వండి.
10. తినేటప్పుడు మొబైల్‌తో కాలక్షేపం, టీవీ చూడడం.. తగ్గిస్తే మంచిది. ఎందుకంటే దీనివల్ల ఎంత తింటున్నామో, ఏం తింటున్నామో కూడా తెలియదని ఆహారం లాగించేస్తాము! ఫలితంగా ఆహారం రుచిని ఆస్వాదించకపోగా, బరువు పెరుగుతూ ఉంటుంది! □

# కార్తిక ఫలస్తుతి

**కార్తీక మాసము ఉత్తమమైనదని,** అధికఫల దాయకమని, హరిహరాదులకు ప్రతికరమైనదని, కార్తీకమాస వ్రతము వలన ఎంతో మేలు కలుగుతుందని కార్తీక పురాణం చెబుతుంది. "ఈ మాసములో ధాన్యము, ఫలము, బంగారము, గృహము, కన్యా దానములు చేస్తే ఎంతో పుణ్యములభిస్తుంది. ఈ నెల రోజులు ధనవంతుడైనా బీదవాడైనా సదాహరినామస్మిస్తూ, పురాణాలు వింటూ, పుణ్యతీర్థములను సేవిస్తూ, ధర్మాలు చేసిన యెడల, వారికి పుణ్యలోకమబ్బును పుట 100 మంచి పురాణాలలో ఉన్నాను. మాసమంతా 30 రోజులు ధనం, ధాన్యం, ఫలం ఎవరైతే చేతనైతే దాన్ని పేదలకు దానం చేయాలని ఉంది. ఏ ఇంట్లోనైనా వివాహం కావలసిన యువతులుంటే ఇంటి పెద్దలకు వారి వివాహా విషయమై జాగ్రత్తపడి ఈ మాసంలో వారి వివాహం జరిపిస్తే మంచి జరుగుతుందని ప్రోత్సహిస్తుంది, సూచిస్తుంది. పేదలు, ధనికులు అందరూ ఈ మాసమంతా హరి నామస్మరణ చేశారు. దీని వల్ల మనసులోని లౌకిక వ్యవహారాల గందరగోళం సమసిపోయి మానసిక శాంతి కల్గుతుందని వేరేచెపాల్సిన పనేముంది? పుణ్య తీర్థాల దర్శనము ఎంత



ప్రయోజకరమో శ్రీ రామకృష్ణ పరమహంస చెప్పాడు కదా. వీటన్నిటివల్ల పుణ్యం వస్తుందని ఉంది. వేరే లోకాలు న్నాయో లేదో గాని అవన్నీ పాటిస్తే ఈ లోకమే స్వర్గంగా మారదా? పురాణ ఉద్దేశం మనుషులు మారాలన్నదే.

**- రాచమడుగు శ్రీనివాసులు.**



ఆధ్యాత్మికం

# నవరత్న కుర్మా



**కావాల్సిన పదార్థాలు**

సొరకాయ ముక్కలు: ఒక కప్పు
ఆలుగడ్డ ముక్కలు (ఉడికించినవి): ఒక కప్పు
టమాటా ముక్కలు: ఒక కప్పు
దోసకాయ, పన్నీర్ ముక్కలు: అర కప్పు చొప్పునక్యాప్సికం ముక్కలు, స్వీట్‌కార్న్: పావు కప్పు చొప్పునక్యారెట్ తురుము: పావు కప్పు కాబూల్ శనగలు(ఉడికించినవి): పావు కప్పుఉల్లిపాయ ముక్కలు: పావు కప్పునూనె: నాలుగు టేబుల్ స్పూన్లుపచ్చి శనగపప్పు, ఆవాలు,జీలకర్ర, మినప్పప్పు: కొద్దిగా జీడిపప్పులు: 10పసుపు, ఇంగువ: చిటికెడు చొప్పునఎండుమిర్చి: రెండు,కొత్తిమీర: కొద్దిగా కరివేపాకు: రెండు రెమ్మలుగరం మసాలా: చిట్టి కెడుకారం, ఉప్పు: తగినంత

**తయారీ:** ఓ పాత్రలో నూనెపోసి కాగిన తర్వాత ఎండుమిర్చి, ఉల్లిపాయలు, జీలకర్ర, ఆవాలు, పప్పులు, జీడి పప్పు, కరివేపాకు, ఇంగువ వేసి వేయించాలి. వేగిన తర్వాత సొరకాయ ముక్కల్ని వేయాలి. ఈ ముక్కలు కూడా కాస్త వేగిన తర్వాత ఆలుగడ్డ ముక్కలతోపాటు మిగతా కూరగాయల ముక్కలన్నీ వేయాలి. ఇవన్నీ వేగిన తర్వాత ఒక కప్పు నీళ్లు పోసి ఉడికించాలి. కూర కాస్త దగ్గరకి అవుతున్నప్పుడు ఉప్పు, కారం, గరం మసాలా, పసుపు, కొత్తిమీర వేసి బాగా కలిపి ఓ ఐదు నిమిషాలతర్వాత దించేయాలి. అంతే ఘుమ ఘుమలాడే నవరత్న కుర్మా రెడీ. ఇది చపాతీల్లోకి చాలా బాగుంటుంది. అన్నంలోకీ కలుపుకోవచ్చు. □

# మిమ్మల్ని సీక్రెట్‌గా గమనిస్తారట !

**చెవులతో విన్న దాని కంటే కళ్లతో చూసిందే ఎక్కువగా నమ్ముతారు పిల్లలు. ఏ విషయం అంటే త్వరగా గ్రహించగలుగుతారు కూడా! ఇక వాళ్లు నేర్చుకునే ప్రతి విషయానికీ ఆద్యు వాళ్ల తల్లిదండ్రులే. అది ప్రవర్తనైనా, అలవాటైనా.. పేరెంట్స్ ఎలా చేస్తే అలా సైలెంట్‌గా ఫాలో అయిపోతారు. అందుకే చిన్నారులను 'సీక్రెట్ అబ్జర్వర్స్' అంటారు. ఇలా పిల్లలు నేర్చుకున్న విషయాలు వాళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి. కాబట్టే తల్లిదండ్రులు తమ అలవాట్లు, ప్రవర్తన, నడవడిక.. వంటివన్నీ చక్కగా ఉండేలా జాగ్రత్తపడాలి. నిపుణులు. మరి, ఇంతకే పిల్లలు తమ తల్లిదండ్రుల వద్ద నుంచి సీక్రెట్‌గా గ్రహించే విషయాలేంటి? అవి వారి భవిష్యత్తుకు ఎలా ఉపయోగపడతాయి? తెలుసుకోండి.**



**ఒత్తిడి మంత్రం!...** ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఒత్తిడితో జీవించాల్సిన రోజులొచ్చాయి. అలాగని ఈ ఒత్తిడికి కారణమై అంశాల్లోనే తలచుకుంటూ కూర్చుంటే మానసిక ప్రశాంతత కోల్పోవడం తప్ప మరే ప్రయోజనం ఉండదు. అందుకే ఒత్తిడిని జయించే మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈ అవసరమైన వ్యాయామాలు చేయడం, మీకు నచ్చిన పనులు చేయడం, పుస్తకాలు చదవడం, బొమ్మలు వేయడం.. ఇలా ఎవరి అభిరుచులకు తగినట్లుగా వాళ్లు ఆయా అలవాట్లను పాటిస్తారు. నిజానికి ఇవి మిమ్మల్ని పాజిటివిటీ వైపు నడిపించడమే కాదు.. మీ పిల్లల్ని ప్రభావితం చేస్తాయంటున్నారు నిపుణులు. అదెలాగంటే.. ఒత్తిడి నుంచి బయటపడితే మీరు పారొటీన్ని పిల్లలు గమనిస్తుంటారు. దాంతో మానసిక సమస్యలను ఎలా అధిగమించాలో వాళ్లకు అర్థమవుతుంది. పెద్దయ్యాక వాళ్లలో సమస్యల్ని సొంతంగా పరిష్కరించుకునే నేర్పు అలవడుతుంది. ఇదే వాళ్లను మానసికంగా దృఢం చేస్తుంది.

**బ్యాలన్స్ చేస్తున్నారా ? ...** ఇటు ఇంటిని, అటు కెరీర్ని బ్యాలన్స్ చేసుకోలేక సతమతమవుత ంటారు చాలామంది మహిళలు. ఈ ఒత్తిడితో కుటుంబ సభ్యులు, పిల్లలకు తగిన సమయం కేటాయించలేకపోతారు. దీనివల్ల మీరు పిల్లల్ని, పిల్లలు మిమ్మల్ని మిస్సయిన భావన కలుగుతుంది. ఇది వారి చిన్ని మనసులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అయితే మీరు ఎంత కలిసి ఉన్నా.. రాత్రి భోజనం అందరూ చేయడం, వారాంతంలో పిల్లల్ని తీసుకుని సరదాగా అలా బయటికి వెళ్లడం, సెలవులొచ్చినప్పుడు వెకేషన్‌కి ప్లాన్ చేయడం.. అంతేకాదు.. తమ వాళ్ల కోసం తగిన సమయం కేటాయించడం ఎంత ముఖ్యమో కూడా పిల్లలు తెలుసుకోగలుగుతారు. సంబంధిత బంధవ్యాల విలువేంటో వారికి అర్థమవుతుంది.

**మీకోసం.. కాసేపు!** ఇంట్లో అన్ని పనులు చక్కగా పూర్తిచేస్తాం.. ఆఫీస్‌లోనూ 'గుడ్ జాబ్' అంటూ మన్ననలందుకుంటాం. కానీ మన కోసం కాస్త సమయం కేటాయించుకోలేకపోతాం. దీనివల్ల ఒకానొక సమయంలో జీవితంపై అసహనం ఏర్పడుతుంది. ఇలా మీ హడావిడిని దగ్గర్నుంచి గమనించిన పిల్లల మనసు పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. ఎంత మంది ఉన్నా తమ కోసం ప్రత్యేకంగా కాస్త తల్లిదండ్రులు కేటాయించుకోవాలంటున్నారు నిపుణులు. అందాన్ని సంరక్షించడం, వ్యాయామాలతో ఫిట్‌గా ఉండటం, తమ అభిరుచులపై దృష్టి పెట్టడం.. ఇలాంటివన్నీ ఎవరైతే పాటిస్తారో వాళ్ల పిల్లలూ వీటిని గమనిస్తూ స్వీయ ప్రేమ ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోగలుగుతారని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. భవిష్యత్తులో తమ ఆరోగ్యానికి, మంచి అలవాట్లను కొనసాగించడానికే మొగ్గు చూపుతారంటున్నారు.



**మాటల్లో గౌరవం!** ఇంట్లో దంపతులిద్దరూ మెలిగే విధానం కూడా పిల్లలపై ప్రభావం చూపుతుంది. ఓ కోపంగా మాట్లాడుకోవడం, తరచూ గొడవలు పడడం.. నిలదీస్తే వాళ్లూ మా ఉన్నారు. అదే ప్రేమగా మాట్లాడుకోవడం, గౌరవం ఇచ్చిపుచ్చుకోవడం, ఒకరు శ్రద్ధగా వినడం, సమస్యల్ని సామరస్యంగా పరిష్కరించుకోవడం.. వంటివన్నీ దంపతులు ప్రేమగా దగ్గరయ్యేలా చేస్తాయంటున్నారు నిపుణులు, ఇలా వాళ్ళు హ్యాపీగా ఉంటే సంతోషంగా ఉండగలుగుతారు. . ఇవి వారి భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయి. ఆ జీవితంలోకొచ్చే భాగస్వామికి ఎంత విలువివ్వాలో కూడా వారికి అవగతమవుతుండగా అనుబంధాన్ని దృఢంగా చేస్తుంది.

**కలుపుగోలుగా!** ఈ రోజుల్లో కెరీర్‌లో చలించాలన్నా, వ్యక్తిగతంగా రాణి తమను తాము నిరూపించుకోవాలన్నా కలుపుగోలుగా ఉండటం అవసరం. వాళ్ల స్నేహ పరిధిని పెంచుతుంది. అయితే ఈ విషయాన్నీ పిల్లలు తమ తల్లిదండ్రుల నుంచే నేర్చుకోగలరంటున్నారు నిపుణులు. అందరు తమ స్నేహితులు, బంధువులతో కలుపుగోలుగా మెలగడం ముఖ్యమంటున్నారు. ఈ క్రమంలో ఒకరి ఇంటికి మరొకరు లంచ్/డిన్నర్కి వెళ్లడం, అప్పుడప్పుడూ గెట్ ఏర్పాటు చేసుకోవడం, అవసరాల్లో ఒకరినొకరు ఆదుకోవడం.. వంటివన్నీ పిల్లలపై సాను ప్రభావం చూపుతుంది. ఇవే వారి సామాజిక పరిధిని విస్తరించడంతో పాటు అనుబంధాల విలువను తెలిసేలా చేస్తుంది. □

# 'సంక్రాంతికి వస్తున్నాం' ఫస్ట్ సింగిల్

విక్టరీ వెంకటేష్ ఎక్స్ కాప్‌గా నటిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్ టైనర్ సంక్రాంతికి వస్తున్నాం. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. మేకర్స్ ఈ మూవీ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టుకు సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. రమణ గోగుల పాడిన ఈ పాట ఆయన కమ్ బ్యాక్‌ని సూచిస్తుంది. ఈ బ్రీజీ రొమాంటిక్ మెలోడీకి భాస్కరభట్ల రిరిక్స్ రాశారు.



సాంగ్ పోస్టర్ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య ఒక బ్యూటీఫుల్ మూమెంట్, వెన్నెల రాత్రి నేపథ్యంలో సెట్ చేయబడింది. పౌర్ణమి ఆకాశంలో అందంగా వుంది, అద్భుతమైన సెట్టింగ్స్ మధ్య రొమాంటిక్ మూమెంట్స్ ని ఆస్వాదిస్తున్న జంట ఆకట్టు కుంది. హీరో వెంకటేష్, మరో హీరోయిన్ మీనాక్షి చౌదరితో కలసి ప్రస్తుతం డెహ్రా డూన్, ముస్సోరీ, రిషికేశ్‌లోని అద్భుత మైన ప్రదేశాలలో ఒకపాటను చిత్రీకరిస్తు న్నారు. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్‌కృష్ణ, జి ఆదినారాయణ అందిం చగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు.సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, జుగి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ.

# తుది షెడ్యూల్‌లో 'హరి హర వీర మల్లు'

ప్రాంతీయ భాషా చిత్రాల తోనే జాతీయ స్థాయి గుర్తింపుపొందిన అతికొద్ది మంది కథానాయకులలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా హరి హర వీర మల్లు పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రేక్షకులకు ప్రత్యేకమైన మరియు మరపురాని థియేట్రికల్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు భారీస్థాయి లో ఈచిత్రాన్ని రూపొందిస్తు న్నారు. ఇటీవల చిత్ర బృందం, హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యం లో భారీ యుద్ధ సన్ని వేశాన్ని చిత్రీకరించింది. పవన్ కళ్యాణ్‌తో పాటు 400, 500 మంది పాల్గొన్న ఈ భారీ యుద్ధ సన్నివేశం కోసం యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్‌ని ప్రత్యేకంగా నియమించారు. ఈ యుద్ధ సన్నివేశం అద్భుతంగా రావ డంతో చిత్ర బృందం ఎంతో సంతోషంగా ఉంది. హరి హర వీర మల్లు పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ చిత్రానికి సంబంధించి తాజాగా నిర్మాతలు కీలక విషయాన్ని పంచు కున్నారు. సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ వారాంతంలో విజయవాడలో ఆఖరి షెడ్యూల్ ప్రారంభం కానుం ది. ఈ షెడ్యూల్ లో అత్యంత కీలకమైన భారీ సన్నివేశాలను చిత్రీకరించబోతు న్నారు. ఈ సన్ని వేశాల చిత్రీకరణ లో పవన్ కళ్యాణ్ తో పాటు, 200 మంది ఆర్టిస్టులు పాల్గొన బోతున్నా రు. ఈ షెడ్యూల్‌తో హరి హర వీర మల్లు చిత్రీకరణ మొత్తం పూర్తి కానుంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు, యానిమల్ ఫేమ్ బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలకపాత్ర పోషిస్తుం డగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నారు. లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్, నాజర్, రఘుబాబు తదితరులు ఈ చిత్రంలో ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానుల అంచనాలను దృష్టిలో ఉంచుకుని, యువ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. అద్భుతమైన టీజర్‌ని అందించడం తో పాటు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఆనందించేలా ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లుఇస్తూ సినిమామీద భారీ అంచనాలు ఏర్పడటంలో జ్యోతి కృష్ణ కీలకపాత్ర పోషించారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్‌లను రూపొందిం చారు. ప్రముఖ వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్, బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి పని చేస్తున్నారు. ఆస్కార్‌అవార్డ్ గ్రహీతఎం.ఎం.కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తున్న ఈ ఎపిక్ యాక్షన్ డ్రామా హరిహరవీర మల్లు పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ చిత్రం 2025, మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ మరియు కన్నడ భాషల్లో విడుదల కానుంది.



# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' నుంచి టీజర్



వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్నమూవీ శ్రీకాకుళం షెర్లాక్‌హోమ్స్. ఈ క్రైమ్ థ్రిల్లర్‌కి రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణా రెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా విడుదల చేయ నున్నారు. ప్రమోషనల్ మెటీరియల్ ఇప్పటికే పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. మేకర్స్ టీజర్ లాంచ్ చేశారు. టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మూవీ టీమ్ అందరికీ కంగ్రాజు లేషన్స్. అందరికీ గుడ్ లక్ అన్నారు. నిర్మాత వంశీ నందిపాటి మాట్లాడుతూ, మీడియా మిత్రులకు ధన్యవాదాలు. రెండు నెలల క్రితం ఈ సినిమాని చూశాను. సినిమా చూస్తూ ఆద్యంతం మెస్మరైజ్ అయ్యాను అన్నారు. యాక్టర్ రవితేజ మహా దాస్యం మాట్లాడుతూ, ఈసినిమాని రిలీజ్ చేస్తున్న వంశీకి థాంక్యూ సో మచ్. ఈ సినిమా వంశి రిలీజ్ చేస్తున్నారని చెప్పినప్పుడు మా డైరెక్టర్ ప్రొడ్యూసర్ కళ్ళల్లో ఆనందం చూశాను అన్నారు.హీరోయిన్ అనన్య నాగళ్ల మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. వంశీ ఈ సినిమా తీసుకున్న తర్వాత మా టీమ్ అందరికీ ఒక కాన్ఫిడెన్స్ వచ్చింది అన్నారు. డైరెక్టర్ రైటర్ మోహన్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. వంశి ఈ సినిమా తీసుకోవ డంతో మాకు చాలా ధైర్యం వచ్చింది. ఆయన కంటెంట్ ఉంటేనే తీసుకుంటారు అన్నారు. ఆర్ట్ డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. డైరెక్టర్ మోహన్‌కి, నిర్మాత రమణారెడ్డికి థాంక్యూ సో మచ్ అన్నారు.

# 'సూర్య45' గ్రాండ్ లాంచ్

హీరో సూర్య నెక్స్ట్ మెగా ఎంటర్‌టైనర్ సూర్య 45 పూజా కార్యక్రమంతో ఆనైమలైలోని అరుల్మిగు మాసాని అమ్మన్ ఆలయంలో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. జోకర్, అరువి, ధీరన్ అధిగారం ఒండ్రు, ఖైదీ, సుల్తాన్, ఒకే ఒక జీవితం, ఫర్హానా వంటి బ్లాక్‌బస్టర్‌లను రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రొడక్షన్‌హౌస్ మోస్ట్‌ఎక్స్ పెన్సీవ్‌మూవీ. మల్టీ ట్యాలెంటెడ్ ఆర్జే బాలాజీ మెగాఎంటర్ టైనర్‌కి దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రం కోయం బత్తూర్‌లో ఫస్ట్‌షెడ్యూల్ షూటింగ్ జరగనుంది. సూర్య, ఇతర ప్రధాన నటులపై కీలక సన్నివేశాల ను చిత్రీకరిస్తారు. ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు హై బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2025 సెకండ్ హాఫ్‌లో విడుదల చేయడా నికి సన్నాహా లు చేస్తు న్నారు.



# గ్రాండ్ వెల్‌కమ్ మరిచిపోలేను

పుష్ప 2 ది రూల్ ఇప్పుడు భారత దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్న చిత్రమిది. ఇండియాస్ బిగ్గెస్ట్ ఫిలింగా రూపొందిన ఈచిత్రంలో ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ నట విశ్వరూపం చూడబోతున్నారు. డిసెంబరు 5న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతుంది. కాగా ఈ చిత్ర ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఇటీవల బీహార్‌లోని పాట్నాలో జరిగిన పుష్ప2 ట్రైలర్ లాంచ్ వేడుక ఇండియా మొత్తం హాట్‌టాపిక్‌గా నిలిచింది.చెన్నైలో జరిగిన వైల్డ్ ఫైర్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్‌గా నిలి చింది. ఐకాన్ స్టార్ ఎక్కడికి వెళితే అక్కడ ఆయన అభి మానులు గ్రాండ్ వెల్‌కమ్ పలుకుతున్నారు. తాజాగా ఈ చిత్రం మరోగ్రాండ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనం గా జరిగింది. కేరళలో మల్లు అర్జున్‌గా అత్యధిక అభిమానులు ఉన్న తెలుగు హీరోగా పేరున్న అల్లు అర్జున్‌కు అక్కడ అశేష జనాదరణ లభించింది. ఈ వేడుకలో ఐకాన్ స్టార్ అభిమానులు ఎంతో సందడిగా కనిపించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ, థ్యాంక్యూ కేరళ. మీ అడెంప్టెడ్ సన్ మల్లు అర్జున్‌కు మీరిచ్చిన ఈ గ్రాండ్ వెలకమ్ మరిచిపోలేనిది. గత 20యేండ్ల నుంచి మీరు నాపై ప్రేమ చూపిస్తున్నారు. ఈ సినిమా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. ఈ చిత్రంలో మలయాళ గొప్ప నటుడు ఫహాద్ ఫాజిల్‌తో పనిచేయడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో ఆయన నటన చూసి మీరంతా గర్వపడతారు. నా సినిమా కోసం మీరు మూడేళ్లుగా వెయిట్ చేస్తున్నందుకు కృతజ్ఞతలు. తప్పకుండా ఇక నుంచి తొందరగా సినిమాలు చేస్తాను. ఈ సినిమాలో రష్మిన తన నటనతో ఈ మెప్పిస్తుంది. రష్మికతో పనిచేయడం ఎంతో కంఫర్ట్‌గాఅనిపించింది. రష్మిక ప్రజెన్స్‌తో సినిమా చాలా బెటర్ అయ్యింది.



సుకుమార్ నా కెరీర్‌లో ఆర్యను ఇచ్చాడు. ఆర్య చిత్రంతోనే నా మార్కెట్ కేరళలో స్టార్ట్‌అయ్యింది. నా కెరీర్‌లో దేవి శ్రీప్రసాద్ ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్ ఇచ్చాడు. నా చిత్రానికి పని చేసిన మలయాళీ రైటర్స్ కూడా చాలా థ్యాంక్స్. మైత్రీ నవీన్, రవి, చెర్రీలకు వారి సపోర్ట్ వల్ల ఈ సినిమా సాధ్యమైంది. ఓ రోజు దేవిశ్రీప్రసాద్‌కు ఫోన్‌చేసి నా కేరళ ఆడియన్స్‌కు ప్రేమ చూపిం చాలి అన్నాను. ఈ సినిమాలో మలయాళ లిరిక్స్‌తో ఓ సాంగ్‌ను చేశాం. అన్నిభాషల్లో మలయాళం లిరిక్స్ ఉంటాయి. ఇది మలయాళ ప్రేక్షకులకు ఈ రూపంలో ప్రేమ చూపిస్తున్నా ను. మలయాళీ ఫ్యాన్స్ ఆర్మీ అనే పదాన్ని స్టార్ట్ చేశారు. డిసెంబరు 5న పదకొండు వేలకు పైగా థియేటర్‌లో విడుదల వుతోంది. మలయాళంలో చేసిన ఈ పాటలో వింటేజ్ బన్నీని చూస్తారు. పుష్ప పాత్రలో పుష్ప1లో డ్యాన్సులు చేయడం కుదరలేదు. ఈ పాటలో నాడ్యాన్స్ వింటేజ్ బన్నీని చూస్తారు. ఆరు లాంగ్వేజ్‌ల్లో ఈ పాట మలయాళంలోనే హుక్ లైన్ ఉంటుంది.



యాషిక ఆనంద్ నయా లుక్

# 'ముఫాసా' కొత్త విడియో రిలీజ్

రాజు మళ్లీ రంగంలోకి దిగాడు, అలాగే షారుఖ్ ఖాన్ తన ప్రయాణాన్ని కూడా ప్రేక్షకులకు కనిపించేలా చేయబోతున్నారు! ఈ ఏడాది అతిపెద్దదైన, ఎంతగానో ఎదురుచూస్తున్న వినోదాత్మక, కుటుంబ కథా చిత్రం ముఫాసా: ది లయన్ కింగ్.. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో తన అద్భుతమైన వాయిస్ కాస్ట్‌తో అభిమానులను అలరించ నుంది. అడవి రాజుగా ముఫాసా ఎదుగుతున్న స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని వివరిస్తూ, హిందీ వెర్షన్ లో ముఫాసా కోసం గళం విప్పుతున్న షారుఖ్ ఖాన్ ఈ ఐకానిక్ పాత్రతో తనకున్న గాఢమైన అనుబంధాన్ని ప్రత్యేకంగా పంచుకున్నారు. తాజాగా విడుదల చేసిన వీడియోలో, షారుఖ్ ఖాన్ ముఫాసా కథను వివరించారు, ఇది కష్టం, పట్టుదల, విజయం యొక్క కథ, భారతదేశంలో అత్యంత ప్రియమైన సూపర్ స్టార్లలో ఒకరిగా మారడానికి షారూక్ చేసిన స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని ఇది ప్రతిధ్వనిస్తుంది. ముఫాసా సవాళ్లను అధిగమించి నాయకుడిగా తన సముచిత స్థానాన్ని సంపాదించుకున్నట్లే, షారుఖ్ ఖాన్ కృషి మరియు సంకల్పం భారతీయ సినిమా యొక్క నిజమైన బాద్ షాగా అతని వారసత్వాన్ని సుస్థిరం చేసింది. షారుఖ్ ఖాన్ ఐకానిక్ గొంతు ద్వారా



జీవం పోసుకున్న లెజెండరీ కింగ్ విజయాన్ని మీ కుటుంబంతో సహా అనుభవిం చడానికి సిద్ధంగా ఉండండి! ముఫాసా: దిలయన్‌కింగ్ కథలో ప్రైడ్ లాండ్స్ యొక్క ప్రియమైన రాజు అనూ హ్యంగా ఎలా రాజుగా ఎదిగాడో చెబు తుంది. రఫికి, ఈ కథను పునరావృతం చేస్తూ, అనాథ శిశువైన ముఫాసాను, రాజకుటుంబ వారసుడైన సానుభూతి గల సింహం టాకాను పరిచయం చేస్తాడు. ఈ ఇద్దరితో పాటు భిన్నమైన మరియు అద్భుతమైన మిత్ర గుంపుతో వారి విశాల మైన ప్రయాణాన్ని చూపిస్తుంది. ఈ కొత్త చిత్రా నికి బారీ జెంకిన్స్ దర్శకత్వం వహిస్తున్నా రు. డిస్నీవారి ముఫాసా: ది లయన్ కింగ్ 2024 డిసెంబర్ 20న ఇంగ్లీష్,హిందీ,తమిళ,తెలుగు భాషల్లో భారతీయ థియేటర్లలో విడు దల కానుం ది.


# 'ఒసేయ్ అరుంధతి' టీజర్ లాంచ్

వెన్నెల కిషోర్, మోనికా చౌహాన్, కమల్ కామరాజు, చిత్రం శ్రీను ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం ఒసేయ్ అరుంధతి. విక్రాంత్ కుమార్ దర్శకత్వంలో పద్మ నారాయణ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి గూడూరు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మేకర్స్ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే, పెళ్లైన హీరోయిన్ అనుకోని పరిస్థితుల్లో భర్తను హత్య చేస్తుంది. శవాన్ని దాచిపెట్టి పారిపోవటానికి ప్రయత్ని స్తుందని అర్థమవుతుంది. శవాన్ని వెతికే క్రమం లో పోలీసు లు ఓ తాగుబోతు సహా అనుమానం ఉన్న కొందరిని అరెస్ట్ చేస్తారు. ఫ్యామిలీ కామెడీథ్రిల్లర్‌గా సినిమా ను తెరకెక్కించారు. టీజర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతుంది. కథ ఎలాం టి మలుపులు తీసుకుంది.. ఇంతకీ హీరోయిన్ తన భర్తను ఎందుకు చంపింది.. అనే విషయాలు తెలుసుకోవాలంటే మాత్రం సినిమా చూడాల్సిందేనంటున్నా రు మేకర్స్. ఈ సందర్భంగా, చిత్ర నిర్మాత ప్రణయ్ రెడ్డి గూడూరు మాట్లాడుతూ, కమల్ కామరాజు, వెన్నెల కిషోర్, మోనికలతో ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్‌గా ఒసేయ్ అరుంధతి సినిమాను నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. సినిమా షూటింగ్.. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తాం అన్నారు. చిత్ర దర్శకుడు విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇల్లాలు అరుంధతి పిల్లాడితో పాటు ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఉంటుంది. ఒసారి సత్య నారాయణ స్వామి వ్రతం చేయాలని అనుకుం టుంది. అయితే అనుకోకుండా అరుంధతికి ఓ సమస్య వస్తుంది. ఆ సమస్య నుంచి తనని తాను కాపాడుకుంటూ ఇంటి పరువును ఎలా కాపాడు కుంటుందనేదే ఒసేయ్ అరుంధతి సినిమా. థ్రిల్లింగ్‌ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ ప్రధానంగా సాగే చిత్రమిది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం. త్వరలోనే ఆడియెన్స్ ముందుకు సినిమాను తీసుకొస్తాం అన్నారు.



# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' లేలేలేలే సాంగ్

పాపులర్ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచి రాజు తన సెకండ్ మూవీ అక్కడఅమ్మాయిఇక్కడ అబ్బాయి తో అలరించబోతున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. దీపికా పిల్లి ప్రదీప్ సరసన హీరోయిన్‌గా నటిస్తున్నారు. మాంక్స్ మంకీస్ నిర్మించిన ఈ చిత్రం ఫస్ట్ లుక్ మోషన్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ లే లే లే లే లే విడుదల చేసి మ్యూజికల్ ప్రమో షన్లను ప్రారంభించారు. రధన్ స్కోర్ చేసిన ఈ మెస్మరైజింగ్ నంబర్‌ను సూపర్ స్టార్ మహేష్ బాబు లాంచ్ చేశారు. ప్రదీప్ ఫస్ట్ సినిమా 30 రోజుల్లో ప్రేమించడం ఎలాలోని నీలి నీలి ఆకాశం సాంగ్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో తెలిసిందే. అదేవిధంగా, లే లే లే లే కూడా వైరల్ సంచలనంగా మారడానికి అన్ని ఎలిమెంట్స్ ని కలిగి ఉంది. రధన్ కంపోజ్ చేసిన అద్భుతమైన మెలోడీ, ఆర్కెస్ట్రేషన్ ఆకట్టుకుంది, పాటకు డెప్త్ జోడించింది. కొంత గ్యాప్ తర్వాత ఉదిత్ నారాయణ్ తన మెస్మరైజ్ చేసే వాయిస్‌ని తెలుగు ట్రాక్‌కి అందించారు, ఇది పాటకు అదనపు ఆకర్షణను తీసుకువచ్చింది. లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీని అందంగా ప్రజెంట్ చేసే రొమాంటిక్ నంబర్‌కు శ్రీధర్ ఆవునూరి లిరిక్స్ అందించారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ మరింత ఆకర్షణ తీసుకొచ్చింది. ప్రదీప్, దీపికా పిల్లి బ్యూటీఫుల్ డ్యాన్సింగ్ మూవ్స్‌తో మెస్మరైజ్ చేశారు. బ్లైండ్‌ఫోల్డ్ గేమ్ ద్వారా చిత్రీకరించబడిన ప్రేమకథ ఒక యూనిక్, క్రియేటివ్ కాన్సెప్ట్. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి, అద్భుతమైన గ్రామీణ నేపథ్యంలో అందంగా షూట్ చేసిన ఈ సాంగ్ రొమాంటిక్ చార్మ్‌ని మరింతగా పెంచింది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలకపాత్రలు పోషి స్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్‌గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్.



తారాగణం: ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి, వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను, మురళీధర్ గౌడ్, జిఎం సుందర్, జాన్ విజయ్, రోహిణి, ఝాన్సీ, తదితరులు. సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ బ్యానర్: మాంక్స్ మంకీస్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: నితిన్ – భరత్, సంగీతం: రధన్ డిఒపి: ఎంఎన్ బాలరెడ్డి, ఎడిటర్: కోదాటి పవనకల్యాణ్ ప్రొడక్షన్ డిజైనర్: ఆశిస్తేజ పులాల కథ, మాటలు: సందీప్ బొల్లా కోడైరెక్టర్: సంఘమిత్ర గడ్డం కాస్ట్యూమ్ డిజైనర్: మానస నున్న విశ్వ రఘు, యష్, రామ్ సాహిత్యం: చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రీధర్‌ఆవునూరి, విఎఫ్క్స్: దక్కన్ డ్రీమ్స్, విఎఫ్క్స్ సూపర్‌వైజర్: అరుణ్ పవార్, డి అండ్ ఎస్ఎఫ్ఎక్స్ అండ్ మిక్సింగ్: అన్నపూర్ణ స్టూడియోస్, డైరెక్షన్ టీం: కొలను కార్తీక్ దబ్బెట, బొక్క గౌతమి రెడ్డి, హిమవంత్, వీజే మద్దాల అసోసియేట్ ఎడిటర్: లిఖిత్ లీ, ప్రొడక్షన్ మేనేజర్: ఏరోళ్ల ప్రమోద్ కుమార్ మేకప్ చీఫ్: ప్రవీణ్ (పాండు), పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

29-11pg10.qxd:29-11pg10.qxd 1/1/02 5:50 AM Page 1





## వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ చరిత్ర

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఆటగాడు 18 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ డి.గుకేశ్ చరిత్ర సృష్టించాడు. ట్రోఫీ గెలుచుకునే లక్ష్యం దిశగా కీలక ముందడుగు వేశాడు. మూడో రౌండ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌ను ఓడించాడు. చైనా ఆటగాడు డింగ్ లిరెన్‌పై గుకేశ్ తొలిసారి విజయం సాధించాడు. ఈ గెలుపుతో కీలక మైలురాయి అందుకున్నాడు. ఛాంపియన్‌షిప్‌లో మూడు గేమ్‌ల తర్వాత ఇద్దరి స్కోరు 1.5 పాయింట్లతో సమయం అయింది. తొలి గేమ్‌లో ఓడిపోయిన తర్వాత, గుకేశ్ అద్భుతంగా పుంజుకున్నాడు. మ్యాచ్‌లో 120 నిమిషాల్లో 40 ఎత్తులు వేయాల్సి ఉంటుంది. ప్రారంభంలోనే డింగ్ చాలా సమయం తీసుకున్నాడు. దీంతో క్లిష్టమైన మిడిల్‌గేమ్ పొజిషన్‌లో తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. గుకేశ్ వేగంగా, కచ్చితమైన ఎత్తులు వేస్తూ తన ప్రత్యర్థిపై మరింత ఒత్తిడి పెంచాడు. చివరికి డింగ్ కేవలం రెండు నిమిషాల్లో తొమ్మిది ఎత్తులు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయంలో గుకేశ్ మరింత వ్యూహాత్మక ఎత్తులతో ఇబ్బందులు సృష్టించాడు. డింగ్ తన 37వ ఎత్తులో సమయం మించిపోయాడు. దీంతో భారత గ్రాండ్‌మాస్టర్ విజయం అందుకున్నాడు.

## అండర్-19 మహిళల ముక్కోణపు టి20 భారత్ ఎ, బి జట్లు ఖరారు



**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) అధ్వర్యంలో జరిగే అండర్-19 మహిళల ముక్కోణపు టీ20 సిరీస్‌లో పాల్గొనే భారత్ ఎ, బి జట్లు ఖరారయ్యాయి. దక్షిణాఫ్రికాతో పాటు, భారత్ ఎ, బి జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. పుణేలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఇక ఈ టోర్నీ డిసెంబరు 3 నుండి 12వ తేదీ వరకూ జరుగుతాయి. కాగా హైదరాబాద్‌క్ చెందిన గొంగడి త్రిష భారత్ ఎ మహాళల జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. ఈ మేరకు వీటి వివరాలను బిసిసిఐ ప్రకటించింది. త్రిషతో పాటు, హైదరాబాద్‌కే చెందిన గగులత్ కావ్యశ్రీకి భారత్ ఎ జట్టులో, కేసరి ధృతికి భారత్ బి జట్టులో చోటు లభించింది. ఆంధ్ర బౌలర్ షబ్నమ్‌ను భారత్ ఎ జట్టులోకి తీసుకున్నారు. 18 ఏళ్ల త్రిష గత ఏడాది జరిగిన అండర్-19 ప్రపంచ టీ20 టర్నీలో విజేతగా నిలిచిన భాతర జట్టులో సభ్యురాలిగా ఉంది. కాగా భారత్ ఎ జట్టులో సనిక చాల్కె (కెప్టెన్), గొంగడి త్రిష (వైస్ కెప్టెన్), గగులోత్ కావ్యశ్రీ, భవిక అహిరె, జోషిత, హర్లీ గాలా, సప్తీ మండల్, సిద్ధి శర్మ, సోనమ్ యాదవ్, గాయత్రి సుర్వసె, ఛాందినీ శర్మ, హ్యాపీ కుమారి, షమ్నమ్, బిదిషా డే, ప్రాప్తి రావల్ ఉన్నారు. అలాగే భారత్ బి జట్టులో నికీ ప్రసాద్ (కెప్టెన్), కమలిని (వైస్ కెప్టెన్), మహంతి శ్రీ, ఇషావరి అవసారె, మిధిలా వినోద్, అయుశి శుక్లా, కేసరి ధృతి, వరుణిక సిసోడియా, వైష్ణవి శర్మ, పార్శని చోప్రా, నందన, అనాది తాగ్డె, అనందిత, సుప్రియా అరెల, భారతి ఉపాధ్యాయ్ ఉన్నారు.



# టీమ్స్‌కు కొత్త కెప్టెన్లు

## ఫ్రాంచైజీల కసరత్తు.. ఐపిఎల్ టైటిల్ వేటపై దృష్టి

**ఢిల్లీ:** ఐపీఎల్-2025 సీజన్‌లో చాలా మార్పులు జరగబోతున్నాయి. ప్రధానంగా జట్లకు కీలకమైన కొత్త కెప్టెన్లు కూడా వస్తున్నారు. కొన్ని ఫ్రాంచైజీలకు పాత కెప్టెన్లు కొనసాగనుండగా, మెజార్టీ జట్లుకు కొత్త కెప్టెన్లు కూడా కనిపించనున్నారు. ఈ కెప్టెన్లే వచ్చే ఐపీఎల్‌లో తమ జట్లకు నాయత్వ బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు, టైటిల్‌ను కైవసం చేసుకునే పట్టుదలతో ఉన్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌ను గత ఏడాది రుతురాజ్ గైక్వాడ్ నడిపించాడు. ఈసారి అతడిని రూ.18 కోట్ల కు రిటైన్ చేసుకుంది. అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. ముంబాయి ఇండియన్స్ రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాను గత ఐపీఎల్ సీజన్ కోసం ముంబాయి కెప్టెన్‌ను చేసింది.

ఆ ఎడిషన్‌లో ముంబాయి ప్రదర్శన ఘోరంగా ఉంది. దీంతో అతడిని తప్పించి సూర్యకుమార్ యాదవ్‌కు ఛాన్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే గత ఏడాది సన్ రైజర్స్ హైదరాబాద్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ పాట్ కమిన్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉండే జట్టుకు ఊపిరి పోశాడు. అతడిని రిటైన్ చేసుకున్న హైదరాబాద్ సారధిగా కొనసాగిస్తోంది. ఇక రాజస్థాన్‌కు కెప్టెన్సీ సమస్యే లేదు. గత కొన్ని సీజన్లుగా ఆ జట్టును నడిపిస్తున్న సంజు శాంసన్‌కే సారథ్యం అప్పగించింది. గత ఏడాది శుభ్‌మన్ గిల్ సారథిగా నియమించిన గుజరాత్ టైటాన్స్ అయితే అతడు మెరుగైన ప్రదర్శన చేయ లేదు. కానీ గిల్‌పై నమ్మకంతో మరోసారి సారథ్య బాధ్యతలను అప్పగించింది. ఏదైనా చివరి నిముషంలో మార్పు ఉంటేనే తప్ప గిల్‌కు కెప్టెన్సీ ఖాయం. ఇక ఫాఫ్ డుప్లెసిస్‌ను వదిలేసిన బెంగుళూరుకు కెప్టెన్సీ సమస్య ఎదురైంది. ఆ జట్టు అట్టిపెట్టుకున్న, వేలంలో ఇప్పటి వరకూ దక్కించుకున్న క్రికెటర్లలో సారధి స్థాయి విరాట్ కోహ్లీకే ఉంది. దీంతో కోహ్లీకి కెప్టెన్సీని అప్పగిస్తారని ప్రచారం. కాగా బెంగుళూరు కంటే కోల్‌కత్తా నైట్ రైడర్స్ పరిస్థితి విభిన్నం. గత సీజన్‌లో విజేతగా నిలిపిన శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కత్తా వదిలిపెట్టడమే కాకుండా, వేలంలోనూ తీసుకోలేదు. రిషబ్ పంత్ లేదా కేఎల్ రాహుల్‌ను తీసుకుంటారని ఊహిస్తే అలానూ దక్కించుకోలేదు. అనూహ్యంగా యువ క్రికెటర్ వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లతో సొంతం చేసుకుంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్ నుండి బయటకు వచ్చేసిన కేఎల్ రాహుల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.14 కోట్లకు దక్కించుకుంది. అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇతనితో పాటు సారథ్య రేసులో అక్షర్ పటేల్ కూడా ఉన్నాడు. ఇతడిని ఢిల్లీ రూ.16.50 కోట్లకు రిటైన్ చేసుకుంది. గత సీజనులో అత్యంత వివాదాస్పదమైన ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్. కెప్టెన్, మేనేజ్‌మెంట్ మధ్య సంభాషణే దీనికి కారణం. దీంతో కేఎల్ రాహుల్ బయటికి వెళ్లిపోయాడు. వేలంలో రిషభ్ పంత్‌ను రూ.27 కోట్లు వెచ్చించి మరీ సొంతం చేసుకుంది. సారథ్య అనుభం కలిగిన అతడికే ఈసారి జుట్టు పగ్గాలు అప్పగించడం ఖాయంగానే ఉంది. కాగా దాదాపు జట్టు మొత్తాన్ని పునర్ నిర్మిస్తునవఏకైక ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్. గత ఐపీఎల్‌లో కోల్‌కత్తా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపిన శ్రేయస్‌ను రూ.26.75 కోట్లకు దక్కించుకుంది. దీంతో అతడికే కెప్టెన్సీ అప్పగించడం ఖాయం కానుంది.




## వరల్డ్ టూర్‌లో భారత్ శుభారంభం

**ఢిల్లీ:** సయ్యద్ మోడీ ఇండర్నేషనల్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో వివిధ విభాగాల్లో భారత్ స్టార్‌లు శుభారంభం చేశారు. ఇందులో భాగంగా స్టార్ పివి సింధు ఫైనల్‌కు చేరింది. మహిళల సింగిల్‌న తొలి రౌండ్‌లో టాప్ సీడ్ సింధు 21-17, 21-15తో భారత్ రైజింగ్ స్టార్ అన్‌మోల్‌ను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. భారత్‌కే చెందిన వలిశెట్టి శ్రేయాన్షి, మాళవిక బన్సోద్, రక్షిత శ్రీ, అనుపమ ఉపాధ్యాయ్, తస్నిమ్ మీర్, ఉన్నత హుడా, దేవిక సిహాగ్, ఐరా శర్మ కూడా తొలి రౌండ్‌లో గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్ క్రీడాకారులు, టాప్ సీడ్ లక్ష్యసేన్, రెండో సీడ్ ప్రియాన్షు రజావత్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్ 21-12, 21-12 తో మలేషియాకు చెందిన అదిల్‌పై, ప్రయాన్షు 21-13, 21-12తో కార్తికేయపైన గెలిచారు. భారత్‌కే చెందిన మైస్నం మెరాబా, కిరణ్ జార్జి, అయుశ్ శెట్టి, రిత్విక్ కూడా తొలి రౌండ్‌లో తమ ప్రత్యర్థులపై విజయం సాధించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు.

## శ్రీలంక, దక్షిణాఫ్రికా మ్యాచ్‌కు వర్షం అడ్డంకి



**ఢిల్లీ:** శ్రీలంక, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్కుఉ వర్షం అడ్డంకిగా మారింది. తొలి రోజు ఆటలోకేవలం 20.4ఓవర్లు మాత్రమే సాధ్య పడ్డాయి. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా టాస్ ఓడి శ్రీలంక అహ్వానంమేరకు తొలుతబ్యాటింగ్‌కు దిగింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి దక్షినాఫ్రికా స్కోరు4 వికెట్లు నష్టానికి 80 పరుగులుగా ఉంది. ఎయిడెన్ మార్క్రమ్ 9 పరుగులు, టోనీ డి జోర్జి 4 పరుగులు, ట్రేస్టన్ స్టబ్స్ 16 పరుగు లు, డేవిడ్ బెడింగ్హమ్ 4 పరుగులతో ఔట్ కాగా, బెంబా బవుమా 28 పరుగులు, కైల్ వెర్రిన్ 9 పరులతో క్రీజులో ఉన్నారు. లంక బౌలర్లలో లహీరు కుమార 2 వికెట్లు పడగొట్టగా, అశిత ఫెర్నాండో, విశ్వ పెర్నాండో తలో వికెట్ తీశారు. కాగా రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం శ్రీలంక దక్షిణాఫ్రికాలో పర్యటిస్తోంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఇరు జట్లకు ఈ సిరీస్ చాలా కీలకంగా ఉంది.. ఈ సిరీస్‌లో గెలిస్తేనే జట్టుకు వరల్డ్ టెస్టు ఛాంపయన్‌షిప్ ఫైనల్స్‌కు చేరే అవకాశాలు మెరుగవుతాయి. ఈ సిరీస్‌కు ముందు లంక స్వదేశంలో న్యూజిలాండ్‌ను టెస్టు, వన్డే సిరీస్‌లల్లో ఓడించింది.

## హైదరాబాద్‌కు రెండో పరాజయం

### రాజస్థాన్ చేతిలో 24 పరుగుల తేడాతో ఓటమి

**ఢిల్లీ:** బ్యాటర్ల వైఫల్యంతో దేశవాళీ టి20 క్రికెట్ టోర్నమెంట్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు వరుసగా రెండో పరాజయం మూడగట్టుకుంది. గ్రూప్ ఎలో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 24 పరుగుల తేడాతో రాజస్థాన్ చేతిలో ఓటమి పాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. కార్తీక్ శర్మ 27 బంతుల్లో 58 పరుగులు, 4 ఫోర్లు, 5 సిక్సర్లు చేసి మెరుపు అర్ధ శతకంతో ఆకట్టుకోగా, దీపక్ హుడా 46 పరుగులు,3ఫోర్లు,3 సిక్సర్లతో ధాటిగా ఆడాడు. ఈ ఇద్దరూ 3వ వికెట్‌కు 97 పరుగులు జోడించడంతో రాజస్థాన్ జట్టు మంచ స్కోరు చేయగలిగింది. హైదరాబద్ బౌలర్లలో రవితేజ 2 వికెట్లు, అనికేత్‌రెడ్డి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య చేధనలో హైదరాబాద్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి,163 పరుగులకే పరిమితమైంది. ఈ టోర్నీలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, ఒక హాఫ్‌సెంచరీతో విజృంభించిన హైదరాబాద్ కెప్టెన్ తిలక్ వర్మ ఈసారి 13 పరుగులు మాత్రే చేసి విఫలం కాగా,తన్మయ్ అగర్వాల్33 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లు, తనయ్ త్యాగరాజన్ 32 పరుగులు, 3 ఫోర్లతో నటౌట్‌గా పోరాడినా ఫలితం లేకుండా పోయింది. రాజస్థాన్ బలర్లలో మానవ్ సుతార్ 2 వికెట్లు, నికేత్ 2 వికెట్లు దక్కించుకున్నారు. తాజా టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఒక విజయం, 2 పరాజయాలు ఖాతాలో వేసుకున్న హైదరాబాద్ జట్టు 4 పాయింట్లతో 5వ స్థానంల ఉంది.


## హెల్త్ ఇన్సూరెన్స్‌లోకి ఎల్ఐసి!

**ముంబై, నవంబరు 28:** ప్రభుత్వ రంగానికి చెందిన జీవిత బీమా సంస్థ ఎల్ఐసి ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో 50శాతం వాటా కొనుగోలుకు చర్చలు జరుపుతుంది. తద్వారా ప్రస్తుతం జీవితబీమాకే పరిమితమైన ఎల్ఐసి, తన పోర్ట్ ఫోలియోను విస్తరించడంలో ఈ కొనుగోలు సాయపడుతుంది. మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ అనేది మణిపాల్ ఎడ్యుకేషన్, మెడికల్ గ్రూప్, అమెరికాకు చెందిన సిగ్నా కార్పొరేషన్‌కు చెందిన జాయింట్ వెంచర్, ఇందులో మణిపాల్ గ్రూపునకు 51శాతం, సిగ్నాకు 49శాతం చొప్పున వాటా ఉంది. ఈ జెవిలో 50శాతం వాటా కొనుగోలుకు ఎల్ఐసి చర్చలు జరుపుతోంది. ఆ మేరకు ఆ రెండు సంస్థలు సమానంగా తమ వాటాను తగ్గించుకోనున్నాయి. ప్రస్తుతం ఈ చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఒక కథనంలో పేర్కొంది. ఆరోగ్య బీమాలోకి ప్రవేశించాలనుకుంటున్న విషయాన్ని ఎల్ఐసి చైర్మన్ సిద్ధార్థ్ మొహంతి ఎప్పుడో బయటపెట్టారు. ఇందుకోసం ఇప్పటికే ఈ రంగంలో సేవలందిస్తున్న కంపెనీలో వాటాలు కొనుగోలు మార్గాన్ని అనుసరించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన గ్రౌండ్ వర్క్ జరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మణిపాల్ సిగ్నాలో వాటా కొనుగోలు అంశం తెరపైకి వచ్చింది. రూ.4వేల కోట్ల విలువ వద్ద ఎల్ఐసి రూ.1750 నుంచి రూ.2వేల కోట్లు ఇందులో పెట్టుబడి పెట్టే అవకాశముంది.




## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఐటీ స్టాక్‌లో అమ్మకాల ఒత్తిడితో భారీ నష్టాల్లోకి జారుకు న్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ అనుసరించనున్న విధానాలు, వాణిజ్య యుద్ధ భయాలు రేపుతుండగా, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నెలకొన్న అనిశ్చితి మార్కెట్ పతనానికి కారణమైంది. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ మళ్లీ 24 వేల పాయింట్ల దిగువకు చేరింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ 2 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.443 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80281,64 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ట్రేడయిన సూచి, ఇంట్రాడేలో భారీ నష్టాల్లో జారుకుంది. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 78,918.92 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1190.34 పాయింట్ల నష్టంతో 79,043,74 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 360.75 పాయింట్ల నష్టంతో 23,914.15 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు క్షీణించి 84.49గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క ఎస్బీఐ మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఆదానీ పోర్ట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్ల స్థాయి షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 స్థాయి వద్ద కొనసా గగా, బంగారం ఔన్స్ 2645 డాలర్లవద్ద ట్రేడయింది. అమెరికా లో అక్టోబర్ నెల ఖర్చుకు సంబంధించి విడుదలైన ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై ఆందోళన. మార్కెట్ అంచనాలు 0.3 శాతంగా ఉండగా, 0.4 శాతంగా నమోదు కావడంతో వడ్డీ రేట్ల కోత నెమ్మదించొచ్చన్న అంచనాలు నెలకొన్నాయి.



## అప్పుల్లో టెలికం కంపెనీలు




**ముంబై, నవంబరు 28:** 2024 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని నాలుగు ప్రధాన టెలికం ఆపరేటర్ల మొత్తం అప్పు రూ.4,09,905 కోట్లుగా ఉంది. ఈ విషయాన్ని లోక్‌సభలో సమాచార ప్రసారాల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ వెల్లడించారు. ప్రభుత్వ యాజమాన్యంలోని బిఎస్ఎన్ఎల్ అప్పు, ఇతర ఆపరేటర్లతో పోలిస్తే తక్కువని తెలుస్తోంది. మార్చి 31 నాటికి వొడాఫోన్ ఐడియా రూ.2.07 లక్షల కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ.1.25 లక్షల కోట్లు, జియో రూ.52,740 కోట్ల రుణాలుగా తీసుకున్నట్లు తెలిసింది. బిఎస్ఎన్ఎల్ అప్పు రూ.40,400 కోట్లు. అయితే కేంద్ర ప్రభుత్వం పలు మార్లు ప్రకటించిన పునరుద్ధరణ ప్యాకేజీతో సంస్థ లోన్ రూ.28,092 కోట్లకు తగ్గిందని పెమ్మసాని చంద్ర శేఖర్ పేర్కొన్నారు. అంతేకాకుండా రూ.89వేల కోట్లతో బిఎస్ఎన్ఎల్‌కు 4జి/5జి స్పెక్ట్రమ్ కేటాయింపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు.

## రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్ల ర్యాలీ

**ముంబై, నవంబరు 28:** అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ తాజాగా కంపెనీ అనుబంధ సంస్థ జెఆర్ టోల్ రోడ్ ప్రైవేట్ లిమిటెడ్ (జెఆర్‌టిఆర్) రూ.271.18 కోట్ల రుణాలను తిరిగి చెల్లించడానికి ఎస్ బ్యాంక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. దీనికింద రుణాన్ని తిరిగి చెల్లించటానికి మార్గం సుగమం అయ్యింది. ఈ ఒప్పందం రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రుణ విముక్తులను చేయనుందని వెల్లడైంది. ఎందుకంటే ఈ రుణాల వ్యవహారంలో రిలయన్స్ ఇన్‌ఫ్రా కార్పొరేట్ గ్యారెంటర్‌గా ఉంది. అలాగే ఇకపై రిలయన్స్ ఇన్‌ఫ్రా రుణానికి గ్యారెంటర్‌గా బాధ్యత వహించదు. రుణాల చెల్లింపు ప్రకటన రావటంతో బుధవారం ఇంట్రాడేలో కంపెనీ షేర్లపై బుల్స్ కన్నుపడింది. దీంతో స్టాక్‌పై బెట్టింగ్ వేసేందుకు ఇన్వెస్టర్లు ముందుకు రావటంతో స్వల్పలాభాల్లో ముగింపును చూసింది. అయితే గురువారం ఇంట్రాడేలో ఎన్ఎస్ఈలో ఒక్కో షేరు ధర రూ.274.30 వద్ద కొనసాగింది. అలాగే ప్రస్తుతం కంపెనీ తన కొత్త ప్రాజెక్టులను సైతం ప్రకటించింది. మహారాష్ట్రలోని రత్నగిరిలో పేలుడు పదార్థాలు, మందు గుండు సామగ్రి, చిన్న ఆయుధాల తయారీ కోసం అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ సదుపాయాన్ని నెలకొల్ప డానికి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ తన ప్రణాళికను ప్రకటించింది. అనుబంధ సంస్థ రిలయన్స్ డిఫెన్స్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ వాటాడ్ ఇండస్ట్రియల్ ఏరియాలోని 1000 ఎకరాల ధీరూభాయ్ అంబానీ డిఫెన్స్ సిటీ(డిఎడిసి)లో భాగంగా కొనసాగుతోంది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక ఫలితాలను పరిశీలిస్తే, నికర అమ్మకాలు ఏడాది ప్రాతిపధికన 67 శాతం పెరిగి రూ.359.7 కోట్లుగా నమోదయ్యాయి. ఇదే క్రమంలో నికర లాభం సైతం 100 శాతానికి పైగా పెరిగి రూ.69.8 కోట్లకు చేరుకుంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ.10,000 కోట్లకు పైగా ఉంది. కంపెనీలో ప్రమోటర్ల వాటా 16.5 శాతం వద్ద ఉండగా, ఎఫ్ఐఐలు 8.38 శాతం, డీఐఐలు 1.40 శాతం, ప్రభుత్వం 0.02 శాతం హోల్డ్ చేస్తున్నారు. అయితే అత్యధిక వాటాను పబ్లిక్ వద్ద అత్యధికంగా 73.70 శాతం వద్ద కొనసాగుతోంది.



## హైదరాబాద్ నుంచి విస్తారా విమానాలు!

**ముంబై, నవంబరు 28:** ఎయిర్ ఇండియాలో విలీనమైనప్పటికీ, విస్తారా ఎయిర్‌వేస్‌కు చెందిన ఏ320 విమానాల సేవలు కొనసాగుతున్నాయి. వీటిని దేశంలోని ఐదు కీలకమైన మెట్రో టు మెట్రో రూట్లలో నడపనున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి, ముంబైకి ఈ విమానాలు నడుస్తాయి. ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-బెంగళూరు, ఢిల్లీ-హైదరాబాద్, ముంబై-బెంగళూరు, ముంబై-హైదరాబాద్ మార్గాల్లో ఏ320 విమానాల సేవలు ఉంటాయని, బిజినెస్, ప్రీమియం ఎకానమీ, ఎకానమీ క్లాస్‌లలో ప్రయాణం చేయొచ్చని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో వివరించింది. ఈ విమాన సర్వీసులు ఏ12 కోడ్‌తో ప్రారంభమవుతాయని, టిక్కెట్ల బుకింగ్ సమయంలో గమనించాలని సూచించింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియాలో విస్తారా విలీన ప్రక్రియ ఈ నెల ప్రారంభంలోనే పూర్తయింది. ప్రస్తుతం ఎయిర్ ఇండియాలో 208 విమానాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 67 వైడ్ బాడీ విమానాలు ఉన్నాయి.



# వాణిజ్యం

## హ్యుండాయ్, మహీంద్రా సహా 8 కంపెనీలకు ఝులక్!

**ముంబై, నవంబరు 28:** ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థలు హ్యుండాయ్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా సహా 8 కంపెనీలకు కేంద్రం గట్టి షాకివ్వనున్నట్లు తెలిసింది. వీటిపై దాదాపు రూ.7,300 కోట్ల పెనాల్టీ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీలకు చెందిన వాహనాల్లో ఉద్గారాల స్థాయి ఎక్కువగా ఉండడమే దీనికి కారణమని తెలుస్తోంది. ఈ మేరకు ఒక నివేదిక వెల్లడించింది. కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖకు చెందిన ఎనర్జీ ఎఫిషియెన్సీ విభాగం 2022-23 ఆర్థిక సంవత్సరం ఆరంభంలో కార్పొరేట్ సగటు ఇంధన సామర్థ్య నిబంధనలు కఠినతరం చేసింది. దానిప్రకారం, కార్ల కంపెనీలు తాము విక్రయించే అన్ని యూనిట్లలో 100 కిలోమీటర్లకు ఇంధన వినియోగం 4.78 లీటర్లకు మించకూడదు. అలాగే కర్బన ఉద్గారాలు కిలోమీటరుకు 113 గ్రాముల కంటే ఎక్కువ



ఉండకూడదు. అయితే ఆ ఆర్థిక సంవత్సరంలో 8 ఆటోమొబైల్ కంపెనీలు సిఎఎఫ్ఇ నిబంధనలను ఉల్లంఘించినట్లు కేంద్రం గుర్తించింది. ఆ కంపెనీల కార్లలో ఉద్గారాల స్థాయి పరిమితిని మించి ఉండడంతో వాటికి పెనాల్టీ విధించాలని భావిస్తున్నట్లు కూడా తెలిపింది. ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఆ ఎనిమితి సంస్థలకు రూ.7,290.8 కోట్ల మేర జరిమానా పడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇందులో అత్యధికంగా హ్యుండాయ్‌కి రూ.2,837.8 కోట్లు, ఆ తర్వాత మహీంద్రాకు రూ.1,788.4 కోట్లు, కియాకు రూ.1,346.2 కోట్లు పెనాల్టీ విధించనున్నట్లు తెలిసింది. హోండా రూ.457.7 కోట్లు, రెనాల్ట్‌కు రూ.438.3 కోట్లు, స్కోడాకు రూ.2,48.3 కోట్లు, నిస్సాన్‌కు రూ.172.3 కోట్లు, ఫోర్స్ మోటార్‌కు రూ.1.8కోట్ల జరిమానా పడే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.